5-1Pg1exHMNWJQEB.qxdO-PP:5-1Pg1exHMNWJQEB.qxd 1/1/02 7:02 AM Page 1

ఆదివారం గది వెంకేట్స్‌బుల పై బెరితర్స్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Srikakulam ,Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
5-1-2026 సోమవారం సంపుటి: 31 సంచిక: 335 పేజీలు: 16 వెల: 6.50


**కిమ్ మళ్లీ కవ్వింపు చర్యలు**
క్షిపణిపరీక్షలతో తూర్పు ఆసియాలో ప్రకంపనలు
5లో

**పుతిన్‌ను ఇలాగే తీసుకు రాగలరా?**
అమెరికా కాంగ్రెస్ సభ్యుడు రోఖన్నా

## భోగాపురానికి ఫ్లైట్
# ఎపికి గేమ్ ఛేంజర్!


ఆదివారం భోగాపురం ఎయిర్‌పోర్టులో విమానం దిగిన అనంతరం విక్టరీ సింబల్ చూపుతున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం/ విజయవాడ, జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం ఎట్టకేలకు సాకారమైంది. భోగాపురం ఎయిర్ పోర్ట్ నుంచి గగన విహారానికి తొలి అడుగు పడింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఎయిర్ ఇండియా తొలి వాణిజ్య వాలిడేషన్ ఫ్లైట్ ఆదివారం భోగాపురం ఎయిర్ పోర్ట్‌లో విజయవంతంగా ల్యాండ్ అయింది. ఈ విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, ఏటీసీ చైర్మన్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు భోగాపురం ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వీరికి జిల్లా ఉన్నతాధికారులతోపాటు విమానయాన సంస్థ అధికారులు ఘన స్వాగతం పలికారు. అత్యాధునిక టెక్నాలజీతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను నిర్మిస్తున్నారు. ఇప్పటికే 96 శాతం ఎయిర్ పోర్ట్ పూర్తయిందని జీఎంఆర్ సంస్థ తెలిపింది. జూన్ 26వ తేదీన ఈ ఎయిర్ పోర్ట్‌ను ప్రారంభించనున్నారు. భోగాపురంలో తొలి విమానం ల్యాండ్ కావడం ఎయిర్‌పోర్ట్ చరిత్రలో కీలక మైలురాయి అని సిఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. ఆదివారం భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో తొలి విమానం >>2


**ఉత్తరాంధ్రలో చారిత్రక ఘట్టం ఆవిష్కృతం**
**ఇది కీలక మైలురాయి: సిఎం చంద్రబాబు**
**ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఊతమిస్తుంది**
**రోడ్డు కనెక్టివిటీపైనా దృష్టి సారించాం**
**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**

## భాష, వారసత్వం, సంస్కృతి వల్లే
# మన సంబంధాలు బలోపేతం


ఇంగ్లీష్ భాష వినియోగం పెరుగుదల ఆందోళనకరం
తెలుగు వంటి ప్రాచీన భాషపై ప్రతికూల ప్రభావం
ప్రపంచ తెలుగు మహాసభలలో మారిషస్ దేశాధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్
తెలుగు సాహిత్యం, భాషను ప్రోత్సహించడంలో ఎపి సిఎం చంద్రబాబు విశేష కృషి అంటూ ప్రశంసలు
సంప్రదాయాలతో మారిషస్‌లో ఉగాది పండుగ నిర్వహించుకుంటున్నామని వెల్లడి

**విజయవాడ, జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంగ్లీష్ భాష ఎక్కువగా వినియోగించడంతో తెలుగు వంటి ప్రాచీన భాషపై ప్రతికూల ప్రభావం చూపుతోందని మారిషస్ దేశాధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ వ్యాఖ్యానించారు. మారిషస్‌లో తెలుగు సాహిత్యం, భాషను ప్రోత్స హించడంలో ఎపి సిఎం చంద్ర బాబు నాయుడు విశేష కృషి చేశారని అన్నారు. చంద్రబాబు మారిషస్ వచ్చినపుడు దేశంలో విద్య, తెలుగు సంస్కృతి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. గుంటూరులో మూడో ప్రపంచ తెలుగు మహాసభలు వైభవంగా కొనసాగుతోన్నాయి. ఆదివారం రెండవ రోజుఈ సభలో పాల్గొని ప్రసంగించారు. తెలుగు భాషాభివృద్ధి కోసం కృషి చేస్తోన్న సిఎం చంద్రబాబుకు హృదయ పూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు ఈ శతాబ్దం చివరి నాటికి ప్రపంచంలో సగానికి పైగా భాషలు అంతరించిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పూర్వీకుల నుంచి వచ్చిన మాతృభాషను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి విధిగా తీసుకోవాలని సూచించారు. చారిత్రాత్మక, విశిష్టమైన మూడో ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరు జిల్లాలో జరపడం అభినందనీయమని >>2

## నీళ్ల లెక్కలు త్వరలో అన్నీ బయటపెడతా!
సిఎం చంద్రబాబు
తెలంగాణ అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యల నేపథ్యంలో ప్రాధాన్యం

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** నీటి పంపకాల అంశానికి సంబంధించి అన్ని విషయాలను త్వరలోనే ప్రజలకు తెలియజేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ అంశంపై ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేసి, వివరంగా మాట్లాడుతామని ఆయన స్పష్టం చేశారు. నీటి వనరుల నిర్వహణలో రాష్ట్ర ప్రయోజనాలే ప్రధాన లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. నీటి పంపకాల (లిఫ్ట్ ఇరిగేషన్) అంశంపై త్వరలో పూర్తి వివరాలు తెలియజేస్తామని చంద్రబాబు చెప్పారు. ఇటీవల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట పనులను తన విన్నపం మేరకు ఆపించినట్టు చెప్పిన నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు పనులు 2020లోనే ఎన్జీటీ, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఆగిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందే సంబంధిత పనులు ఆగాయని ఏపీ ప్రభుత్వం >>2

# అక్రమ రిజిస్ట్రేషన్లకు చెక్
రిజిస్ట్రేషన్ల చట్టానికి సవరణ చేస్తూ ఉత్తర్వులు

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రభుత్వం నకిలీ పత్రాలతో నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లను అరికట్టేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయడానికి జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో జాయింట్ కలెక్టర్, ఆర్డీవో సభ్యులుగా ఉంటారు. రిజిస్ట్రేషన్ చేసే అధికారి కావాలనే తప్పు చేస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. ఈ విషయాన్ని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ తెలిపారు. ఆయన ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.




# తీరు మార్చుకోకపోతే మీపైనా చర్యలు
క్యూబా, మెక్సికో, కొలంబియాలకు ట్రంప్ వార్నింగ్
న్యూయార్క్ డ్రగ్స్ ఏజెన్సీ కార్యాలయంలో బేడీలతో మదురో
వెనిజులాను పాలించేది మేమే: అమెరికా అధ్యక్షుడు
దేశ తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్స్
ప్రజలకు స్వేచ్ఛ లభించింది: ప్రతిపక్ష నేత మచాడో
పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాం: భారత్ విదేశాంగ శాఖ ప్రకటన
చమురు నిల్వల కోసమే వెనిజులాపై ట్రంప్ దాడులు
అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ధ్వజం
వెనిజులా ప్రజలకు మస్క్ స్టార్‌లింక్ ఉచిత ఇంటర్నెట్



5లో



## నీటి హక్కులపై రాజీ ప్రసక్తే లేదు
**2020లోనే ఎన్‌జిటి ఆదేశంతో నిలిచిన ఎత్తిపోతల పథకం**
రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత స్పష్టీకరణ
రాయలసీమ ద్రోహి జగన్ అంటూ మండిపాటు

**విజయవాడ, జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి నీటి హక్కులు, రాయలసీమ సాగునీటి ప్రయోజనాల విషయంలో రాజీ ప్రసక్తే లేదని రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తేల్చి చెప్పారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. సిఎం చంద్రబాబును బూచిగా చూపి రాజకీయ ఉనికి చాటుకోవడం తెలంగాణ రాష్ట్ర అధికార, విపక్షాలకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. 2020లో ఎటువంటి అనుమతులు లేకుండా రాయలసీమ ఎత్తిపోతల పథక నిర్మాణం చేపడుతున్నామని జగన్ ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటించిందన్నారు. ఈ ప్రకటనపై ఆనాటి తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు చేయడంతో, కేంద్రంతో పాటు ఎన్జీటీ రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకున్నాయన్నారు. ఇదేవిషయంపై అప్పట్లో మీడియాలోనూ ప్రచురితమైన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడానికి ప్రధాన కారణం వైఎస్ జగన్మోహన్ రెడ్డేనని మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. రాయలసీమకు >>2



**రాష్ట్ర పండుగగా వడ్డే ఓబన్న జయంతి**
**11న అనంతపురంలో రాష్ట్ర స్థాయి జయంతోత్సవం**
2లో
**అన్ని జిల్లా కేంద్రాల్లోనూ నిర్వహణ:మంత్రి సవిత**



## అసోం ఎన్నికల ఇన్‌ఛార్జిగా ప్రియాంక గాంధీ

**న్యూఢిల్లీ, జనవరి 4:** కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీకి ఆ పార్టీ కీలక బాధ్యతలు అప్ప గించింది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అస్సాం స్క్రీనింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఆమెను నియ మించింది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరు గనున్న ఐదు రాష్ట్రాలకు స్క్రీనింగ్ కమిటీలను నియమించారు. ప్రియాంక గాంధీ వాద్రా నేతృత్వంలోని అస్సాం స్క్రీనింగ్ కమిటీలో సప్తగిరి శంకర్ ఉలక, ఇమ్రాన్ మసూద్, సిరివెల్ల ప్రసాద్ సభ్యులుగా ఉన్నారు. అస్సాంతో పాటు, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్‌లకు స్క్రీనింగ్ కమిటీలను కూడా కాంగ్రెస్ పార్టీఏర్పాటు చేసింది. కేరళ కమిటీకి మధుసూదన్ మిస్త్రీ అధ్యక్షత వహిస్తారు. సయ్యద్ నసీర్ హుస్సేన్, నీరజ్ డాంగి, అభిషేక్ దత్ సభ్యులుగా ఉంటారు. మరోవైపు తమిళనాడు, పుదుచ్చేరి స్క్రీనింగ్ కమిటీకి టీఎస్ సింగ్ డియో నేతృత్వం వహిస్తారు. యశోమతి ఠాకూర్, జీసీ చంద్రశేఖర్, అనిల్ కుమార్ యాదవ్ సభ్యులుగా ఉంటారు. పశ్చిమ బెంగాల్ కమిటీకి బీకే హరిప్రసాద్ చైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. మహ్మద్ జావేద్, మమతా దేవి, బీపీ సింగ్ సభ్యులుగా ఉన్నారు. అభ్యర్థుల ఎంపిక, అంతర్గత సంప్రదింపులు వంటి బాధ్యతలను స్క్రీనింగ్ కమిటీలు నిర్వహిస్తాయి.

# 2036 ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం


ఆ లక్ష్యంగా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాం
వారణాసిలో జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం
ప్రధాని నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 4:** క్రీడా రంగంలో భారతదేశం సరికొత్త శిఖరాలను అధిరోహించే దిశగా అడుగులు వేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఆయన క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత్ భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 2036 ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడమే లక్ష్యంగా భారత్ ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్ హక్కులను దక్కించుకోవడానికి ఎక్కడా రాజీపడకుండా కృషి చేస్తున్నామన్నారు. అలాగే, 2030 కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని మోదీ స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో భారత్ తన సత్తాను చాటుతోందని, గత దశాబ్ద కాలంలో అండర్17 ఫిఫా వరల్డ్ కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్లతో సహా 20కి పైగా అంతర్జాతీయ ఈవెంట్లను మన దేశం విజయవంతంగా నిర్వహించిందని గుర్తు చేశారు. వాలీబాల్ క్రీడ గొప్పతనాన్ని వివరిస్తూ ఇది కేవలం ఆట మాత్రమే కాదని, సహకారం, సమతుల్యత (బ్యాలెన్స్)తో కూడిన ప్రక్రియ అని మోడీ అభివర్ణించారు. బంతిని కింద పడకుండా గాలిలోనే ఉంచేందుకు చేసే ప్రయత్నంలో క్రీడాకారుల పట్టుదల కనిపిస్తుందన్నారు. టీమ్ ఫస్ట్ అనే నినాదంతో ప్రతి క్రీడాకారుడు జట్టు విజయం కోసమే ఆడాలని సూచించారు. వ్యక్తిగత నైపుణ్యాలు వేరైనా, సమష్టి కృషితోనే విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఆదివారం నుంచి 11 వరకు జరగనున్న ఈ 72వ జాతీయ వాలీబాల్ టోర్నీలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, >>2

# 13 యేళ్ల బాలికపై మైనర్ల గ్యాంగ్ రేప్
**ముగ్గురు నిందితుల అరెస్టు, కర్ణాటకలోని హుబ్బళిలో ఘటన**

**హుబ్బళి, జనవరి 4:** కర్ణాటకలోని హుబ్బళ్లిలో దారుణమైన ఘటన వెలుగు చూసింది. 13 ఏళ్ల బాలికపై ముగ్గురు బాలురు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. నిందితుల వయసు 14 నుంచి 15 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు తెలిపారు. బాధితురాలి తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో అదే ప్రాంతానికి చెందిన ముగ్గురు బాలురు ఆమెను బలవంతంగా ఒక నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ ఆమెపై వరుసగా అఘాయిత్యానికి ఒడిగట్టారు. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే తాము తీసిన వీడియోను సోషల్‌మీడియాలో పెడతామంటూ బాధితురాలిని భయపెట్టారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి ముగ్గురునిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో ఇద్దరు హైస్కూల్ విద్యార్థులు కాగా, మరొకరు చదువు మధ్యలో ఆపేసిన బాలుడు. ప్రస్తుతం బాలికకు రక్షణకల్పించామని హుబ్బళ్లి ధార్వాడ్ పోలీస్ కమిషనర్ ఎన్.శశికుమార్ తెలిపారు. నిందితులవద్ద ఉన్న మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని, లోతైన దర్యాప్తు చేస్తున్నామని ఆయన వివరించారు.

**తిరుపతి జిల్లా తిరుచానూరులో దారుణం**
**నిందితుడి అరెస్టు, ఫోక్సో కేసు నమోదు**

## చాక్లెట్ ఆశ చూపి చిన్నారిపై అత్యాచారం

**తిరుచానూరు , జనవరి4 ప్రభాతవార్త:** తల్లిదండ్రులు కూలీపనులు చేసుకుని జీవనం సాగిస్తున్న గ్రామంలో అభంశుభం తెలియని ఏడేళ్ళ చిన్నారికి చాక్లెట్ ఆశచూపి ఇంటిలోపలకు తీసుకెళ్ళి అఘాయిత్యానికి పాల్పడిన ఘటన తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ తిరుచానూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఏడేళ్ళబాలికపై ఏకంగా 30ఏళ్ళ నాగరాజు అత్యాచారయత్నం చేశాడు. నిందితుడు వడమాలపేట మండలానికి చెందిన వాడుగా గుర్తించారు. అతనిని తిరుచానూరు పోలీసులు ఫోక్సో కేసు క్రింద అరెస్ట్ చేశారు. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఇంట్లో తల్లిదండ్రులు కూలీపనులకెళ్ళిన సమయంలో చాక్లెట్ ఆశచూపి ఏడేళ్ళ గిరిజన బాలికపై నాగరాజు ఈ దారుణానికి ఒడిగట్టాడు. బాలిక అరుపులతో స్థానికులు అక్కడకు చేరుకుని నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. తిరుచానూరు పోలీసులకు సమాచారం అందించడంతో అతనిని స్టేషన్‌కు తీసుకెళ్ళారు. తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలికను సురక్షిత ప్రాంతానికి తరలించి శారీరక, మానసిక వైద్యపరీక్షలు చేయించారు. ఈ సంఘటనతో స్థానికులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారుల భద్రత ప్రశ్నార్థకంగా మారుతోందని, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్‌చేశారు.

5-1pg2exHMNWJQE.qxd:5-1pg2exHMNWJQE.qxd 1/1/02 7:03 AM Page 1





ఆదివారం హైదరాబాద్‌లో సాయిబాబా కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

# సాయిబాబా సేవలు మరువలేనివి

## కుటుంబసభ్యులను పరామర్శించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ, జనవరి 4, ప్రభాతవార్త:** టీడీపీ సీనియర్ నేత, సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్, ఎన్టీఆర్ అభిమాన సంఘాల సమాఖ్య అధ్యక్షులు సాయిబాబా తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడు కొనియాడారు. ఆదివారం సాయంత్రం విదేశీ పర్యటన ముగించుకుని, హైదరాబాద్ చేరుకున్న చంద్రబాబు విమానాశ్రయం నుంచి నేరుగా సాయిబాబా నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్య లను పరామర్శించారు. ఈ సందర్భంగా సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి, నివాళ లర్పించారు. సాయిబాబా సతీమణి పి.సరళను, కుమారులు భార్గవ్, వంశీ, చిన్నారులకు ధైర్యం చెప్పి, సాయిబాబాతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ఒక మంచి కుటుంబ సభ్యుడిని తెలుగుదేశంపార్టీ కోల్పోయిందని, సాయిబాబా మరణం పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. సాయిబాబా కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చంద్రబాబు వెంట పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, అరవింద్‌కుమార్‌గౌడ్, కంభంపాటి రామ్మోహన్‌రావు, కాట్రగడ్డ ప్రసూన, పొలంపల్లి అశోక్, శ్రీపతి సతీష్‌కుమార్ ఉన్నారు. అనంతరం టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నేతలను కలిసిన చంద్రబాబు, సాయిబాబా స్ఫూర్తితో ముందుకు సాగా లని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు నల్లెల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, నాగు నగేష్, టీటీడీ సభ్యులు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే తొలిసారి రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల తగ్గింపు

## విద్యుత్ భారాన్ని ప్రజలపై పడనివ్వం: మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి, జనవరి 4 ప్రభాతవార్త:** విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తు ప్రజల మన్ననలను పొందుతోంది. ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికీ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ఇవ్వని హామీలను కూడా అమలు చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోంది. గడిచిన ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ అస్థిరత, ఆర్థిక ఒత్తిడి, గందరగోళం ఎదుర్కొంది. విద్యుత్ అనేది ప్రభుత్వానికి రాజకీయ అస్త్రం కాదు, ప్రజల జీవితాలతో ముడిపడిన కీలక మౌలిక రంగం. అలాంటి రంగాన్ని మూర్ఖపు నిర్ణయాలతో అప్పులపాలు చేశారు. 2019లో అధికారం నుంచి దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపాం. కానీ జగన్ రెడ్డి విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తానని చెప్పి, తన ఐదేళ్ల పాలనలో 9 సార్లు ఛార్జీలు పెంచి దాదాపు రూ.32 వేల కోట్లు ప్రజలపై భారం మోపాడు. విద్యుత్ కోతలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేశారు. కమీషన్ల కోసం విద్యుత్ కొనుగోలు చేసి వారి జేబులు నింపుకున్నారు. ఈ తప్పుడు నిర్ణయాలతో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రజల భారం ఆదాయ వనరుగా మార్చుకుని రూ.1.29 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారు" అని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు.

**బాధ్యతాయుత పాలన, చారిత్రాత్మక నిర్ణయాలు:** "2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టేందుకు సంస్కరణలు చేపడుతోంది. ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచేదే లేదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం వేల కోట్లు విలువైన ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వం భరించింది. 2019–2024 కాలానికి సంబంధించి రూ.4,498 కోట్ల ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేయాలంటూ ఏపీఈఆర్సీ లేఖ రాసినా, ఈ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని చెప్పడం చారిత్రాత్మక నిర్ణయం. 1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైన నాటి నుంచి తొలిసారి ట్రూడౌన్ ఛార్జీలు నమోదు కావడం, ముఖ్యమంత్రి చేపడుతున్న విద్యుత్ సంస్కరణల ఫలితం. ట్రూడౌన్ అమలు ద్వారా యూనిట్‌కు 13 పైసలు తగ్గాయి" అని మంత్రి తెలిపారు.

**రైతులకు, పరిశ్రమలకు నేరుగా లాభం:** "జగన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు యూనిట్ రూ.3.50 వసూలు చేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యూనిట్ రూ.1.50కు తగ్గించడం కీలక నిర్ణయం. గత ప్రభుత్వంలో రూ.5.19కు విద్యుత్ కొనుగోలు చేస్తే, ఇప్పుడు రూ.4.70కు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా తక్కువ ధరకే విద్యుత్తు కొనుగోలు చేస్తూ, రెన్యూవబుల్ ఎనర్జీకి ప్రాధాన్యతనిస్తోంది. సోలార్ పవర్ విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. సోలార్ పవర్ ప్రోత్సాహానికి ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్, బీసీ వర్గాలకు సబ్సిడీపై అదనంగా రూ.20 వేల అదనపు సబ్సిడీని కూటమి ప్రభుత్వం అందిస్తోంది" అని మంత్రి అచ్చెన్నాయుడు తెలియజేశారు.

# క్రీడాకారుల సంక్షేమమే ధ్యేయం

## 15 లోపు స్పోర్ట్స్‌యాప్‌లో సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాలి: శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు



మీడియా సమావేశంలో క్రీడా యాప్ సమాచార పత్రాన్ని ప్రదర్శిస్తున్న శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను క్రీడాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు స్పష్టం చేశారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలోని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఛైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ..రాష్ట్రంలో క్రీడలను ఉద్యమంలా మార్చి, ప్రతి జిల్లాలో మౌలిక వసతులు కల్పించి, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని శాప్ ఛైర్మన్ స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతంలో క్రీడాకారులకు రావాల్సిన బకాయిలను సుమారు రూ.16 కోట్లను ఇప్పటికే విడుదల చేసినట్లు, అలాగే ఫిబ్రవరి నెలలో మరో రూ.8 కోట్లను క్రీడాకారులకు అందించనున్నట్లు తెలిపారు. ఈ సుదీర్ఘ క్రీడా అభివృద్ధి ప్రయాణంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని అనిమిని రవి నాయుడు పేర్కొన్నారు. 2025 సంవత్సరంలో రాష్ట్ర క్రీడా శాఖకు, ముఖ్యంగా క్రీడాకారుల సంక్షేమం మరియు క్రీడా రంగ అభివృద్ధికి నిరంతర సహకారం అందించిన మీడియా వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 2026 సంవత్సరంలో కూడా ఇదే విధంగా మీడియా మద్దతు కొనసాగాలని ఆకాంక్షించారు.గతంలో రాష్ట్రంలో క్రీడా విభాగానికి స్పష్టమైన క్రీడా విధానం లేకుండా, సరైన మౌలిక వసతులు లేక నిద్రాణావస్థలో కొనసాగిందని తెలిపారు. తాను ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సమయంలో రాష్ట్రానికి సమగ్ర క్రీడా పాలసీ లేకపోవడంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రానికి సమగ్ర క్రీడా పాలసీని ప్రకటించడం జరిగిందన్నారు. ఈ పాలసీ రూపకల్పనలో మీడియా ప్రతినిధులు, క్రీడా సంఘాలు, ప్లేయర్స్ అసోసియేషన్ల నుంచి వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకున్నామని, అవసరమైన మార్పులు, సవరణలు త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు.ఒలింపిక్స్, కామన్‌వెల్త్, ఏసియన్ గేమ్స్‌లను లక్ష్యంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అమలు చేస్తున్న విధానాన్ని రాష్ట్రంలోనూ అనుసరించేందుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఈ దిశగా క్రీడల్లో ముందున్న తమిళనాడు సహా దాదాపు 17 రాష్ట్రాల క్రీడా విధానాలు, పనితీరును అధ్యయనం చేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి కోసం సుమారు రూ.54 కోట్ల విలువైన ప్రాజెక్టులకు టెండర్లు పూర్తి చేసి, అన్ని ప్రాంతాల్లో పారదర్శకంగా పనులు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. శాశ్వత క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి భాగంగా శ్రీకాకుళంలోని కోడి రామ్మూర్తి స్టేడియం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, విశాఖపట్నం కొమ్మాదిలో సుమారు రూ.25 కోట్లతో ఆధునిక స్టేడియం నిర్మాణం కొనసాగుతోందని తెలిపారు. విజయనగరంలో ఈ ఏడాదే స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అలాగే అరకు–పాడేరు ప్రాంతాల్లో క్రీడల్లో ప్రతిభ ఉన్న గిరిజన పిల్లల కోసం ఎస్టీ కంపోనెంట్ నిధులు, స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.కాకినాడలో ఖేలో ఇండియా పథకం కింద సింథటిక్ ట్రాక్ పూర్తి చేసి, అక్కడే క్రీడా అకాడమీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వాటర్ గేమ్స్ తో పాటు మల్టీ పర్పస్ స్పోర్ట్స్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. రాజమండ్రిలో అమరావతి పుష్కరాల పేరుతో మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం ఇప్పటికే ప్రారంభమైందని, అలాగే ఏలూరులో వెయిట్‌లిఫ్టింగ్ తదితర క్రీడలకు అనుకూలంగా సుమారు రూ.8 నుండి రూ.10 కోట్లతో మరమ్మత్తుల పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో కీలక క్రీడా మైదానాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు.

# ఎపికి గేమ్ ఛేంజర్!

>> ల్యాండింగ్ కావడంపై సీఎం చంద్రబాబు నాయుడు తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఏపీ విమానయాన రంగంలో మరో చరిత్రాత్మక ఘట్టం నమోదైందన్నారు. వ్యాలిడేషన్ ఫ్లైట్‌ను విజయవంతంగా పూర్తి చేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రాంతీయ అనుసంధానం (కనెక్టివిటీ) బలోపేతం అవుతుందని.. ఇది ఉత్తరాంధ్ర అభివృద్ధికి భారీగా ఊతమిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు మద్దతు అందించిన ప్రధాని మోడీకి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే ప్రజల సేవలకు విమానాశ్రయం సిద్ధమవుతోందని చెప్పారు. ఈ ఏడాది జూన్ నుంచి ఈ ఎయిర్ పోర్ట్ ద్వారా వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయన్నారు. ఈ ఎయిర్ పోర్ట్‌తో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో ముందుకెళ్తోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యం కంటే ముందే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తికానుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఊతమిస్తుంది: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, డిజిసిఎ అధికారులు ఈ విమానంలో వచ్చారు. విజయనగరం జిల్లా భోగాపురంలో గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నిర్మితమవుతుంది. ఆదివారం ఈ ఎయిర్‌పోర్ట్‌లో న్యూఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక విమానం ల్యాండింగ్ అయింది. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఇది ఉత్తరాంధ్ర ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. ఫ్లైట్‌లో పైలట్ చేసిన 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి స్వాగతం' అనే ప్రకటన తనను భావోద్వేగానికి గురి చేసిందన్నారు. భోగాపురం విమానాశ్రయానికి బీజం వేసింది విజనరీ నాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడేనని, 2016లో అప్పటి కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు కృషితో కేంద్రం నుంచి ఇన్‌ప్రిన్సిపల్ అప్రూవల్ లభించిందని గుర్తు చేశారు. మధ్యలో జాప్యాలు వచ్చినప్పటికీ, గత 18 నెలలుగా నిరంతర సమీక్షలతో ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకొచ్చామని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌ను సొంత ప్రాజెక్ట్‌లా అభివృద్ధి చేసిన జీఎంఆర్ గ్రూప్, నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఎల్ అండ్ టి, అలాగే డిజిసిఎ, ఏఏఐ, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ శాఖల సమన్వయానికి మంత్రి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా భూములు త్యాగం చేసిన స్థానిక రైతులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. భోగాపురం విమానాశ్రయం వల్ల విశాఖపట్నం– విజయనగరం– శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాలకు అంతర్జాతీయ కనెక్టివిటీ, ఉద్యోగ అవకాశాలు, వాణిజ్యం, కార్గో, టూరిజం, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయని పేర్కొన్నారు. హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ తరహాలో భోగాపురం ప్రాంతం కూడా ప్రపంచ స్థాయి అభివృద్ధి కేంద్రంగా మారుతుందని ఆకాంక్షించారు. ఎయిర్‌పోర్ట్‌తో పాటు మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్, ఏరో ఇండస్ట్రీస్ కోసం 500 ఎకరాలు, అలాగే యువతకు స్కిల్లింగ్, ట్రైనింగ్ అందించే ఎడ్యు సిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వచ్చే నాలుగు నుంచి ఐదు నెలల్లో ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా విమానాశ్రయాన్ని ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. టెస్ట్ ఫ్లైట్ ల్యాండింగ్ అనేది కీలక పనులన్నీ పూర్తి దశకు చేరుకున్నాయనడానికి సంకేతమన్నారు. రాత్రింబవళ్లు శ్రమించిన కార్మికులు, సిబ్బందికి రామ్మోహన్ ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**రోడ్డు కనెక్టవిటీపై ప్రత్యేక దృష్టి**

భోగాపురం ఎయిర్ పోర్టు కార్యకలాపాలు ప్రారంభమయ్యే నాటికి రోడ్డు కనెక్టవిటీ పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించామని, విశాఖపట్టణం నుంచి ఇక్కడకు సులభంగా చేరుకునేలా ఏడు రోడ్లతో కూడిన ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పారు. విశాఖపట్టణం, మూలపేట పోర్టులకు కూడా దీనితో అనుసంధానం ఏర్పాటు చేస్తామని, అలాగే విశాఖ – రాయ్‌పూర్ హైవేతో కనెక్టవిటీకి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. భోగాపురం ఎయిర్ పోర్ట్‌లో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ భోగాపురం ఎయిర్ పోర్టుతో పాటు చేపట్టబోయే ఇతర ప్రాజెక్టుల గురించి కూడా వివరించారు. మెట్రోను కూడా త్వరలోనే పట్టాలెక్కిస్తామన్నారు. ఆనందపురం వద్ద కూడలిని విస్తరిస్తామని చెప్పారు. వైజాగ్ పోర్టు నుంచి భోగాపురం వరకు ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణం కోసం ఇప్పటికే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్చించారని గుర్తు చేశారు. ఫాస్ట్ ట్రాక్ మోడ్‌లో అన్ని పనులు చేస్తున్నామని, ముఖ్యమంత్రి చొరవ వలన ఇప్పటికే విశాఖ కేంద్రంగా పలు కంపెనీలు వచ్చాయని, 15 బిలియన్ల డాలర్ల పెట్టుబడితో గూగుల్ వచ్చిందని ఇదొక మైలురాయని పేర్కొన్నారు. ఎం.ఆర్.వో. ఇండస్ట్రీస్ కార్యకలాపాల కోసం ప్రభుత్వం మరొక 500 ఎకరాలు కేటాయించామని, వరల్డ్ క్లాస్ ఏవియేషన్ హబ్‌గా భోగాపురానికి అనుసంధానంగా నెలకొల్పుతున్న ఎడ్యుసిటీ కోసం మాన్సాస్ సంస్థ 136 ఎకరాల భూమి ఉచితంగా కేటాయించిందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

# అభివృద్ధిలో ఒక మైలురాయి: జగన్

## మా హయాంలోనే భూసేకరణకు రూ. 960 కోట్లు ఖర్చు చేశామని వెల్లడి

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి :** విశాఖపట్నంలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండ్ అవ్వడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో ఒక మైలురాయి అని, విజన్ వైజాగ్ లక్ష్య సాధన దిశగా పడిన కీలక అడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు ప్రస్తుత దశకు చేరుకోవడానికి తమ ప్రభుత్వ హయాంలో వేసిన బలమైన పునాదే కారణమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగన్ స్పందిస్తూ, "మా పాలనా కాలంలో ఈ ప్రాజెక్టుకు వేగవంతమైన అనుమతులు సాధించాం. భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం కోసం సుమారు రూ. 960 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ప్రాజెక్టుకు పటిష్ఠమైన పునాది వేశాం. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తయింది. ఆ రోజు మేం చేసిన కృషే ఇవాళ్టి ఈ కీలక మైలురాయిని చేరుకోవడానికి ముఖ్య కారణం" అని వివరించారు. ఎయిర్‌పోర్టు నిర్మాణంలో అసాధారణ కృషి చేసిన జీఎంఆర్ గ్రూప్‌కు జగన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా, విశాఖపట్నం పోర్టును భోగాపురం విమానాశ్రయంతో అనుసంధానించే బైపాస్ జాతీయ రహదారి ప్రాజెక్టుకు 2023 మార్చిలో ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# నీటి హక్కులపై రాజీ ప్రసక్తే లేదు

>> మొదటిసారిగా నీళ్లిచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్‌దేన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సిఎం చంద్రబాబు 2016–17లో గాలేరు–నగరి కాలువ ద్వారా గండికోట రిజర్వాయర్ నింపి పులివెందుల పైడిపాలెం ప్రాజెక్టుకు లిఫ్ట్ ద్వారా నీరందించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అక్కడి నుంచి సిబిఆర్ ప్రాజెక్టు ద్వారా కడపకు నీరందించామన్నారు. 40 ఏళ్లలో వైఎస్ కుటుంబం చేయలేని పనిని సిఎం చంద్రబాబు చేసి చూపించారని మంత్రి సవిత కొనియాడారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా సిఎం చంద్రబాబు తీర్చిదిద్దారని, హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా కుప్పం వరకూ సాగు నీరందించామని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించేలా సిఎం చంద్రబాబు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. రాయలసీమకు తాగు, సాగునీరు కల్పించిన ఘనత చంద్రబాబుదేని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**రాయలసీమ ద్రోహి జగన్:** రాయలసీమ ద్రోహి జగన్ అని, తన రాజకీయ ఉనికి చాటుకోవడం కోసం డ్రామాలు ఆడడం ఆయనకు అలవాటేనని మంత్రి సవిత విమర్శించారు. 2024 ఫిబ్రవరి 26వ తేదీన చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం రాజుపేట వద్ద కుప్పం నియోజక వర్గానికి హంద్రీనీవా కాలువకు జగన్ నీటిని విడుదల చేస్తున్నట్లు ఒక డ్రామా ఆడారన్నారు. సినిమా సెట్టింగ్ మాదిరిగా ఓ గేటు పెట్టి... దాన్ని ఎత్తుతున్నట్లు మీడియా ముందు జగన్ హడావుడి చేశారన్నారు. ఆరోజు సాయింత్రానికి అదంతా ఒట్టి మోసమని తెలిపోయిందన్నారు. ప్రారంభించిన గేటు వెంట చుక్క నీరు కూడా పారలేదన్నారు. ఆ మరుసటి రోజు జేసీబీని తీసుకొచ్చి ఆ గేటును అక్కడి నుంచి తరలించిన విషయాన్ని మీడియాలో కూడా పెద్ద ఎత్తున ప్రచురితమైందన్నారు. డ్రామాల జగన్ రెడ్డి... ప్రాజెక్టుల కోసం మాట్లాడడం సిగ్గు చేటని మంత్రి సవిత విరుచుకుపడ్డారు. అయిదేళ్లలో జగన్ రాయలసీమలో ఎక్కడైనా ఒక్క పిల్ల కాలువ తవ్వారా? అని ప్రశ్నించారు. కొత్త ప్రాజెక్టులు కట్టకపోగా, ఉన్న ప్రాజెక్టుల నిర్వహణను కూడా పట్టించుకోలేదన్నారు. అన్నమయ్య డ్యామ్ గేట్ కొట్టుకుపోయి 42 మంది మృతిచెందినా జగన్ పట్టించుకోలేదని మంత్రి సవిత మండిపడ్డారు.

# విజయవాడలో ఐఎఎస్ భార్య అనుమానాస్పద మృతి

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:**విజయవాడలో ఐఏఎస్ అధికారి భార్య అనుమానస్పద స్థితిలో మృతి చెందింది. ఐఏఎస్ అధికారి గుజ్జర కిషో భార్య సత్యదీపిక గొంతుకు ఇన్‌ఫెక్షన్ సోక డంతో గత నెల 31న ఆస్పత్రిలో చేర్పించారు. ఆమె మరుసటి రోజు చికిత్స పొందుతూ మరణించారు. ఆమె మృతి పట్ల బంధువులు అనుమానాలు వ్యక్తం చేస్తూ పటమట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు.కిషోర్‌కుమార్ ఏపీమిషన్ ఫర్‌క్లీన్ కృష్ణా కెనాల్ పీడీగా పనిచేస్తున్నారు.

# తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపట్టిన ప్రభుత్వం

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఏపీ ప్రభుత్వం తప్పుబట్టింది.వాస్తవ విరుద్ధ ప్రకటనలు, లెక్కలు తెర మీదకు తీసుకుని రావొద్దని ప్రభుత్వం స్పష్టం చేసిందిజ తన విన్నపం మేరకు చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిపివేశారని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు సరికాదన్న ఏపీ ప్రభుత్వం జగన్ హయాంలో అనుమతులు లేకుండా రాయలసీమ ఇరిగేషన్ లిఫ్ట్ ప్రాజెక్టును చేపట్టింది. జగన్ హయాంలోనే పనులు చేపట్టారు. సీమకు రోజుకు 3 టీఎంసీలు అంటూ గత ప్రభుత్వం హడావిడి చేసింది.



ఆదివారం భోగాపురం ఎయిర్‌పోర్టులో దిగిన తొలి ఎయిర్ ఇండియా విమానం

# మన సంబంధాలు బలోపేతం

>> తెలిపారు. ఈ మహాసభల్లో తనకు ప్రసంగించే అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలతో ఉగాది పండుగను మారిషస్‌లో ఘనంగా నిర్వహించుకుంటామని చెప్పుకొచ్చారు. మారిషస్‌లో జాతీయ సెలవు దినంగా ప్రకటించి ఉగాది పండుగను చేసుకుంటున్నామని వెల్లడించారు. భాష, సంస్కృతి కాపాడటం ప్రతి దేశం బాధ్యత మాత్రమే కాదని.. అవసరం కూడా అని సూచించారు. అచెంచలమైన ప్రపంచానికి మార్గదర్శిగా తెలుగు భాషను అందించారని వివరించారు. దేశంలో అత్యధికంగా మాట్లాడే మూడో భాషగా తెలుగు గుర్తింపు పొందిందని తెలిపారు. 50 దేశాల్లో తెలుగును ఎక్కువగా మాట్లాడుతుండటం భాషకు ఉన్న గొప్పదనానికి నిదర్శనమని చెప్పుకొచ్చారు. తెలుగు తమ సంస్కృతిలో అంతర్భాగంగా ఉందని తెలిపారు. ఇండియా, మారిషస్‌లను కలిపే సాంస్కృతిక బంధాలుగా తెలుగు ఉందని వివరించారు. ఈ మహాసభలు తెలుగు ప్రవాసాంధ్రులు, ఖండాల మధ్య అనుబంధాన్ని పెంపొందింపజేస్తుందని ధరమ్ బీర్ గోకుల్ వెల్లడించారు.

**ఆర్థిక అభివృద్ధిలో కీలకమార్పు:** 'మారిషస్ దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో కీలకమార్పు తీసుకురావడంలో తెలుగు సమాజం ఎంతో పాటుపడుతోంది. మారిషస్‌లో తెలుగు భాషను ప్రాథమిక, ద్వితీయ, తృతీయ భాషగా గుర్తించి విద్యాలయాల్లో బోధిస్తున్నాం. ఏపీ నవంబర్ 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని మారిషస్‌లో సాంస్కృతిక వేడుకగా నిర్వహించుకుంటారు. తెలుగు భాష విద్య సంస్కృతిని కాపాడటంలో మారిషస్ తెలుగు మహాసభ ముఖ్య పాత్ర పోషిస్తోంది. ప్రపంచంలో అత్యంత ఎత్తయిన 108 అడుగుల వేంకటేశ్వరస్వామి విగ్రహంతో ఆలయం మారిషస్‌లో ఉంది. మహత్తరమైన వేంకటేశ్వరస్వామి విగ్రహం ఆధ్యాత్మిక, భౌగోళికంగా, భిన్న ఖండాల భక్తులను ఏకం చేస్తోంది'ధరమ్ బీర్ గోకుల్ అని సూచించారు.

**జాతీయ ఐక్యత పెరిగింది:**'మహాసభలను ఘనంగా నిర్వహిస్తూ తెలుగుపై చూపుతోన్న అంకిత భావానికి ఆంధ్ర సారస్వత పరిషత్‌ను అభినందిస్తున్నా. ఈ మహాసభల్లో జరిగిన చర్చలు, ఫలితాలు ప్రపంచంలో తెలుగు గుర్తింపును బలపరుస్తాయి. భారత్, మారిషస్ దేశాలు పరస్పరం అసాధారణ నాగరికత అనుబంధం కలిగిఉన్నాయి. భారత్, మారిషస్ దేశాలు సాంకేతిక అభివృద్ధిలో పరస్పరం సహకరించుకుంటున్నాయి.ఇరుదేశాల మధ్య వైవిధ్యాన్ని పెంపొందిస్తే జాతీయ ఐక్యతను, పరస్పర అవగాహనను పెంపొందింపజేస్తాయి. మారిషస్ జాతీయ నిర్మాణంలో మారిషస్‌లోని తెలుగు సమాజం చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది' అని మారిషస్ దేశాధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ వ్యాఖ్యానించారు.

# నీళ్ల లెక్కలు త్వరలో అన్నీ బయటపెడతా!

>> స్పష్టం చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపకం వివాదం నేపథ్యంలో ఈ అంశం ఇప్పుడు చర్చనీయాంశమైంది. కాగా, రాష్ట్రం లో నీటి వనరుల నిర్వహణ, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతి (రాయలసీమ లిఫ్ట్, పట్టిసీమ వంటివి)కి సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టతనిచ్చే అవకాశం ఉంది. పోలవరం, వెలిగొండ వంటి మేజర్ ప్రాజె క్టులతో పాటు ఈ నీటి పంపకాలు ఏపీ రైతులకు కీలకం. చంద్రబాబు త్వరలో వివరణ ఇవ్వనుండడంతో ఈ అంశం మీద మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# రాష్ట్ర పండుగగా వడ్డే ఓబన్న జయంతి

**విజయవాడ,.జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఈ నెల 11వ తేదీన రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నట్టు బీసీ సంక్షేమ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఓబన్న జయంతిని అన్ని జిల్లా కేంద్రాల్లోనూ, అనంతపురం పట్టణంలో రాష్ట్ర స్థాయి జయంతిని నిర్వహించనున్నామన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆది వారం వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వరరావు నేతృత్వంలో వడ్డెర సామాజిక వర్గీయులు మంత్రి సవితను కలిసి, వడ్డే ఓబన్న జయంతిపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీల ఆత్మగౌరవానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తూ, విశ్వకర్మ, వాల్మీకి, కనకదాస, భగీరథ, వడ్డే ఓబన్న, గౌతు లచ్చన్న జయంతులను అధికారికంగా నిర్వహించామన్నారు. బీసీల ముద్దు బిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని ఈ నెల 11న రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నామన్నారు. అనంతపురం పట్టణంలో ఓబన్న రాష్ట్ర స్థాయి జయంతిని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఓబన్న జయంతికి రాష్ట్ర పండుగగా నిర్వహించేలా గతంలోనే కూటమి ప్రభుత్వం శాశ్వత జీవో జారీచేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. బ్రిటీష్ పాలకుల దౌర్జన్యానికి వ్యతిరేకంగా రేనాటి వీరుడు వడ్డే ఓబన్న చేసిన పోరాట పటిమను భవిష్యత్ తరాలవారికి తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయన జయంతి నిర్వహణను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయించా రన్నారు. వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండు గగా నిర్వహించడంపై ఆయన సామాజిక వర్గీయులు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సీఎంచంద్రబాబుకు,మంత్రి సవితకు ధన్యవాదాలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వరరావు, డైరెక్టర్లు, వడ్డెర సామాజిక వర్గీయులు పాల్గొన్నారు.

# అఖిల భారత రాష్ట్రీయ శైక్షిక మహాసంఘ్ డైరీ ఆవిష్కరించిన వెంకయ్య నాయుడు

**విజయవాడ.జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:**అఖిల భారత రాష్ట్రీయ శైక్షిక మహాసంగ్(ఎ.బి.ఆర్. ఎస్.ఎం.) 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ఆదివారం సాయంత్రం విజయవాడ ఆవిష్కరించారు. దేశవ్యాప్తంగా వివిధ విద్యాసంస్థల అధ్యాపకులతో ఏర్పాటు అయిన ఈ సంస్థ సభ్యుల వృత్తిపరమైన అంశాలు, శిక్షణ, సదస్సులు వంటి అనేక కార్యక్రమాలు చేపడుతుంది. విజయవాడ నగరం బందరు రోడ్డుని ఒక హోటల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎ.బి.ఆర్.ఎస్.ఎం. ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు ప్రొఫెసర్ రామిరెడ్డి, కార్యదర్శి ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం, ఈసీ సభ్యులు డా. బాలకృష్ణ, డా. జి.అనిత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 2036 ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం

>> సంస్థల నుంచి 58 జట్లు పాల్గొంటున్నాయి. సుమారు 1,000 మందికి పైగా క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ టోర్నీ ద్వారా భారతీయ వాలీబాల్‌లో ఉన్న అత్యుత్తమ ప్రమాణాలు, క్రీడా స్ఫూర్తి వెలుగులోకి వస్తాయని నిర్వాహకులు పేర్కొంటున్నారు.

## వారం - వర్జ్యం

05-01-2026, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం,పూర్వాషాఢ కార్తె
విదియ ఉ.9.59
పుష్యమి మ.1.29
వర్జ్యం : రా.1.41-3.13, 2)మ.2.50-3.35
దు.ము.12.36-1.21, సా.5.30-6.30
శుభసమయం : ఉ.9.45-10.30
రాహుకాలం – ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుగ్గా పాల్గొంటారు.

**వృషభం:** మీ మాటలకు వక్రభాష్యాలు చెప్పేవారు అధికంగా ఉంటారు. తగు జాగ్రత్తలు పాటించండి.

**మిథునం:**ప్రజా సంబంధాలు అధికంగా కలిగినటువంటి వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. సద్బుద్ధి అధికంగా ఉంటుంది.

**కర్కాటకం:**మీ ఆత్మ గౌరవానికి మచ్చ తేవడానికి ప్రత్యర్థులు చేసే ప్రయత్నాలు ఫలించవు. వెన్నునొప్పి బాధిస్తుంది.

**సింహం:** సనాతన విద్యల పట్ల ఆసక్తిని కనబరుస్తారు. ఒక సమస్య తీరితే మరో సమస్య పరిష్కరించుకోవలసి వస్తుంది.

**కన్య:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. మిత్రులకు మీ వంతు సహాయం అందిస్తారు. సంబంధబాంధవ్యాలు మెరుగుపడతాయి.

**తుల :** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:**దూర ప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. స్థిర భూముల క్రయ విక్రయాలు ప్రోత్సాహకరంగా వుంటాయి.

**ధనుస్సు:** ముఖ్యమైన కార్యక్రమాలు నెమ్మదిగా పూర్తి కాగలవు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**మకరం:**స్థిరాస్తి వివాదాలు, కోర్టుకేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. ఉద్యోగులకు బదిలీలు వుంటాయి.

**కుంభం:**ఒర్పు, నేర్పులతో ముఖ్య వ్యవహారాలు సానుకూల పరుచుకునే యత్నాలు చేస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మీనం:** మీ మనస్సులోని మాటను ఇతరులకు తెలియనివ్వకుండా జాగ్రత్త పడతారు. వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## "మన శంకరవరప్రసాద్" విజయవంతం కావాలని వేడుకున్నాం

తిరుమల, జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి: సినీనటుడు చిరంజీవి, నయనతార నటించిన 'మన శంకర వరప్రసాద్' చిత్రం ఈనెల 12న విడుదల కానుందని, ఆ చిత్రం విజయవంతం కావాలని ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు చిత్ర నిర్మాత సాహు గారపాటి, గేయ రచయిత రామజోగయ్యశాస్త్రి తెలిపారు. చిత్రం విజయవంతంకోసం ఆదివారం ఉదయం తిరుమలకు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నట్లు చెప్పారు. చిత్ర దర్శకుడు అనిల్ రావిపూడి నిర్మాతతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆదివారం సాయంత్రం 4గంటలకు చిత్రం ట్రైలర్ విడుదలైంది.

## ఆలయ గోపురం పైకెక్కిన నిందితుడికి రిమాండ్

తిరుమల, జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి: ఆధ్యాత్మికనగరం తిరుపతి నగరనడి బొడ్డున కొలువైన గోవిందరాజస్వామి ఆలయ మహాద్వార రాజగోపురంపైకి మద్యంమత్తులో ఎక్కిన నిందితుడు తిరుపతి(43)ని తిరుపతి తూర్పు పోలీసులు అరెస్ట్ చేశారు. ఆలయ తలుపులు మూసివేసిన తరువాత శుక్రవారం రాత్రి అనధికారికంగా ఆలయంలోనికి వెళ్ళి భక్తుల మనోభావాలు దెబ్బతీసేవిధంగా వ్యవహరించిన అతనిని అరెస్టేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, సిఐ శ్రీనివాసులు తెలిపారు. తిరుపతి నడిబొడ్డున మట్టు ప్రబలే కాపలాగా ఉన్న గోవిందరాజస్వామి ఆలయంలో భద్రత తీసికట్టుగా తయారవడం, శుక్రవారం రాత్రి ఆలయం తలుపులు మూసివేసిన తరువాత 11గంటల ప్రాంతంలో మద్యం మత్తులో ఉన్న తెలంగాణ నిజామాబాద్ జిల్లా కుర్మవాడ పెద్దమల్లారెడ్డికాలనీకి చెందిన "కుతడి తిరుపతి"(43) గోడదూకి గోపురంపైకి చేరి భయాందోళన గోల్పొందాడు. ఆలయ భద్రతకు భంగం వాటిల్లేలా ప్రవర్తించడంతో తిరుపతివాసులు తీవ్రంగా పరిగణించారు. అతనిని ఎట్టకేలకు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది త్రాళ్ళ సాయంతో క్రిందకు తీసుకురావడం జరిగింది. ఈ తప్పిదానికి కారణమైన టిటిడి విజిలెన్స్ పట్టాభిరెడ్డిపై చర్యలు తీసుకున్నారు. అతనిని ఆలయం నుండి తప్పించారు.

## హైకోర్టుకు చేరిన వేదిక్ వర్సిటీ రగడ

### రిట్ పిటిషన్ దాఖలుచేసిన మాజీ విసి

తిరుపతి, జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర వేదిక్ విశ్వవిద్యాలయంలో పలుఅంశాలపై రగడ హైకోర్టుకు చేరింది. ఇప్పటికే విసిగా అర్హతను తొలగించిన రాణి సదాశివమూర్తి హైకోర్టులో రిట్‌పిటిషన్ దాఖలు చేయడం సంచలనంగా మారింది. గత వైసిపి ప్రభుత్వంలో టిటిడి బోర్డు రాణి సదాశివమూర్తిని వేదిక్ వర్సిటీ విసిగా నియమించింది. ఆయనపై అప్పట్లోనే పలు ఆరోపణలు దుమారం రేపాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఆయనను విసిగా తొలగిస్తూ టిటిడి బోర్డు తీర్మానించింది. ఈ విషయంపై హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలుతో రాష్ట్ర ప్రభుత్వం, ఎక్స్‌ఆఫీషియో కార్యదర్శి, టిటిడి, సివిఎస్ఓ ప్రతివాదులుగా చేర్చారు. విసి పదవికి ఆయన అనర్హుడని విజిలెన్స్ నివేదిక ఆధారంగా తొలగించింది. ఆయన హైకోర్టును ఆశ్రయించడంతో ఏం జరగనుందనేది చూడాల్సిందే.

# ఉద్యోగుల హక్కులు పరిరక్షిస్తాం

**● ప్రభుత్వ ఉద్యోగులే ప్రభుత్వానికి వారధులు ● దేశానికి సందేశం ఇచ్చేలా బిసి, ఓబిసి ఉద్యోగుల సదస్సు నిర్వహణ: మంత్రి ఎస్.సవిత ● బిసిల రక్షణ కోసం 'బిసి రక్షణ చట్టం': మంత్రి కొల్లు రవీంద్ర**



సచివాలయం, జనవరి 4 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం బిసి ఉద్యోగులకు వెన్నుదన్నుగా ఉంటూ వారికి ఎంతో ప్రాముఖ్యాన్ని ఇస్తుందని రాష్ట్ర బిసి చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బిసి, ఓబిసి ఉద్యోగుల రాష్ట్ర మహాసభ కు మంత్రి సవిత ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిసి ఉద్యోగుల క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ దేశానికి మంచి సందేశం ఇచ్చేలా బిసి, ఓబిసి ఉద్యోగుల సదస్సు నిర్వహణ ఉందన్నారు. ఒక బిసి మంత్రిగా కార్యక్రమంలో పాల్గొనడం తనకు గర్వకారణమన్నారు. ఈ మహాసభను విజయవంతం చేసిన బిసి అసోసియేషన్ అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మం, గౌరవాధ్యక్షులు అప్పారావు సహా ఇతర బిసి నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే, సావిత్రిబాయి ఫూలే ఆశయాలను రాష్ట్రంలో అమలు చేసిన తొలి నాయకుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. బిసిలకు రిజర్వేషన్లు కల్పించి వారు రాజకీయంగా పారిశ్రామికంగా ఎదిగేలా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ ఒరవడిని కొనసాగిస్తూ బిసి ఉద్యోగుల పక్షపాతిగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగుల భయాలకు తావులేకుండా ప్రశాంతంగా పనిచేసే పరిస్థితి ఉందని భరోసా ఇచ్చారు. బిసి, ఓబిసి వర్గాల అభివృద్ధికి విద్యే కీలకమని, డిఎస్సీ, సివిల్ సర్వీసెస్ కోచింగ్‌లు, బిసి హాస్టళ్ళు, గురుకుల పాఠశాలల ఆధునికీకరణ ద్వారా ప్రభుత్వం మద్దతు ఇస్తుందన్నారు. ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతిని రాష్ట్రస్థాయిలో ఘనంగా నిర్వహించేలా ముఖ్యమంత్రితో చర్చిస్తానన్నారు. రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా బిసి,ఓబిసి ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా అమరావతిలో ఈ మహాసభ జరగడం చారిత్రాత్మకమన్నారు. గతంలో బిసిలపై జరిగిన ఆణచివేతకు ఈ సభ ధైర్యాన్ని ఇచ్చిందని, భవిష్యత్తులో బిసిల వైపు చూడాలంటే భయపడేలా బిసీల రక్షణ కోసం ప్రత్యేక "బిసి రక్షణ చట్టం" తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. బిసి ఉద్యోగులతో 26జిల్లాల కమిటీలను వేయడం అభినందించాల్సిన విషయమన్నారు. బిసి ఉద్యోగుల సంఘం నేత గుత్తుల వీరబ్రహ్మం మాట్లాడుతూ, రాష్ట్రంలో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్, రెగ్యులర్ విభాగాల్లో కలిపి 7లక్షల మంది బిసి ఉద్యోగులున్నారని తెలిపారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి ఏప్రిల్ 11ను ప్రభుత్వ సెలవుగా ప్రకటించాలని, బిసిలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు, క్రీమిలేయర్ తొలగింపు, బిసి అట్రాసిటి చట్టం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ముఖ్య కార్యదర్శి సత్యనారాయణ, బిసి, ఓబిసి ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ కేదారేశ్వరరావు, జనరల్ సెక్రటరీలు పి.శ్రీధర్, భూషణ్‌రావు, ట్రెజరర్ వై.శంకర్‌రావు, 26జిల్లాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# కరెంటు చార్జీలు తగ్గించేందుకు సర్కార్ కసరత్తు

**● సూర్యఘర్ పేదలకు వరం ● విద్యుత్ రంగాన్ని గత సర్కార్ నాశనం చేసింది: మంత్రి పార్థసారథి**



నూజివీడు, జనవరి 4 ప్రభాతవార్త: రాష్ట్రంలో రానున్న రోజులలో విద్యుత్ చార్జీలు మరింత తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. నూజివీడులోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం పత్రికా విలేఖరుల సమావేశంలో మంత్రి పార్థసారధి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చార్జీలు పెంచబోమనే మాటకు తాము కట్టుబడి ఉన్నామని, అంతేకాక ప్రస్తుతం ఉన్నా విద్యుత్ చార్జీలు తగ్గించేందుకు సిఎం చర్యలు తీకుంటున్నారన్నారు. ప్రజలకు మంచి చేసే తమ ప్రభుత్వం ట్రూ డౌన్‌తో రూ.4789 కోట్ల మేర విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా తగ్గించిందన్నారు. 2019 ముందు తమ ప్రభుత్వ సమయంలో వేలాది కోట్ల రూపాయలతో సోలార్, విండ్ పవర్ ప్లాంట్లు నెలకొల్పి రూ.2.49లకే విద్యుత్ అందిస్తామని కంపెనీలు ముందుకు వచ్చినా, కక్షపూరిత ధోరణితో గత ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. రూ.5.19, రూ.5.50ల అధిక రేట్లకు ఓపెన్ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలుకు అగ్రిమెంట్ కుదుర్చుకుని, విద్యుత్ భారాన్ని ప్రజల నెత్తిన వేశారన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం కారణంగా ట్రూ అప్ పేరుతో రూ.4,789 కోట్లు ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడిందన్నారు. ఆ భారం ప్రజలపై వేయకుండా తమ ప్రభుత్వమే భరిస్తుందని, తమ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సుపరిపాలనకు ఇది నిదర్శనమన్నారు. ఒక విజనరీ కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రజలకు సుపరిపాలన ఫలాలు అందుతున్నాయన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలిపేందుకు ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి బాటలో నిలిపేందుకు విదేశాల నుండి లక్షల కోట్ల రూపాయలతో పెట్టుబడి పెట్టేలా పారిశ్రామికవేత్తలను ఒప్పించి పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారని, వీటి ద్వారా లక్షలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు. సూర్య ఘర్ యోజన పథకం కింద పేదలకు సోలార్ విద్యుత్ యూనిట్లు అందిస్తున్నామన్నారు. రైతులు పొలాల్లో సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేసుకుంటే ప్రోత్సాహం అందిస్తామన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, గంజాయి నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని, గత ప్రభుత్వం పంచాయతీల నిధులు పంచాయతీ సిబ్బందికి తెలియకుండానే మాయం చేసిందన్నారు. ఉపముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని, రాష్ట్రంలోని గ్రామాలలో 5 వేల కిలోమీటర్ల మేర రోడ్లు, ప్రతీ ఇంటికీ త్రాగునీటి పైప్ కనెక్షన్ అందిస్తున్నారని మంత్రి పార్థసారధి వివరించారు.

# తిరుమల సమాచారం



## వేడుకగా కలహా శృంగార భరిత ఉత్సవం

తిరుమల, జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి: ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం తరువాత ఐదవరోజు ఆదివారం తిరుమలలో కలహ శృంగార భరితమైన ప్రణయ కలహోత్సవం జరిగింది. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి ఊరేగింపుగా ఆలయం మాఢవీధుల్లో ఉత్తరమాఢ వీధికి చేరుకున్నారు. అక్కడ వరాహస్వామి ఆలయం సమీపంలో అమ్మవార్లు, స్వామివారు ఎదురేగారు. ఆలయ అర్చకులు, పరిచారకులు స్వామి అమ్మవార్ల తరపున పూలబంతులను విసిరేసుకుంటూ స్వామివారిని నిందాస్తుతి చేసి పాశురాలను పారాయణం చేశారు. అమ్మవార్ల నుండి తప్పించుకుని ఆలయంలోనికి ఒకే పల్లకిలో వేంచేపు చేశారు. ఈ కార్యక్రమంలో జీయంగార్లు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొని ఆసక్తికర సన్నివేశాలను తిలకించారు.



వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లలో బారులు తీరిన శ్రీవారి భక్తులు

### వారాంతం.. వైకుంఠద్వారం

## కొండంతా భక్తజనం

### బారులు తీరిన భక్తులు... వెంకన్న దర్శనానికి 15గంటలు

తిరుమల, జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి: కొనసాగుతున్న వైకుంఠద్వార దర్శనాలు... ఆపై వారాంతం కావడంతో ఆదివారం కూడా తిరుమల కొండ భక్తులతో కిటకిటలాడుతోంది. ఉదయానికి భక్తుల క్యూలైన్లు శిలాతోరణం వద్దకు చేరాయి. సాధారణ సర్వదర్శనంలోనే భక్తులను అనుమతిస్తుండటంతో వైకుంఠ దర్శనానికి భారీగా భక్తులు తరలివస్తుండటంతో వెలుపల క్యూలైన్లలో నుండి భక్తులు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌కు చేరుకోవాల్సి వస్తోంది. ఆదివారం ఉదయానికి కూడా భక్తులతో ఎటుచూసినా జనసంద్రంగా మారింది. ఉదయం 5గంటలకు వైకుంఠం-1, 2లో కంపార్టుమెంట్లు నిండిపోయాయి. నారాయణగిరి ఉద్యానవనాల్లోని షెడ్లు నిండాయి. సర్వదర్శనానికి భక్తులు 20గంటలు నిరీక్షిస్తున్నారు. సాయంత్రానికి మరింతగా భక్తుల రద్దీ పెరిగినా దర్శనానికి 15గంటలు పట్టేసమయం మారింది. తిరుమల క్యూలైన్లలో ఉన్న భక్తులకు వైకుంఠం కంపార్టుమెంట్లలోని భక్తులకు శ్రీవారి సేవకులు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, టి, మజ్జిగ, పాలు, తాగునీరు పంపిణీ చేస్తున్నారు. ఆలయంలో త్వరగా క్యూలైన్లు కదిలేలా టిటిడి అడిషనల్ ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. సాయంత్రం వరకు 43వేల మంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు.



# రూ.కోటి విరాళమిచ్చే దాతలకు... ఏడాదిలో 3 రోజులు సుప్రభాతసేవ, విఐపి బ్రేక్ దర్శనాలు

తిరుమల, జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి: అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి కోటి రూపాయలు విరాళాలిచ్చే దాతలకు తిరుమల తిరుపతి దేవస్థానం పలు ప్రయోజనాలు చేకూరుస్తోంది. భారీ మొత్తంలో భూరీగా విరాళాలిచ్చిన దాతలకు జీవితకాలంలో దాతతోబాటు మరో నలుగురికి ప్రతి ఏడాదిలో మూడురోజులు సుప్రభాతసేవ దర్శనాలు, మూడురోజులు విఐపి బ్రేక్ దర్శనాలు, నాలుగురోజులపాటు సుపథం ప్రవేశ దర్శనం ద్వారా ఆ దేవదేవుని దర్శనం చేసుకునే వెసలుబాటు కల్పించారు. ఈ ప్రయోజనాలతో బాటు ఒకసారి 10 పెద్ద లడ్డూలు, 20 చిన్నలడ్డూలు, ఒక దుప్పట, రవికె, 10 మహాప్రసాదం ప్యాకెట్లు బహుకరిస్తారు. ఏడాదిలో ఒకసారి దాతలైన భక్తులకు వేద ఆశీర్వచనం వంటి సౌకర్యం పొందవచ్చు. తిరుమలలో 3వేల రూపాయలు అద్దెతో కూడిన వసతి గదుల సదుపాయం మూడురోజులు కల్పిస్తారు. జీవిత కాలంలో దాతకు ఒకసారి ఐదు గ్రాముల బంగారు డాలర్, 50గ్రాముల వెండిడాలర్‌ను తగిన ఆధారాల్నికార్యాలయంలో చూపి పొందవచ్చు.

### మదినిండా దేవదేవుని దర్శనం

ఒక్కసారి గోవింద.. గోవిందా... నామంతో మనస్ఫూర్తిగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని మదిలో తలచుకుని మొక్కుకుంటే తమ కష్టాలు తీరిపోతాయని హిందూ భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆనందనిలయంలో కొలువైనా వేంకటేశ్వరస్వామిని ఎన్నిసార్లు దర్శనం చేసుకున్నా మళ్ళీ మళ్ళీ ఆ దివ్యమంగళరూపాన్ని చూడాలనే తాపత్రయం భక్తులకు కలుగుతుంది. సామాన్యభక్తులు ఆ దేవుని క్షణకాల దర్శనం కోసం పరితపిస్తుంటే ధనవంతులైన ,కోటీశ్వరులైన భక్తులకు, దాతలకు తిరుమల తిరుపతి దేవస్థానం బహుళ ప్రయోజనాలు చేకూరుస్తోంది. గతంలో కోటి రూపాయలు, దాతలు 1.50 కోట్ల రూపాయలు విరాళమిస్తే వారికి ఏడాదిలో ఆరు మందికి ఉదయాస్తమాన సేవదర్శనం టిక్కెట్ (తెల్లవారుజామున సుప్రభాతం నుండి సాయంత్రం సహస్రదీపాలంకారసేవ వరకు) ఆలయం లోపల కులశేఖరపడివద్ద నుండి వేంకటేశ్వరస్వామి కొలువైన ముందుకు వెళ్ళి తనివితీరా దర్శనం చేసుకునే వెసలుబాటు కల్పించింది. అంతేగాక ఆ భక్తులకు సుప్రభాతం, తోమాల, అర్చన సేవలు కొందరు గృహస్థభక్తులు, విఐపి బ్రేక్‌కు మరికొందరు గృహస్థభక్తులను దాత తీసుకెళ్ళే ప్రయోజనం ఉండేది. ఆ విరాళాల్లో కొంత మార్పుచేసి కోటి రూపాయలు విరాళమిస్తే ఆ దాతలకు ఏడాదిలో మరిన్ని ప్రయోజనాలు, దేవుని దర్శనం, వసతి, ప్రసాదాలు అందించే దిశగా కార్యాచరణ రూపొందించి అమలుచేస్తారు. తిరుమలలో ప్రత్యేక ఉత్సవాలు జరిగే రోజుల్లో మినహాయించి మిగిలిన రోజుల్లో కోటి విరాళమిచ్చిన భక్తులు తమకు కల్పించిన ప్రత్యేక సౌకర్యాలను సద్వినియోగం చేసుకునే వెసలుబాటు కల్పించారు.

### రూ.కోటి విరాళాలివ్వాల్సిన పథకాలు

దాతలు కోటిరూపాయలు విరాళాలివ్వాల్సిన టిటిడి ట్రస్ట్‌లలో కాటేజీ డొనేషన్ స్కీం, ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్, ఎస్వీ విద్యాదాన ట్రస్ట్, బర్డ్ ట్రస్ట్, ఎస్వీ అన్నదాన ట్రస్ట్, ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్, ఎస్వీ సర్వశ్రేయాస్ ట్రస్ట్, ఎస్వీ వేదపరిరక్షణ ట్రస్ట్, శ్రీవాణి ట్రస్ట్, ఎస్‌విబిసి ట్రస్ట్, బాలాజీ ఆరోగ్యవరప్రసాదిని స్కీమ్‌లకు దాతలు విరాళాలు చెల్లించి సౌకర్యాలను పొందవచ్చని టిటిడి తెలిపింది. దాతలు టిటిడి వెబ్‌సైట్ "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. టిటిదేవస్థానమ్స్.ఎపి.జివొవి,ఇన్"లో ఆన్‌లైన్ ద్వారా విరాళాలు చెల్లించవచ్చు. ఆఫ్‌లైన్‌లో దాతలు విరాళాలను ఇఒ టిటిడి పేరున డిడి, చెక్‌లను తిరుమలలోని దాతల విభాగంలో (డోనార్‌సెల్) అందజేయవచ్చు.

## మార్చి 3న సంపూర్ణ చంద్రగ్రహణం

# శ్రీవారి ఆలయం మూత

తిరుమల, జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి: సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీ మంగళవారం 10.30 గంటలు పాటు తిరుమలేశుని ఆలయాన్ని మూసివేస్తున్నారు. ఆరోజు సాయంత్రం 3.20గంటల గంటలకు గ్రహణం ప్రారంభమై సాయంత్రం 6.47గంటలకు పూర్తవుతుంది. సాధారణంగా గ్రహణ సమయానికి ఆరుగంటలు ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. మార్చి 3వ తేదీ ఉదయం చంద్రగ్రహణం ప్రభావంతో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 7.30గంటల వరకు శ్రీవారి ఆలయ తలుపులు మూసివేసి అన్ని దర్శనాలను రద్దుచేశారు. సాయంత్రం 7.30గంటలకు ఆలయం తలుపులు తెరచి శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం రాత్రి 8.30 గంటలకు శ్రీవారి భక్తులకు స్వామివారి దర్శనం పునఃప్రారంభమవుతుంది. ఆరోజు ఆలయంలో జరగాల్సిన అష్టదళ పాద పద్మారాధన సేవ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది. దేశవిదేశాల్లో ఉన్న శ్రీవారి భక్తులు గమనించి తిరుమల యాత్ర ప్రణాళికలు రూపొందించుకోవాలని టిటిడి కోరింది.

## రేపు తిరుమలకు మారిషస్ అధ్యక్షుడు రాక



తిరుమల, జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి: మారిషస్ దేశ అధ్యక్షుడు ధరంబీర్‌గోకుల్ రెండురోజుల తిరుపతి జిల్లా పర్యటనకు మంగళవారం సాయంత్రం తిరుపతికి విచ్చేస్తున్నారు. ఆయన 6, 7తేదీల్లో శ్రీకాళహస్తి ఆలయం, తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రముఖుని పర్యటనతో తిరుపతి జిల్లా యంత్రాంగం ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేపడుతోంది. జిల్లా ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్ ఎన్.మౌర్య, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఇతర ఉన్నతాధికారులు కలసి ఆదివారం భద్రత, ప్రోటోకాల్ ఏర్పాట్లపై సమీక్షించారు. అందరూ కలసికట్టుగా పర్యటనను విజయవంతం చేయాలని, విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని మౌర్య సూచించారు.

# ఖాళీ మద్యం సీసాలెలా వచ్చాయి!?



## ఎవరిదీ పాపం?

**పుణ్యక్షేత్ర పవిత్రతను దెబ్బతీస్తున్న మందుబాబులు**

**ఆరా తీస్తున్న పోలీసులు, విజిలెన్స్ అధికారులు**

తిరుమల, జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి: పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల పవిత్రతను మంటగలుపుతున్న పాపం ఎవరిదనే వెదికి పట్టుకోవాల్సిన అవసరం పోలీసులు, టిటిడి విజిలెన్స్‌పై ఉంది. తరచూ తిరుమలకు మద్యం బాటిళ్ళతో రావడం, మాంసాహార భోజనాలు తీసుకురావడం పట్టుబడటం వంటి ఘటనలు జరిగిపోతున్నాయి. ఇప్పుడు తిరుమల బాలాజీనగర్ ప్రాంతంలోని ఖాళీస్థలంలో కొన్ని మద్యం ఖాళీ సీసాలు, శీతల పానీయాల సీసాలు పడిఉండటంతో పెద్ద కలకలం రేపింది. ఆదివారం ఉదయం కొందరు యాత్రికులు గమనించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశారు. ఖాళీస్థలంలో ముళ్ళచెట్ల మధ్య ఖాళీ సీసాలు పడేసింది ఎవరు, అక్కడకు ఎలా తీసుకువచ్చారనేది ఇప్పుడు తేల్చాల్సిన అసలు విషయం. తిరుమలను పూర్తిగా మద్యం, మాంసం, ధూమపానం రహిత క్షేత్రంగా తీర్చిదిద్దాలనే ఆశయంతో దేవాదాయశాఖ చట్టం తీసుకువచ్చింది. ఈ చట్టం అమలు పటిష్టంగా జరుగుతున్నా కొందరు నిబంధనలకు తిలోదాకాలిచ్చేస్తున్నారు. ఆర్టీసి బస్సుల్లో, ప్రైవేట్ ట్యాక్సీల్లో మద్యం సీసాలు తిరుమలకు తీసుకువస్తున్న వారెవరనేది ఇప్పటికే పోలీసులు సమాచారం సేకరించారు. టిటిడి విజిలెన్స్ కూడా ఈ విషయంపై తీవ్రంగానే సెర్చ్‌ఆపరేషన్ మొదలుపెట్టింది. తాజాగా ఆదివారం ఉదయం బాలాజీనగర్ ప్రాంతంలో ఖాళీ మద్యం సీసాలు ఉండటంతో పెద్ద దుమారం రేగింది. తిరుమల పవిత్రతను కాపాడటంలో టిటిడి ఉద్యోగులు కీలకం. మరీ ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులు, కొందరు మఠాల సిబ్బంది కూడా అలిపిరి తనిఖీ కేంద్రంలో తనిఖీలకు అతీతులుగా మారారు. ట్యాక్సీల్లో ప్రయాణించినా, సొంత వాహనాల్లో వచ్చినా, ఆర్టీసి బస్సుల్లో కార్మికులు తిరుమలకు వస్తున్నా వారంతా ఐడి కార్డులు ధరించి బస్సుల నుండి తనిఖీలకు వెళ్ళడంలేదనేది భక్తుల్లోనూ వ్యక్తమవుతున్న విమర్శలు. తిరుమలకు మద్యం సీసాలతో వస్తున్న వారిని పట్టుకోవడం ఇప్పుడు అటు పోలీసులకు ఇటు విజిలెన్స్‌కు సవాల్‌గా మారింది. మరీ ఈ ఖాళీ మద్యం సీసాలు అక్కడ ఎలా వచ్చాయనేది సిసికెమెరాల ఫుటేజీలు పరిశీలిస్తున్నారు. తిరుపతి, తిరుమల పోలీసులు పవిత్రతకు ప్రాధాన్యతనిచ్చి కాపాడటంలో చిత్తశుద్ధితో ఉన్నామనే ప్రకటన చేశారు.

# శ్రీవారి దర్శనంతో సకల శుభాలు: ప్రముఖులు



తిరుమల, జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ధనుర్మాసంలో వైకుంఠద్వారంలో దర్శించుకుని ఆశీస్సులు అందుకోవడంతో సకల శుభాలు కలుగుతాయని ప్రముఖులు విశ్వాసం వెలిబుచ్చారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం నైవేద్య విరామసమయంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు, రాజస్థాన్ మంత్రి కృష్ణకుమార్, కేంద్ర సహాయమంత్రి ప్రతాపవరావు జిజాదవ్, విశ్రాంత డిజిపి ఆర్‌పి ఠాకూర్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం వేదాశీర్వచనం, శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# దేవుని చెంత ఒక్కటయ్యే జంటలు...



## ఆన్‌లైన్‌లోనే బుకింగ్!

**కల్యాణ వేదికలో సకల సౌకర్యాలతో ఉచిత వివాహాలు**

తిరుమల, జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి: నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమలకొండపై ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఆయన చెంత పేద, మధ్యతరగతి వర్గాల యువతీయువకులు ఉచితంగా కల్యాణాలు చేసుకునేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కల్యాణవేదిక ఉంది. పాపవినాశనమ్ మార్గంలో అత్యాధునిక సౌకర్యాలతో కల్యాణవేదికను నిర్మించి అందులో అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. ఇందుకు తెలుగురాష్ట్రాల నుండేగాక దేశం నలుమూలల నుండి కూడా యువతీయువకుల కుటుంబాలు ఆన్‌లైన్‌లోనే వారివారికి ఇష్టమైన తేదీల్లో బుక్ చేసుకునేలా అవకాశం ఉంది. తిరుమలలో టిటిడి నిర్వహిస్తున్న ఉచిత వివాహాలకు నూతన వధూవరుల నుండి విశేష స్పందన లభిస్తోంది. 2016 ఏప్రిల్ 25నుండి 2025 తాజా సమాచారం మేరకు 36 వేలకు పైగా జంటలకు వివాహాలు అయ్యాయి. ఇందులో పురోహితుడు, మంగళవాయిద్యంతోబాటు పెళ్ళిసమయంలో పసుపు, కుంకుమ, కంకణంను టిటిడి ఉచితంగా అందిస్తుంది. వివాహానికి అవసరమైన సామాగ్రిని వధూవరులే తీసుకురావాల్సి ఉంటుంది. వివాహానికి వధూవరుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరుకావాల్సి ఉంటుంది. పెళ్ళికి రాలేని సందర్భంలో అందుకు సంబంధించి ఆధార పత్రాలను సమర్పించాలి. వివాహానంతరం పెళ్ళి కుమారుడు, పెళ్ళి కుమార్తెబాటు ఇరువురు తల్లిదండ్రులను 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల ద్వారా ఆరుమందికి సుపథం క్యూలైన్ ద్వారా ఉచితంగా శ్రీవారి దర్శనం కల్పిస్తారు. దర్శనానంతరం ఆరుమందికి 6 ఉచిత లడ్డూలు కౌంటర్లలో అందుకోవచ్చు.

తిరుమలలోని కల్యాణవేదికలో పెళ్లిచేసుకోవాలనే యువతీ యువకులు ఉచిత వివాహాలు చేసుకునేందుకు ఆన్‌లైన్‌లోనే కల్యాణవేదిక స్లాట్స్ బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. 2016 మేనెల నుండి నూతన వధూవరులకు టిటిడి కల్పించింది. ఆయా ప్రాంతాల్లోని నెట్‌సెంటర్‌లలో టిటిడి హెచ్‌టిటిపిఎస్://టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఓవి.ఇన్ ద్వారా బుక్‌చేసుకోవాలి. కరెంట్ బుకింగ్, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే జంటలు తప్పనిసరిగా హిందూ మతస్థులై ఉండాలి. వధువుకు 18 సంవత్సరాలు, వరునికి 21 సంవత్సరాలు నిండి ఉండాలి. ద్వితీయ వివాహాలు, ప్రేమ వివాహాలు జరుపబడవు. ఇతర వివరాలకు 0877-2263433 నంబర్‌కు సంప్రదించాలి.

వార్త

జాతీయ ప్రగతి అంటే శక్తుల శ్రమ, శక్తి, నిజాయితీ. జాతీయ పతనం అంటే వ్యక్తుల సోమరితనం, స్వార్థం, దుర్గుణం.

న-ఖలీల్ జిబ్రాన్

# మదురో బందీ.. దురాక్రమణే!

'కుక్కను చంపాలంటే దానికి పిచ్చిదని పేరు పెట్టాలని' సామెత ఉండనే ఉంది. ఇప్పుడు వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో విషయంలో శ్వేత సౌధాధిపతి ట్రంప్ అదే చేశాడు. తొలుత మదురోను 'నార్కోటిక్ టెర్రరిస్ట్'గా అభి వర్ణించారు. వెనిజులా అనగానే ప్రపంచంలోనే అతిపెద్ద చమురు బావులున్న దేశం. ఇప్పటికే 200ఏళ్లకు పైగా సరిపడ చమురు నిల్వలున్న అమెరికా వెనిజులా చమురు సంపద కోసం తహతహ లాడుతోంది. ఆ నేపథ్యంలోనే తొలుత మదురోను డ్రగ్స్ రాకెట్‌కు పరోక్షంగా మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. గత నెల రోజులుగా కన్నేసి ఉంచిన అమె రికన్ గూఢచారులు మదురో కిడ్నాప్‌కు మార్గం సుగమం చేశారు. ఉన్నట్టుండి శుక్రవారంరాత్రి ఒక్కసారిగా అమెరికన్ సైన్యం వెనిజులా రాజధాని కరాకస్‌పై బాంబులు దాడి చేసింది. గుళ్ల వర్షం కురిపించింది. మొత్తం కరెంటు ఆపేసి ఆపరేషన్ నిర్వహించిన అమెరికన్ బలగాలు ఏకంగా మదురో నిద్రిస్తున్న గదిలోకి ప్రవేశించి ఆయనను ఆయన పట్ట మహిషి సిరియా ఫ్లోర్స్‌ను కూడా అమెరికన్ కమాండోలు బందీగా తీసుకెళ్లారు. అర్ధరాత్రి ఒంటిగంట నాలుగు గంటల మధ్య ఈ ఆపరేషన్ జరిగింది. కరాకస్‌పై అమెరికన్ సైన్యం భీకరదాడులు చేసింది. వెనిజులాను ఆక్రమించి, తన ఆధిపత్యంలోకి తీసుకోవడంగానీ, తన అనుయాయుల్ని అక్కడ ప్రతిష్ఠించడం కానీ ప్రణాళికలు సిద్ధం చేస్తూనే రెండునెలలు దాడి తప్పదని సంకేతాలు పంపారు. ఒకపక్క వెనిజులాను హెచ్చరిస్తూనే ట్రంప్ తన వ్యూహం తాను పన్నారు. వెనెజులా సార్వభౌమత్వంపై అమెరికా దాడి చేసిందని లోకమంతా విమర్శిస్తోంది. ఈ సంఘటనను ఖండిస్తున్నాయి. కొన్నిదేశాలు ఈ చర్యను సైనిక దుశ్చర్యగా వర్ణిస్తున్నాయి. అంతర్జాతీయ చట్టాలను అమెరికా ఉల్లంఘించిందని రష్యా భావన. అవసరమనుకుంటే అమెరికా వెనిజులా మధ్య తాము సయోధ్య చేకూరుస్తామని స్పెయిన్ దేశం ముందుకు వచ్చింది. వెనిజులాతో చైనా వ్యూహాత్మక భాగస్వామి. కాగా చైనా ప్రస్తుత పరిస్థితుల్లో ఖండించి ఊరుకుంది. వెనిజులాలో తమ దేశ అధ్యక్షుడిపై ఎన్ని వ్యతిరేకతలున్నా మదురోను కిడ్నాప్ చేయడాన్ని ఆ దేశ ప్రజలు జీర్ణించుకో లేకపోతు న్నారు. సాధారణంగా అమెరికా ఇతర దేశాలపై ఆధిపత్యం సంపాదించాలన్న సామ్రాజ్యకాంక్ష కలిగి తమకు కలిసి రాని దేశాలపై తరచు దాడులు చేయడం దాని నైజం. తాజా పరిస్థితుల్లో నోబెల్ బహుమతి గ్రహీత మరియా మచాడోను వెనిజులా పీఠం మీద కూర్చోబెట్టాలని ట్రంప్ ప్రణాళిక.

నిజానికి ఆమె మదురోకు వ్యతిరేకంగా పోరాడిన ఉక్కు మహిళగా పేరుంది. ప్రజల్లో పలుకుబడి ఉన్న నాయకురాలు కనుక ప్రజల్లో వ్యతిరేకత ఉండకపోవచ్చు అన్నది ట్రంప్ అభిప్రాయం. ఆమె ఇంతవరకు మదురో కిడ్నాప్ సంఘటనపై నోరు మెదపలేదు. మదురో తన కిడ్నాప్‌కు ముందే దేశంలో అత్యయిక పరిస్థితిని విధించారు. ఉరుములులేని పిడుగులా అమెరికా సైన్యం వెనిజులాపై దాడికి దాడులకు దిగింది. సైనిక స్థావరంలో పొగ, అంధకారం అలుముకున్నాయి. కారకాసులోని లొకార్లోటా, ఫ్యూర్టే లియునా మిలటరీ చేసే లాగ్ వైరా నౌకాశ్రయం, అనేక ఇతర సైనిక స్థావరాలు పై అమెరికా దళాలు దాడులు చేశాయి. మదురో దంపతులను యుద్ధ నౌకపై అమెరికాకు తరలించారు.

వెనిజులాలో సురక్షితంగా అధికార బదిలీ జరిగే వరకు అక్కడ తమ పర్యవేక్షణ కొనసాగుతుందని మాత్రం ట్రంప్ స్పష్టం చేసారు. వెనిజులాలో అమెరికా చమురు కంపెనీలే వాణిజ్య వ్యవహారాలను నిర్వహిస్తాయని ఆయన చెప్పకనే చెప్పారు. వెనిజులా ఆపరేషన్‌ను ట్రంప్ స్వయంగా వీక్షిస్తూ సంతృప్తి పొందారు.'సెకండ్ల వ్యవధిలోనే ఉక్కు తలుపులను పగలకొట్టడం తాను ఎప్పుడూ చూడలేదని' అంటూనే అంతే అమితవేగంగా అమెరికన్ సైన్యం తమ అభీష్టాన్ని నెరవేర్చిందని కితాబిచ్చారు. ఈ దాడిని ప్రపంచ దేశాల్లోని కమ్యూనిస్టు పాలకులు, పార్టీలు తీవ్రంగా ఖండించాయి. మాదకద్రవ్యాల సాకుతో అమెరికా వెనిజులాను అనేకసార్లు మందలించింది. మాదకద్రవ్యాల సరఫరాను అడ్డుకోవాలని అమెరికా వెనిజులాను కోరుతూనే ఉంది. ఈలోగానే తూర్పు పసిఫిక్, కరీబియన్ సముద్ర జలాల్లో సైన్యాన్ని మొహరించింది. 35 వెనిజులా నౌకలపై అమెరికా దాడులు చేసి 115 మందిని చంపేసింది. డ్రగ్స్ నిరోధానికి ఏం చేయాలో పరస్పర చర్చల ద్వారా నిర్ణయించుకుందామని గత జులైలో మదురో ఓ ఇంటర్వ్యూలో అమెరికాకు పిలుపునిచ్చారు. అయినా ఆగస్టులోనే కరీబియన్ సముద్రంలో భారీగా సైన్యాన్నీ మోహరించింది. తదనంతర పరిణామాల్లో మదురో తమ మాట ఖాతరు చేయడంలేదని భావించి, వెనిజులాను స్వాధీనం చేసుకో వాలని నిర్ణయానికి ట్రంప్ నిర్ణయించారు. మదురో దంపతుల అరెస్ట్ వెంటనే ట్రంపు మహదానంద భరితుడై వెనిజులా ఉపాధ్యక్షుడు సమన్వయంతో రక్షణ కార్యదర్శి పీతే హేగ్ పెట్, విదేశాంగ కార్యదర్శి మార్కో రోహి యోలను నేతృత్వంలో ఒక బృందం వెనిజులా ప్రభుత్వాన్ని తాత్కాలికంగా నడుపుతుందని ట్రంపు నిర్దేశించారు. 2000 సంవత్సరంలోనే మదురో,ఆయన శ్రీమతిపై న్యూయార్క్ ప్రభుత్వం నార్కో టెర్రరిజం కుట్ర అభియో గాలను మోపింది. ఈ కారణంగా అమెరికా చట్టాల ప్రకారం న్యూయార్క్ కోర్టులోనే విచారించనున్నట్లు అమెరికా అటార్నీ జనరల్ పామ్ బోండే వివరించారు. ఏది ఏమైనా అగ్రరాజ్యం అత్యంత చమురు సంపన్న దేశం పైన కన్నేసి, తన కనుసన్నలలో మెలిగే ప్రయత్నం సఫలీకృతమైంది. సామ్రాజ్యవాదం అంటే ఇదే మరి!

మీరు తప్ప మీకు శాంతిని ఎవరూ ప్రసాదించలేరు. సిద్ధాంతాలు పాలనలో విజయాన్ని సాధించినప్పుడే మీకు మానసిక శాంతి లభిస్తుంది.



ఎమర్సన్

నిన్ను నీవు కనుగొనడానికి- మార్గం ఇతరుల సేవలో నిన్ను నీవు మరిచిపోవడమే.



మహాత్మా గాంధీ

## ప్రజావాక్కు



### అనాగరిక పద్ధతులను మానాలి

అన్యాయంజరిగితేన్యాయంజరిగేలా చర్యలు తీసుకోవాలి. అవినీతి జరిగితే సంబంధించిన వ్యవస్థలచే నిజం ఏమిటోతెలుసుకుని చట్టప్రకారం శిక్షలువేయాలి. రాష్ట్రాలను, దేశాన్నిఅనేక పార్టీలుఎన్నికలలో గెలిచి పదవులు చేపడతాయి. పార్టీలు, పదవులు శాశ్వతంకావు. ప్రజాక్షేమం దానికితగ్గ సంక్షేమం సమకూర్చడమే పాలకులవిధి. నాయకులు గతప్రభుత్వ విధానాలను ఏలాగైనా విమర్శించవచ్చును.అవినీతి పరులను శిక్షించేదిఒక్కన్యాయ వ్యవస్థ మాత్రమే.ఈక్రమంలో నాయకులు ఒకరినొకరు అసభ్యపదజాలంతో,అనాగరిక పద్ధతులలోవేదికల మీద మాట్లాడడం మంచిదికాదు.ఉరితీస్తాం.రాళ్లతోకొట్టి చంపొచ్చు అంటూ మాట్లాడటంమానుకోవాలి.అప్పుడే సభ్య సమాజంలో పాలకులకుఅత్యంత గౌరవం దక్కుతుంది.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### కొత్త ఏడాదిలో డీ.ఎస్సీపై నిరుద్యోగుల ఆశలు

తెలంగాణలో 2024 డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 11వేల టీచర్ పోస్టులు త్వరితగతిన భర్తీ చేసిన ప్రభుత్వం మరో 6వేల టీచర్ పోస్టులు భర్తీ చేయుటకు మరో నోటిఫికేషన్ జారీ చేస్తామని గత డీఎస్సీ పూర్తిచేసే సమయంలో ప్రకటించారు. కానీ ఇప్పటివరకు మరొక నోటిఫికేషన్ జారీ కాలేదు. గత డీఎస్సీ నోటిఫికేషన్ జారీ అయి దాదాపు రెండు సంవత్సరాలు అవుతోంది. పదవి విరమణ ద్వారా ఏర్పడినఖాళీలు ప్రమోషన్స్ ద్వారా ఏర్పడినఖాళీలు కలిపి దాదాపు 12 వేల టీచర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి. 8 వేల ఎస్జీటీ పోస్టులు 4 వేల స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ప్రస్తుతం ఖాళీలు ఉన్నాయి.

- రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

### తెలుగుభాషకు కృషి చేయాలి

భారతీయ రైల్వేశాఖ కొత్తగా రెండుస్లీపర్‌క్లాస్‌తో వందే భారత్‌రైళ్లను ప్రవేశపెట్టనున్నట్లు ఆ శాఖ మంత్రివర్యులు ప్రకటించారు. వందే భారత్‌లో ఉన్న రెండు తరగతుల ధరను సామాన్యులే కాకుండా, అత్యవసరం కానిచో జీతగాళ్లుకూడా భరించే అవకాశంలేదు. ఈనేపథ్యంలో స్లీపర్ తరగతితోఉన్న వందేభారత్ రైలు టికెట్‌ఛార్జీ, ప్రయాణం చాలా ఉపయోగపడుతుంది. అత్యంత సాంకేతికతతో, సత్వరంగమ్యం చేరే సదుపాయం కలుగుతుంది.

-బి.మేఘనాధం, విశాఖపట్నం

### మన భాషను మనమే అభివృద్ధి చేయాలి

మన మాతృభాష తెలుగు ప్రాముఖ్యాన్ని పెంచే పుస్తక మహోత్సవాలు, భాషాభివృద్ధి సభలు జరుగుతున్న సందర్భాల్లో మనంహాజరుకాకపోవడం కన్నా దాన్నిమనం,మనపిల్లలు ఆంగ్లంతో పాటు మాతృభాష మరింత పట్టు వచ్చేట్లు ఇంటి వద్ద నేర్పించాలి. ఉపాధి దృష్టిలో పరీక్షలకోసం ఆంగ్లం అవసరమైన ,తెలుగులో కూడా పరిజ్ఞానం విషయాలను మనస్సులో అర్థం చేసుకునేందుకు సులువుగా ఉంటుంది.ఆచరణమనం చేసి వారసులుకూడా దీన్నితప్పక మక్కువ పెంచాలి. దీనివల్ల అనువాద ప్రక్రియ సులువుగా ఉంటుంది.సాహిత్యంలో అనువాదం గొప్పది. గావున భాషల్లో తేడాను , మన భాషను మనమే అభివృద్ధి చేయడం విద్యావంతులు, తల్లి తండ్రులు బాధ్యత వహించాలి. మన మొక్కలకు మనం నీరుపోసి పెంచినట్లు .

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

### విలువలను రక్షించే విధానాలు కావాలి

రాజ్యాంగ విలువలు రక్షించబడిన రాజ్యం విధానాలు కావాలి. తెలంగాణ రైజింగ్ మీద గాని బంగారు తెలంగాణ మీద గాని నమ్మకం లేదు గాని సమగ్ర అభివృద్ధి చెందిన జీవన ప్రమాణాలు మెరుగుపడిన రాజ్యం మాత్రంకావాలి. పాలమూరు ప్రజల గోస తీరాలిఉత్తరాంధ్ర ప్రజల గోసకూడా తీరాలి. రాయలసీమ కూడా సమగ్ర అభివృద్ధి సాధించాలి అప్పుడు మాత్రమే విలువైన ప్రజాస్వామిక రాష్ట్రాలు పాలన చేయడం సుసాధ్యం అవుతుంది. అభివృద్ధి పేరిట ఆరావలి ప్రాంతంలో జరుగుతుంది ఏమిటి? ప్రపంచానికి అమెజాన్ అడవులు ఎలాగో అలాగే ఆరావలి. సుందర్ బన్ అడవులు అయితే వాటిని రక్షించుకోవాలి. అభివృద్ధి పేరిట సహజ సిద్ధమైన ప్రకృతి వనరులను నాశనం చేయని ప్రభుత్వ విధానం కావాలి.

- భారత అవినాష్, జనగామ

### సామాజిక బాధ్యత

ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం కోసం ఎంతోమంది వస్తుంటారు. వారితోపాటు వారి కుటుంబసభ్యులు, బంధువులు వస్తుంటారు. కొందరు ఆరుబయట నిద్రిస్తూ, తిని తినక ఎన్నో ఇబ్బందులు పడుతుంటారు. వారిలో చాలామంది పేదరికం వల్ల భోజనం కొనలేని పరిస్థితిలో ఉంటున్నారు. వారికి పట్టెడన్నం పెట్టాలి. కొన్ని స్వచ్ఛంద సంస్థలు, దాతలు ఇప్పటికే అన్నదానం చేస్తున్నారు కానీ సరిపోవడంలేదు.ఇలాంటి వారికి సహాయం చేయడం మనందరి సామాజిక బాధ్యత.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సుస్థిరాభివృద్ధితో లక్ష్య సాధన!

**పర్యావరణ వ్యవస్థల క్షీణతతో సహజ నీటినిల్వ, శుద్ధీకరణ సామర్థ్యం తగ్గిపోతుంది. నీరు, పారిశుద్ధ్య ఫలితాలను సంస్థాగత, పాలన సవాళ్లు ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. నీటి నిర్వహణలో బహుళ మంత్రిత్వ శాఖలు, విభాగాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ రంగాలు, స్థాయిలలో సమన్వయం పరిమితంగానే ఉంది. నీటి సరఫరా, పారిశుద్ధ్యం, మురుగునీటి శుద్ధి కోసం మౌలిక సదుపాయాల విస్తరణ, నిర్వహణకు నిరంతర పెట్టుబడి అవసరం. నిధులు కొరత మరొక అడ్డంకి. స్థానిక స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానం అసమానంగానే ఉంది. ఈ సవాళ్లను పరిష్కరిం చడానికి మౌలిక సదుపాయాల విస్తరణ మాత్రమే కాకుండా బలమైన నియంత్రణ, సమర్థవంతమైన నీటి వినియోగం, పర్యావరణ వ్యవస్థ రక్షణ, సమాజ ప్రమేయం, అందరికీ సుస్థిర సమానమైన నీటి నిర్వహణను నిర్ధారించడానికి దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం.**

డా. సునీల్ కుమార్ పోతన

శుభ్రమైన తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ అనేవిమానవ ప్రాథమిక అవసరాలు. ఐక్యరాజ్యసమితి 2030సుస్థిర అభివృద్ధి లక్ష్యం ప్రకారం ప్రజలందరికీ పరిశుభ్రమైన నీరు అందించాలి. మెరుగైన స్థిరమైన పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలి. పరిశుభ్రతను మెరుగుపర్చాలి. బహిరంగ మలవిసర్జనను అంతం చేయాలి. నీటి కాలుష్యాన్ని తగ్గించాలి. నీటి వనరులను సమర్థవంతంగా ఉపయోగించాలి. నదులు, సరస్సులు, చిత్తడి నేలలు వంటి నీటి సంబంధిత పర్యావరణ వ్యవస్థలను రక్షించాలి. మంచి ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి పరిశుభ్రమైన నీరు, సరైన పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలి. 2025 పూర్తి అయ్యేనాటికి, ప్రపంచవ్యాప్తంగా పరిశుభ్రమైన నీరు, పారిశుద్ధ్య అంశాలలో పురోగతి కొనసాగింది, కానీ, కొన్ని అంతరాలు అలాగే ఉన్నాయి.2015 నుండి తాగునీరు, పారిశుద్ధం, పరిశుభ్రత సేవలకు ప్రాప్యత మెరుగుపడినప్పటికీ, కోట్లమంది ప్రజలు ఇప్పటికీ తగినంతగా సేవలు పొందడంలేదు. ఐక్యరాజ్య సమితి గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 220 కోట్ల మందికి సురక్షితంగా నిర్వహించే తాగునీటి లభ్యత లేదు. దాదాపు 340కోట్ల మందికి సురక్షితంగా నిర్వహించే పారిశుద్ధ్య సేవలు లేవు. దాదాపు 170 కోట్ల మందికి ఇంట్లో ప్రాథమిక పరిశుభ్రత సౌకర్యాలు లేవు. ముఖ్యంగా పాఠశాలల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. ఇక్కడ దాదాపు 64.6 కోట్ల మంది పిల్లలకు ఇప్పటికీ ప్రాథమిక పరిశుభ్రత సేవలు లేవు, ఇలాంటి పరిస్థితుల్లో ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి 2030 లక్ష్యాలను చేరుకోవడానికి పురోగతి అనేక రెట్లు పెరగాలి. గృహ వ్యర్థజలాల్లో కేవలం 56 శాతం మాత్రమే సురక్షితంగా శుద్ధి చేస్తున్నారు. అనేక ప్రాంతాలు తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. నదులు, సరస్సులు, చిత్తడి నేలలు వంటి మంచినీటి పర్యావరణ వ్యవస్థలు క్షీణిస్తున్నాయి. దేశాల మధ్య భాగస్వామ్య నీటి వనరులపై సహకారం పరిమితంగానే ఉంది. ప్రస్తుత ధోరణులు కొనసాగితే 2049కి ముందు ప్రపంచ స్థాయిలో స్థిరమైన నీటి నిర్వహణ సాధించడం సాధ్యం కాదు.భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖ నివేదిక2025 అధికారిక గణాంకాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యం పర్యవేక్షణ ప్రకారం భారతదేశం గణనీయమైన పురోగతిని సాధించింది.

15.7కోట్లు, జల్‌జీవన్ మిషన్ కింద ఇంట్లో పైపుల ద్వారా పంపు నీటిని పొందుతున్నాయి. మొత్తం జనాభాలోదాదాపు 76 శాతం మంది సురక్షితంగా నిర్వహించే తాగునీటి సేవలను ఉపయోగిస్తున్నారు. దాదాపు అన్ని కుటుంబాలకు మరుగుదొడ్లు అందుబాటులో ఉన్నాయి. దేశవ్యాప్తంగాఅన్ని జిల్లాలు స్వచ్ఛ భారత్ మిషన్ కింద బహిరంగ మలవిసర్జన రహితంగా మారినట్లు జలశక్తి మంత్రిత్వశాఖ ధ్రువీకరించింది. అదనంగా,2025 పూర్తయ్యే నాటికి, దాదాపు 5.6



లక్షల గ్రామాలు బహిరంగ మలవిసర్జన రహితం ప్లస్ హోదాను సాధించాయి. ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలతో పాటు స్థిరమైన పారిశుద్ధ్య నిర్వహణను ఇది సూచిస్తోంది. నీటి నాణ్యతకు సంబంధించి భారతదేశం సవాళ్లను ఎదుర్కొంటూనే ఉంది. గృహ వ్యర్థ జలాలలో దాదాపు 29 శాతం మాత్రమే విడుదలకు ముందు శుద్ధి చేస్తున్నారు. ఈ సంకేతం బలమైన మురుగునీటి మౌలిక సదుపాయాల అవసరాన్ని సూచిస్తోంది. తాగునీటి భద్రతను పరిష్కరించడానికి ప్రభుత్వం దేశవ్యాప్తంగా 2,100కి పైగా నీటి నాణ్యత పరీక్షా ప్రయోగశాలలను ఏర్పాటు చేసింది. నీటి వినియోగ సామర్థ్యం, నీటి నిర్వహణ, భూగర్భజలాల లభ్యత, వర్షపు నీటి సేకరణ మెరుగైనట్లు 2025 నివేదికలు సూచిస్తున్నాయి. జాతీయ పరిరక్షణ కార్యక్రమాలు, ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి 2030లక్ష్యాల అనుసంధాన పర్యావరణ ఫ్రేంవర్క్‌తో నదులు, సరస్సులు,చిత్తడి నేలలు, భూగర్భ జలాలను రక్షించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మొత్తంమీద, 2025 పూర్తయ్యే నాటికి, నీరు, పారిశుద్ధ్య నిర్వహణలో భారతదేశం బలమైన పురోగతిని సాధించింది. నీటి నాణ్యత నిర్వహణ, నీటి వనరుల స్థిరమైన వినియోగాన్ని కీలకమైన అంశాలుగా చెప్పవచ్చు. పరిశుభ్రమైన తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణలో పురోగతిని సాధించినప్పటికీ, సమర్థవంత నిర్వహణలో సవాళ్లు మిగిలే ఉన్నాయి. అనేక గ్రామీణ, పట్టణప్రాంతాలలో ప్రజారోగ్యానికి, పర్యావరణానికి మురుగునీటి నిర్వహణ వ్యవస్థలు సమస్యగానే ఉన్నాయి. వేగవంతమైన జనాభా పెరుగుదల, అనధికారిక స్థావరాలు, పాతకాలపు మురుగునీటి మౌలిక సదుపాయాల కారణంగా పట్టణ పారిశుద్ధ్య నిర్వహణ సవాలుగానే ఉంది. నీటి ఒత్తిడి, భూగర్భ జలాల అతి దోపిడీ మరొక ప్రధాన సవాళ్లు. కేంద్ర భూగర్భజలబోర్డు అంచనాల ప్రకారం, భారతదేశంలోని భూగర్భ జలాల అంచనా యూనిట్లలో దాదాపు 18శాతం అతిగా దోపిడీకి గురవుతున్నాయి. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, దక్షిణ భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో వాతావరణ వైవిధ్యం, మారుతున్న వర్షపాత నమూనాలు, కరువులతో నీటి కొరత తీవ్రంగా ఉంది. మంచినీటి పర్యావరణవ్యవస్థలు కూడా ముప్పులోఉన్నాయి. కాలుష్యం, ఆక్రమణ, ఇసుక తవ్వకం, క్రమబద్ధీకరించని నీటి వెలికితీతతో చిత్తడి నేలలు, నదులు, సరస్సులు క్షీణిస్తున్నాయి. పర్యావరణ వ్యవస్థల క్షీణతతో సహజ నీటి నిల్వ, శుద్ధీకరణ సామర్థ్యం తగ్గిపోతుంది. నీరు, పారిశుద్ధ్య ఫలితాలను సంస్థాగత, పాలన సవాళ్లు ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. నీటి నిర్వహణలో బహుళ మంత్రిత్వ శాఖలు, విభాగాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ రంగాలు, స్థాయిలలో సమన్వయం పరిమితంగానే ఉంది. నీటి సరఫరా, పారిశుద్ధ్యం, మురుగునీటి శుద్ధి కోసం మౌలిక సదుపాయాల విస్తరణ, నిర్వహణకు నిరంతర పెట్టుబడి అవసరం. నిధులు కొరత మరొక అడ్డంకి. స్థానిక స్థాయిలో సామర్థ్యం, సాంకేతిక పరిజ్ఞానం అసమానంగానే ఉంది. ఈ సవాళ్లను పరిష్కరించడానికి మౌలిక సదుపాయాల విస్తరణ మాత్రమే కాకుండా బలమైన నియంత్రణ, సమర్థవంతమైన నీటి వినియోగం, పర్యావరణ వ్యవస్థ రక్షణ, సమాజ ప్రమేయం, అందరికీ సుస్థిర సమానమైన నీటి నిర్వహణను నిర్ధారించడానికి దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం. •

# ఆహార వృథా అరికడితే పేదరిక విముక్తి

వి. వరదరాజు

ప్రపంచవ్యాప్తంగా 2022లో కోటి టన్నులకుపైగా ఆహారం వృథా జరుగుతోందని యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామ్స్ ఫుడ్ వేస్ట్ రిపోర్ట్ వెల్లడించింది. ఈవృథా 164 కోట్ల(ప్రపంచ జనాభాలో 20శాతం )మంది ఆకలి తీర్చగలదని ఆ నివేదిక లెక్కగట్టింది. అత్యధికంగా ఆహారాన్ని నేలపాలు చేస్తున్న దేశాల్లో ఇండియా ఒకటి. ఇక్కడి సంవత్సర కుటుంబ సగటు వృథా 55కేజీలు. అమెరికాలో 73కిలోలు. ఇండియా అత్యధిక జనాభా గల దేశం, కనుక ఇక్కడ జరుగుతున్న ఆహార వృథా చాలాఎక్కువ. ఏముంది మనం పారేసేవి పిడికెడు మెతుకులే కదా అని అనుకుంటే పొరపాటు. తిలా పాపం తలా పిడికెడుగా పరిణమిస్తుంది. వాతావరణం మార్పుకు దారితీస్తుంది. ఆర్థిక నష్టం వాటిల్లుతుంది. సామజిక అన్యాయం కూడాను. ఒక సంవత్సరానికి లక్ష కోట్లవిలువైన ఆహారం ప్రపంచవ్యాప్తంగా నేలలో కలిసిపోతున్నది. దేశంలో 20 కోట్ల మంది పేదలు రాత్రి పూట తిండి లేకుండా కడుపులో కాళ్ళు పెట్టుకొని పడుకోవలసి వస్తుంది. ఇదొక అమిత విచారకర వాస్తవం. కానీ మనం ఏడాదికి 73మిలియన్ టన్నుల వండిన ఆహారంపెంటపాలు చేస్తున్నాం. ఎంత అమానుషమైన పనో మనందరం ఆలోచించాలి. వృథా అరికట్టాలి. పోనీ ఇక్కడ తగినన్ని పంటలు పండడం లేదా? పండుతున్నాయి. అత్యధికంగా పంటలు పండిస్తున్న దేశాలలో ఇండియా ఒకటి.ఆహార వృథా రెండు రకాలు. ఇంట్లో వండినది కుప్ప తొట్టేలో పారబోయడం. పొలం నుండి వినియోగదారునికి చేరే సరఫరా చేసే దారిలో జారవిడిచేది మరొకటి. వెరసి 73 మిలియన్ టన్నులు బుగ్గిపాలు అవుతున్నాయి. కొందరు ఇంటి అవసరాలకు మించి పప్పులు, బియ్యం, నూనె వగైరాలు కొని పాడు చేస్తున్నారు. అస్తవ్యస్త వంట ప్రణాళిక వలన, ఇంట్లో నిలువ చేసే వసతుల లేక వృథా అవుతుంది. కొన్ని ఆచార వ్యాహారాలతో విలువైన ఆహారం వృథా అవుతున్నది. ప్రపంచంలో అత్యధికంగా 61 శాతం గృహ స్థాయిలోనే ఆహార వృథా జరుగుతున్నదన్నది గమనార్హం. ఆహార వృథా వలన పర్యావరణానికి తీవ్రహాని కలుగుతున్నది. వ్యవసాయానికి నేల, నీరు,విద్యుత్ అధికంగా కావాలి. ఆహార వృథా అంటే వెలకట్టలేని సహజ వనరులను నాశనం కావించడం. ఒక ఎకరా వరి పండించడానికి 20 నుంచి 40వేల లీటర్ల నీరు అవసరం. ఇండియాలో నగరాలు, పట్టణాల్లోని చెత్తలో పన్నెండు శాతం ఆహార పదార్థాలే ఆక్రమిస్తాయి. నగర పాలక సిబ్బంది సేకరించిన చెత్తను నేల మాళిగల్లో పూడ్చుతారు. తడి ఆహారపు చెత్త నెలలో చివికేటప్పుడు మిథేన్ వాయువు ఉత్పత్తి జరుగుతుంది. మిథేన్ శక్తివంతమైన హరిత గృహ వాయువు. ఇది వాతావరణంలోని వేడిని పట్టి నిలుపుతుంది. తద్వారా భూమివేడెక్కడానికి దోహదకారి అవుతుంది. మిథేన్ బొగ్గుపులుసు వాయువు కంటే అధిక వేడి కలుగజేస్తుంది. ఆహార వృథా వలన జరిగే సామాజిక నష్టాన్ని త్రోసిపుచ్చలేం.భారీ స్థాయిలో ఆహారోత్పత్తి దేశంలో జరుగుతున్నది. ఇక్కడ ఇరవై శాతం మంది పేదలు తిండిగింజలు కొనలేక పస్తులు పడుకొంటున్న దుస్థితి ఉందనేది త్రోసిపుచ్చలేని వాస్తవం. భూతాపం పెరుగుదల, అస్థిర వర్షఋతువు, వరదలు, కరవులు, తదితర ప్రకృతి వైపరీత్యాలు పంటలపై తీవ్ర ప్రభావం చూపిస్తాయి. అన్నాన్ని బుగ్గిపాలు చేయడం వలన పరిమితమైన సహజ వనరులపై ఎనలేని ఒత్తిడి పడుతుంది. ఈ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలి. ఇందుకు ద్విముఖ వ్యూహం అవసరం. వ్యక్తిగత స్థాయి పరిష్కారాలు, విధాన సంస్కరణలు కావించి సుస్థిరాభివృద్ధికి బాటలు వేసుకోవాలి. ఇంటి అవసరాలకు తగినన్ని వెచ్చలే కొనాలి. కచ్చితమైన భోజన ప్రణాళిక వేసుకోవాలి. సరైన మూతలున్న డబ్బాలలో వెచ్చలు భద్రపరుచుకోవాలి. సరైన ఉష్ణోగ్రతలో వాటిని దాచుకోవాలి. ఎక్కువగా కూరగాయలు దొరికే కాలంలో ఒరుగులు తయారు చేసుకోవాలి. వంటగదిలో వచ్చిన చెత్తను సద్వినియోగపరచుకోవాలి. అంటే కంపోస్ట్‌చేసి, పూల మొక్కలకు, కూరగాయల మొక్కలకు వేయాలి. ఊరు శుభ్రమౌతుంది. పెరటి తోటలు, మిద్దె తోటలు వేయాలి. వీటి పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలి. ప్రభుత్వం శీతలు గిడ్డంగుల నిర్మాణం చేపట్టి, ఆహార పదార్థాల నిలువ సామర్థ్యం పెంచాలి. •

# విద్యా విప్లవంలో డిజిటల్ టీ-శాట్ పాత్ర



ఐ.వి.మురళీ కృష్ణ శర్మ

ఇంటింటికీ టెక్నాలజీ చేరువ కావాలనే లక్ష్యంతో ప్రారంభించిన టీ-శాట్ తెలంగాణ రాష్ట్రానికి వరంగా మారింది. అన్ని రంగాలు, వర్గాల వారికి ఆధునిక సాంకేతికత చేరువ కావాలని స్థాపించిన టీ-శాట్ విజయవంతంగా లక్ష్యాలకు చేరుకుంటోంది. ప్రతి ఇల్లు గ్రంథాలయం కావాలి. ప్రతి మెదడుకు జ్ఞానం చేరాలంటే పుస్తకాలతోనే సాధ్యమవుతుంది అని పెద్దలు అంటుంటారు. ఇప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా పుస్తకం కూడా రూపంమార్చుకుంది. డిజిటల్ రూపంలో పుస్తకాన్ని తెలంగాణలో ఇంటింటికి చేర్చేందుకు టీ-శాట్ కృషిచేస్తోంది.టీ-శాట్ తీసుకొచ్చిన ఈ డిజిటల్ విప్లవం తెలంగాణ యువత, విద్యార్థుల భవితకు బాటలు వేయడమే కాకుండా అన్ని వర్గాల వారికి చేరువవుతోంది. తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ ఇనిషియేటివ్‌గా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ నేతృత్వంలో నడుస్తున్న ఈ నెట్‌వర్క్ సాఫ్ట్‌నెట్ (సొసైటీ ఫర్ తెలంగాణ స్టేట్ నెట్‌వర్క్) ఆధ్వర్యంలో టీ-శాట్ పేరుతో పనిచేస్తోంది. శాటిలైట్ ద్వారా ప్రసారాలు అందిస్తూ గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లోని విద్యార్థులకు, యువతకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెస్తోంది. టీ-శాట్ నిపుణ (స్కిల్స్, పోటీ పరీక్షలు), టీ-శాట్ విద్య (స్కూల్ ఎడ్యుకేషన్) అనే రెండు ప్రధాన చానెళ్లతో పనిచేస్తుంది. ఇవి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా సెల్ఫ్ ప్రిపరేషన్‌కి అండగా నిలుస్తున్నాయి. టీ-శాట్ యాప్, యూట్యూబ్, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూడా విలువైన కంటెంట్ అందుబాటులో ఉంది. తెలంగాణలోని ఉన్నత విద్యా మండలితో పలు ఎమ్ఓయూలు కుదుర్చుకుని,అన్నిరకాల ప్రసారాలు అందిస్తుండటం విద్యార్థులకు, నిరుద్యోగులకు టీ-శాట్ గొప్పవరంగా మారింది. టీ-శాట్ విజయాలు అసాధారణమైనవి. దేశంలోనే నెంబర్ వన్ ఎడ్యుకేషనల్ నెట్‌వర్క్‌గా నిలవడం తెలంగాణకు గర్వకారణం. విద్యా ప్రసార చానెళ్లలో 48 లక్షల యూజర్స్‌తో డిజిటల్ ప్రసారాల్లో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. యూట్యూబ్‌లో 8.4 లక్షలకు పైగా సబ్ స్క్రైబర్స్, సుమారు 14 కోట్లకు పైగా వ్యూస్ టీ-శాట్‌కు ఉన్నాయి. డిజిటల్ శాటిలైట్ ద్వారా 48 లక్షల మందికి పైగా యూజర్స్‌తో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. టీ-శాట్16 శాటిలెట్ ద్వారా తెలంగాణలోని సుమారు 80 లక్షలకు పైగా కుటుంబాలకు వైవిధ్యమైన ప్రసారాలు అందిస్తూ అన్ని వర్గాలకు తోడ్పడుతోంది. రాష్ట్రంలోని ప్రధాన కేబుల్ నెట్‌వర్క్‌లో టీ-శాట్ సేవలుఅందుబాటులో ఉండడంతో వీరి ప్రజా ప్రయోజనాల కార్యక్రమాలు ఇంటింటికీ చేరవవుతున్నాయి. తెలంగాణ విద్యా రంగంలో ఇప్పుడు టీ-శాట్ ప్రధాన పాత్ర పోషిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో, ఐటీ కమ్యూనికేషన్ల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో సీఈఓ బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తూ టీ-శాట్ కార్యక్రమాలను విజయవంతంగా ప్రజలకు చేరువ చేస్తున్నారు. డిజిటల్ నెట్‌వర్క్ ద్వారా గ్రామీణ విద్యార్థులు పట్టణ విద్యార్థులతో పోటీపడాలనే మంత్రి శ్రీధర్ బాబు ఇచ్చిన పిలుపును సాకారం చేసేందుకు టీ-శాట్ సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారు. పేద పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు టీ-శాట్ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల వార్షిక పోటీలు 2025 కార్యక్రమం



ద్వారా క్విజ్, వ్యాస రచన పోటీలు ఏర్పాటు చేయడంతో పెద్ద ఎత్తున విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందుకున్నారు. నవంబర్‌లో నిర్వహించిన ఈపోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 22 వేలకు పైగా విద్యార్థులు పాల్గొన్నారంటేనే టీ-శాట్‌కు తెలంగాణ విద్యారంగంలో లభిస్తున్న ప్రాధాన్యత తెలుస్తోంది.మహాత్మా గాంధీ యూనివర్సిటీ ద్వారా ట్రావెల్ అండ్ టూరిజం మేనేజ్‌మెంట్ కోర్సులో ప్రత్యేక పాఠ్యాంశాలను టీ-శాట్ బోధిస్తోంది. టీ-శాట్,ఫోటానిక్స్ వ్యాలీకార్పొరేషన్ సంయుక్తంగా వీఎల్ఎస్ఐపై వృత్తి నైపుణ్య శిక్షణ కూడా అందిస్తోంది. ప్రజలకు అవసరమైన విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, వృత్తి నైపుణ్యం, భాషా నైపుణ్యాలపై ప్రత్యేక కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది.ప్రత్యేకంగా ఐదు యూట్యూబ్ చానెళ్లతో, మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా రీల్స్‌రూపంలోనూ కంటెంట్ అందిస్తోంది. పోటీపరీక్షలలో టీ-శాట్ యువతకు చేదోడుగా నిలిబడింది. టెట్, డీఎస్సీ పోటీ పరీక్షల్లో అభ్యర్థుల విజయానికి టీ-శాట్ కంటెంట్ కీలకంగా మారుతోంది. టీ-శాట్ సేవలతో వారు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి రాష్ట్రఅభివృద్ధిలో భాగస్వాములుగా మారడం టీ-శాట్‌కు గర్వకారణం. పోటీ పరీక్షలకు సంసిద్ధమయ్యే వారి కోసం ప్రధాన సబ్జెక్ట్ జనరల్ స్టడీస్ పై జీఎస్ ఫర్ ఆల్ పేరిట ప్రత్యేక పాఠాలు ప్రసారం చేస్తోంది. టీజీపీఎస్సీ గ్రూప్ 1, 2, 3 ఉద్యోగాలతో పాటు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ, బ్యాంకింగ్ పరీక్షలకు నాణ్యమైన కంటెంట్ అందిస్తోంది. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉద్యోగాల సాధనలో తోడ్పాటు అందించడానికి టీ-శాట్ నెట్‌వర్క్ డొమైన్‌లో 40 వేలకు పైగా వీడియోలు అందుబాటులో ఉన్నాయి. తెలంగాణలో విద్యార్థులు తమ ప్రతిభకు పదును పెట్టుకోవడానికి, ఉద్యోగాలు సాధించడానికి టీ-శాట్ సేవలను ఆయుధంగా ఉపయోగించుకుంటున్నారు. అంతేకాక తెలంగాణ స్కిల్ హబ్, టాస్క్ వంటి స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్‌లతో కూడా టీ-శాట్‌సమన్వయం చేసుకుంటూ ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది. విద్యార్థులకు, యువతకు మార్గదర్శకంగా స్వాతంత్య్ర సమర యోధులు,వివిధ రంగాల్లో అవార్డులు పొందిన వారి గొప్ప వ్యక్తుల అనుభవాలను, స్ఫూర్తిఅనే కార్యక్రమం పేరుతో ప్రసారం చేస్తూ మానవ విలువల పెంపుకు టీ-శాట్ కృషి చేస్తుంది. ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం, తెలంగాణ పశుసంవర్ధక శాఖల సమన్వయంతో నిపుణ పేరిట రైతుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తోంది. వైద్య నిపుణులతో వైద్య సలహాలు కూడా అందిస్తున్న టీ-శాట్ మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి ప్రతి రోజు కార్యక్రమం ప్రసారం చేస్తుండడంతో అంగన్ వాడీ టీచర్లకు, కార్యకర్తలకు ఉపయోగకరంగా ఉంది. తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టేలా బోనాలు,బతుకమ్మ పండుగలపై ప్రత్యేక వీడియోలు రూపొందించి మన సంప్రదాయాలకు పెద్ద పేట వేస్తోంది. టీ-శాట్ ప్రభావం ఇప్పటికే అనేక కోణాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. గ్రామీణ విద్యార్థులు పట్టణ విద్యార్థులతో సమానంగా పోటీపడేలాసంస్థ ప్రోత్సాహిస్తోంది. ఆరోగ్యం, వ్యవసాయం, మహిళలు పిల్లల సంక్షేమం, సాంస్కృతిక కార్యక్రమాలతో రాష్ట్ర ప్రజల సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తోంది.తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీలో టీ-శాట్‌ను చేర్చాలని ఇటీవలే అధికారులు సూచించడం ఈ సంస్థ విద్యారంగానికి చేస్తున్న సేవలకు నిదర్శనంగా నిలవడమే కాకుండా రాష్ట్రవిద్యార్థులు, నిరుద్యోగుల జీవితాల్లో పోషిస్తున్నప్రధాన ప్రాముఖ్యతను తెలియజేస్తోంది. ప్రభుత్వ ప్రోత్సాహంతో టీ-శాట్ తెలంగాణ ప్రజలను జ్ఞానవంతులను చేసే మిషన్‌లో విజయవంతంగా దూసుకుపోతోంది. టీ-శాట్ కేవలం ఒక డిజటల్ విద్యా సాధనం మాత్రమే కాదు, తెలంగాణ విద్యా విభాగంతో పాటు అన్నిరంగాల్లో మార్పుకు మార్గదర్శకంగా నిలుస్తూ అందరి మన్ననలు పొందుతోంది. •

# వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్స్

## న్యూయార్కు డ్రగ్స్ ఏజెన్సీ కార్యాలయంలో బేడీలతో నికోలస్ మదురో

## వెనిజులాను పాలించేది మేమే: ట్రంప్

## దేశ ప్రజలకు స్వేచ్ఛ లభించింది: విపక్ష నేత కొరియా మచాడో



**కారకాస్, జనవరి 4:** వెనిజులాపై అమెరికా దాడుల నేపథ్యంలో ఆ దేశంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌ను నియమిస్తూ ఆ దేశ సుప్రీం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది . ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో సహా ఆయన సతీమణి సిలియా ఫ్లోరస్ లను అమెరికా సైన్యం బంధించి తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. ఈ సంక్షోభ పరిస్థితుల్లో ప్రభుత్వ పాలన కొనసాగింపు, దేశ సార్వభౌమాధికారాన్ని రక్షించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు న్యాయస్థానం పేర్కొంది.వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన 56 ఏళ్ల డెల్సీ రోడ్రిగ్జ్ నికోలస్ మదురోకు అత్యంత సన్నిహితురాలు. విప్లవ నేత, లిగా సోషలిస్ట్ పార్టీ వ్యవస్థాపకులు జార్జ్ ఆంటోనియో కుమార్తె అయిన ఈమె 1969లో రాజధాని కాకరాస్ లో జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన డెల్సీ మదురో ప్రభుత్వంలో కమ్యూనికేషన్, విదేశాంగ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2018 నుంచి ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రోడ్రిగ్జ్ తన సోదరుడు నేషనల్ అసెంబ్లీ చీఫ్ జార్జ్ రోడ్రిగ్జ్‌తో కలిసి మదురో ప్రభుత్వ విధానాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. ఆ దేశ రాజకీయాల్లోనే కాకుండా ఆర్థిక వ్యవస్థపై కూడా పట్టు సాధించారు. దీంతో ఆమె ఆర్థిక, చమురు శాఖల మంత్రిగానూ సేవలందిస్తున్నారు. అమెరికా ఆంక్షల నడుమ వెనిజులా దేశ ప్రయోజనాలను కాపాడేందుకు ఎంతగానో కృషి చేశారు రోడ్రిగ్జ్. ఆ దేశంలోని చమురు కోసం ట్రంప్ సుంకాలు విధించిన వేళ ద్రవ్యోల్బణం నుంచి బయటపడేయడంలో కీలకపాత్ర పోషించారామె. రోడ్రిగ్జ్ నియామకం పట్ల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు ప్రకటించినట్టు సమాచారం.

**న్యూయార్క్ డ్రగ్స్‌ఏజెన్సీ కార్యాలయంలో వెనిజులా మదురో:** యూఎస్ డ్రగ్ ఏజెన్సీ ఆఫీసులో వెనిజువెలా అధ్యక్షుడు వెనిజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భారయ సిలియా ఫ్లోర్స్ అమెరికా భద్రతా దళాల అదుపులో ఉన్నారు. మదురోకి సంబంధించి వీడియోను యూఎస్ సెక్యూరిటీ ఫోర్సెస్ ఓ వీడియోను విడుదల చేశాయి. మదురోని వెనిజులా నుంచి తీసుకువచ్చి అమెరికా డ్రగ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అడ్మినిస్ట్రేషన్(ఎడిఇ) న్యూయార్క్ డివిజన్ కార్యాయలంలో నిర్బంధించినట్లు స్పష్టమవుతోంది. వెనిజులా రాజధాని కారకాస్‌పై ప్రత్యేక అమెరికా దళాలు ఆకస్మిక దాడి జరిపాయి. ఈ దాడి సమయంలోనే ఆ దేశ అధ్యక్షుడు మదురో ఆయన భార్య సిలియా ఫ్లోర్స్ తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుండగా యూఎస్ సెక్యూరిటీ ఫోర్సెస్ వారిని అదుపులోకి తీసుకున్నారు. యూఎస్ దాడి సమయంలో మదురో, ఆయన భార్య కారకాస్‌లోని హై సెక్యూరిటీ ఫోర్ట్ టియునా మిలిటరీ కాంపౌండ్‌లోని తమ నివాసంలో ఉన్నట్లు తెలుస్తోంది. దాడి విషయం తెలియగానే హైసెక్యూరిటీతో పారిపోయే ప్రయత్నం చేశారు. కానీ, వారి ప్రయత్నం ఫలించలేదు. రాపిడ్ రెస్పాన్స్ 47 టీమ్ అధికారిక ఎక్స్ అకౌంట్‌లో మదురోకి సంబంధించిన వీడియో షేర్ చేసింది. ఈ వీడియోలో లోయర్ మన్‌హట్టన్‌లోని డ్రగ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అడ్మినిస్ట్రేషన్ న్యూయార్క్ డివిజన్ కార్యాలయం లోకి మదురోని అధికారులు తీసుకెళ్తున్నారు. చేతులకు సంకెళ్లతో



సెక్యూరిటీ సిబ్బంది మధ్య బందీగా ఉన్నారు. కాగా, మదురోని ఓ గదిలోకి తీసుకెళ్తుండగా సెక్యూరిటీ సిబ్బందికి ఆయన గుడ్ నైట్, హ్యాపీ న్యూ ఇయర్ అని విష్ చేయడం వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. వెనిజువెలాపై దాడి తరువాత మదురో, ఆయన భార్యను ముందుగా అమెరికాలోని సైనిక స్థావరానికి తీసుకెళ్లారు. ఆ తరువాత అక్కడి నుంచి న్యూయార్క్‌కు తరలించారు. మదురోను డీఈఏ కార్యాలయం నుంచి బ్రూక్లిన్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌కు తీసుకెళ్తారని తెలుస్తోంది. మదురో, ఆయన భార్యపై నార్కో టెర్రరిజం, యునైటెడ్ స్టేట్స్‌లోకి టన్నుల కొద్దీ కొకైన్ దిగుమతి చేయడం, అక్రమ ఆయుధాలను కలిగి ఉండటం వంటి అభియోగాలు మోపారు.

**వెనిజులాను పాలించేది మేమే...యుఎస్ అధ్యక్షుడు ట్రంప్:** ఇదిలా ఉండగా ఇకపై వెనిజులా పాలనపై ట్రంప్ కీలక ప్రకటనచేస్తూ సురక్షితంగా అధికారాల బదిలీ జరిగేదాకా వెనిజులాను మేమే పాలిస్తామంటూ ప్రకటించారు అమెరికా అధ్యక్షుడు. గత కొంతకాలం వెనిజులా తమ ఆధీనంలోనే నడుస్తుందన్నారు. ప్రజల జీవనానికి సురక్షితమని భావించే వరకూ దేశంలో సరైన, న్యాయమైన అధికారాల బదిలీ అయ్యే వరకూ వెనిజులా పాలన తమ ఆదీనంలోనే ఉంటుందని మీడియా సమావేశంలో ఆయన ప్రకటించారు. గతంలో పాలన ఉండకూడదని, సురక్షితంగా సుస్థిరంగా వెనిజులా అభివృద్ధికి మేమే సహకరిస్తామని, అప్పటివరకూ అమెరికా పాలనలోనే ఉంటుందని ట్రంప్ వెల్లడించారు. అయితే ఈపాలన ఎంతకాలం ఉంటుందోప్రకటించలేదు. వెనిజులాలో ప్రభుత్వ మార్పు, ఆదేశ చమురు వనరులపై నియంత్రణ కీలకమని ట్రంప్ బాహాటంగానే చెప్పారు. ఇపుడు అతిపెద్ద చమురు కంపెనీలు వెనిజులాలో పెట్టుబడులకు ముందుకువస్తున్నట్లు ట్రంప్‌ప్రకటించారు. డ్రగ్స్‌ను అక్రమంగా అమెరికాలోకి తరలిస్తున్నారని, డ్రగ్స్ మాఫియాను వెనిజులా అధ్యక్షుడు పెంచి పోషిస్తున్నారంటూ నార్కో ఉగ్రవాదం కొనసాగిస్తున్నారంటూ మదురోపై అభియోగాలు నమోదు చేసిన ట్రంప్ వెనిజులాపై సైనిక చర్య తప్పదని కూడా హెచ్చరించారు. చెప్పినట్లుగానే సైనిక చర్యతో మదురో దంపతులను నిర్బంధంలోకి తీసుకుని అమెరికాకు తరలించడం, ఆపై ఉపాధ్యక్షురాలు అధ్యక్షురాలిగా నామినేట్‌కావడం జరిగిపోయాయి.

**వెనిజులా ప్రజలకు స్వేచ్ఛ లభించింది...ప్రతిపక్ష నేత మచాడో:** అమెరికా దాడులుచేసి మదురో దంపతులను నిర్బంధించి తీసుకెళ్లడంపై శాంతిపురస్కార గ్రహీతదేశ విపక్షనేత మారియా కొరినా మచాడో స్పందించారు. వెనిజులాకు స్వేఛ్ఛ లభించిందని అమెరికా తన వాగ్దానాన్ని తిరిగి నిలబెట్టుకుందని అన్నారు. ప్రజలారా స్వేఛ్ఛా సమయం వచ్చింది. వెనిజులా ప్రజలు, ఇతరదేశాలపౌరులపై జరిగిన దారుణ నేరాలకు మదురో ఇపుడు శిక్ష అనుభవిస్తున్నారన్నారు. చర్చలతో పరిష్కారానికి నిరాకరించాడని, అందుకే అమెరికా తన వాగ్దానం నిలుపుకున్నదని వ్యాఖ్యానించారు. ప్రజాసార్వభౌమాదికారంతో వెనిజులాను పాలించే సమయం వచ్చిందన్నారు. రాజకీయ ఖైదీలను విడుదల చేస్తామని, శాంతియుత భవిష్యత్తు నిర్మిస్తామన్నారు. ప్రజాస్వామ్యంకోసం అనేక ఏళ్లుగా తానుచేసిన పోరాటం ఫలించిందన్నారు. వెనిజులా తదుపరి అధ్యక్ష పదవికోసం ఎడ్మండో గొంజాలెజ్ ఉరిటియాకు తన మద్దతుప్రకటించారు. అయితే వెనిజులా అధ్యక్షురాలిగా మచాడోకు అప్పగించడంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా విముఖంగా ఉన్నారు. మచాడో చాలా మంచి మహిళ అని కాని ఆమె నాయకురాలిగా ఉండటం చాలా కష్టమని భావిస్తున్నట్లు తెలిపారు. కాగా అమెరికా చేసిన దాడుల్లో సుమారు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలోసాధారణప్రజలతోపాటు సైనికులు కూడా ఉన్నారు. వెనిజులాకు చెందిన సీనియర్ అధికారి ఒకరు చెప్పినట్లు అక్కడి మీడియాలో వార్తలు వెలువడ్డాయి.

# తీరు మారకపోతే మీపైనా చర్యలు

## క్యూబా, మెక్సికో, కొలంబియాలకు ట్రంప్ హెచ్చరిక



**వాషింగ్టన్, జనవరి 4:** వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం బంధించిన అనంతరం ప్రెసిడెంట్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వెనిజులా తాత్కాలికంగా తమ ఆధీనంలోనే ఉంటుందని చెపుతూ లాటిన్ అమెరికాలోని ప్రత్యర్థి దేశాలైన క్యూబా, మెక్సికో, కొలంబియాలకు సైతం వార్నింగ్ ఇచ్చారు. డ్రగ్స్ తయారీ, మాదక ద్రవ్యాల ముఠాలకు క్యూబా, మెక్సికో, కొలంబియా దేశాలు ఆశ్రయమిస్తున్నాయని, అక్కడి నుంచి అమెరికాలోకి అక్రమంగా డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నారని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే కారణంతో వెనిజులా పై సైనిక చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఆ దేశాలు తమ పద్ధతి మార్చుకోకపోతే వెనిజులా పరిస్థితినే ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఆయా దేశాల్లోని డ్రగ్స్ ఉత్పత్తి ల్యాబ్‌లపై దాడులు చేయడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ముఖ్యంగా కొలంబియాపై ట్రంప్ తీవ్ర విమర్శలు చేశారు. కొలంబియాలో మూడు ప్రధాన కొకైన్ తయారీ కేంద్రాలు ఉన్నాయని అన్నారు. వాళ్లే కొకైన్‌ను తయారు చేసి, అమెరికాకు పంపిస్తున్నారని అందుకే అతను జాగ్రత్తగా ఉండాలంటూ కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రోను ఉద్దేశించి హెచ్చరించారు. కాగా, వెనిజులా అధ్యక్షుడిని అమెరికా సైన్యం బంధించడాన్ని క్యూబా, కొలంబియా, మెక్సికో దేశాలు ఖండించాయి. ఇది దురాక్రమణ కిందకే వస్తుందని స్పష్టం చేశాయి. ఈ పరిణామాలు దక్షిణ అమెరికా మొత్తం భద్రతకు ముప్పుగా మారిందని పేర్కొన్నాయి. ట్రంప్ చర్యలతో తాము కూడా అప్రమత్తమయ్యామని వెనిజులా సరిహద్దుల్లో సైన్యాన్ని మోహరిస్తున్నామని కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో తెలిపారు.




# క్షిపణి పరీక్షలతో తూర్పుఆసియాలో కిమ్ ప్రకంపనలు

**ప్యాంగ్యాంగ్, జనవరి 4:** ఉత్తర కొరియా కొన్ని రోజులవిరామం తర్వాత తన క్షిపణి ప్రయోగాలతో తూర్పు ఆసియాలో మళ్లీ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఆదివారం ఉదయం ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించినట్లు గుర్తించిన జపాన్ ప్రభుత్వం తన దేశ ప్రజలకు అత్యవసర హెచ్చరికలు జారీ చేసింది. సుమారు రెండు నెల ల తర్వాత ఉత్తర కొరియా జరిపిన మొదటి బాలిస్టిక్ క్షిపణి పరీక్ష ఇదే కావడం గమనార్హం. ఉత్తర కొరియాక్షిపణి ప్రయోగం చేసినట్లు జపాన్ ప్రధాని కార్యాలయం ధ్రువీకరించింది. జపాన్ రక్షణ మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం ఈ క్షిపణి అప్పటికే సముద్రంలో పడిపోయి ఉంటుందని భావిస్తున్నారు. మరోవైపు, ఆదివారం ఉదయం 7:50 గంటల ప్రాంతంలో రాజధాని ప్యాంగ్యాంగ్ సమీపంలోని తీరం నుంచి ఉత్తర కొరియా వరుసగా పలు క్షిపణులను సముద్రంలోకి ప్రయోగించిందని దక్షిణ కొరియా సైన్యం ప్రకటించింది. అమెరికా, జపాన్ దేశాలతో కలిసి పరిస్థితిని తాము నిశితంగా గమనిస్తున్నామని సియోల్ వెల్లడించింది. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీజే మ్యుంగ్ చైనా పర్యటనకు బయలుదేరుతున్న తరుణంలో ఈ ప్రయోగాలు జరగడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.కొరియా ద్వీపకల్పంలో శాంతి నెలకొనేలా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సానుకూలంగా స్పందిస్తారని దక్షిణ కొరియా ఆశిస్తున్న వేళ కిమ్ జోంగ్ ఉన్ క్షిపణులతో కవ్వింపులకు దిగారు. ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ శనివారమే ఒక భారీ ఆయుధ కర్మాగారాన్ని సందర్శించారు.క్షిపణుల ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టింపు చేయాలని అధికారులను ఆదేశించారు. రానున్న నైన్త్ పార్టీ కాం గ్రెస్ సమావేశాలలోపు తన సైనిక బలాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలనే ఉద్దేశంతోనే కిమ్ ఇలాంటి ప్రయోగాలకు పాల్పడుతున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

# చమురు నిల్వలకోసమే ట్రంప్ దాడులు

## మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ ధ్వజం



**న్యూయార్కు, జనవరి 4:** వెనిజులాపై ట్రంప్ ఆదేశాలమేరకు జరిగిన దాడులు ప్రజాస్వామ్యం పునరుద్ధరణ, డ్రగ్స్ నియంత్రణ కోసం కానే కాదని, కేవలం ఆదేశంలో ఉనన అపారమైన చమురు నిల్వలు కోసమేనని మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ విమర్శించారు. చమురుకోసమే ట్రంప్ రాజకీయ ఆశయాలకోసమే ఈ దాడి జరిగిందన్నారు. ఈ చర్యలతో అమెరికా సురక్షితం కాబోదని ఆమె తన సోషల్ మీడియాలో విమర్శనాత్మక వ్యాఖ్యలుచేసారు. బలవంతంగా ప్రభుత్వాన్ని మార్చడం, ప్రాంతీయ అస్థిరతకు కారణమై చివరకు అమెరికన్ల ప్రాణాలకే ముప్పుతెస్తుందని ఆమె హెచ్చరించారు. మదురో ఇక క్రూరమైన నియంత అయినాసరే ఈ చర్య చట్టవిరుద్ధమని కమలా పేర్కొన్నారు. ప్రభుత్వ మార్పు లేదా చమురుపేరుతో ప్రారంభించిన యుద్ధాలు గందరగోళంగా మారి చివరకు అమెరికన్ కుటుంబాలే బలవుతున్నాయని ఆమె గుర్తుచేసారు. అమెరికా ప్రజలు ఇలాంటి చర్యలు కోరుకోవడంలేదని, ట్రంప్ తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఆపరేషన్‌కు చట్టబద్ధత, స్పష్టమైన ఎగ్జిట్‌ప్లాన్ లేదని, దీనివల్ల అమెరికన్ సైనికుల ప్రాణాలుప్రమాదంలో పడతాయని అన్నారు. బిలియన్ డాలర్లు ఖర్చుచేసి ఒక ప్రాంతాన్ని అస్థిరపరుస్తున్నారన్నారు. ఈచర్యలకు అమెరికాకు వచ్చే లాభం ఏమిటో ట్రంప్ చెప్పలేకపోతున్నారని అన్నారు. న్యూయార్కు కొత్తమేయర్ జోహ్రాన్ మమ్దానీ కూడా ట్రంప్‌పై విమర్శలుచేసారు. ఒక స్వతంత్ర దేశంపై దాడి చేయడమే కాకుండా అంతర్జాతీయ చట్టాలను ట్రంప్ ఉల్లంఘించారని ఆరోపించారు.

# వెనిజులాకు మస్క్ స్టార్‌లింక్ నెలరోజులు ఉచిత ఇంటర్నెట్

**న్యూయార్కు, జనవరి 4:** టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ వెనిజులా ప్రజలకోసం అక్కడ నెలకొన్న సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో, ప్రజలకు నిరంతరాయంగా ఇంటర్నెట్ కనెక్టివిటీ అందించేందుకు నెల రోజుల పాటు స్టార్‌లింక్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను ఉచితంగా అందిస్తున్నట్టు ప్రకటించారు. వెనిజులా ప్రజలకు మద్దతుగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో వెల్లడించారు. అమెరికా సైనిక చర్యలో వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో పట్టుబడిన కొద్ది సేపటికే మస్క్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. మదురో అరెస్ట్‌ను స్వాగతించిన మస్క్, ఆయన పాలన ముగియడంతో ఇకనైనా వెనిజులా అభివృద్ధి పథంలో పయనించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. వెనిజులా ఇప్పుడు శ్రేయస్సు‌ను పొందగలదని స్పానిష్ భాషలో వ్యాఖ్యానించారు. లోఎర్త్ ఆర్బిట్ శాటిలైట్ల ద్వారా పనిచేసే స్టార్‌లింక్ నెట్‌వర్క్, దేశంలో రాజకీయ అనిశ్చితి నెలకొన్న ఈ సమయంలో కనెక్టివిటీ సమస్యలు లేకుండా చూస్తుంది.



ఫిబ్రవరి 3 వరకు ఈ ఉచిత సేవలు అందుబాటులో ఉంటాయి. మదురో ప్రభుత్వంపై మస్క్ మొదటి నుంచి తీవ్ర విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఆయన స్పందన ఎవరినీ ఆశ్చర్యపరచలేదు. మదురో ప్రభుత్వ విధానాల వల్లే దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందని ఆయన చాలాకాలంగా ఆరోపిస్తున్నారు. 2024 ఎన్నికల సమయంలో ప్రతిపక్షానికి బహిరంగంగా మద్దతు పలికిన మస్క్, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, ప్రతిపక్ష నేత మారియా కొరినా మచాడోకు అండగా నిలిచారు. సహజ వనరులు పుష్కలంగా ఉన్న వెనిజులా, సరైన నాయకత్వం లేకపోవడం వల్లే అభివృద్ధికి దూరమైందని మస్క్ గతంలో పలుమార్లు పేర్కొన్నారు.




# వెనిజులా పరిణామాలపై భారత్ ఆందోళన

**న్యూఢిల్లీ, జనవరి 4:** వెనిజులా పరిణామాలపై భారత్ విదేశాంగ శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వెనిజులాలో పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని తెలిపింది. సంబంధిత పక్షాలన్నీ చర్చల ద్వారా శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చింది. కరాకస్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి భారతీయులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తుందని విదేశాంగ ప్రతినిధి రణదీప్ జైస్వాల్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా వెనిజులా రాజధాని కారకాస్‌పై దాడిచేసిన దేశ అధ్యక్షుడు మదురో దంపతులను అదుపులోకి తీసుకున్న అమెరికా మదురోపై తీవ్రమైన నార్కో టెర్రరిజం ఆరోపణలు మోపింది.

గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, భారీ పరిమాణంలో కొకైన్‌ను అమెరికాకు తరలించారని ఫెడరల్ కోర్టులో అభియోగాలు దాఖలు చేశారు. 1999 నుంచి 2025 వరకు సాగిన ఈ అక్రమ రవాణాకు మదురో నాయకత్వం వహించారని యూఎస్ అటార్నీ జనరల్ పామ్ బాండీ వెల్లడించారు. ఈకేసులో మదురో భార్య, కుమారుడితోపాటు పలువురు ఉన్నతా ధికారుల పేర్లను కూడా చేర్చారు. ప్రస్తుతం మదురో న్యూయార్క్‌లోని ఫెడరల్ జైలులో ఉన్నారు.

# ఉత్తర నైజీరియా గ్రామంపై సాయుధ మిలిటెంట్ల దాడి

## 30 మంది మృతి, భారీ సంఖ్యలో కిడ్నాప్



**అబూజా, జనవరి 4:** ఆఫ్రికాదేశం ఉత్తర నైజీరియాలోని మారుమూల గ్రామంపై సాయుధులైన దుండగులు భీకర దాడి చేశారు. విచక్షణారహితంగా కాల్పుల్లో సుమారు 30 మంది గ్రామస్థులు మరణించారు. మరికొందరిని కిడ్నాప్ చేసి అడవిలోకి ఎత్తుకెళ్లారు. నైజర్ రాష్ట్రంలోని కసువాన్‌దాజీ గ్రామంలో ఈ ఘోర ఘటన జరిగింది. ఊహించని ఈ దాడితో జనం ప్రాణభయంతో పరుగులు తీశారు. ప్రస్తుతం అక్కడ పరిస్థితి యుద్ధ వాతావరణాన్ని తలపిస్తోంది. బోర్గు స్థానిక ప్రభుత్వ పరిధిలోని కసువాన్‌దాజీ గ్రామంపై దుండగుల ముఠా విరుచుకుపడింది. గ్రామంలోకి ప్రవేశించగానే జనంపై కాల్పులు మొదలుపెట్టారు. కనిపించిన వారిని కనిపించినట్లు కాల్చి చంపారు. అంతటితో ఆగకుండా గ్రామంలోని ఆస్తులను ధ్వంసం చేశారు. స్థానిక మార్కెట్‌కు నిప్పు పెట్టారు. అనేక ఇళ్లను దహనం చేశారు. దీంతో గ్రామం మంటల్లో చిక్కుకుంది. మరణాల సంఖ్యపై పోలీసులు, స్థానికుల మధ్య భిన్న వాదనలు ఉన్నాయి. ఈ దాడిలో కనీసం 30 మంది గ్రామస్థులు మరణించారని పోలీసులుప్రకటిస్తే స్థానికులు మాత్రం మృతుల సంఖ్య 37కు పైగా ఉందని చెబుతున్నారు. చాలా మంది ఇంకా కనిపించడం లేదని, వారిని దుండగులు కిడ్నాప్ చేసి తీసుకెళ్లారని, దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన తర్వాత భద్రతా బలగాల స్పందనపై విమర్శలు వస్తున్నాయి. కిడ్నాప్ అయిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టామని, అధికారులను మోహరించామని నైజర్ రాష్ట్ర పోలీస్ అధికార ప్రతినిధి వాసియు అబియోడున్ తెలిపారు. దుండగులు ఎక్కడి నుంచి వచ్చారనే దానిపై పోలీసులకు క్లారిటీ వచ్చింది. కబే జిల్లా వెంబడి ఉన్న నేషనల్ పార్క్ ఫారెస్ట్ నుంచి దుండగులు గ్రామంలోకి చొరబడ్డారు. దాడి చేసిన తర్వాత మళ్లీ అడవిలోకే పారిపోయారు. నైజీరియాలో విశాలమైన అటవీ ప్రాంతాలు ఉండటంతో, వాటిని ఈ సాయుధ ముఠాలు తమ స్థావరాలుగా మార్చుకుంటున్నాయి. ప్రభుత్వ పర్యవేక్షణ, భద్రత తక్కువగా ఉండే మారుమూల గ్రామాలనే వీరు లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఈ ప్రాంతంలో ఇలాంటి దాడులు జరగడం ఇదే తొలిసారి కాదు. తాజా దాడి జరిగిన కసువాన్‌దాజీ గ్రామం, పపిరి కమ్యూనిటీకి సమీపంలోనే ఉంది. గత ఏడాది నవంబర్‌లో పపిరిలోని ఒక క్యాథలిక్ పాఠశాల నుంచి 300 మందికి పైగా విద్యార్థులను, టీచర్లను దుండగులు కిడ్నాప్ చేశారు. ఇప్పుడు మళ్లీ అదే ప్రాంతంలో నరమేధం జరగడం ఆందోళన కలిగిస్తోంది. ఆఫ్రికాలో అత్యధిక జనాభా కలిగిన నైజీరియాలో ఆధిపత్యం కోసం అనేక ముఠాలు అమాయక ప్రజలను బలి తీసుకుంటున్నాయి.

# ఎప్పటికీ మాదే అధికారం అనుకోవద్దు..

## బిఎంసి మేనిఫెస్టో విడుదలలో థాక్రే బ్రదర్స్ హితవు


**ముంబయి,జనవరి 4:** అసెంబ్లీ చైర్మన్‌గా ఉన్న రాహుల్ నార్వేకర్ బహిరంగంగానే అభ్యర్థులను, ఓటర్లను బెదిరించడం దిగ్భ్రాంతికి కలిగించినట్టు ఉద్ధవ్ థాకరే తెలిపారు. స్వీకర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎప్పటికీ మాదే అధికారం అనుకోవద్దని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఎప్పటికీ తామే అధికారంలో ఉంటామని బీజేపీ అనుకుంటే పొరపాటని మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్‌ఎస్) చీఫ్ రాజ్ ఠాక్రే అన్నారు. మహారాష్ట్రను యూపీ, బిహార్‌లా మార్చాలనుకుంటున్నారని విమర్శించారు. మహారాష్ట్ర ఈ దేశానికి దిశానిర్దేశం చేస్తుం దని చెప్పారు. పశ్చిమబెంగాల్‌లో ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులకు వ్యతిరేకంగా



సుప్రీంకోర్టుకు వెళ్లిన బీజేపీ ఇప్పుడు మహారాష్ట్రలో పోటీ లేకుండా అభ్యర్థులను గెలిపించుకోవడంపై ఏం చెబుతుందని ప్రశ్నించారు. బ్రిహాన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బిఎంసి) ఎన్నికల మేనిఫెస్టోను తన సోదరుడు, శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రేతో కలిసి ఆదివారం నాడిక్కడ ఆయన విడుదల చేశారు. బీజేపీ, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నార్వేకర్‌పై ఈ సందర్భంగా ఠాక్రే సోదరులు విమర్శలు గుప్పించారు. అసెంబ్లీ చైర్మన్‌గా ఉన్న రాహుల్ నార్వేకర్ బహిరంగంగానే అభ్యర్థులను, ఓటర్లను బెదిరించడం దిగ్భ్రాంతికి కలిగించినట్టు ఉద్ధమ్ థాకరే తెలిపారు. స్వీకర్‌పై వెంటనే చర్చలు తీసుకోవాలని, ఆయనను సస్పెండ్ చేయా లని డిమాండ్ చేశారు. నేతల సెక్యూరిటీ తీసేయాలని అధికారులకు ఆయన తెలిపారని, ఆయనకు అసెంబ్లీలో అధికారం ఉందే కానీ, బయట లేదని చెప్పారు. అభ్యర్థులను పోటీలేకుండా ఎన్నుకోవడం ద్వారా ఓటర్ల హక్కులను నార్వేకర్ కొల్లగొట్టారని, ఆయనపై కేసు నమోదు చేయాలని అన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రాంతాల్లో ఉపఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పధాని నరేంద్ర మోదీపై ఉద్ధవ్ ఠాక్రే విమర్శలు గుప్పించారు. ఇది ముఠా పాలనే కానీ, ప్రజాస్వామ్యం కాదు. ఓట్ చోరీకి పాల్పడుతుంటే రెడ్‌హ్యాండ్‌గా పటుకున్నాం. ఇప్పుడు అభ్యర్థులను తస్కరిస్తున్నారు. మేము మాత్రం మోడీతో రాజీపడే ప్రసక్తే లేదు. రిటర్నింగ్ అధికారుల కాల్ రికార్డులన్నీ మాకు చూపించాలని ఎన్నికల కమిషన్‌ను మేము సవాలు చేస్తున్నాం అని ఠాక్రే అన్నారు.


# సంక్షిప్తంగా..

## పుతిన్‌ను కూడా ఇలాగే తీసుకురాగలరా: రోఖన్నా ఆగ్రహం



**వాషింగ్టన్, జనవరి 4:** వెనిజులాపై యుద్ధం ప్రారంభించి మాగాను ట్రంప్ మోసం చేసారని భారత సంతతికి చెందిన అమెరికా చట్టసభల సభ్యుడు రోఖన్నా తప్పుపట్టారు. తాజా దాడులు ఆయన యుద్ధ చర్యగా పేర్కొన్నారు. ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, లిబియాలో ఘర్షణలకు వ్యతిరేకంగా తాము ఓటు వేస్తున్నామన్నారు. కానీ అధ్యక్షులు మాత్రం సైనికీకరణకు అనుకూలంగా ఉండే విదేశాంగశాఖలోని కొందరి మాటలకు తలొగ్గుతు న్నారని అన్నారు. తైవాన్ అధ్యక్షుడు లచింగ్ తెనుచైనా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీని రష్యా నిర్బంధిస్తే ఏంచేస్తారని ప్రశ్నించారు. ఉక్రెయిన్‌పై దాడులపరంపరను కొన సాగిస్తున్న పుతిన్ కూడా ట్రంప్ ఇలాగే హ్యాండిల్‌చేయాలని సూచించారు.

## అశ్లీలకంటెంట్ తొలగించడం, ఖాతాలను కూడా మూసేస్తాం



**న్యూఢిల్లీ, జనవరి 4:** ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్‌కు చెందిన ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' కంటెంట్ గురించి స్పష్టత ఇచ్చింది ఎక్స్‌లో పోస్ట్ చేసే చట్ట విరుద్ధమైన కంటెంట్‌ను పూర్తిగా తొలగిస్తామని,అలాంటి కంటెంట్‌ను పోస్ట్ చేసిన అకౌంట్లను శాశ్వతంగా సస్పెండ్ చేస్తామని వెల్లడించింది. అందుకోసం అవసరమైతే స్థానిక ప్రభుత్వాలతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. ఎక్స్ గ్లోబల్ గవర్నమెంట్ అఫైర్స్ ఖాతా ద్వారా ఈ ప్రకటన వెలువడింది. స్థానిక చట్టాలకు, నియమాలకు విరుద్ధంగా అశ్లీల, అసభ్య కంటెంట్ పెరుగుతున్నట్టు భారత ప్రభుత్వం గుర్తించి ఎక్స్‌కు జనవరి రెండో తేదీన నోటీసులు జారీ చేసింది.

## నిధులకోసం పసికందును బలిచ్చేందుకు సిద్ధమైన తల్లితండ్రులు కటకటాల్లోకి..



**బెంగళూరు, జనవరి 4:** బెంగళూరు రూరల్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. డబ్బు మీద పిచ్చితో చంటిబిడ్డను చంపడానికి సిద్ధమయ్యారు తల్లిదండ్రులు. నిధికోసం 8 నెలల పసి కందును బలి ఇవ్వ డానికి చూసినా పోలీసుల ఎంట్రీతో కథ అడ్డం తిరిగింది. చిన్నారి క్షేమంగా బయటపడింది. కీచక తల్లి దండ్రులు జైలు పాలయ్యారు. సంఘటనకు సంబంధించి పోలీసుల వివరాలప్రకారం హుసకోటే తాలూకా, సులిబెలెలోని జనతా కాలనీకి చెందిన సయ్యద్ ఇమ్రాన్ పురాతన నిధుల కోసం గత కొంత కాలం నుంచి గాలిస్తూ ఉన్నాడు. ఈ నేపథ్యంలోనే ఇంట్లోని ఓ గదిలో నిధి ఉన్నట్లు అతడికి తెలిసింది. నిధి తమకు దక్కాలంటే ఓ చిన్నారిని బలివ్వటం తప్పదని భావించారు. ఇందుకోసం 8 నెలల తమ బిడ్డను బలివ్వడానికి సిద్ధమయ్యారు. ఈ సమాచారం పోలీసులకు అంది సయ్యద్ ఇంటి దగ్గరకు వెళ్లి పాపను కాపాడారు. భార్యాభర్తలను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

## ఒడిశా క్వారీలో భారీ పేలుడు: ఇద్దరు మృతి

**ధంకెనాల్, జనవరి 4:** ఒడిశాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ధెంకనాల్ జిల్లాలోని ఓ క్వారీలో భారీ పేలుడు సంభవించడంతో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పలువురు కార్మికులు గాయపడి శిథిలాల కింద చిక్కుకున్నారు. వీరిని రక్షించేందుకు సహాయక బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. మోతంగా పీఎస్ పరిధిలోని గోపాల్‌పూర్ గ్రామ సమీపంలో ఓ రాతి క్వారీలో కార్మికులు డ్రిల్లింగ్, మైనింగ్ పనులు చేస్తున్న సమయంలో భారీ పేలుడు సంభవించింది. దీంతో అక్కడి కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సహా ఒడిశా డిజాస్టర్ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బృందాలు, డాగ్ స్క్వాడ్స్ అక్కడకు చేరుకున్నాయి. భారీ శిథిలాల మధ్య చిక్కుకున్న పలువురిని రక్షించేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేశారు.

## వెనిజులాపై అమెరికా దాడులపట్ల వామపక్షాల నిరసన



**న్యూఢిల్లీ, జనవరి 4:** వెనిజులాపై అమెరికా సైనిక చర్యకు దిగడం, ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్యను బంధించడాన్ని నిరసిస్తూ వామపక్ష పార్టీలు ఆదివారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టాయి. వెనిజులాపై అమెరికా చర్యను సామ్రాజ్యవాద సైనిక దురాక్రమణగా అభివర్ణించిన సీపీఎం, దీన్ని ప్రపంచ దేశాలు ఖండించాలని పిలుపునిచ్చింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన, దృఢమైన వైఖరి తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ దాడిని సీపీఎం, సీపీఐ, సీపీఐ(ఎంఎల్), ఆర్ఎస్‌పీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు తీవ్రంగా ఖండించాయి. అమెరికా చర్య ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను ఉల్లంఘించడమేనని ఆ పార్టీల ప్రధాన కార్యదర్శులు ఎం.ఎ. బేబీ, డి. రాజా, దీపాంకర్ భట్టాచార్య, జి. దేవరాజన్, మనోజ్ భట్టాచార్య సంయుక్త ప్రకటనలో తెలిపారు.



గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద థాయిలాండ్ భక్తులు

## శివయ్య సేవలో విదేశీ భక్తులు

శ్రీకాళహస్తి, జనవరి 4 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ఆదివారం భక్తుల తాకిడి అధికంగా ఉంది. ఈ నేపథ్యంలో థాయిలాండ్‌కు చెందిన 15 మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి ఆలయం తరఫున ఇఒ డి.బాపిరెడ్డి సూచనలతో ఎఇఒ మోహన్, ఎపిఆర్‌ఓలు రవి, శ్రీనాథ్‌లు పర్యవేక్షించారు. వారికి ఆలయంలో ప్రతి విగ్రహానికి సంబంధించి వివరించారు. ఇక్కడ క్షేత్ర మహిమను చరిత్రను వివరించారు. థాయిలాండ్ భక్తులకు స్వామి గర్భగుడిలోని స్వయంభువు వృత్తాంతాన్ని అర్చకులు వివరించారు. ఇక్కడ వెలసిన అమ్మవారిని జ్ఞాన ప్రసూనాంబ అని ఎందుకు పిలుస్తారు? అలాగే గురుదక్షిణామూర్తి దక్షిణాభిముఖంగా ఎందుకు వెలిసినారు అనే అంశాలను విదేశీ భక్తులకు వివరించారు. ప్రతి నెల హుండీల్లో అమెరికా, ఇతర దేశాల కరెన్సీ రావటం ఇక్కడకు విదేశీ భక్తుల రాకను సూచిస్తుంది.



కేంద్ర మంత్రికి స్వాగతం చెబుతున్న ఇఒ డి.బాపిరెడ్డి

## కేంద్ర మంత్రి రాహుకేతుదోష పూజలు

శ్రీకాళహస్తి, జనవరి 4 ప్రభాతవార్త: దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి కుటుంబసభ్యులతో కలసి రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. కేంద్ర మంత్రి రాక సందర్భంగా దక్షిణ గోపురం వద్ద ఆలయ ప్రోటోకాల్ మేరకు ఇఒ డి.బాపిరెడ్డి వేద పండితులతో ఆలయ మర్యాదలతో మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. మంత్రి ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించు కోవాలని కోరగా ఇఒ బాపిరెడ్డి వెంటనే వారికి ప్రత్యేక రాహుకేతు దోష నివారణ టిక్కెట్లు రూ.5 వేల కినుగోలు చేసి సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ఏర్పాటు చేసారు. వేదపండితులు వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఎఇఒలు మోహన్, విద్యాసాగర్‌రెడ్డిలు వారికి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను తీర్థ ప్రసాదాలను అందించారు. ఏర్పాట్లును ఆలయ ఎపిఆర్‌ఓలు రవి, శ్రీనివాసులు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు వెంకటస్వామి, హరికృష్ణ, సుదర్శనం నాయుడు పర్యవేక్షించారు.



## ఎస్వీ విద్యాదాన ట్రస్ట్‌కు అంకాలమ్మ ఆలయ ట్రస్ట్ విరాళం

తిరుమల, జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి విద్యాదానట్రస్ట్‌కు తిరుపతి జిల్లా వడమాలపేట మండలం అంకాళమ్మ ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ టి.పీతాంబరం ఆచారి విరాళం అందించాడు. ఆదివారం సాయంత్రం తిరుమలలో దాత టిటిడి అదనపు ఇఒ చిరూమామిళ్ళ వెంకయ్య చౌదరిని కలసి 10,01,111రూపాయలు చెక్కును విరాళంగా అందజేశారు. శ్రీవారిపై భక్తి విశ్వాసాలతో విరాళం అందించినట్లు చెప్పారు.

## విద్యుత్ భారం నుండి ఊరట

### - ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్

గన్నవరం(కృష్ణా), జనవరి 4, ప్రభాతవార్త: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రప్రజలకు రూ.4,498కోట్ల విద్యుత్ భారం నుండి ఊరట కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకోవటం అభినంద నీయమని రాష్ట్రప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కొనియాడారు.

ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2019-24 మధ్యకాలంలో వినియోగించిన విద్యుత్‌కు రూ.4,498 కొట్లు ప్రజల నుండి వసూలు చేసేందుకు అనుమతి కోరుతూ ఏపి ఈఆర్సీ ప్రభుత్వానికి లేఖ రాయగా ఈమొత్తం ప్రభు త్వమే భరిస్తుందని చంద్రబాబు ప్రకటించినట్లు తెలిపారు. చంద్రబాబు చేపడుతున్న విద్యుత్ సంస్కరణల ఫలితంగా ఏపిఈఆర్సీ ఏర్పాటు అయిన తరువాత తొలిసారిగా ట్రూడౌన్ చార్జీలు నమోదు కావటం గొప్పవిషయంగా పేర్కొన్నారు. ట్రూడౌన్ అమలు ద్వారా తమ ప్రభుత్వం యూనిట్‌కు 13పైసలు చొప్పున తగ్గించినట్లు తెలిపారు. విద్యుత్ చార్జీలు తగ్గిస్తానని సియంగా ప్రమాణస్వీకారం రోజున ప్రగల్భాలు పలికిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉండగా 9సార్లు విద్యుత్‌చార్జీలు పెంచి రూ.32వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపి వారి నడ్డివిరిచారని మండి పడ్డారు. 2019లో మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రాన్ని జగన్ తన అస్యవ్యస్త పాలనా విధానాలతో విద్యుత్‌కోతలు విధించి ప్రజల్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేసారని ఆరోపించారు. కమీషన్‌ల కొసం ఎక్కువ ధరకు విద్యుత్‌ను కొనుగోలు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసారని విమర్శించారు.

# మత్తు రహిత రాష్ట్రం లక్ష్యం

**● కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ● ఇచ్ఛాపురంలో విజయవంతంగా అభ్యుదయం సైకిల్‌యాత్ర**

శ్రీకాకుళం, జనవరి 4 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌ను మత్తురహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధృఢసంకల్పంతో ఉన్నారని గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం డ్రగ్స్ కేంద్రంగా మారి యవత భవిష్యత్తు చిన్నా భిన్నమైందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. విశాఖ రేంజి పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ 25 మంది పోలీసులు నాలుగు జిల్లాలు, 75 మండలాలు, 508 గ్రామాల్లో 51 రోజులపాటు 1,300 కి.మీ దూరం సాగిన 'అభ్యుదయం సైకిల్ యాత్ర' శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో పూర్త య్యింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పైలాన్‌ను హోంమంత్రి వంగల పూడి అనితతో కలిసి ఆయన ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కలిగిన శక్తిగా మార్చేందుకు కృషి చేస్తోందని ఉద్ఘాటించారు. శ్రీకాకుళం యువత కేవలం శ్రమశక్తిపైనే కాకుండా ఆధునిక సాంకేతికత, నైపుణ్యాల కలయికతో ప్రపంచస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఇచ్ఛాపురం ఆడబిడ్డగా ఇక్కడ ముగింపు వేడకలు జరగడం సంతోషంగా ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. మంత్రి లోకేష్ తన పాదయాత్రలో గంజాయి బాధితల కష్టాలు చూసి ఆనాడే ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. ఐజీ గోపినాథ్ జెట్టి మానసపుత్రికగా వచ్చిన ఈ యాత్ర ద్వారా గంజాయిని రాష్ట్రంలో జీరో స్థాయికి తీసుకు వచ్చాం. కేవలం శిక్షల ద్వారానే కాకండా, అవగాహన ద్వారా యువతలో మార్పు తెస్తున్నామని ఆమె వివరించారు. ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వ అరాచక పాలనలో యువత మత్తులో మునిగిపోయిందని, నేడు ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ ద్వారా ప్రజలు భయం వీడి 1972 టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. విశాఖ రేంజ్ ఐజీ గోపినాథ్ జెట్టి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిరోధం ఒక్క పోలీస్‌శాఖతోనే సాధ్యం కాదని ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమానికి సహకరించిన డీజీపీ, ఎస్పీలకు కృతజ్ఞతలు తెలిపార. ఈగల్ ఐజి ఎ.రవికృష్ణ మాట్లాడుతూ స్వయంగా తల్లిదండ్రులే తమ పిల్లలపై ఫిర్యాదు చేస్తున్నారని, దీని బట్టి మత్తు పదార్థాలు ఎంతగా వారిని బానిస చేస్తన్నాయో అర్థమవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పండ్కర్ మాట్లాడుతూ స్కూళ్లు, కాలేజీలో విద్యార్థులు తమ సహచరుల ప్రవర్తనలో తీవ్ర మార్పు వస్తే మత్తు పదార్థాలకు బానిసయ్యారని అనుమానం ఉంటే ఈగల్‌కు తెలపాలని, టోల్ ఫ్రీ నెంబర్‌ను వినియోగించాలని, మీక పోలీసుల నుంచి ఎటువంటి సమస్యలు రావని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ కెవి మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చేపట్టి ఈ యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమంలో మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్, విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి, ఈగల్ టీం ఐజీ రవికృష్ణ, శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఉత్తరాంధ్ర జిల్లాల ఎస్పీలు, వేల మంది విద్యార్థులు, పోలీసులు, వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొని 'డ్రగ్స్ వద్దు బ్రో' అని నినదించారు. మొదట ఇచ్ఛాపురంలో పోలీస్‌స్టేషన్ వద్ద కేంద్ర, రాష్ట్ర మంత్రులు 'డ్రగ్స్ వద్దు బ్రో' పైలాన్ ఆవిష్కరించారు. అనంతరం అక్కడి నుంచి సాంస్కృతిక ప్రదర్శనలతో రాజావారి మైదానం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర మంత్రితో పాటు ప్రముఖులు సైకిల్ తొక్కగా, హోంమంత్రి ద్విచక్ర వాహనం నడుపుతూ వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల, నరసన్నపేట, పలాస ఎమ్మెల్యేలు ఎన్.ఈశ్వరరావు, బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష ఉన్నారు.






## బలిజపల్లి గ్రామస్థుల ఆప్యాయత మరువలేనిది

### మెగాస్టార్ చిరంజీవి కుమార్తె సుష్మిత

రామచంద్రాపురం, జనవరి 4 ప్రభాతవార్త: బలిజపల్లి గ్రామస్థుల ఆప్యాయత, అనురాగాలు మరువలేనివని మెగాస్టార్ చిరంజీవి కుమార్తె, ప్రొడ్యూసర్ సుష్మిత అన్నారు. తిరుపతి జిల్లా, రామచంద్రాపురం మండలం, బలిజపల్లి గ్రామంలో ఆదివారం "మన శంకర్ వరప్రసాద్ గారు" మెగా చిత్రం ఈ నెల 12న విడుదల నేపథ్యంలో డైరెక్టర్ అనిల్ రావిపూడి, ప్రొడ్యూసర్ గారపాటి సాహుతో కలసి బలిజపల్లిలోని చిరంజీవి వీరాభిమానులు పొర్లుదండాల ఈశ్వర్ రాయల్, చంద్రశేఖర్ రాయల్ నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా తమ అభిమాన హీరో మెగాస్టార్ కుమార్తె సుష్మిత, స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తమ గ్రామానికి వస్తున్నారనే ఆనందోత్సా హాలతో గ్రామస్థులు వారికి మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, భాణాసంచా పేళుళ్ళ నడుమ పూర్ణకుంభం తో ఘన స్వాగతం పలికారు. గ్రామమంతా హరిదాసు భజనలు, గంగిరెద్దుల ఆటలు, చెక్కల భజనలు, రంగు రంగుల రంగవళ్ళులతో ముందుగానే గ్రామంలోకి సంక్రాంతి శోభను తీసుకువచ్చారు. గ్రామ దేవతలు నడివీధి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, రామాలయానికి చేరుకున్న వీరికి అర్చకులు వేదమం త్రోచ్చారణలతో ఆశీస్సులందించారు. జల్లికట్టు సంబరాల కొరకు సిద్ధం చేసిన బసవన్నలను తిలకించి హర్షం వ్యక్తం చేస్తూ గ్రామస్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తపసి మురళి రెడ్డి, దండు లక్ష్మీపతి పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**● రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ● పెరుమాళ్లపాడులో అన్నదాతలకు కొత్త పాసు పుస్తకాల పంపిణి**

చేజర్ల (నెల్లూరు), జనవరి 4, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరికొత్త రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చేజర్ల మండలం పెరుమాళ్లపాడు గ్రామంలో మీ భూమి-మీ హక్కు నినాదంతో నిర్వహించిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పంపిణీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలు చట్టబద్ధత లేనివని, అవి ఇంట్లో ఉంటే అరిష్టమని వ్యాఖ్యానించిన మంత్రి, వాటిని తిరిగి ఇచ్చేయాలని రైతులను కోరారు. ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్, భద్రతా ప్రమాణాలతో ప్రస్తుతం అందిస్తున్న పాస్ పుస్తకాలు పూర్తిగా చట్టబద్ధమైనవని తెలిపారు. కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే భూ యజమానికి సంబంధించిన పూర్తి వివరాలు తక్షణమే కనిపిస్తాయని, వీటిలో ఎలాంటి మార్పులైనా, డేటా సెంటర్ ద్వారా మాత్రమే చేయగలమని స్పష్టం చేశారు. ఏ చిన్న తప్పు జరిగినా వెంటనే సరిదిద్దుతామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం ఎన్నికలకు మూడు నెలల ముందు 35 లక్షల మంది రైతుల పాస్ పుస్తకాలను మార్చిందని, కోటి మంది రైతుల భూ హక్కులను గందరగోళానికి గురిచేసిందని విమర్శించారు. రీసర్వే పేరుతో హద్దురాళ్లపై కూడా గత సీఎం బొమ్మలు ముద్రించి రూ.650 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. నెల్లూరు జిల్లాలో 235 గ్రామాల్లో 1.05 లక్షల మందికి పైగా రైతులకు గత సీఎం బొమ్మతో కూడిన పాస్ పుస్తకాలు పంపిణీ చేయగా, ఆత్మకూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 13 గ్రామాల్లో 5,486 పాస్ పుస్తకాలు పంపిణీ చేశారని తెలిపారు. వీటి స్థానంలో ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పాస్ పుస్తకాలను అందిస్తున్నామని చెప్పారు.



### విద్యుత్ ట్రూ అప్ చార్జీలు రద్దు

విద్యుత్ ట్రూఅప్ చార్జీలను పూర్తిగా రద్దు చేశామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.32,166 కోట్ల ట్రూఅప్ చార్జీలను వసూలు చేసిందని, ఇక నుంచి ప్రజలపై భారం వేయకుండా ప్రభుత్వం ఏడాదికి రూ.4,497 కోట్లను భరిస్తుందని తెలిపారు. తిరుపతి రీజియన్ పరిధిలో రూ.1,551.69 కోట్ల మేర ప్రజలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని సంగం మండలం అన్నారెడ్డి పాలెం, చేజర్ల మండలం పెరుమాళ్లపాడుకు నూతన విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు చేశామని తెలిపారు. పెరుమాళ్లపాడులోని పురాతన శివాలయం పునర్నిర్మాణానికి రూ.1.50 కోట్లు మంజూరు చేసి, శుభ ముహూర్తంలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. 2026 డిసెంబర్ నాటికి రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి రైతులకు చట్టబద్ధ భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు సుపరిపాలన అందిస్తూ రామరాజ్య స్థాపన దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో బి. పావని గ్రామ సర్పంచ్ తెలపన్నేని నర్సమ్మ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తాళ్లూరి గిరి నాయుడు, తెలపన్నేని జయంతులు నాయుడు, మాజీ ఎంపీపీలు అన్నలూరు శ్రీనివాసులు, రావి పెంచల రెడ్డి, ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి, అచ్చాల నారాయణ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు బూదల్ల వీర రాఘవరెడ్డి, రావి లక్ష్మీ నర్సారెడ్డి, చీర్ల వెంకటేశ్వర్లు, గోనుగుంట రాంబాబు, ఉడతా పెద్ద హజరత్, అచ్చాల సుబ్బారెడ్డి, గుత్త హజరత్ నాయుడు, శ్రీధర్ నాయుడు, ఆత్మకూరు డిఎల్‌పిఓ రమణయ్య ఎంపీడీవో అమర్, తహసీల్దార్ మస్తానయ్య, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి



తిరుపతి, జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేటి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు "డయల్ యువర్ ఎస్పి డిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని" నిర్వహించ నున్నట్లు ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు 89777 16661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకు రావచ్చని తెలిపారు. వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసు కోవాలని కోరారు. సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని సిఎండి తెలిపారు.

# మంత్రి నారాయణ చొరవతో పేద విద్యార్థుల కోసం ఇంటర్నేషనల్ స్కూల్

**● వక్ఫ్‌బోర్డు స్థలంలో 5ఎకరాల్లో భూమిపూజ చేసిన మంత్రి నారాయణ ● వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఉచిత విద్య అందించేలా ఏర్పాట్లు**

నెల్లూరు, జనవరి 4 ప్రభాతవార్త- వైద్యం: నెల్లూరులో పేద విద్యార్థులకు కార్పొరేట్, అంతర్జాతీయ విద్య అందించడంపై మంత్రి నారాయణ ప్రత్యేకదృష్టి పేట్టారు. సొంత నియోజకవర్గమైన నెల్లూరు సిటీతోపాటు నెల్లూరు గ్రామీణ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేస్తున్నారు. లక్షల్లో కాదు..కోట్లు ఖర్చు పెట్టి స్కూల్స్ అభివృద్ధి చేయడంతోపాటు ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నారు. తాజాగా నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రూరల్ నియోజకవర్గంలో ఉన్న పరమేశ్వర నగర్‌లో 20కోట్లతో అంతర్జాతీయ స్థాయి స్కూల్ ఏర్పాటుకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యే శ్రీదర్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అజీజ్‌తో కలసి భూమి పూజ చేశారు మంత్రి నారాయణ....

వక్ఫ్‌బోర్డు స్థలంలో 5ఎకరాల్లో పేద విద్యార్థులకు ఉచితంగా విద్యనందించేందుక ఈ స్కూల్ ఏర్పాటు చేస్తున్నారు. దీనికోసం అనకాపల్లి ఎంపి సీఎం రమేష్ రూ.20 కోట్లు సీఎస్ఆర్ నిధులు అందించారు. భూమి పూజా కార్యక్రమం మైనార్టీ పెద్దలు, పార్టీ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రుల సమక్షంలో అట్టహాసంగా జరిగింది. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి 1000మంది విద్యార్థులకు 1నుంచి 12వ తరగతి వరకు అడ్మిషన్లు ప్రారంభించేలా నిర్మాణం పూర్తిచేయాలని నిర్ణయించారు. ఇప్పటికే నెల్లూరు సిటిలో తాను చదువుకున్న విఆర్సీ పాఠశాలను అత్యాధునిక హంగులతో తీర్చిదిద్ది మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా గత విద్యాసంవత్సరం ప్రారంభించారు. భూమి పూజ తర్వాత జరిగిన బహిరంగసభలో మంత్రి నారాయణ మాట్లాడారు. ఈ స్కూల్‌కు అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్‌గా నామకరణం చేశారు. నెల్లూరు సిటీలో సుమారుగా 94వేల ఇళ్లు ఉండగా గత ఎన్నికల సమయంలో 84వేల ఇళ్ళకు డోర్ టు డోర్ కాంపెయిన్‌కు వెళ్ళానన్నారు. అప్పుడే పేదలకు నాణ్యమైన విద్యను అందించాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. తాను కటిక పేదరికం నుండి వచ్చానని పేదరికం విలువ తెలుసని అన్నారు. తన గురువు నారాయణమూర్తి ద్వారా ఫౌండేషన్ ఏర్పడిందన్నారు. నగరంలోని 15 పాఠశాలను అభివృద్ది చేసే విధంగా పలువురు దాతలు సహాకారం తీసుకోవడం జరిగిందన్నారు. అందులో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీదా మస్తాన్‌రావు, డిఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ నుంచి సుధాకర్‌రెడ్డి, డాక్టర్ భాస్కర్, సీఎం రమేష్, రెడ్డి ల్యాబ్స్, టివిఎస్ కంపెనీ నుండి సహాకారం తీసుకోవడం జరిగిందన్నారు. నెల్లూరు నగరంలో సుమారు 200కోట్ల రూపాయలతో పాఠశాలలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. తాను చదివిన విఆర్ పాఠశాల అభివృద్ధికి తన కూతురు షరిణీ, ఎన్‌సిసి గ్రూపులు సహాయ సహకారాలు అందించారన్నారు. కార్యక్రమంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, హాజ్ కమిటీ ఛైర్మన్ హసన్ బాష, నగర మేయర్ రూప్‌కుమార్ యాదవ్, నగరపాలక సంస్థ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ హసీనా, మాజీ శాసనమండలి ఛైర్మన్ షరీఫ్, పలువురు నేతలు, తదితరులు పాల్గొన్నారు.



# విజయవాడలో సైబర్ క్రైమ్ ముఠా అరెస్ట్

విజయవాడ, జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి: నిరుద్యోగులు, అమాయకులతో బ్యాంకు ఖాతాలు తెరిపించి ఆ వివరాలను చట్ట విరుద్ధ లావాదేవీల కోసం వాటిని ఫిలిప్పీన్స్‌కు పంపిస్తున్న విజయవాడకు చెందిన ముఠాను సైబర్ పోలీసులు అరెస్టు చేశారు. కరెంటు ఖాతా తెరిస్తే డబ్బులు ఇస్తామని ఆశ చూపిస్తున్నారు. ఆ తర్వాత బ్యాంకు ఎకౌంట్లు సేకరిస్తున్నారు. ఈ ముఠాలోని ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన అనుమానితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. విజయవాడకు చెందిన పేరపోగు దేవదాసు ఉద్యోగం చేసి, ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. గతేడాది అతని ఇంటి పక్కన ఉండే కృష్ణారెడ్డి (ఏ3) దేవదాసును కలిసి బ్యాంకులో కరెంటు ఖాతాను తెరిచి, ఆన్‌లైన్‌లో షేర్ చేస్తే డబ్బులిస్తారని ఆశ చూపించాడు. రూ.10,000 వస్తాయన్న ఆశతో కృష్ణారెడ్డితో కలిసి భవానీపురంలోని సిటీ యూనియన్ బ్యాంకుకు వెళ్లాడు. అక్కడ కరెంటు ఖాతా తెరిచి, కిట్‌ను కృష్ణారెడ్డికి ఇచ్చాడు. తర్వాత బాధితుడి ఫోన్‌పే ఖాతాలకు రూ.7,000 జమ చేశారు. ఇటీవల దేవదాసు తన ఖాతాను పరిశీలించగా రూ.2 కోట్ల లావాదేవీలు జరిగినట్లు గుర్తించాడు. భయపడి వెంటనే విజయవాడలోని సైబర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో సూర్య, కృష్ణారెడ్డి, అతని భార్య సౌభాగ్యలక్ష్మిలను పోలీసులు అరెస్టు చేశారు. కీలక నిందితురాలు పార్వతి ఇంకా అరెస్టు కావాల్సి ఉంది. ఈ ముఠా మొత్తం 199 ఖాతాలు తెరిపించగా వాటిలో 36 ఖాతాల నుంచి 56 మోసాలకు సంబంధించి లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు.

**ఫిలిప్పీన్స్‌కు ఖాతాలు:** కృష్ణారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా కీలక విషయాలు వెలుగు చూశాయి. అతని భార్య సౌభాగ్యలక్ష్మి (ఏ4) కూడా అమాయకులతో బ్యాంకు ఖాతాలు తెరిపించేదని తేలింది. వీరిపై విజయవాడ నగరానికి చెందిన సూర్య శ్రీనివాస మణికంఠ అలియాస్ సూర్య (ఏ1) పర్యవేక్షించాడు. ఈ దంపతులు సేకరించిన ఖాతాలను మణికంఠకు అందించేవారు. అతను వాటిని చట్టవిరుద్ధ లావాదేవీల కోసం పార్వతి (ఏ2)కి ఇచ్చేవాడు. ఆమె తిరిగి వీటిని ఫిలిప్పీన్స్‌లో ఉన్న మరో మహిళకు అందించేది. అక్కడి నుంచి ఈ ఖాతాలను బెట్టింగ్‌లు, సైబర్ నేరాలల్లో నగదు బదిలీలకు ఉపయోగించేవారు. ప్రతి ఖాతాకు వీరికి రూ.30,000 కమీషన్ అందేది. ఈ డబ్బును అన్ని దశల్లో పంచుకునే వారని దర్యాప్తులో తేలింది. ఈ ముఠా మొత్తం 199 ఖాతాలు తెరిపించగా, వాటిలో 36 ఖాతాల ద్వారా 56 లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. ఇవి ఏపీతో పాటు తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, జమ్మూ కశ్మీర్ తదితర రాష్ట్రాల్లో జరిగిన మోసాలకు ఈ ఖాతాలను ఉపయోగించారు.

**కారుపై ఎమ్మెల్యే స్టిక్కర్:** ప్రధాన నిందితుడు సూర్యను 2023లోనూ అద్దె ఖాతాల కేసులో ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఆగ్రా పోలీసులు అరెస్టు చేశారు. 9 నెలలు జైలులో గడిపాడు. బయటకు వచ్చాక టెలిగ్రామ్ ద్వారా అద్దె ఖాతాలు సేకరిస్తూ దందా కొనసాగిస్తున్నట్లు తేలింది. పోలీసులు సూర్యతో పాటు కృష్ణారెడ్డి, అతని భార్య సౌభాగ్యలక్ష్మిని అరెస్టు చేశారు. వీరి నుంచి 2 కార్లు, 3 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సూర్య తన కారుపై రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేరుతో ఎమ్మెల్యే స్టిక్కర్ వేసుకున్నారు. దీని పైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. కీలక నిందితురాలు పార్వతి సహా పలువురి అరెస్టుకు ప్రయత్నిస్తున్నారు.



## గోవా, త్రిపుర గవర్నర్‌లకు స్వాగతం

గన్నవరం, జనవరి 4 ప్రభాతవార్త: గన్నవరం విమానాశ్రయంలో గోవా, త్రిపుర గవర్నర్‌లకు పలువురు అధికారులు స్వాగతం పలికారు. గుంటూరులో జరుగు తున్న ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొనేందుకు రాష్ట్రానికి చేరుకున్న త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజులకు ఆదివారం గన్నవరం విమానాశ్రయంలో గుడివాడ ఆర్డీఓ జి.బాలసు బ్రమణ్యం పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరు గవర్నర్‌లు రోడ్డుమార్గాన గుంటూరు బయలుదేరి వెళ్ళారు.

5-1P□g7exHMNWJQE.qxd:5-1P□g7exHMNWJQE.qxd 1/1/02 7:04 AM Page 1





శ్రీనటరాజస్వామి వార్ల నగరోత్సవం

## దుర్గమ్మవారి ఆలయంలో వేడుకగా శ్రీనటరాజస్వామి నగరోత్సవం

- వేదోక్తంగా ఆరుద్ర ఉత్సవాలు పూర్ణాహుతి
- భక్తి శ్రద్ధలతో శివముక్కోటి

ఇంద్రకీలాద్రి, జనవరి 4 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం వేడుకగా శ్రీ నటరాజస్వామి, శ్రీ శివకామ సుందరి అమ్మవార్ల నగరోత్సవం జరిగింది. ఆరుద్రోత్సవాల్లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ రాధాకృష్ణ, ఇఓ వికె శీనా నాయక్, పాలక మండలి, అధికారులు పాల్గొన్నారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఆరుద్ర ఉత్సవాలకు ఆదివారం పూర్ణాహుతి నిర్వహించి స్వస్తి పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా శివముక్కోటి ఉత్సవాలు జరిగాయి. ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఉత్తర ద్వారం గుండా శ్రీ స్వామివార్లను భక్తులు దర్శించుకున్నారు.


### నిత్యాన్నదానానికి విరాళం

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన కె వెంకట సుదర్శనరావు తమ కుటుంబసభ్యులతో కలిసి రు.1,11,116ల విరాళం ఆదివారం అందించారు. విజయవాడకు చెందిన మరో దాత ఎం.నాగలక్ష్మి సాయిసత్య రు.1,00,010లను తమ కుటుంబ సభ్యులతో కలిసి విరాళం నిత్యాన్నదాన పథకానికి అందించారు. వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# చిత్తూరు జిల్లాలో బాబు పెద్ద స్కెచ్!

- చిరకాల ప్రత్యర్థి పెద్దిరెడ్డిపై సిఎం వ్యూహాత్మక అడుగులు





చిత్తూరు, జనవరి 4 ప్రభాతవార్త: రాజకీయాల్లో సమకాలీనులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తన ప్రత్యర్థి, సీనియర్ వైకాపా నాయకులు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై పైచేయి సాధించారు. జిల్లాల పునర్విభజనలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి చిత్తూరు జిల్లాతో సంబంధం లేకుండా చేయడంలో సిఎం నారా చంద్రబాబు నాయుడు విజయం సాధించారు. పుంగనూరు నియోజకవర్గం లోని కీలకమైన పుంగనూరు మున్సిపాల్టీ, సోమల, చౌడేపల్లి, సదుం మండలాలను కొత్తగా ఏర్పాటు చేసిన మదనపల్లి జిల్లాలో విలీనం చేయడం, కేవలం పులిచెర్ల, రొంపిచెర్ల మండలాలను మాత్రమే చిత్తూరు జిల్లాలో వుంచడంతో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ప్రస్తుత చిత్తూరు జిల్లాతో వున్న సంబంధాలను విడగొట్టినట్లైంది. జాతీయ తెలుగుదేశం పార్టీ అధినేతగా వున్న ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చక్రం తిప్పేవారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ తరపున ఏ నిర్ణయం తీసుకోవాలన్నా తెలుగుదేశం అధినేతగా ప్రస్తుత సిఎం నారా చంద్రబాబునాయుడు తీసుకునేవారు. అలాగే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గతంలో కాంగ్రెస్ తరపున, ప్రస్తుతం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఏ నిర్ణయం తీసుకోవాలన్నా అప్పుడు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ప్రస్తుతం వైకాపా అధిష్టానం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ప్రాధాన్యత ఇచ్చి ఆ మేరకు నిర్ణయాలను అమలు చేసేవి. తెలుగుదేశం పార్టీ అధినేత, ప్రస్తుత సిఎం నారా చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గం చంద్రగిరి

అయితే, వైకాపా సీనియర్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిది పీలేరు సొంత నియోజకవర్గం. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో వీరిద్దరు చదువుకునే రోజుల్లో జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికల్లో ఒకరు ఒక గ్రూపుకు, మరొకరు మరో గ్రూపుకు నాయకులుగా వ్యవహరించేవారు. ఈ సమయంలో జరిగిన విద్యార్థి ఎన్నికల్లో ప్రస్తుత సిఎం నారాచంద్రబాబునాయుడు గ్రూపును మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గ్రూపు ఓడించింది. ఈ క్రమంలో అనూహ్య పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి

రామచంద్రారెడ్డి వ్యతిరేకంగానే వుండేవారు. కుప్పం నుండి సిఎం నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీ తరపున ప్రాతినిధ్యం వహిస్తే కాంగ్రెస్ పార్టీ తరపున పీలేరు నుండి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించేవారు. గతంలో సిఎంగా నారా చంద్రబాబు నాయుడు వున్న సమయంలో సైతం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా వున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చుక్కలు చూపించారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అనుచరగణం వుంది. 2019లో రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో వైకాపా అధికారంలోకి రావడంతో తెలుగుదేశం అధినేత, ప్రస్తుత సిఎం నారా చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంపై మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కన్నుపడింది. ఈ మేరకు మున్సిపల్, పంచాయతీ, ఎంపిటిసీ, జడ్పీటిసీ ఎన్నికల్లో అప్పుడు అటవీశాఖ మంత్రిగా వున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుప్పంలో మకాం వేసి వైకాపా గెలుపులో కీలకపాత్ర పోషించారు. చంద్రబాబు నాయుడుకు కంచుకోటగా ప్రసిద్ధిగాంచిన కుప్పం నియోజక వర్గంలో వైకాపా జెండా రెపరెపలాడేలా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేయడంతో అప్పటి నుండి తెలుగుదేశం అధినేత ఆయనపై గుర్రుగా వున్నారు. ఈ క్రమంలో జిల్లాల పునర్విభజన చేపట్టడం, వీటిల్లో కొన్ని మార్పులు, చేర్పులు జరుగుతుండటంతో సిఎం నారా చంద్రబాబునాయుడు తన సొంత జిల్లా అయిన

చిత్తూరు జిల్లా నుండి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అడ్రస్ గల్లంతు చేయాలని నిర్ణయించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వున్నట్లైతే కష్టమని భావించిన ప్రస్తుత సిఎం నారా చంద్రబాబునాయుడు పుంగనూరు నియోజకవర్గంలోని కీలక మండలాలు మదనపల్లి జిల్లాలో కలిపి కొత్త జిల్లాగా ఏర్పాటు చేసి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ప్రస్తుత చిత్తూరు జిల్లా నుండి ప్రక్కకు తప్పించినట్లు తెలుస్తోంది. అలాగే మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనయుడు పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గాలు సైతం ప్రస్తుత చిత్తూరు జిల్లాలో లేకుండా సిఎం నారా చంద్రబాబునాయుడు జాగ్రత్తలు తీసుకున్నారని భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో జిల్లాలో ప్రత్యర్థి వైకాపాకు సమర్థనేత ఎవరు ఆవిర్భవిస్తారనే విషయంపై పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఇప్పటి నుండి చర్చ ప్రారంభమైంది.

# ఆసక్తికరంగా బొమ్మనహాల్ ఎంపిపి ఉప ఎన్నిక

- క్యాంపు నుంచి నేడు రానున్న వైసిపి ఎంపిటిసిలు
- ఎంపిపి స్థానాన్ని కైవసం కోసం టిడిపి యత్నాలు
- అందరి కళ్లు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు పైనే

అనంతపురం, జనవరి 4 ప్రభాతవార్త బ్యూరో: రాష్ట్ర ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యుడు కాలువ శ్రీనివాసులు ప్రాతినిధ్యం వహిస్తున్న రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాల్ మండలం ఎంపీపీ స్థానానికి సోమవారం జరిగే ఉప ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. మెజార్టీ ఎంపీటీసీ సభ్యులు వైసిపి వారు ఉన్నప్పటికీ నయన బయానా పద్ధతులతో టిడిపి అభ్యర్థి ముల్లంగి నాగమణి గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి అని పరిశీలకులు భావిస్తున్నారు. ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఏదో చేయబోతున్నారని టాక్ వినిపిస్తోంది. వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టి గోవింద్ రెడ్డి పైనే ఇటీవల బి ఫారాలు ఇచ్చేందుకు బొమ్మనహాల్ వెళ్ళినప్పుడు టిడిపి వర్గీయులు దాడి చేయడంతో అక్కడ భయానక పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ఎన్నికలు ఏకపక్షంగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎంపీపీ స్థానానికి జరిగే ఉప ఎన్నికల్లో వైసీపీ తరఫున బొమ్మనహాల్ ఎంపీటీసీ సభ్యురాలు కల్పన, టిడిపి తరఫున ఉప్పరపు ఎంపీటీసీ సభ్యురాలు ముల్లంగి నాగమణి బరిలో దిగుతున్నారు.. మొన్నటి వరకు వైసీపీ తరఫున ఎంపీపీగా ఉన్న పద్మ తన పదవికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలు ఏర్పడ్డాయి. ఎంపీపీ పదవికి ఏడాది కూడా గడువు లేకపోయినప్పటికీ స్థానిక తెలుగుదేశం నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎన్నికల్లో గెలవాలని వ్యూహాలు రచిస్తున్నారు.

బొమ్మనహాల్ మండలంలో 16 ఎంపీటీసీ స్థానాలు ఉండగా 15 మంది వైసీపీ వారు, ఒక ఇండిపెండెంటు మొదట్లో గెలిచారు. శాసన సభ ఎన్నికలకు ముందు 5 మంది ఎంపీటీసీలు టీడీపీలో చేరిపోయారు. ఇప్పుడు వైసీపీలో 11 మంది, టిడిపిలో 5 మంది ఎంపీటీసీలు ఉన్నారు. ప్రస్తుతం ఎంపీపీ స్థానికి జరిగే ఎన్నికల్లో టీడీపీ బెదిరింపులకు పాల్పడే అవకాశం ఉందని గత కొద్ది వారాలుగా స్థానిక వైసీపీ నాయకులు తన అభ్యర్థులతో క్యాంపు రాజకీయాలకు దిగింది. వైసీపీ ఎంపీటీసీలు క్యాంపు నుంచి సోమవారం నేరుగా ఎన్నికలు జరిగే ప్రాంతానికి రానున్నారు. వైసిపి ఎంపీటీసీలు ఓట్లు వేసే సమయంలో ఎలా అనుసరిస్తారు? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉండగా మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి ఎన్నికల్లో భాగంగా బొమ్మనహాలకు వెళ్ళినప్పుడు టిడిపి వర్గీయులు దాడి చేసిన విషయంపై ఆదివారం వైసీపీ జిల్లా నేతలు అనంత వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, వై.విశ్వేశ్వర్ రెడ్డి, మెట్టు గోవిందరెడ్డి తదితరులు ప్రత్యేకంగా పోలీస్ ఉన్నతాధికారులను కలిసి పరిస్థితి వివరించారు.

బొమ్మనహాల్ ఎంపీపీ స్థానానికి జరిగే ఉప ఎన్నికలను ప్రశాంతంగా జరిగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా నాయకులు మాట్లాడుతూ ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలో ఎంపీటీసీలను కూడా బెదిరిస్తున్నారు అని, ఇప్పటికే ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రామగిరి, కదిరి నియోజకవర్గంలో ఎంపీపీ ఎన్నికలలోనూ, కళ్యాణదుర్గం మునిసిపాలిటీల్లో కూడా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు అని విమర్శించారు. కేవలం నాలుగైదు నెలల కాలపరిమితి ఉన్న స్థానాలపై అధికార పార్టీ ఎందుకింత దిగజారుతోంది? అని వారు ప్రశ్నించారు.



గ్యాస్ సిలిండర్ పేలిన ఇళ్లు

## తాడిపత్రిలో గ్యాస్ గీజర్ పేలి 8 మందికి తీవ్రగాయాలు

తాడిపత్రిఅర్బన్, జనవరి 4 ప్రభాతవార్త: ఇళ్లల్లో వేడి నీటి కోసం గ్యాస్ గీజర్ ఎక్కువ గంటలు వేసి వుంచితే సిలిండర్లు బాంబుల్లా పేలుతున్నాయి. చలికాలంలో ఎక్కువ మంది వేడి నీటి కోసం గ్యాస్ గీజర్లను ఉపయోగిస్తుంటారు. ఎక్కువ సమయం గీజర్ ఆన్ చేసి వుంచితే సిలిండర్లు పేలే అవకాశాలు మెండుగా వున్నాయి. ఇంటిలో వేడి నీటి కోసం ఆన్‌చేసిన గ్యాస్ గీజర్‌కు అమర్చించిన సిలిండర్ పేలి 8 మందికి తీవ్రగాయాలై ఇంటిలో వున్న దాదాపు 10 లక్షల రూపాయల విలువైన సామాగ్రి కాలిపోయిన సంఘటన అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలోని చేనేతకాలనీలో చోటు చేసుకుంది. చేనేతకాలనీలో జనార్ధన్ అనే వ్యక్తి వేడినీటిని కాచుకునేందుకు గ్యాస్ గీజర్ అమర్చించిన సిలిండర్ ఆన్ చేయగా ఆకస్మాత్తుగా మంటలు ఎగిసిపడి సిలిండర్ బాంబులా పేలి మంటలు వేగంగా వ్యాపించాయి. దీంతో ఇంటిలో ఫర్నీచర్ మొత్తం అగ్నికి ఆహుతైంది. ఇంటిలో వున్న నలుగురితో పాటు కాపాడడానికి వచ్చిన మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వారు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చి మంటల్లో చిక్కుకున్న జనార్ధన్‌తో పాటు మరో ఏడుగురిని బయటకు తీసుకొచ్చి అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. మంటల్లో గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా వుండడంతో అనంతపురం తరలించి చికిత్స చేయిస్తున్నారు. చలికాలంలో గ్యాస్ గీజర్ ఉపయోగించేవారు నీరు పట్టుకునేటప్పుడు మాత్రమే సిలిండర్ ఆన్ చేసుకుని స్నానం ముగిసిన వెంటనే ఆఫ్ చేస్తే ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశాలు వుండవని నిపుణులు చెబుతున్నారు.

# క్రిస్మస్‌కు ముందునుంచే దాడికి ప్రణాళిక

## రెక్కీలు, డ్రోన్లతో విన్యాసాలు స్పష్టత వచ్చాకే ఆపరేషన్



**వాషింగ్టన్, జనవరి 4:** దక్షిణ అమెరికా దేశమైన వెనిజులాపై అమెరికా మెరుపు దాడి ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. హఠాత్తుగా సైన్యంతో చొరబడిన అమెరికా ఆ దేశ అధ్యక్షుడు మదురోను ఆయన భార్యతో సహా బంధీగా తీసుకొచ్చింది. డ్రగ్స్ ముఠాకు అడ్డుకట్ట వేయాలని డొనాల్డ్ ట్రంప్ పదేపదే హెచ్చరించినా బేఖాతరు చేయడంతోనే ఆపరేషన్ అబ్సల్యూట్ రిసాల్వ్‌ను అమెరికా సిద్ధపడింది. వెనుజువెలాపై నిరుడు క్రిస్మస్‌కు ముందే పక్కా ప్రణాళికతో దాడి చేయాలని యూఎస్‌ఏ భావించిందట. కానీ, అనుకోకుండా వాయిదా వేసుకోవాల్సి వచ్చిందని జాయింట్ చీఫ్స్ చైర్మన్ జెనరల్ డాన్ కైన్ తెలిపారు. యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తూ వెరిజులాపై అకస్మిక దాడి చేసింది అమెరికా. ఇదంతా రెండు మూడు రోజుల్లో ప్రణాళిక వేసుకొని చేసింది మాత్రం కాదనేది వాస్తవం. ఆ దేశంపై దాడికి కొన్ని నెలల ముందే అమెరికా సైన్యం రిహార్సల్స్ చేసింది. 150కి పైగా యుద్ధ విమానాలు, డ్రోన్స్ ఉపయోగించి ఆపరేషన్ అబ్జల్యూట్ రిసాల్వ్‌ను విజయ వంతంగా యూఎస్ సైన్యం పూర్తి చేసింది. గత ఏడాది క్రిస్మస్‌కు ముందే వెనిజులాపై విధ్వంసానికి అమెరికా యత్నించిందని జాయింట్ చీఫ్స్ చైర్మన్ జెనరల్ డాన్ కైన్ తెలిపారు. క్రిస్మస్ ముందే దాడి చేయాలనుకున్నాం. సైన్యం కూడా సన్నద్ధంగా ఉంది. కానీ, వాతావరణం అనుకూలించక పోవడం, మేఘాలు తక్కువ ఎత్తులో ఉండడమే కాకుండా పర్వతాలు, సముద్రాలు కూడా అవరోధంగా మాడంతో కారణంగా దాడిని వాయిదా వేసుకున్నాం. ప్రపంచంలోని సుశిక్షితు లైన వైమానిక దళం మాత్రమే ఈ సాహసం చేయలగలదు అని డాన్ కైన్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి 10:46 గంటలకు ట్రంప్ గుడ్ లక్ వేగంగా ముగించేయండి అని తన సైన్యానికి చెప్పారు. అధినేత ఆదేశాలు రావడమే ఆలస్యం పశ్చిమ ప్రాంతంలోని 20 స్థావరాల నుంచి వెనిజులారాజధాని కరాకస్‌పై దండెత్తింది సైన్యం. శనివారం ఉదయం 2:01 గంటలకు అధ్యక్షుడు ముదురో నివాసానికి అమెరికా ఆర్మీ చేరుకుంది. 30 నిమిషాల వ్యవధిలోనే ఆ దేశ ప్రధాన సైనిక కేంద్రాలు, వాయు, నౌకా కేంద్రాలను పేల్చేసిన యూఎస్ సైన్యం అనంతరం మదురో,ఆయన భార్య ఫ్లోరెన్‌ను బందీగా పట్టుకొని అమెరికాకు తరలించింది. వెనిజులాలో భారీగా ఉన్న చమురు నిల్వలపై ట్రంప్ కన్ను పడిందని అందుకే ఆ దేశాన్ని హస్తగతం చేసుకునేందుకు ఆయన ఈ దాడికి తెగించారని అమెరికా విపక్షనేతలు పెద్ద ఎత్తున విమర్శలుచేస్తున్నారు.

## నాడు ఒసామా బిన్‌లాడెన్ హత్య

### నేడు మదురో దంపతుల కిడ్నాప్ ఘటనలను లైవ్‌లో వీక్షించిన అమెరికా అధ్యక్షుడు!

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మధురోతో పాటు ఆయన భార్యను అ మెరికా సైనిక కమెండోలు బందీగా చే సుకుని అమెరికాకు తరలించిన ఘటన ప్రపంచ వ్యాప్తంగా సంచలనం రేపడం తెలిసిందే. శనివారం తెల్లవారుజామున వెనిజులా రాజధాని కారకాస్ లో జరిగిన ఈ ఘటనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌లో టీవీలో లైవ్‌లో చూడడం మరో విశేషం. ఒక దేశాధినేతను ఆయన సతీ మణిని మరో దేశాధ్యక్షుడు సైనిక బలగాలచేత దాడి చేయించి బందీగా పట్టుకోవడం ఇటీవల కాలంలో ఇదే తొలిసారి. ఈ ఘటనను దాడులకు కార ణమైన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. ఈ విషయాన్ని ట్రంప్ స్వయంగా వెల్లడించారు. గతంలో అల్‌ఖైదా ఉగ్రవాద స ంస్థ అధినేత ఒ సామా బిన్ లాడెన్‌ను అమెరికా సైనిక కమెండోలు పాక్‌లోని అటోబాబాద్‌లో రహస్య స్థావరంలో వుండగా 2011 మే 2 తేదీన మె రుపు దాడులు చేసి హత మార్చడం తెలిసిందే. అమెరికాపై 2001లో ట్విన్ టవర్స్‌పై దాడులతో పాటు అనేక మంది అమాయకులను ఊచకోత కో సినందుకు లాడెన్‌పై పగబట్టిన అగ్రరాజ్యం ఈ క్రమంలో ఆఫ్ఘనిస్తాన్‌లోని అల్‌ఖైదా స్థావరాలను ధ్వంసం చేయడంతో పాటు తాలిబన్ సర్కారును కూల్చి వేయడం విదితమే. దీని తరువాత ఆఫ్ఘనిస్తాన్‌లో నాటో దళాలు చాలాకాలంపాటు రాజ్యమేలినా లాడెన్ పట్టుబడలేదు. లాడెన్ కోసం గా లించగా అతను పాక్‌లోని అటోబాబాద్‌లో సైనిన కంటోన్మెంట్‌కు సమీపంలో రహస్య స్థావరంలో భార్యలు, పిల్లలతో కలిసి వుంటున్నట్లు పసిగట్టిన అమె రికా 2011 మే రెండవ తేదీన అర్ధరాత్రి వేళ హెలికాప్టర్లలో వచ్చిన కమెం డోలు మెరుపు దాడులుచేసి లాడెన్ సహా ఆయన భార్యలు, ఇద్దరు పిల్లలు, మరికొందరు సహాయకులను హతమార్చారు. కాగా ఈ ఘటనను నాటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు.



## బ్రూక్లిన్ జైలులో మదురో!

**వాషింగ్టన్, జనవరి 4:** అపరేషన్ అబ్సల్యూట్ రిజాల్వ్‌చేపట్టిన అమెరికా వెనిజులా అధ్యక్షుడు మదురో ఆయన సతీమణిని బంధించి న్యూయార్క్‌కు తరలించిన తర్వాత వారిని బ్రూక్లిన్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌లో ఉంచారు. ఆర్ కెల్లీ,సీన్ డిడ్డీ కాంబ్‌నస వంటి మ్యూజిక్‌స్టార్‌లు ఉన్న ఈ జైలు ఎంతో సమస్యాత్మకమైనదిగా భావిస్తారు. నిందితులను అక్కడికి పంపించేందుకు కొందరు న్యాయమూర్తులే నిరాకరిస్తారని వాడుకలో ఉంది. బ్రూక్లిన్‌లోని ఎండిసిని 1990లో ప్రారంబించారు. అక్కడ ప్రస్తుతం 1300 మంది ఖైదీలున్నారు. మన్‌హట్టన్; బ్రూక్లిన్‌ఫెడరల్ న్యాయస్థానాల్లో విచారణకోసం చూస్తున్నవారిని ఇక్కడికి తరలిస్తారు. వైట్‌కాలర్ నేరాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారితోపాటు గ్యాంగ్‌స్టర్‌లు మాదకద్రవ్యాల కేసులో నిందితులను ఉంచుతారు. వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురో ఇపుడు ఈ జైలులోనే ఉన్నారు. హోండురాస్ మాజీ అద్యక్షుడు జువాన్ ఆర్లాండో ఫెర్నాండెజ్ గతంలో ఇక్కడే బందీటా ఉన్నారు. ఆయనకు ఈ కేసులో 45 ఏళ్ల శిక్ష పడింది. వనిజులా నిఘా విభాగం మాజీ చీఫ్ హ్యుగో కార్వాజల్‌తోపాటు ఆదేశ పలువురుప్రముఖులు బందీలుగా ఉన్నారు. కాగాబ్రూక్లిన్‌జైలును భూమిపై ఉన్న నరకం అని నిరంతర విషాదంగా వర్ణిసానతరు. ఇక్కడి హింసాత్మక ఘటనలపై ఖైదీలు వారి న్యాయవాదులనుంచి ఎన్నో ఫిర్యాదులు వస్తాయి. 2024లో తోటిఖైదీల చేతిలోనే ఇద్దరు ఖైదీలు హత్యకావింపబడ్డారు. 2019లో విద్యుత్ అంతరాయం కారణంగా వారంరోజులు ఖైదీలు చలి చీకట్లోనే ఉన్నారు.

## 82 యేళ్ల వృద్ధురాలిపై యువకుడు అత్యాచారం



**రేవా(ఎంపి), జనవరి 4:** మధ్యప్రదేశ్‌లోని రేవాజిల్లాలో అత్యంత దారుణ సంఘటన వెలుగులోకి వచ్చింది. 82 ఏళ్ల గిరిజన వృద్ధురాలిపై పక్కింట్లో నివసించే యువకుడు అత్యా చారం చేసినట్లు బాధితురాలు ఆరోపించింది. ఘటన జరిగిన రోజు ఆమె ఇంట్లో ఒంటరిగా ఉండగా పక్కింటో ఉండే సుగ్గా సాకేత్ అనే యువకుడు ఇంట్లోకి చొరబడి ఆమె గొంతు నులిమాడు. తర్వాత ఆమె స్పృహ కోల్పోయిన సమ యంలో అత్యాచారానికి పాల్పడి అక్కడి నుంచి పరారయినట్లు వృద్ధురాలు తెలిపింది. జరిగిన ఘోరాన్ని వృద్ధురాలు కుటుంబసభ్యులకు తెలియజేయడంతో ఆమెను వెంట బెట్టుకుని సిర్‌మౌర్ పోలీస్‌స్టేషన్‌కువెళ్లి ఫిర్యాదుచేసారు. అయితే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేయలేదని, వైద్యపరీక్షలు కూడా చేయలేదని బాధితురాలు ఆరోపించింది. పోలీసుల నిర్లక్ష్యంతో న్యాయం జరగలేదని భావించిన కుటుంబం మహిలా పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి మళ్లీ ఫిర్యాదు చేసారు. ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడం తో బాధితురాలి ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి మాట్లాడుతూ ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఫలితాలను బట్టి చర్యలు చేపడతామని తెలిపారు.

# డ్వాక్రా సంఘాల బకాయిలపై సర్కార్ ఉక్కుపాదం

### అప్ప కట్టకపోతే ఆస్తులు జప్తు, రెవెన్యూ రికవరీ చట్టం అమలు

### సభ్యురాలు కట్టకపోతే గ్రూప్‌లోని అందరిపైనా భారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 4:** డ్వాక్రా సంఘాల బకాయిల విషయంలో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కీలక హెచ్చరిక జారీ చేసింది. ముఖ్యంగా స్త్రీనిధి ద్వారా రుణాలు పొంది, నెలవారీ వాయిదాలు చెల్లించడంలో నిరక్ష్యం వహిస్తున్న వారిపై కఠిన చర్యలకు సిద్ధమైంది. పేరుకుపోయిన మొండి బకాయిల వసూలు కోసం ప్రభుత్వం తనకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా రెవెన్యూ రికవరీ చట్టాన్ని అమలు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ అంశం ప్రాధాన్యత సంతరించుకుంది.

ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలను వసూలు చేసేందుకు రెవెన్యూ రికవరీ చట్టాన్ని ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగిస్తారు. దీని ప్రకారం రుణం చెల్లించని వారి ఆస్తులను జప్తు చేసే అధికారం అధికారులకు లభిస్తుంది. ఇళ్లు, భూములు వంటి స్థిరాస్తులతో పాటు ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకుని, వాటిని బహిరంగంగా వేలం వేస్తారు. ఆ వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వం తన బకాయి కింద జమ చేసుకుంటుంది. ఈ చట్టం అమలుతో బకాయిదారులపై ఒత్తిడి పెంచి, వసూళ్లను వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం జగిత్యాల జిల్లాలో ఈ సమస్య తీవ్రంగా ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు 60 వేల మందికి పైగా డ్వాక్రా సభ్యులు ఉండగా, వారికి ప్రభుత్వం ఇప్పటివరకు రూ.475 కోట్ల రుణాలు అందించింది.

చాలామంది మహిళలు తమ వ్యాపారాల కోసం రూ.30 వేల నుంచి రూ.3 లక్షల వరకు రుణాలు తీసుకున్నారు. అయితే, జిల్లాలో వసూలు కావాల్సిన రూ. 101 కోట్లకు గాను కేవలం రూ.78 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. దాదాపు రూ.23 కోట్లు మొండి బకాయిలుగా పేరుకుపోవడంతో ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. ఈ చట్టంలో అత్యంత కీలకమైన అంశం ఒకటుంది. రుణం తీసుకున్న సభ్యురాలి పేరు మీద ఎలాంటి ఆస్తులు లేకపోతే, ఆ అప్పును తీర్చే బాధ్యత గ్రూప్‌లోని మిగిలిన సభ్యులపై పడుతుంది. అంటే, ఒకరు చేసిన పొరపాటుకు సంఘంలోని అందరూ బాధ్యత వహించాల్సి వస్తుంది. అవసరమైతే ఇతర సభ్యుల ఆస్తులను కూడా జప్తు చేసేందుకు ఈ చట్టం వీలు కల్పిస్తుంది. ఈ నేపథ్యంలో, సంఘంలోని మహిళలు పరస్పర సహకారంతో సకాలంలో రుణాలు చెల్లించేలా చూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

ఇప్పటికే సెర్ప్, మెప్మా అధికారులు గ్రామాల్లో పర్యటించి బకాయిల చెల్లింపుపై అవగాహన కల్పిస్తున్నారు. అయినప్పటికీ స్పందన ఆశించిన స్థాయిలో లేకపోవడంతో, ప్రభుత్వ ఆదేశాల మేరకు కఠినంగా వ్యవహరించనున్నట్లు డీఆర్డీఏ అధికారులు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ల నుంచి కూడా అనుమతులు రావడంతో, త్వరలోనే జప్తు ప్రక్రియ ప్రారంభం కానుందని తెలుస్తోంది.

# పైపర్స్ వీరోచిత ప్రదర్శన

## సూర్మా క్లబ్ 3-1తో చిత్తు



**న్యూఢిల్లీ:** ఉమెన్స్ హాకీ ఇండియా లీగ్, 2025-26లో ఎస్‌జి పైపర్స్ అటాకింగ్ ఫ్లెయిర్, మిడ్‌ఫీల్డ్ కెమిస్ట్రీ, గోల్ కీపింగ్ వీరోచిత ప్రదర్శనల తో అద్భుత విజయం అందించింది. సూర్మా హాకీ క్లబ్‌ను 3-1 తేడాతో చిత్తు చేసింది. అర్జెంటీనా రైజింగ్ స్టార్ జువానా కాస్టెల్లారో అద్భుతమైన పాస్‌తో స్పష్టమైన అవకాశాన్ని పైపర్స్ సృష్టించింది. సూర్మా పెనాల్టీ కార్నర్‌ను పొందగా, పెన్నీ స్క్విబ్ 12వ నిమిషంలో గోల్ చేసి స్కోరును 1-0కి చేర్చింది. కానీ పైపర్స్ తక్షణమే వరుసగా పెనాల్టీ కార్నర్‌లను అడ్డుకున్నా స్పెయిన్‌కు చెందిన ప్రపంచ స్థాయి పిసి స్పెషలిస్ట్ లోలా రియారా (13) ముందుకు వచ్చి గోల్ చేసి గోల్‌ను సమమైంది. మిడ్‌ఫీల్డర్ ఇషిక అద్భుతమైన పరుగుతో బంతిని కెప్టెన్ నవనీత్ కౌర్‌కు స్లిప్ చేయంతో మొదటి క్వార్టర్ 1-1తో ముగిసింది. రెండో క్వార్టర్‌లో పైపర్స్ వరుస దాడులతో సూర్మా క్లబ్‌ను వెనక్కి నెట్టడంతో పెనాల్టీ కార్నర్ లభించింది, అయితే అది గోల్‌గా మారలేదు, కెప్టెన్ నవనీత్ కౌర్ బంతిని సర్కిల్‌లోకి పంపించగా, జ్యోతి సింగ్ (18) నిర్ణయాత్మకంగా ముగించి పైపర్స్‌ను ఆధిక్యంలోకి తెచ్చింది. 27వ నిమిషంలో గోల్ కీపర్ క్రిస్టినా కోసెంటినో అండగా నిలిచి పెనాల్టీకార్నర్ వేరియేషన్‌ను అద్భుతమైన సేవ్ చేయడంతో పైపర్స్ 2-1 ఆధిక్యాన్ని కాపాడుకునేలా చేసింది. పైపర్స్ దృఢమైన రక్షణతో సూర్మాను ఉక్కిరిబిక్కిరి చేసి గోల్ కీపర్ కోసెంటినో పైపర్స్‌ను ముందుకు తీసుకెళ్లే భాగంలో ఆధిక్యాన్ని 3-1కి పెంచింది. దీంతో పైపర్స్ నాలుగు మ్యాచ్‌లలో మూడు విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది.

### యూత్ కాంటెండర్‌లో

# ఫైనల్స్‌కు వివాన్, నైషా




**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిల్ యూత్ కాంటెండర్ 2026లో వివాన్ దేవ్-నైషా రేవాస్కర్ జోడీ అండర్ 15 మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌కు చేరుకున్నారు. టాప్ సీడ్ ఆదిత్య దాస్-అంకోలికా చక్రవర్తిని ఓడించడంతో ఫైనల్‌కు చేరుకోవడంతో పాటు, ఈ మ్యాచ్‌లో అదనపు పాయింట్లు వచ్చాయి. వివాన్-నైషా 13-11, 5-11, 11-7, 5-11, 23-21 స్కోరుతో టాప్ సీడ్‌లను తృటిలో ఓడించారు. వారు తోటి ఆటగాళ్ళు రేయాన్ష్ జలన్-తనిష్క కల్భైరవ్ ద్వయంపై ఫైనల్‌కు చేరుకున్నారు. వివాన్ మరియు నైషా ప్రారంభం నుండే తమ పోరాట స్ఫూర్తిని ప్రదర్శించారు. 58 తేడాతో వెనుకబడి, గేమ్ పాయింట్‌ను కాపాడుకున్నారు మరియు తరువాత మొదటి గేమ్‌ను గెలుచుకున్నారు. ఈ జంట మూడు మ్యాచ్ పాయింట్లను కాపాడుకోవడమే కాకుండా, ప్రత్యర్థులు మ్యాచ్ పాయింట్ ఎదుర్కొన్న ప్రతిసారీ స్కోరును సమం చేయకుండా అడ్డుకున్నారు. చివరికి వరుసగా 4 పాయింట్లు గెలుచుకుని మ్యాచ్‌ను ముగించారు. అంతకు ముందు సెమీఫైనల్ మ్యాచ్‌లో సంజయ్ జగదీష్-మైరా సంగెల్కర్‌పై 11-3, 15-13, 11-7 స్కోరుతో గెలిచారు. అలాగే టాప్ సీడ్లు అభినంద్ ప్రధివాధి-అనన్య మురళీధరన్ సార్థక్ ఆర్య-సింద్రెలా దాస్ లతో జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో స్థానం సంపాదించడం ద్వారా తమ అత్యుత్తమ ప్రదర్శనను ప్రదర్శించారు. సెమీఫైనల్లో అభినంద్-అనన్య 9-11, 14-12, 11-7, 11-8 స్కోరుతో రిత్విక్ గుప్తా-అహోనా రాయ్‌లను ఓడించగా, సార్థక్-సింద్రెలా 11-6, 12-10, 5-11, 11-5 తేడాతో సాహిల్ రావత్-హార్ది పటేల్‌లను అడ్డుకున్నారు.



### ప్రో రెజ్లింగ్ లీగ్ వేలంలో..

# రూ.60 లక్షలతో సుసాకి టాప్

## భారత్ రెజ్లర్ సిజీత్‌కు రూ.52 లక్షలు

**న్యూఢిల్లీ:** భారత్‌కు చెందిన ప్రధాన ఫ్రాంచైజీ ఆధారిత రెజ్లింగ్ లీగ్ (పిడబ్ల్యూఎల్)-2026 ఏడు సంవత్సరాల విరామం తర్వాత 5వ సీజన్ మళ్లీ జరగనుంది. ఈ నెల 15 నుండి నోయిడాలో ప్రారంభం కానుంది. ఈ సీజన్‌లో ఢిల్లీ దంగల్ వారియర్స్, టైగర్స్ ఆఫ్ ముంబై దంగల్స్, యుపి డామినేటర్స్, మహారాష్ట్ర కేసరి, హర్యానా థండర్స్, పంజాబ్ రాయల్స్ పాల్గొంటున్నాయి. ఇందుకు న్యూఢిల్లీలో జరిగిన వేలంలో రెజ్లర్లపై కాసులు వర్షం కురిపించాయి. ఈ వేలంలో అతిపెద్ద స్టార్ అయిన యుయి సుసాకి (జపాన్)ని అత్యధిక ధరకు కొనుగోలు జరిగింది. గట్టి పోటీ ఎదురైనా హర్యానా థండర్స్ రూ.60 లక్షలకు కొనుగోలు చేసింది. ఈ జపనీస్ లెజెండ్ 4 సార్లు ప్రపంచ ఛాంపియన్, 2 సార్లు ఒలింపిక్ పతక విజేత. ఇందులో 2021 టోక్యోలో జరిగిన స్వదేశీ ఒలింపిక్స్‌లో బంగారు పతకం కూడా ఉంది. మొత్తంగా ఆమె 18 అంతర్జాతీయ ఈవెంట్లలో 17 బంగారు పతకాలను సాధించింది. పోలాండ్‌కు చెందిన హెవీవెయిట్ రెజ్లర్ రాబర్ట్ బరాన్ 125 కిలోల విభాగంలో అగ్రస్థానంలో ఉన్నాడు. అతడిని మహారాష్ట్ర కేసరి రూ.55 లక్షలకు కొనుగోలు చేసింది. ఇక యువ భారత రెజ్లర్ సుజీత్ కల్కల్ 2025 చివర్లో అండర్ 23 ప్రపంచ టైటిల్‌ను గెలుచుకున్నాడు, ఢిల్లీ దంగల్ వారియర్స్ 52 లక్షలకు కొనుగోలు చేసిన భారతీయులలో సుజీత్ అత్యధిక బిడ్‌లో నిలిచాడు. అంటీమ్ పంఘల్ (భారత్) రూ.52 లక్షలకు యుపి డామినేటర్స్ కొనుగోలు చేసింది. రెండుసార్లు ప్రపంచ పతక విజేత అయిన ఆమె ప్రస్తుతం ప్రపంచ నంబర్ 1 స్థానంలో ఉంది. గత సంవత్సరం ఆడిన 4 పోటీలలో పతకాలు (2 స్వర్ణం, 2 కాంస్య) గెలుచుకుంది. అలాగే 2024 పారిస్ ఒలింపిక్ పతక విజేత భారత్ ఏకైక రెజ్లర్ అమన్ సెహ్రావత్‌ను పురుషుల విభాగంలో టైగర్స్ ఆఫ్ ముంబై దంగల్స్ రూ.52 లక్షలకు దక్కించుకుంది.

### విజయ్ హజారే ట్రోఫీ..

# హైదరాబాద్, ఆంధ్రా ఔట్

## క్వార్టర్ రేస్‌కు నో ఛాన్స్

### ఐదు మ్యాచ్‌ల్లో 4 ఓడిపోయిన ఇరు జట్లు

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్, ఆంధ్ర తీవ్రంగా నిరాశపర్చాయి. హైదరాబాద్ వరుసగా ఐదు మ్యాచ్‌లకు నాలుగు ఓడగా, ఆంధ్ర ఐదు మ్యాచ్‌ల్లో ఒక్క మ్యాచే గెలిచింది. ఇరు జట్లు ఇంకా రెండేసి మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ రెండు మ్యాచ్‌లు గెలిచినా ఆంధ్ర, హైదరాబాద్ క్వార్టర్స్ చేరే అవకాశాలు లేవు. ఈ ట్రోఫీలో మొత్తం 38 జట్లు పోటీపడుతున్నాయి. ఇందులో 32 జట్లు ఎలైట్ గ్రూప్‌లో ఆడనుండగా, మరో 6 జట్లు ప్లేట్ గ్రూప్‌లో బరిలోకి దిగుతున్నాయి. ఎలైట్ గ్రూప్‌లోని 32 జట్లను ఏ,బీ, సీ, డీ నాలుగు గ్రూపులుగా విభజించగా, ఒక్కో దానిలో 8 జట్లు ఉంటాయి. ప్రతీ గ్రూపులోని జట్టు తమ ప్రత్యర్థి జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతోంది. అంటే ఒక్కో జట్టు ఏడేసి మ్యాచ్‌లు ఆడుతోంది. గెలిచిన జట్టుకు 4 పాయింట్లు, మ్యాచ్ రద్దైనా లేదా ఫలితం తేలకపోయినా చెరో 2 లభిస్తాయి. ఎలైట్ గ్రూపుల నుంచి తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. ఈ 8 జట్ల నుంచి 4 జట్లు సెమీఫైనల్స్ ఆడుతాయి. సెమీఫైనల్లో గెలిచిన జట్లు ఫైనల్లో తలపడుతాయి. ఇక ప్లేట్ గ్రూప్‌లోని 6 జట్లు తమ ప్రత్యర్థితో ఒక్కో మ్యాచ్ ఆడుతాయి. అంటే ఒక్కోటీమ్ ఐదు లీగ్ మ్యాచ్‌లు ఆడుతోంది. ఈ ఐదు మ్యాచ్‌లు ముగిసే సమయానికి టాప్2లో నిలిచిన జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఫైనల్లో గెలిచిన జట్టు తదుపరి ఎలైట్ గ్రూప్‌కు అర్హత సాధిస్తోంది. నాలుగు ఎలైట్ గ్రూపుల్లో కలిపి అత్యంత తక్కువ పాయింట్లు, నెట్ రన్ రేట్ ఉన్న జట్టు ప్లేట్ గ్రూప్‌కు డీమోట్ అవుతుంది. ఈ విధంగానే క్వార్టర్స్ రేసు నుంచి హైదరాబాద్ ఔట్ కానుంది. ఎలైట్ గ్రూప్ బీలో ఉన్న హైదరాబాద్ ఐదు మ్యాచ్‌లకు నాలుగు ఓడి ఏడో స్థానంలో కొనసాగుతుండగా, మరో రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ రెండు మ్యాచ్‌లను గెలిచినా క్వార్టర్స్ చేరే అవకాశాలు లేవు.ఈ గ్రూప్‌లో ఉత్తరప్రదేశ్ ఇప్పటికే 16 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, జమ్మూ కాశ్మీర్, విదర్భ, బరోడా, బెంగాల్ వంటి జట్లు ఒక్కొక్కటి 12 పాయింట్లతో పోటీలో ఉన్నాయి. హైదరాబాద్ చివరి






2 మ్యాచ్‌ల గెలిచినా 8 పాయింట్లు మాత్రమే వస్తాయి. అలాగే ఎలైట్ గ్రూప్ డీలో ఉన్న ఆంధ్రా ఐదు మ్యాచ్‌లు ఆడి ఒక్క విజయం మాత్రమే నమోదు చేసింది. 4 పాయింట్లతో 7వ స్థానంలో కొనసాగుతోంది. ఈ గ్రూప్‌లో ఇప్పటికే ఒడిశా, రైల్వేస్, హర్యానా, ఢిల్లీ 12 పాయింట్లతో టాప్ 4లో ఉండగా, సౌరాష్ట్ర 8 తో 5వ స్థానంలో ఉంది. ఆంధ్ర తమ చివరి మ్యాచ్‌లు గెలిచినా 8 పాయింట్లతోనే నిలుస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో టాప్5 జట్లలో నాలుగు టీమ్స్ తమ చివరి మూడు మ్యాచ్‌ల్లో ఓటమి పాలవ్వాలి. అంతేకాకుండా ఆంధ్ర రన్ రేట్ మెరుగ్గా ఉండాలి. కానీ ఆంధ్ర రన్‌రేట్ మైనస్‌లో ఉంది. కాబట్టి ఆంధ్ర కూడా క్వార్టర్స్ చేరడం అసాధ్యం.





### యాషెస్ సిరీస్‌లో ఘనంగా

# ఆరంభించిన ఇంగ్లండ్

## తొలి రోజు ఆస్ట్రేలియాపై ఆధిపత్యం

**న్యూఢిల్లీ:** యాషెస్ సిరీస్ 2025-26లో ఆఖరి టెస్టును ఇంగ్లండ్ ఘనంగా ఆరంభించింది. సిడ్నీ వేదికగా ఆదివారం ప్రారంభమైన ఈ మ్యాచ్ తొలి రోజు ఆటలో ఆస్ట్రేలియాపై ఇంగ్లీష్ జట్టు పై చేయి సాధించింది. అయితే వర్షం కారణంగ ఖమొదటి రోజు కేవలం 45 ఓవర్లు ఆట మాత్రమే సాధ్యపడింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు నష్టానికి 211 పరుగులు చేసింది. క్రీజులో జోరూట్ (72), హ్యారీ బ్రూక్ (78) ఉన్నారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ 57 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ సమయంలో రూట్, బ్రూక్ అద్భుతమైన పోరాటం కనపరిచారు. మరో వికెట్ కోల్పోకుండా ఆచితూచి ఆడుతూ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు అజేయంగా 154 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆసిస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్, మైఖల్ నీసర్, స్కాట్ బోలాండ్ తలా వికెట్ సాధించారు. కాగా ఇప్పటికే యాషెస్ సిరీస్‌ను 3-1 తేడాతో ఆస్ట్రేలియా సొంతం చేసుకుంది. వరుసగా మూడు మ్యాచ్‌లలో ఓటమి చవిచూసిన ఇంగ్లండ్ మెల్‌బోర్న్ వేదికగా జరిగిన బాక్సింగ్ డే టెస్టులో మాత్రం అద్భుతమైన విజయాన్ని అందుకుంది.

# కమోడిటీ, బులియన్‌లపై వెనిజులా దాడుల ఎఫెక్ట్!



**న్యూఢిల్లీ, జనవరి 4:** అంతర్జాతీయ కమోడిటీ మార్కెట్‌లకు వెనిజులా ఎఫెక్ట్ తీవ్రస్థాయిలోచూపిస్తోంది. వెనెజువెలాపై దాడులు ప్రకంపనలు సృష్టిస్తున్న తరుణంలో ముడి చమురు, బంగారం, వెండి తదితర కమోడిటీల ధరలకు రెక్కలొస్తున్నాయి. వెనెజువెలా ఆర్థిక వ్యవస్థ అంత పెద్దదేమీ కాదంటున్న ఆర్థిక నిపుణులు భారతీయ స్టాక్ మార్కెట్లపై ఈ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావం చెప్పుకోదగ్గ స్థాయిలో ఉండకపోవచ్చనే చెప్తున్నారు. అయితే గ్లోబల్ మార్కెట్‌లో గోల్డ్, సిల్వర్, క్రూడాయిల్ ఇతర కమోడిటీ ట్రేడింగ్ తప్పక ప్రభావితం కాగలదని చెపుతున్నారు. సోమవారం ఫ్యూచర్ మార్కెట్ కొమెక్స్‌లో గోల్డ్ ధర ఔన్స్ 4,380 డాలర్లను తాకవచ్చని, సిల్వర్ కూడా 7578 డాలర్లను చేరవచ్చని ఆరంగ నిపుణుడు అనుజ్ గుప్తా అన్నారు. దీంతో స్పాట్ మార్కెట్‌లోనూ ఔన్స్ గోల్డ్ రూ.4,450 డాలర్లు, ఔన్స్ సిల్వర్ 80 డాలర్లు ఉండొచ్చన్న అంచనాలు నెలకొన్నాయి. ఇక భారతీయ ఫ్యూచర్ మార్కెట్ ఎంసీఎక్స్‌లోనూ బంగారం ధర 24 క్యారెట్ 10 గ్రాములు రూ.1.40లక్షలుగా నమోదు కావచ్చని, వెండి కిలో రూ.2.45లక్షలను తాకవచ్చన్నారు. అమెరికావెనెజువెలా సంక్షోభం సముద్ర మార్గంలో ఇబ్బందులకు దారితీయవచ్చని, ఈ దారిగుండానే ప్రపంచంలోనే వెండి ఎగుమతుల్లో దూసుకుపోతున్న పెరు, చాద్ దేశాలకు ప్రస్తుత పరిస్థితులు చిక్కులు తీసుకురావచ్చని మార్కెట్ నిపుణులు గుర్తుచేస్తున్నారు. ఈ దెబ్బకు గోల్డ్ ధరలు కొండెక్కుతాయని అంటున్నారు. ఇదే జరిగితే దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరల పరుగుకు పట్టపగ్గాలనేవే ఉండకపోవచ్చు. ఇక ముడి చమురు విషయానికొస్తే ఎంసీఎక్స్‌లో బ్యారెల్ మరింత పెరిగే వీలుంటుందని పేర్కొంటున్నారు.

## వాణిజ్యం




### డిపాజిట్లకంటే ఫండ్స్ పెట్టుబడులపైనే

# ఎక్కువ ఫోకస్!

**ముంబయి,జనవరి 4:** పొదుపుచేసే చర్యల్లోప్రజల్లో పెట్టుబడి విధానాలు మారుతున్నాయి. ఈక్విటీలతోపాటు మూచువల్‌ఫండ్స్‌లో పెట్టుబడులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. 2022 నుంచి 2024 చివరి త్రైమాసికం వరకు స్టాక్ ధరల్లో ర్యాలీ వల్ల ప్రజలు ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు కనిపిస్తున్నది. ఆర్బీఐ విడుదల చేసిన నెలవారీ బులెటిన్ ప్రకారం, సాధారణ కుటుంబాల బ్యాంక్ డిపాజిట్లు 2024-25 ఆర్థిక సంవత్సరంలో 8.97 శాతం తగ్గిపోయి, రూ.12.54 లక్షల కోట్లకు చేరుకున్నాయి. అంతకు ముందు రెండేండ్లలో కనిపించిన వృద్ధి తిరోగమనం బాట పట్టింది. జీవిత బీమా నిధుల్లో పెట్టుబడులు 17.3 శాతం తగ్గి, రూ.5.3 లక్షల కోట్లకు చేరాయి. పీఎఫ్ మినహా చిన్న మొత్తాల పొదుపులు 24 శాతం పతనమయ్యాయి. తక్కువ ప్రతిఫలాన్ని ఇచ్చే సురక్షిత పెట్టుబడులను ఇన్వెస్టర్లు గట్టిగా తిరస్కరిస్తున్నారు. ప్రజలు తమ సొమ్మును అధిక ప్రతిఫలాన్ని ఇచ్చే పథకాల్లో పెడుతున్నారు. ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్లు దాదాపు 153 శాతం పెరిగాయి, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు 95 శాతం పెరిగాయి. కరెన్సీ హోల్డింగ్స్ కూడా 77.6 శాతం ఎగబాకాయి. ప్రజలు నగదు అందుబాటులో ఉంచుకునేందుకు సైతం ప్రాధాన్యం ఇస్తున్నారు. వినియోగం కూడా అధికంగా కనిపించింది. 2021-22 నుంచి 2024-25 వరకు పొదుపులో బ్యాంక్ డిపాజిట్ల వాటా 40.9 శాతం నుంచి 35.2 శాతానికి తగ్గింది. అదే కాలంలో మ్యూచువల్ ఫండ్స్ వాటా 2.1 శాతం నుంచి 13.1 శాతానికి పెరిగింది. ఈక్విటీ హోల్డింగ్స్ వాటా 1.3 శాతం నుంచి 2.1 శాతానికి పెరిగింది. సాధారణ కుటుంబాలు పొదుపు చేసే తీరు క్రమంగా మారుతున్నట్లు ఈ గణాంకాలు చెప్తున్నాయి. సురక్షితమైన పొదుపు చేయాలనే భావం నుంచి అవకాశాల ఆధారిత పొదుపు చేయడం వైపు ప్రజలు మారుతున్నట్లు వెల్లడవుతున్నది.

# రియాల్టీలో విక్రయం కాని ఇళ్లు 5.77 లక్షలు!

### అనరాక్ రియాల్టీ కన్సల్టెన్సీ అంచనా



**న్యూఢిల్లీ, జనవరి 4:** భారత్ రియాలీట్టరంగంలో గత ఏడాది ఏడు మేజర్ నగరాల్లో నాలుగుశాతం ఇళ్లు విక్రయం కాకుండా నిలిచిపోయాయి. అంటే సుమారు 5.77 లక్షలయూనిట్లు అమ్మకాలు లేకుండా నిలిచినట్లు తేలింది. అనరాక్ డేటాను పరిశీలిస్తే ప్రైమరీ రెసిడెన్షియల్‌మార్కెట్‌లో అన్‌సోల్డ్ యూనిట్లు 5,76,617 యూనిట్లుగా ఉన్నాయి. అదే గత ఏడాది చివరినాటికి 5,53,073 యూనిట్లు ఉన్నట్లు తేలింది. సాలీనా అన్‌సోల్డ్ ఇళ్లను టాప్ ఏడు నగరాల్లో నాలుగుశాతంగా ఉంటుంది. ఏడు నగరాల్లో వార్షిక పద్ధతిలోచూస్తే 14శాతం క్షీణించి 3,95,625 మాత్రమే అమ్మకం జరిగాయి. కొత్త ఇళ్ల సరఫరా మాత్రం రెండుశాతం పెరిగి 4,19,170యూనిట్లకు చేరినట్లు అనరాక్ ప్రకటించింది. ముంబయి మెట్రోపాలిటన్‌రీజియన్, హైదరాబాద్‌లలోనే ఎక్కువ అన్‌సోల్డ్‌యూనిట్లు ఉన్నాయి. ఢిల్లీ, ఎన్సీఆర్, పూణె, చెన్నై, బెంగలూరు, కోల్‌కత్తా నగరాల్లోకూడా ఇదేపరిస్థితిఉ న్నట్లు అనరాక్ రియల్‌ఎస్టేట్ కన్సల్టెన్సీ ప్రకటించింది. ఢిల్లీఎన్సీఆర్‌పరిధిలో ఐదుశాతం అన్‌సోల్డ్స్ నిలిచాయి. 90,455 యూనిట్లు ఉన్నట్లు తేలింది. ముంబయి మెట్రో రీజియన్‌లో ఒకటిశాతం తగ్గి 1,79,228యూనిట్లు ఉన్నాయి. బెంగలూరులో అన్‌సోల్డ్స్ స్టాక్ 23శాతంపెరిగి 64,863యూనిట్లు ఉన్నట్లు సంస్థ వెల్లడించింది. పూణెలో మూడుశాతంపెరిగి 83,491యూనిట్లు ఉంటే హైదరాబాద్‌లో 96,140 యూనిట్లు ఉన్నాయి. చెన్నైలో 18శాతం అన్‌సోల్డ్స్‌పెరిగి 33,434 యూనిట్లకు చేరాయి. అదే కోల్‌కత్తాలో అన్‌సోల్డ్ ఇళ్లు 29,007కి చేరాయి. హోమ్‌లోన్లపై తక్కువ వడ్డీరేట్లకు రుణాలు లభిస్తే ఈ అన్‌సోల్డ్ సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని అనరాక్ అంచనావేసింది

### ఎయిర్‌లైన్స్‌లో పవర్ బ్యాంకుల వినియోగంపై

# డిజిసిఎ సర్క్యులర్ జారీ



**న్యూఢిల్లీ, జనవరి 4:** విమాన ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని విమానయాన నియంత్రణ, పర్యవేక్షణ సంస్థ డీజీసీఏ కీలక సూచనలు చేసింది. విమాన ప్రయాణికులు పవర్ బ్యాంక్, అదనపు బ్యాటరీలు వాడే విషయంలో తాజాగా కొన్ని నిబంధనల్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం ఇకపై విమాన ప్రయాణికులు హ్యాండ్ లగేజ్ లో మాత్రమే పవర్ బ్యాంక్, అడిషనల్ బ్యాటరీలు, ఇతర లిథియం బ్యాటరీ డివైజ్ లను తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఓవర్ హెడ్ కంపార్ట్ మెంట్, ఇతర కార్గో లగేజ్ లలో వీటిని తీసుకెళ్లడానికి అనుమతించరు. దీని ద్వారా విమానంలో ప్రయాణికులకు మరింత భద్రత కలగనుంది. ఈ నిబంధనలకు సంబంధించి డీజీసీఏ డేంజరస్ గూడ్స్ అడ్వైజరీ సర్క్యులర్ జారీ చేసింది. సాధారణంగా లిథియం బ్యాటరీలు కొన్ని సార్లు వేడెక్కి పేలడం, వాటి ద్వారా నిప్పు రవ్వలు అంటుకుని మంటలు వ్యాపించడం వంటివి జరుగుతున్నాయి. అందులోనూ విమానం గాల్లో ఉండగా ఇలా బ్యాటరీలు పేలడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగితే విమాన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. గాల్లో మంటల్ని నియంత్రించడం సాధ్యం కాదు. విమానాల్లోని ఓవర్ హెడ్ కంపార్టుమెంట్లు, కార్గోలు వంటి వాటిల్లో బ్యాటరీల ద్వారా అగ్నిప్రమాదాలను త్వరగా గుర్తించడం సాధ్యం కావట్లేదు. అందుకే డీజీసీఏ ఈ నిర్ణయం తీసుకుంది. హ్యాండ్ లగేజ్ లో మాత్రమే ఇవి ఉంటే వీటి ద్వారా ఎప్పుడైనా అనుకోని ఘటనలు జరిగితే ముందుగానే గుర్తించి నియంత్రించే వీలుంది. ఇటీవల కొన్ని విమానాల్లో పవర్ బ్యాంకుల ద్వారా మొబైల్స్ ఛార్జింగ్ పెడుతున్నప్పుడు, ఎయిర్ క్రాఫ్ట్ సీట్ పవర్ ఔట్లెట్లలో చార్జింగ్ చేస్తున్నప్పుడు అవి పేలి కొన్ని అగ్ని ప్రమాదాలు సంభవించాయి. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న డీజీసీఏ తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది. ఇకపై విమాన ప్రయాణానికి ముందుగా ఈ విషయంలో జాగ్రత్తగా తనిఖీలు చేస్తారు. హ్యాండ్ లగేజీలలో మాత్రమే వీటిని అనుమతిస్తారు. విమానంలో కూడా స్పష్టమైన ప్రకటన, హెచ్చరికలు జారీ చేస్తారు. గత అక్టోబర్లో ఒక దేశీయ విమానంలో పవర్ బ్యాంక్ పేలడం వల్ల విమానాన్ని మధ్యలో దింపాల్సి వచ్చింది. అయితే, ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదు.

# 10% పెరిగిన బంధన్‌బ్యాంకు అడ్వాన్సులు!




**న్యూఢిల్లీ, జనవరి 4:** ప్రైవేటురంగంలోని బంధన్‌బ్యాంకు రుణాలు అడ్వాన్సుల్లో పది శాతం వృద్ధినమోదుచేసింది. మొత్తం మూడో త్రైమాసికంలో 1,45,227 కోట్లు ఇచ్చినట్లుప్రకటించింది. ఇదే గత ఏడాది ఇదే త్రైమాసికంలో 1,32,019 కోట్లుమాత్రమే ఇచ్చినబ్యాంకుఈసారి కొంత వృద్ధినమోదు చేసింది. బిజినెస్ వివరాలను స్టాక్ ఎక్స్ఛేంజిలకు సమర్పించిన బ్యాంకు డిపాజిట్లుకూడా 11.1శాతంపెరిగి 1,56,723 కోట్లకు చేరినట్లు ప్రకటించింది. అదే గత ఏడాది ఇదే కాలంలో 1,42,002 కోట్లు ఉన్నట్లు తెలిపింది. మొత్తం డిపాజిటలపరంగా చూస్తే స్వల్పంగా క్షీణత ఉంది. 0.9శాతం క్షీణించి 1,58,075కోట్లవరకూ ఉన్నాయి. రిటైల్ డిపాజిట్లు కూడా బలమైన వృద్ధిని సూచించాయి. 17.2శాతం పెరిగినట్లు ప్రకటించింది. రూ.1,13,420 కోట్లకు చేరింది. రిటైల్ టర్మ్ డిపాజిట్లు కూడా 35.8శాతం పెరిగి 70,690 కోట్లకు చేరింది.

అదే గత ఏడాది ఇదేకాలంలో 52,063 కోట్లవరకూ ఉన్నట్లు బ్యాంకు తెలిపింది. కాసా డిపాజిట్లు మాత్రం 4.5శాతం క్షీణించి రూ.42,730 కోట్లకు చేరాయి. కాసా నిష్పత్తి 27.26శాతంగా ఉంది. గత ఏడాది ఇదేకాలంలో ఉన్న 31.73శాతంనుంచి గణనీయంగా తగ్గింది. ఇక బల్క్ డిపాజిట్లు కూడా 2.శాతం క్షీణించాయి. 43,303 కోట్లు వచ్చాయి. ఇక లిక్విడిటీ కవరేజి రేషియో కూడా 149.14 శాతంగా ఉన్నట్లు బ్యాంకు ప్రకటించింది.

# కోల్ ఇండియా అనుబంధ సంస్థ ఐపిఒకు!




**న్యూఢిల్లీ, జనవరి 4:** భారత్‌కోక్‌కోల్ లిమిటెడ్ సంస్థ ఈనెల 9వ తేదీ ఐపిఒకు వస్తోంది. కోల్ ఇండియాకు అనుబంధంగా పనిచేస్తున్న భారత్‌కోకింగ్‌కోల్ మొట్టమొదటి పబ్లిక్ ఇష్యూను ఈనెల 9వ తేదీ ఇస్తోంది. కొత్తసంవత్సరంలో ప్రభుత్వరంగ సంస్థలపరంగా మొట్టమొదటి ఐపిఒగా కూడా వస్తోంది. ఇప్పటికే సెబి వద్ద డిఆర్‌హెచ్‌పి దాఖలుచేసింది. ఆఫర్‌ఫర్‌సేల్ విధానంలో 46.57 కోట్ల ఈక్విటీషేర్లను జారీచేస్తోంది. జనవరి 13వ తేదీ బిడ్డింగ్‌ముగుస్తుంది. యాంకర్ ఇన్వెస్టర్ల బిడ్డింగ్ ఈనెల 8వ తేదీ ఉంటుంది. బొగ్గు రంగంలో ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహారణలో భాగంగానే బిసిసిఎల్ ఐపిఒ ఉంటుందని చెపుతున్నారు.

మార్కెట్‌క్రమశిక్షణ పాటించడంతో పాటు బొగ్గురంగంలో అనిశ్చితిని తొలగించి లాభదాయకత తక్కువ ఉన్నవాటిని ఉపసంహారించుకునే విధానంలో కేంద్రం ముందుకుపోతోంది. సోమవారం కంపెనీ ఆర్థిక పరిస్థితులు, లాట్‌సైజు, ఇష్యూధరలు వంటివాటిని ప్రకటిస్తుందని కంపెనీ ప్రతినిదులు పేర్కొంటున్నారు. గత ఏడాదే కోల్ ఇండియాకు అనుబంధంగా పూరినత స్వతంత్ర సంస్థగా ఉన్న సెంట్రల్‌మైన్ ప్లానింగ్ అండ్ డిజైన్ సంస్థ కూడా ఐపిఒకు వచ్చేందుకు సెబివద్ద డ్రాఫ్ట్ పేపర్లు దాఖలుచేసింది. ఈ సంస్థ కూడా ఒఎఫ్ఎస్ రూటులోనే వస్తోంది. 2025లో కంపెనీలు రికార్డుస్థాయిలో రూ.1.76 లక్షలకోట్లు ఐపిఒలద్వారా సమీకరించాయి. దేశీయంగా మంచి నగదు లభ్యతను సాధించింది. మొత్తం 2024లో 90 సంస్థలు 1.60 లక్షలు సమీకరిస్తే గత ఏడాది మరింతగాపెరిగింది. అదే 2023లో 57 కంపెనీలు రూ.49,436కోట్లు సమీకరించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



## ప్రమాద ఘటనపై రెండు రోజుల్లో

# పూర్తిస్థాయి నివేదిక అందజేయాలి

### హోం మంత్రి అనిత

అనకాపల్లి, జనవరి 4, ప్రభాతవార్త

రాంబిల్లి మండలం, అచ్యుతాపురం, ఎపిఎస్ఇజడ్‌లో ఎస్‌వివిఎస్ కెమికల్ ఇండస్ట్రీస్ వద్ద అగ్ని ప్రమాద సంఘటనపై రెండు రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని హోం, విపత్తుల 10వ పేజిలో

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త 26
సోమవారం 5, జనవరి 2026





## విద్యుత్ చార్జీల విషయంలో..

# గత ప్రభుత్వం ప్రజలను పక్కదారి పట్టించింది..

### రాష్ట్ర హోం మంత్రి అనిత తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు.. జగన్మోహన్ రెడ్డి రూ.32 వేల కోట్ల భారాన్ని మోపారు.. సీఎం చంద్రబాబు విద్యుత్ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టారు..




నక్కపల్లి, జనవరి 4, ప్రభాతవార్త

విద్యుత్ చార్జీలు పెంచమని ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను ఎన్డీఏ ప్రభుత్వం నిల బెట్టుకున్నదని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో ఆదివారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో హోం మంత్రి అనిత మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పి, ఐదు సంవత్సరాల్లో తొమ్మిది సార్లు పెంచారని విమర్శించారు. దీని వల్ల ప్రజలపై సుమారు రూ.32 వేల కోట్ల భారాన్ని మోపారని తెలిపారు. గత ప్రభుత్వంలో కరెంట్ బిల్లులు ఎలా వచ్చాయో ప్రజలందరికీ తెలుసునని, అప్పట్లో విద్యుత్ చార్జీల పెంపుపై రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆందోళనలు జరిగాయని గుర్తు చేశారు. ఈ పరిస్థితికి భిన్నంగా సీఎం చంద్రబాబు నాయుడు విద్యుత్ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ట్రూ అప్ చార్జీల విషయంలో ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, ప్రజలపై ఎలాంటి భారం లేకుండా ట్రూ అప్ చార్జీలను ప్రభుత్వమే భరిస్తుందని హోం మంత్రి అనిత తెలిపారు. ప్రతి యూనిట్‌కు 13 పైసలు తగ్గిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. జగన్ ప్రభుత్వంలో అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి తమ జేబులు నింపుకున్నారని, విద్యుత్‌ను ఆదాయ వనరుగా మార్చుకున్నారని ఆరోపించారు. గత పాలనలో రాష్ట్రానికి లక్ష 29 వేల కోట్ల రూపాయల అప్పులు మిగిల్చారని విమర్శించారు. ఆక్వా రైతుల విషయంలో కూడా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. జగన్ పాలనలో యూనిట్‌కు రూ.3.50 వసూలు చేస్తే, సీఎం చంద్రబాబు నాయుడు 10వ పేజిలో

## దశాబ్దాల కల నెరవేరిన వేళ...

# భోగాపురం విమానాశ్రయంలో తొలి విమానం

### భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో విజయవంతమైన టెస్ట్ ఫ్లైట్ ల్యాండింగ్ -ఢిల్లీ నుంచి నేరుగా ఎయిరిండియా విమానంలో భోగాపురం చేరుకున్న కేంద్ర మంత్రి -వరల్డ్ క్లాస్ ఏవియేషన్ హబ్‌గా భోగాపురం మారుతుంది : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు




10లో

# మంత్రి నాదెండ్ల మనోహర్‌కి ఘన స్వాగతం

### ఎయిర్ పోర్టులో స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, సుందరపు విజయకుమార్, పంచకర్ల



10లో

# అడ్వాన్స్‌డ్ స్టెల్త్ ఫ్రిగేట్, కల్వరి క్లాస్ సబ్‌మెరైన్‌లను సందర్శించిన తెలంగాణ గవర్నర్

### తూర్పు నావికా కమాండ్ స్వదేశీ నావికా సామర్థ్యాలు, కార్యాచరణకు ప్రశంస




10లో

# భవిష్యత్తంతా పోరాట కాలమే..

### ఐక్య ఉద్యమాలకు కార్మికవర్గం సిద్ధం కావాలి -మోడీ జమానాలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం -ఫిబ్రవరి 12 సమ్మె చరిత్ర సృష్టించాలి : విశాఖలో సిఐటియు బహిరంగసభలో కార్మిక నేతల పిలుపు




విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త

నయా ఉదార విధానాల్లో భాగంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులపై తీవ్ర దాడి చేస్తున్న తరుణంలో రాబోయే కాలమంతా పోరాటాలేనని, అందుకుకార్మికవర్గం సిద్ధం కావాలని సిఐటియు అఖిల బారత 18వ మహాసభ సందర్భంగా ఆదివారం నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన బహిరంగసభలో వక్తలు పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్యానికి పెనుముప్పు ఏర్పడిరదని, కార్మిక హక్కుల కోసం పోరాడటమంటే ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమాఖ్య వ్యవస్థ పరిరక్షణకు, పోరాడటమేనని ఉద్బోధించారు. ప్రభుత్వరంగం పరిరక్షణ, లేబర్‌కోడ్స్ ఉపసంహరణ, రైతుల సమస్యలు, ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ డిమాండ్‌లతో జరుగుతును ఫిబ్రవరి 12 దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేసి మోడీ ప్రభుత్వానికి కార్మిక సత్తా చాటాలని కోరారు. సిఐటియు 18వ అఖిల భారత మహాసభ డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలోని ఎయు కన్వెన్షన్ సెంటర్‌లో ముగింపు సందర్భంగా నగరంలోని ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో భారీ బహిరంగ నిర్వహించారు. ప్రమాదంలో కార్మికుల మనుగడ:..ఎలమరం కరీం సభలో సిఐటియు అఖిల భారత నూతన ప్రధాన కార్యదర్శి ఎలమరం కరీం మాట్లాడుతూ కార్మికులు పోరాటబాట పట్టే పరిస్థితులను పాలకులే సృష్టిస్తున్నారని చెప్పారు.. కేంద్రంలో బిజెపి, రాష్ట్రాల్లో ఆ పార్టీ, మిత్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాసే విధానాలు అమలు చేస్తున్నాయి. వాటిని కార్మికవర్గం ఐక్యంగా ప్రతిఘటించకపోతే కార్మికుల జీవన మనుగడకే ప్రమాదం ఏర్పడుతుంది. ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరు అనివార్యం. భవిష్యత్తంతా ఉద్యమకాలం. కార్మికులు తమ హక్కుల కోసమే పోరాడుతున్నామనుకోరాదు. కార్మివర్గం చేసే పోరాటం ప్రజాస్వామ్య, లౌకికత్వ పరిరక్షణ పోరాటంగా అర్థం చేసుకోవాలి. మోడీ ప్రభుత్వం 2019లో తొలిగా వేతన కోడ్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినప్పుడు నేను రాజ్యసభలో ఉనాను. వామపక్షాలు, ఇతర లౌకిక పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించినా ప్రభుత్వం వెనక్కి తగ్గలేదు. ఏ పార్టీ వైఖరేంటో ప్రజలకుతెలియాలను ఉద్దేశంతో సభలో చర్చ, ఓటింగ్‌నకుపట్టుబట్టాం. లేబర్ కోడ్‌ను కాంగ్రెస్ వ్యతిరేకించలేదు. టిడిపి మద్దతిచ్చింది. తమిళనాడు శ్రీపెరంబదూర్‌లో శాంసంగ్‌లో ట్రేడ్ యూనియన్ 10వ పేజిలో

# గీత కులాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి



10లో

### : కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ -ముడసర్లోవలో ఘనంగా గీత కులాల వనసమారాధన -సంఘీభావం తెలిపిన విశాఖ ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు పల్లా, వంశీకృష్ణ శ్రీనివాస్, వెలగపూడి, పంచకర్ల, గణబాబు, విష్ణు కుమార్

# స్టీల్ ప్లాంట్ నిర్వాసితుల భిక్షాటన నిరసన



10లో

### ఒక్కొక్క ఆర్ కార్డు హోల్డర్‌కు ఒక్కొక్క ఎకరం చొప్పున ఇవ్వాలి -అంతవరకు నెలకు రూ.25వేలు చొప్పున నిరుద్యోగ భృతి కల్పించాలని డిమాండ్

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### విశాఖ సిపీ శంఖబ్రత బాగ్చి -విశాఖ మరియా మాక్స్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ

ఆరిలోవ, జనవరి 4, ప్రభాతవార్త

విశాఖ మరియా మ్యాక్స్ మహిళా అభ్యుదయ సంస్థ, సెయింట్ ఆన్స్ సొసైటీ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై కదం తొక్కుతూ డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ ఆదివారం మధ్యాహ్నం ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని సెయింట్ ఆన్స్ సొసైటీ ప్రొవెన్షనల్ సుపీరియర్ అధ్యక్షురాలు సిస్టర్ సాండ్రీనా,సీనియర్ న్యాయవాది అహ్మద్ జెండా ఊపి ప్రారంభించారు. సిస్టర్ నిర్మళ మాత్యు సారద్యంలో ఆరిలోవ కాలనీ నుండి తోట గరువు హైస్కూల్ వరకు వందల మంది మహిళలు, యువత ఈ ర్యాలీలో పాల్గొని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తోటగరువు 10వ పేజిలో



# దశాబ్దాల కల నెరవేరిన వేళ...

విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరే దిశగా మరో కీలక మైలురాయి నమోదైంది. ఎయిర్ ఇండియా సహకారంతో భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి టెస్ట్ ఫ్లైట్ విజయవంతమైంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల హర్షధ్వానాల మధ్య చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. దాదాపు 96 శాతం పనులు పూర్తి చేసుకున్న అల్లూరి సీతారామరాజు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో కమర్షియల్ ఫ్లైట్ వాలిడేషన్ ప్రక్రియ పూర్తయింది. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, సివిల్ ఏవియేషన్, జీఎంఆర్ సంస్థ ప్రతినిధులు ఢిల్లీ నుంచి నేరుగా ఆదివారం ఉదయం 11 గంటలకు ఎయిరిండియా విమానం ద్వారా భోగాపురం ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. ఈ క్రమంలో అక్కడ జరిగిన కార్యక్రమంలో అధికారులను, ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండ్ కావడం ఉత్తరాంధ్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఘట్టమని పేర్కొన్నారు. "ఫ్లైట్‌లో పైలట్ 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి స్వాగతం' అని అనౌన్స్‌మెంట్ చేయడం ఎంతో భావోద్వేగపూరిత క్షణం. ఇది ఉత్తరాంధ్ర ప్రజల విజయంగా భావిస్తున్నాను" అని తెలిపారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి బీజం వేసింది దూరదృష్టి కలిగిన నాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మంత్రి గుర్తు చేశారు. 2016లో అప్పటి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు కృషితో కేంద్ర ప్రభుత్వం నుంచి ఇన్‌ప్రిన్సిపల్ అప్రూవల్ లభించిందని తెలిపారు. ప్రభుత్వ మార్పుల కారణంగా కొంత ఆలస్యం జరిగినప్పటికీ, గత 18 నెలలుగా నిరంతర సమీక్షలతో ఈ ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకువచ్చామని వివరించారు. డిసెంబర్ 2026కు లక్ష్యంగా నిర్ణయించిన పనులను ఆరు నెలల ముందుగానే పూర్తి చేస్తున్నామని, ముఖ్యమంత్రి ఆదేశాలను శాసనంగా తీసుకుని ప్రతి నెలా సమీక్షలు నిర్వహించి పనులను వేగవంతం చేశామన్నారు. ఈ ప్రాజెక్టు ఈ స్థాయికి చేరుకోవడంలో జీఎంఆర్ గ్రూప్, ఎల్!!టి, డీజీసీఏ, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వంతో పాటు అన్ని స్టేక్‌హోల్డర్లు కీలక పాత్ర పోషించారని మంత్రి ప్రశంసించారు. ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసి సహకరించిన స్థానిక రైతాంగానికి మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారం మరువలేనిదని, భోగాపురం ప్రాంతం రాబోయే రోజుల్లో వరల్డ్ క్లాస్ ఏవియేషన్ హబ్‌గా అభివృద్ధి చెందనుందని స్పష్టం చేశారు. ఒకప్పుడు శంషాబాద్ విమానాశ్రయంపై వచ్చిన విమర్శలకు భోగాపురమే సమాధానమని వ్యాఖ్యానించిన మంత్రి, ఈ ఎయిర్‌పోర్ట్ ద్వారా ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల దిశ, దశ పూర్తిగా మారనున్నాయని పేర్కొన్నారు.

టూరిజం, వాణిజ్యం, కార్గో, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని, విశాఖ ఎకనామిక్ రీజియన్ రోజురోజుకీ ఆర్థికంగా మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. మరొక నాలుగు నుంచి ఐదు నెలల్లో ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. అన్ని సాంకేతిక, నియంత్రణ ప్రక్రియలు పూర్తయ్యాయని, టెస్ట్ ఫ్లైట్ ల్యాండింగ్ అంటే ఎయిర్‌పోర్ట్ పనులు దాదాపు పూర్తైనట్టేనని స్పష్టం చేశారు. ఈ విమానాశ్రయం ఒడిశా, రాయపూర్ ప్రాంతాల ప్రజలకు కూడా ఉపయోగపడనుందని, అన్ని ప్రాంతాలకు మెరుగైన ఎయిర్ కనెక్టివిటీ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. భవిష్యత్తులో ఎయిర్‌పోర్ట్‌తో పాటు ఎం.ఆర్.వో.(మెయింటెనెన్స్, రిపేర్, ఆపరేషన్స్) సదుపాయాలు, ఏరో ఇండస్ట్రీస్, ఎడ్యుసిటీ ఏర్పాటు చేసి భోగాపురాన్ని ఒక ప్రధాన అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. మొత్తంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి నాంది కానుందని, దిశదశగా నిలవనుందని, యువతకు విస్తృత ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు లభిస్తాయని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కోసం రాత్రింబవళ్లు శ్రమించిన ఇంజినీర్లు, కార్మికులు, అధికారులు, సిబ్బందికి మంత్రి ఈ సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రోడ్డు కనెక్టవిటీపై కూడా ప్రత్యేక దృష్టి సారించాం..భోగాపురం ఎయిర్ పోర్టు కార్యకలాపాలు ప్రారంభమయ్యే నాటికి రోడ్డు కనెక్టవిటీ పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించామని, విశాఖపట్టణం నుంచి ఇక్కడకు సులభంగా చేరుకునేలా ఏడు రోడ్లతో కూడిన ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విశాఖపట్టణం, మూలపేట పోర్టులకు కూడా దీనితో అనుసంధానం ఏర్పాటు చేస్తామని, అలాగే విశాఖ రాయ్ పూర్ హైవేతో కనెక్టవిటీకి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడిన మంత్రి భోగాపురం ఎయిర్ పోర్టుతో పాటు చేపట్టబోయే ఇతర ప్రాజెక్టుల గురించి కూడా వివరించారు. మెట్రోను కూడా త్వరలోనే పట్టాలెక్కిస్తామన్నారు. ఆనందపురం వద్ద కూడలిని విస్తరిస్తామని చెప్పారు.

వైజాగ్ పోర్టు నుంచి భోగాపురం వరకు ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణం కోసం ఇప్పటికే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్చించారని గుర్తు చేశారు. ఫాస్ట్ ట్రాక్ మోడ్ లో అన్ని పనులు చేస్తున్నాం. ముఖ్యమంత్రి దూరదృష్టితో ఇప్పటికే విశాఖ కేంద్రంగా పలు కంపెనీలు వచ్చాయని, 15 బిలియన్ల డాలర్ల పెట్టుబడితో గూగుల్ వచ్చిందని ఇదొక మైలురాయని పేర్కొన్నారు. ఎం.ఆర్.వో. ఇండస్ట్రీస్ కార్యకలాపాల కోసం ప్రభుత్వం మరొక 500 ఎకరాలు కేటాయించామని, వరల్డ్ క్లాస్ ఏవియేషన్ హబ్‌గా భోగాపురానికి అనుసంధానంగా నెలకొల్పుతున్న ఎడ్యుసిటీ కోసం మాన్సాస్ సంస్థ 136 ఎకరాల భూమి ఉచితంగా కేటాయించిందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ. శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం, విశాఖపట్నం ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీభరత్, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, జీఎంఆర్ సంస్థ ఎయిర్‌పోర్ట్స్ బిజినెస్ చైర్మన్ జీబీఎస్ రాజు, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ ఐ. ప్రభాకర్ రావులు మాట్లాడారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల కలెక్టర్లు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, రాం ప్రసాద్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

9వ పేజీ తరువాయి

హై స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన మాదకద్రవ్యాల నిర్మూలనపై ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ముఖ్యఅతిథిగా విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వాడకం వలన నేటి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డ్రగ్స్ వాడటం వలన శరీరంలోని భాగాలు ఏ విధంగా పనిచేయకుండా పోతాయో క్షుణ్ణంగా వివరించారు. సమాజానికి ప్రధాన శత్రువు డ్రగ్స్ అని దీని నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఈ డ్రగ్స్ కి బానిసలైన వారు 10 నుండి 17 సంవత్సరాల వయసు వారు 30 లక్షల మంది ఉండగా, 18 నుండి 75 సంవత్సరాల వయసు వారు 15 కోట్ల మంది ఉన్నారని తెలిపారు. డ్రగ్స్ వ్యాపారం చేసే వారిపై ఈగల్ టీం, పోలీస్ సిబ్బంది, నార్కోటిక్స్ కంట్రోల్ సిబ్బంది ఉక్కు పాదం మోపుతున్నారని, నిందితులకు ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం పది నుండి 20 సంవత్సరాలు జైలు శిక్ష తప్పదని సిపి బాగ్చి హెచ్చరించారు. యువతను సన్మార్గంలో పెట్టేందుకు విశాఖ మరియా మ్యాక్స్ మహిళలు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ప్రొవెన్షియల్ ప్రెసిడెంట్ రెవరెండ్ శాండ్రా, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో సూపరింటెండెంట్ రాజన్ కుమార్ ఈ సమావేశంలో పాల్గొని యువతపై డ్రగ్స్ ప్రభావం గురించి వాటి దుష్పరిణామాల గురించి వివరించారు. సిస్టర్ నిర్మల మాత్యు వారి బృందం సిపి శంఖబ్రత బాగ్చి ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరిలోవ సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్. మల్లేశ్వరరావు,సీనియర్ అడ్వకేట్ ఎం. అహమ్మద్, స్థానిక నాయకులు ఒమ్మి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల విషయంలో..

9వ పేజీ తరువాయి

అధికారంలోకి వచ్చిన తర్వాత యూనిట్‌కు రూ.1.50కు తగ్గించారని వెల్లడించారు. అలాగే గత ప్రభుత్వం రూ.5.19కు విద్యుత్ కొనుగోలు చేస్తే, కూటమి ప్రభుత్వం రూ.4.70కే కొనుగోలు చేస్తోందని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేయడమే లక్ష్యమని అన్నారు.రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యత ఇస్తూ సోలార్, పవన విద్యుత్ అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. సోలార్ పవర్‌ను ప్రోత్సహించేందుకు ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు, బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రూ.20 వేల సబ్సిడీని కూటమి ప్రభుత్వం అందిస్తోందని వెల్లడించారు.రెవెన్యూ శాఖ ప్రక్షాళనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోనే రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో పాస్ పుస్తకాలపై ఎవరి బొమ్మలు వేసుకున్నారో ప్రజలకు తెలుసునని, సమాధి రాళ్లపై కూడా బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం రెవెన్యూ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేసిందని, 2026 సంవత్సరాన్ని రెవెన్యూ ప్రక్షాళన సంవత్సరంగా భావించవచ్చని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు 25 వేల మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయనున్నట్లు హోం మంత్రి అనిత తెలిపారు. ఎవరు ఊహించని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాయకరావుపేట నియోజకవర్గాన్ని ఉన్నతమైన స్థితిలోకి తీసుకువెళ్తున్నారని, దానికి నిదర్శనం రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించడం దానితోపాటు పారిశ్రామిక అభివృద్ధి వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఎస్. రాయవరం మండలం అడ్డ రోడ్డు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామం అని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి పాయకరావుపేట నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు. ఇది ఒక భాగం అయితే కోటవురట్ల మండలంలో పది ఎకరాల్లో క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలని ఆలోచన ఉన్నామని మరో రెండు వేల ఎకరాల్లో ఆర్సెల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ అవసరమైన పరికరాలను అందించేందుకు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఈ విధంగా పాయకరావుపేట నియోజకవర్గం రానున్న సంవత్సర కాలంలో ఎన్నడూ ఊహించని అభివృద్ధి కనిపిస్తాయని ఆమె చెప్పారు గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని నీరుగార్చారని కానీ ముందు చూపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రీతి నెల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలను ఆదుకుంటున్నారని దానికి నిదర్శనం పాయకరావుపేట నియోజకవర్గం లో వందలాది మంది పేద ప్రజలకు సుమారు నాలుగు కోట్ల రూపాయల వరకు ఈనాటికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన వారు ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు నాయుడు, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# గీత కులాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

ఆరిలోవ, జనవరి 4, ప్రభాతవార్త



గీత కులాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విజ్ఞప్తి చేశారు. విశాఖ అర్బన్ గీత కులాల ఆహ్వానం కమిటీ ప్రతినిధులు అప్పారి గిరిబాబు, సంపంగి శ్రీను ఆధ్వర్యంలో ముడసర్లోవ పార్కులో ఆదివారం నిర్వహించిన వన సమారాధన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సుమారు నలభై వేల మందికి పైగా తరలివచ్చిన గీత కులాల సంఘ నాయకులు, ప్రతినిధులతో వేదిక కళకళలాడింది. వివిధ ప్రాంతాల నుంచి గీత కులాలు కదం తొక్కాయి. పెద్ద ఎత్తున హాజరై తమ సంఖ్యా బలాన్ని చాటుకున్నాయి. పెద్ద ఎత్తున హాజరైన గీత కులాల వారిని ఉద్దేశించి మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇరవై ఐదు శాతం మంది గీత కులాల వారు ఉన్నారని, గీత కులస్తుల ఐక్యత కోసం, హక్కులు సాధించుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గీత కులాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని అన్నారు. ముడసర్లోవలో నిర్వహించిన వన సమారాధన కార్యక్రమానికి ఇంత పెద్ద ఎత్తున స్వజాతీయులు హాజరవ్వడం ఎంతో ముదావాహమని అన్నారు. ఈ వన సమారాధన వేదిక గీత కులాల వారి భవిష్యత్తు, అభివృద్ధికి దిశ, నిర్దేశం అవుతుం దని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ గీత కులాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన ఆవశ్యకత ఉందని వివరించారు. సామాజిక, రాజకీయ రంగాలలో ముం దుండే విధంగా ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. అన్ని రంగాల్లోనూ గీత కులాల ప్రాధాన్యత పెరిగే విధంగా ప్రతి ఒక్కరి కృషి అవసరమని సూచించారు. ఐక్యతతో ఉంటేనే అభివృద్ధి ఉంటుంద న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి లోకేష్ కూడా గీత కులాల అభ్యున్నతి కి కట్టుబడి వున్నారని చెప్పారు. శాసన మండలి మాజీ డిప్యూటీ స్పీకర్ రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గీత కులాల ఐక్యత చాటిన విశాఖ సంఘ సభ్యులను అభినందించారు. ప్రమాదవసా త్తూ తాడి చెట్టు పై నుంచి పడి మృతి చెందిన గీత కార్మికులకు గతంలో పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చేవారని దానిని పునరుద్ధరించాలని కోరారు. చంద్రన్న బీమా పేరిట చెల్లిస్తున్న ఐదు లక్షల రూపాయల స్థానంలో గతంలో వలే పది లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కోర్పొరేషన్ చైర్మన్ ఆర్. అనంత కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగో వంతు ఉన్న గీత కులాల అభివృద్ధి విషయంలో వెనకంజలో ఉన్నామని, అన్ని రంగాల్లోనూ ముందం జలో ఉండే విధంగా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్,విశాఖ ఎంపీ భరత్, విశాఖ నగర ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, గణబాబు, నగర మేయర్ పీలా శ్రీనివాస్, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ గీత కులాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, ప్రముఖ వ్యాపారవేత్తలు డెంకల సుధాకర్ గౌడ్, నెల్లికొండ రవి గౌడ్, పిల్లి జయరాం,టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యాం చంద్ర శేషు,గీత కార్మికుల ఆహ్వాన కమిటీ సభ్యులు కార్పొరేటర్ అప్పారి శ్రీ విద్య, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ అనసూరి మధు, యాత సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు అంగటి రాము, రేఖల కృష్ణ గౌడ్, కొల్లి సింహాచలం, కొప్పిశెట్టి కనక శేఖర్,పినగాడి సర్పంచ్ కేసుబోయిన త్రినాథ్,బొమ్మిడి రమణ, దొడ్డి కన్నారావు, గుత్తుల వెంకటేశ్వర రావు, రాయుడు శివ రామకృష్ణ, యల్లమిల్లి సురేష్, తెలుగు జనతా పార్టీ అధ్యక్షులు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ పిల్లి వరలక్ష్మి,కట్టా మల్లేశ్వరావు, ఉత్తరాంధ్ర యాత, శెట్టిబలిజ సంఘం కార్యదర్శి కండిపల్లి శ్రీధర్, చిట్టూరి సత్యనారాయణ, పెచ్చేటి రాంబాబు, నడిగట్ల వెంకట్,నరాల సత్తిబాబు, సంపంగి వాసు, చెల్లుబోయిన గోవింద్,గీత కులాల పెద్దలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# భవిష్యత్తంతా పోరాట కాలమే..

9వ పేజీ తరువాయి

పెట్టుకొనే హక్కును యాజమాన్యం వ్యతిరేకిస్తే అక్కడి డిఎంకె సర్కార్ మారు మాట్లాడకుండా మద్దతిచ్చి కార్మికులకువ్యతిరేకంగా పనిచేసింది. వైజాగ్ స్టీల్‌ను ప్రభుత్వరంగంలో కొనసాగేందుకు కార్మికులు చేస్తును సుదీర్ఘ పోరాటం చరిత్ర సృష్టించింది. కేరళలోనిలెఫ్ట్ ప్రభుత్వం ప్రభుత్వరంగాని ప్రైవేటీకరించేందుకుఅంగీకరించదు. కేంద్ర ప్రభుత్వం హిందుస్థాన్ పేపర్ లిమిటెడ్‌ను ప్రైవేటీకరిస్తుంటే అడ్డుకొనితానే నడిపి చూపించింది. అటువంటి ప్రత్యామాయ విధానం లెఫ్ట్ సారధ్యంలోనికేరళ ప్రభుత్వంలోనే సాధ్యమైంది. దేశంలో 45 కోట్ల మంది కార్మికులుంటే వారిలో ఒకటి రెండు కోట్ల మంది మాత్రమే పర్మినెంట్ వర్కర్స్. మిగిలిన వారందరికీ కనీస ఉద్యోగ, పనిభద్రత లేదు. వారి సమస్యలపై పోరాడాలి. ఫిబ్రవరి 12 సమ్మెను కార్మికవర్గం జయప్రదం చేయాలి అని అన్నారు. వెనకడుగే లేదు:సుదీప్ దత్తా సిఐటియు అఖిల భారత అధ్యక్షులు సుదీప్ దత్తా మాట్లాడుతూ కార్మిక వర్గ సమస్యలపై పోరాటాలకుసిఐటియుది ముందడుగేనని, వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అన్నారు. ఐదు రోజుల మహాసభలో ప్రస్తుతం దేశంలో కార్మికవర్గం ఎదుర్కొంటును సమస్యలపై ఉద్యమించేం దుకు భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకునామనివివరించారు. మైనింగ్‌లో, పొలాల్లో, రవాణాలో, ఫ్యాక్టరీలలో, నిర్మాణరంగంలో ఎక్కడైనా కార్మికుడు పనిచేస్తేనే ఏ ఉత్పత్తయినా జరుగుతుంది. సంపద సృష్టించేది కార్మికవర్గం. సమాజాని నడిపించేది కార్మికులు. కానీ కార్మికుల జీవనం అస్తవ్యస్తంగా సంక్షోభంలో ఉంది. కేవలం కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకులాభాలు కురిపించే వారిగానే కార్మికులను చూస్తునారు. కేంద్రం, పాలకవర్గ పార్టీ ప్రభుత్వాలు అధికారంలో ఉను రాష్ట్రాలు కార్మికులను తమ శతృవులుగా పరిగణిస్తునాయి. ఆ సిద్ధాంతాని ఓడిరచేందుకుకార్మికవర్గం బలమైన పోరాటం చేసేందుకు ముందుకురావాలి. వైజాగ్ స్టీల్ కార్మికులు అలుపరగకుండా చేస్తును పోరాటం దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఆ స్ఫూర్తితో ప్రభుత్వరంగ పరిరక్షణకుకార్మికవర్గం ఉద్యమించాలి. ఫిబ్రవరి 12 సమ్మె రోజు దేశం మొత్తానీ కార్మికర్గం స్తంభింపజేసి కార్మిక సత్తాను మోడీ ప్రభుత్వానికి రుచి చూపించాలి. ప్రజల, కార్మికుల కోసం సుందరయ్య, బసవపునయ్య త్యాగాలు చేసిన నేల ఇది. తెలంగాణ సాయుధ పోరాటానికి ఊతం ఇచ్చిన గడ్డ. మన పూర్వీకుల, అమరులు అందించిన పోరాట కర్తవ్యాని భుజాని కెత్తుకొనిపోరాడాలి.... అనిసుదీప్ దత్తా పిలుపునిచ్చారు. 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు, ఇంక్విలాబ్ జిందాబాద్' అనిసభికులతో నినాదాలు చేయించి ఉత్సాహపరిచారు. సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షులు తపన్‌సేన్, కె హేమలత, కోశాధికారి ఎం సాయిబాబు, రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నర్సింగరావు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎ గఫూర్, బేబి రాణి, విశాఖపట్నం జిల్లా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ తదితరులు ప్రసంగించారు.

# స్టీల్ ప్లాంట్ నిర్వాసితుల భిక్షాటన నిరసన

గాజువాక,జనవరి 4,ప్రభాతవార్త



గాజువాక లంకా మైదానం ప్రాంతంలో స్టీల్ ప్లాంట్ నిర్వాసితులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం బిక్షాటన చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం నుంచి న్యాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు, ఉపాధి కల్పన, పునరావాసం వంటి హామీలు ఇప్పటికీ అమలుకాకపోవడంతో ఈ నిరసనకు దిగినట్లు వారు తెలిపారు. అనేక ఏళ్లుగా పోరాటం చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని వాపోయారు. ప్లాంట్ నిర్మాణం చేయడానికి తమ వద్ద భూములు తీసుకొని 16వేలు ఆర్ కార్డు లు జారీ చేసారని అందులో 8000 మందికి మాత్రమే ఉపాధి అవకాశాలు కల్పించారని మిగిలిన ఆర్ కార్డు హోల్డర్స్ నేటికీ అతీ గతి లేదని ఆవేదనలను వ్యక్తం చేసారు. ఇప్పటికైనా తమకు శాశ్వతఉపాధి కలిపించాలని, లేదంటేఒక్కొక్కఆర్కార్డుహోల్డర్ ఒకఎకరం చొప్పునమిగులు భూమి ఇవ్వాలని, అప్పటి వరకు నెలకు 25వేలు చొప్పున నిరుద్యోగభృతి ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఎన్నికల సమయంలో ఓట్లు దండుకొని నేడు మొహం చాటేయ్యడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అయితే నీరసనకారులు అదుపు చేయడానికి గాజువాక సిఐ పార్థసారధి పర్యవేక్షణలో పెద్ద ఎత్తున గాజువాక పోలీసులు మొహరించారు. హద్దులు మీరితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఆందోళనలో నిర్వాసిత నాయకులు భాస్కర్, వంశీ, అప్పారావుతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అడ్వాన్స్‌డ్ స్టెల్త్ ఫ్రిగేట్, కల్వరి క్లాస్ సబ్‌మెరైన్‌లను సందర్శించిన తెలంగాణ గవర్నర్

విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త



విశాఖలో తూర్పు నౌకాదళం స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన అధునాతన స్టెల్త్ ఫ్రిగేట్, కల్వరి క్లాస్ సబ్‌మెరైన్ ఐ ఎన్ ఎస్ హిమగిరిని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ శనివారం సందర్శిం చారు. భారత నావికా ఇంజనీరింగ్ యొక్క పరాకాష్టను ప్రదర్శించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ నాయకత్వం, దేశ సముద్ర రక్షణ దళాల మధ్య పెరుగుతున్న సినర్జీని హైలైట్ చేయడానికి ఈ సందర్శన ఉపయోగ పడింది. ఫ్రంట్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో ఆయన పనిచేసిన సమయంలో, యూనిట్.. అధునాతన మల్టీమిషన్ సామర్థ్యాలు, అత్యాధునిక స్టెల్త్ డిజైన్, దాని సమగ్ర అధునాతన పోరాట వ్యవస్థల అంశం పై గవర్నర్‌కు వివరించారు.భారత నావికాదళంలో స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాలను విస్తృతంగా ఉపయోగించడంపై గవర్నర్‌కు వివరించారు, ఇది యుద్ధ వేదికల రూపకల్పన, ఉత్పత్తిలో భారతదేశం యొక్క పరిణతి చెందిన పరాక్రమాన్ని ప్రతిబింబించే ఒక మైలురాయి. "ఆత్మనిర్భరత" పై ఈ దృష్టి దేశీయ ఆవిష్కరణ లు, పారిశ్రామిక భాగస్వామ్యం ద్వారా భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న దళాన్ని నిర్మించాలనే భారత నావికాదళం నిబద్ధతను నొక్కి చెబుతుంది.పర్యటనను ముగించిన గవర్నర్, తూర్పు నావికాదళం మరియు తూర్పు నౌకాదళం పోషించిన కీలక పాత్రకు తన ప్రగాఢ ప్రశంసలను వ్యక్తం చేశారు. నిరంతర సముద్ర నిఘాను కొనసాగించడంలో వారి అచంచలమైన అంకితభావాన్ని, కీలకమైన ఇండోపసిఫిక్ ప్రాంతంలో దేశం యొక్క వ్యూహాత్మక ప్రయోజనాలను కాపాడడంలో వారి విజయాన్ని ఆయన ప్రశంసించారు.

# మంత్రి నాదెండ్ల మనోహర్‌కి ఘన స్వాగతం

విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త

రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాల మంత్రి, జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ కు ఆదివారం విశాఖ ఎయిర్ పోర్టులో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, సుందరపు విజయకుమార్, పంచకర్ల రమేష్ బాబు ఘనంగా స్వాగతం పలికారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా నగరానికి చేరుకున్న ఆయనకు పలువురు నేతలు కూడా స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, వివిధ నియోజవర్గ ఇన్చార్జి లు, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్‌లు, ఉత్తరాంధ్ర జిల్లాల కో ఆర్డినేటర్‌లు, జిల్లా నాయకులు, గ్రేటర్ విశాఖ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్‌లు, వార్డ్ అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు, వీర మహిళలకు, పార్టీ కార్యకర్తలు, జన సైనికులు తదితరులున్నారు.

# ఏయూ ప్లాటినం హాలులో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త:



ప్రపంచ బ్రెయిల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, దృష్టిలోపం ఉన్న వారి జీవితాల్లో విప్లవాత్మక మార్పుకు కారణమైన బ్రెయిల్ లిపి రూపకర్త లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్లాటినం హాలులో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వక్తలు మాట్లాడుతూ, బ్రెయిల్ లిపి ఆవిష్కరణతో దృష్టిలోపం ఉన్నవారు చదువు, ఉపాధి, సమాచార రంగాల్లో స్వావలంబన సాధించగలిగారని తెలిపారు.బ్రెయిల్ లిపి దివ్యాంగుల సాధికారతకు ఒక మైలురాయిగా నిలిచిందని, వారి హక్కులు, సమాన అవకాశాల కల్పనకు సమాజం మరింత చైతన్యంతో ముందుకు రావాలని వారు పేర్కొన్నారు. ప్రపంచ బ్రెయిల్ దినోత్సవం దృష్టిలోపం ఉన్న వారి సమస్యలు, అవసరాలపై అవగాహన పెంపొందించడానికి కీలకమని తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కె. కవిత, డీఆర్డీఏ పీడీ లక్ష్మీ మ్రపతి, న్యాయ నిపుణుడు సీహెచ్ శరత్ కుమార్, అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయ, పూర్వ ప్రిన్సిపాల్ వెంకటరత్నం, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, దివ్యాంగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జీవీఎంసీలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## పునర్వ్యవస్థీకరణ చెందిన 10 జోన్‌లలో పిజిఆర్ఎస్

విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త





మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, పునర్వ్యవస్థీకరణ చెందిన భీమిలి, మధురవాడ , ఈస్ట్, వెస్ట్, సౌత్,నార్త్, పెందుర్తి ,గాజువాక, అగనంపూడి అనకాపల్లి జోన్ల కార్యాలయాల్లోనూ ఖీప్రజా సమస్యల పరిష్కార వేదికఖీ సోమవారం నిర్వహిస్తున్నట్టు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు.నగరంలో పారిశుద్ధం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యుసిడి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

# కదిలిన ఎర్ర సైన్యం నగరంలో సిఐటియు భారీ ర్యాలీ..హోరెత్తిన నినాదాలు

విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త:



సిఐటియు కార్యకర్తల భారీ ర్యాలీతో నగరం ఎర్రబారింది. నినాదాలతో హోరెత్తింది. ఐదు రోజుల పాటు ఎయు కన్వెషన్ హాల్‌లో జరిగిన సిఐటియు 18వ అఖిల భారత మహాసభలు ముగింపు సందర్భంగా ఆదివారం సాయంత్రం భారీ ప్రదర్శన చేపట్టింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన కార్మికులు సిఐటియు జెండాలు చేతపట్టి ముందుకుసాగారు. ఫ్యాక్టరీ కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు,ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు,ఐటీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, వివిధ స్కీం వర్కర్లు, చిరు వ్యాపారులు, చేతివృత్తిదారులు ఇలా ఎన్నో రంగాలకు చెందిన కార్మికులు, ఉద్యోగులు ఈ ప్రదర్శనలో పాల్గొని తమ వర్గ ఐక్యతను చాటిచెప్పారు. వయస్సుతో సంబంధం లేకుండా యువకులు, మహిళలు, వృద్ధులు ఒకరివెంట ఒకరు నడిచారు. విశాఖలోని ఎల్ఐసి బిల్డింగ్ పక్కన అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన ప్రదర్శన డాబా గార్డెన్స్, జగదంబ జంక్షన్ మీదుగా డాల్ఫిన్ హోటల్, పూర్ణ మార్కెట్, వెలంపేట వైపు నుంచి బహిరంగ సభ స్థలమైన ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం వరకు సాగింది. ర్యాలీలో సిఐటియు అఖిల భారత, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. రెడ్‌షర్ట్ వాలంటీర్లు, ప్రజానాట్యమండలి కళాకారుల డప్పుల దరువులు ఉత్సాహాన్ని ఇచ్చాయి. పలు ప్రాంతాల నుంచి వచ్చిన కళా బృందాలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. సంప్రదాయ డప్పు నృత్యాలు, ప్రజా నృత్య రూపకాలు కార్మిక ఉద్యమానికి మరింత బలాన్ని ఇచ్చాయి.

# సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.హరి హరనాథ శర్మ

సింహాచలం, జనవరి 4, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ. హరి హరనాథ శర్మ ఆదివారం సాయంకాలం సింహాచల క్షేత్రంలోని శ్రీ వరాహ లక్ష్మీ మ్ర నరసింహా స్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తికి ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ సుజాత ఆదేశాల మేరకు సహాయ కార్య నిర్వహణాధికారి కె తిరుమలేశ్వరావు పర్యవేక్షణ లో ఆలయ పర్యవేక్షణ అధికారి కె. వెంకటేశ్వరరావు, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆలయ సంప్రదాయం ప్రకారం న్యాయమూర్తి ఆలయ ప్రాంగణంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. భక్తుల కోర్కెలు తీర్చే ఖీశక్తి స్తంభంఖీగా పేరుగాంచిన ఈ స్తంభాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం స్వామివారి గర్భాలయంలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారి విశిష్టతను వివరించారు.దర్శనం అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు జస్టిస్ హరి హరనాథ శర్మ గారికి మంత్రపుష్పాలతో వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు వారికి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, సింహాద్రి అప్పన్న ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాద ఘటనపై రెండు రోజుల్లో..

9వ పేజీ తరువాయి

నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులను అదేశించారు. ఆదివారం ఉదయం ఎపిఎస్ఇజడ్‌లో ఎస్‌విఎస్ కెమికల్ ఇండస్ట్రీస్ వద్ద అగ్ని ప్రమాద సంఘటన స్థలాన్ని హోం మంత్రి అనిత, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ పరిశీలించారు. హోం మంత్రి అనిత ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తూ ప్రమాదం ఎలా జరిగిందో కంపెనీ ప్రతినిధులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద సంఘటనపై కంపెనీ ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. కంపెనీలో పరిమితికి మించి కెమికల్స్ నిల్వ చేయడంపై కంపెనీ ప్రతినిధులను ప్రశ్నిస్తూ, ప్రమాదానికి గల కారణాలపై రెండు రోజుల్లో పూర్తిస్థాయినివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మంత్రి మాట్లాడుతూ నిన్న దురదృష్టకరమైన సంఘటన జరిగిందని, ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు తక్షణమే స్పందించారని, ఫైర్ సేఫ్టీ అధికారులు ప్రమాద ఘటన స్థలానికి వెంటనే చేరుకొని మంటలు అదుపు చేయడం జరిగిందన్నారు. అధికారులు, స్థానిక ఎమ్మెల్యే హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతంకాకుండా చర్యలు తీసుకుంటున్నామని, సంఘటనకు బాధ్యులైన కంపెనీ ప్రతినిధులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, ఎవరిని ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు.




# పెద్దమెట్టను మింగేస్తున్న భూభాకాసురులు

- రెండు మండలాల సరిహద్దుల్లో కోట్లాది విలువైన భూమి,అన్యాక్రాంతం..
- తమ పరిధిలో లేదంటూ మీనమేషాలు లెక్కిస్తున్న రెవిన్యూ అధికారులు..

**మాకవరపాలెం, జనవరి 4, ప్రభాతవార్త**

మాకవరపాలెం మండలం పైడిపాల రెవిన్యూ పరిధిలోని సర్వే నంబర్ 74భూమిని ఆనుకొని కొండాపోరం బోకు భూమిని అక్రమార్కులు అన్యాక్రాంతం చేస్తున్నారు. ఈమేరకు మాకవరపాలెం మండలం పైడిపాల రెవిన్యూ పరిధిలోని (సీతన్నఅగ్రహారం)లచ్చన్నపాలెం సమీపంలో జిరాయితి భూములను ఆనుకొని సరిహద్దుల్లో ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తున్నారు. పెద్దమెట్టను తవ్వి సదును చెసి కోట్లాది రూపాయలు విలువ చేస్తే భూమిని అన్యాక్రాంతం చేస్తున్నారు. మాకవరపాలెం మండలంలో రెవెన్యూ పరిధిలో లేదని ఇక్కడ అధికారులు, రోలుగుంట మండల రెవెన్యూ పరిధిలో లేదని అక్కడ అధికారులు, అక్రమాలపై మీనమేసాలు లెక్కిస్తున్నారు. పైడిపాల రెవిన్యూ పరిధిలోని 20ఎకరాలు జిరాయితీ భూమి కొనుగోలు చేసిన అక్రమార్కులు, రోలుగుంట మండలం కుసర్లపూడి రెవెన్యూ పరిధిలోని సుమారు 8ఎకరాలు డి.పట్టా భూమినికొనుగోలు చేసి మరింత ప్రభుత్వ భూమిని అక్రమార్కులు కాచేసి ఆక్రమణకు గురి చేస్తున్నారు. దీనిపై స్థానికులు ఫిర్యాదు చేసిన తమకు సంబంధం లేదంటూ మాకవరపాలెం,రోలుగుంట మండలాలకు చెందిన రెవిన్యూ అధికారులు తప్పించుకుననే ధోరణిపై, సర్వత్ర చర్చాంసనీయమైంది. కోట్లాది రూపాయల విలువచేసే కొండాపోరంబోకు భూమిని అక్రమార్కులు ఆక్రమిస్తుంటే రెవెన్యూ అధికారులు సోద్యం చూడడం పట్ల సర్వత్ర విమర్శలు చెలరేగుతున్నాయి. సదర భూములు కాజేస్తున్న యజమానులకు అధికార, ప్రతిపక్ష నాయకులు భరోసా ఉందంటూ స్థానికులు గుసగుసలాడుతున్నారు. మాకవరపాలెం మండలానికి





రోలుగుంట,మండలానికి సరిహద్దు లాంటి పెద్దమెట్టగా పిలవబడే చారిత్రాత్మిక కొండను, అక్రమార్కుల కబంధహస్తాలలో ఆక్రమణకు గురవుతుంటే అధికారులు సోద్యం చూడడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం అవుతుంది. వర్షాభావ పరిస్థితులలో వరుణ దేవుని కరుణ కోసం ఇదే పెద్దమెట్టపై రేయింబవళ్ల హరినామ సంకీర్తనలు జరిపి, వరుణ దేవుడు కరుణతో వర్షం కురిసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి అంటూ స్థానికులు చెబుతున్నారు. ఇటువంటి ప్రాచుర్యం కలిగిన కొండను అక్రమార్కుల చేతుల్లో ఆక్రమనకు గురుకావడం పట్ల పలువురు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. అధికార విపక్ష నాయకుల అండదండలతో రెవిన్యూ అధికారులను ప్రసన్నం చేసుకొని, అక్రమార్కులు యదేచ్చగా కొండాపోరం భూమిని చదును చేస్తున్నట్లు సర్వత్రా విమర్శలు గుప్పిస్తున్నారు. పైడిపాల రెవిన్యూ పరిధిలోని లచ్చన్నపాలెం సమీపంలో పెద్దమెట్ట వద్ద 20ఎకరాల జిరాఫీ భూమిని కొనుగోలు చేసిన యజమానులు,ఆభూమిని ఆనుకొని ఉన్న డి.పట్టా భూములతో కలిపి మరో 10ఎకరాల కొండాపోరంబోకు భూమిలో అక్రమార్కులు భారీ వాహనాలతో సదులు చేసి అన్యాక్రాంతం చేస్తున్నారు. మాకవరపాలెం రోలుగుంట మండలాలకు చెందిన సరిహద్దు రెవిన్యూ కావడంతో తమకు సంబంధం లేదంటూ ఇరువురు చేతులు దులుపుకోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని అక్రమార్కులు కాచేస్తుంటే అధికారులు చేతులు ముడుసుకొని చోద్యం చూడడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. నర్సీపట్నం రెవిన్యూ డివిజన్ పరిధిలోని మాకవరపాలెం, రోలుగుంట మండలాల సరిహద్దులోని రెవిన్యూలో కొండా పోరంబోకు భూమి అక్రమాకుల చేతిలో అన్యాక్రాంతమవుతుంటే అధికారులు స్పందించక పోవడం పట్ల పలు అనుమానాలకు దారితీస్తుంది. దీనిపై మాకవరపాలెం తాసిల్దార్ బి.వెంకటరమణను వివరణ కోరగా పైడిపాల రెవిన్యూ పరిధిలో సర్వే నెంబరు 74లో జిరాయితీతో మాకవరపాలెం మండల సరిహద్దు ముగిసింది అన్నారు. డి.పట్టా భూములు సంబంధించి పెద్దమెట్ట కొండా పోరంబోకు భూమి రోలుగుంట మండల పరిధిలోనికి వస్తుందన్నారు.

## పెదబొడ్డేపల్లి పాఠశాలలో అంగర్ వీక్ కార్యక్రమం

**నర్సీపట్నం,జనవరి 04,(ప్రభాతవార్త**



లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ ఆదేశాలు అనుగుణంగా లయన్స్ క్లబ్ నవ్య జనవరి 3 తేదీ నుంచి 11వ తేదీ వరకు అంగర్ వీక్ (ఆహారం అవసరం) అనే కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి జడ్పీ హెచ్ హైస్కూల్, ఎలిమెంటరీ స్కూల్లో ఉన్నటువంటి పిల్లలకు అలాగే పదోతరగతి సాయంత్రం ప్రైవేట్ క్లాస్ కు హాజరవుతున్న పిల్లలకు 750 మందికి అవసరమైన అల్పాహారం అందజేశారు. అల్పాహారం అందించిన వెలగ నారాయణరావు, పద్మనాభుని చిన్న కన్నయ్య శెట్టి, ఆమటంకు ప్రియాంకను అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ బేతిరెడ్డి విజయకుమార్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ నవ్య 25 సంవత్సరాలుగా నర్సీపట్నంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నర్సీపట్నం పుర ప్రజలకు విద్య, వైద్య పరంగా క్లబ్ సభ్యుల సహకారంతో అనేక సేవలందించి 25 సంవత్సరాల జూబ్లీ జరుపుకుంటున్నటువంటి ఈ సంవత్సరంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. అలాగే ఈరోజు భారతదేశ ప్రథమ ఉపాధ్యాయురాలుగా సేవలందించిన సావిత్రిబాయి పూలే జన్మదిన పురస్కరించుకొని జడ్పీహెచ్ పెదబొడ్డేపల్లిలో ఉన్న మహిళ ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కర్రి రాంగోపాల్, క్లబ్ సభ్యులు డాక్టర్ విజయశాంతి, గొలుసు శ్రీను, పద్మనాభుని రాజశ్రీ సుతపల్లి చైతన్య, క్లబ్ ట్రెజరర్ సుధీర్ కుమార్, పూడి అప్పారావు, స్కూల్ హెచ్ఎం రవి, ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

## నాటుసారా తయారీ స్థావరాలపై దాడులు

**నర్సీపట్నం,జనవరి 04,(ప్రభాతవార్త**



నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు, రూరల్ సీఐ రేవతమ్మ ఆధ్వర్యంలో నర్సీపట్నం రూరల్ ఎస్సై పి.రాజారావు ఆదివారం తన సిబ్బందితో కలిసి నర్సీపట్నం మండలంఎల్.పురం, గదబపాలెం గ్రామ శివారులో నాటు సారా తయారీకి సంబంధించిన స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారా తయారీకి ఉపయోగించే 3200 లీటర్లను ధ్వంసం చేశారు. అదేవిధంగా నాటు సారా తయారీకి ఉపయోగించే సామగ్రిని కూడా ధ్వంసం చేయడం జరిగింది. ఎవ్వరైనా నాటుసారా తయారీ గాని అమ్మకాలు గాని అక్రమంగా మద్యం అమ్మకాలు జరిగినట్లుగా అయితే సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

## గ్రంధాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం

**నర్సీపట్నం,జనవరి 4,(ప్రభాతవార్త**



నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పి.దమయంతి ఆధ్వర్యంలో చదవడం మాకిష్టం కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. గత వారం రోజులలో జరిగిన వార్తల మీద ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రభాకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రంధాలయాధికారి దమయంతి మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన బ్రెయిలీ .. చిన్నతనంలో వాళ్ళ నాన్న పనిచేసే షాపులో ప్రమాదవశాత్తు తన ఎడమ కంటిలో సూది గుచ్చుకొనుటవలన కన్నుపోయి, దాని వలన కుడికన్ను కూడా ఇన్ఫెక్షన్ సోకి మొత్తం గుడ్డివాడైపోయారని, అతని కృషి వలన పాఠశాల విద్య పూర్తి చేసి, అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేశారన్నారు. తనలాగా అందరూ బాధపడకూడదని సులభంగా నేర్చుకునే పద్ధతి ఉంటే బాగుంటుందని ఒక ప్రత్యేక లిపిని కనుగొన్నారని, ఇప్పటికీ ప్రపంచమంతా అంధులు బ్రెయిలీ కనుగొన్న లిపినే వాడుతున్నారని వివరించారు. ప్రభాకర్ మాట్లాడుతూ చిన్నతనం నుండే ఏదైనా చక్కగా నేర్చుకోగలిగితే వ్యక్తి బ్రెయిలీ అని అన్నారు. అంధులు ఎవ్వటికీ వికలాంగులు కాదని, వాళ్ళు విభిన్న ప్రతిభావంతులని అన్నారు. నవంబర్ నెలలో జరిగిన అంధుల క్రికెట్ టోర్నమెంట్లో మన భారతదేశ మహిళలు ప్రపంచ కప్ గెలిచారని తెలియజేశారు. అనంతరం విద్యార్థులను రెండు గ్రూపులుగా విభజించి ఆంగ్ల అక్షరాలను ఒక్కొక్క సెట్ ఇచ్చి, ఉన్న అక్షరాలతో ఎక్కువ పదాలు ఎవరు వ్రాస్తారో వారికి వచ్చేవారం బహుమతులు ఇస్తామన్నారు. విద్యార్థులు అందరికి బిస్కట్లు పంపిణీ చేశారు.

## కూటమి నాయకుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

**కసింకోట, జనవరి 4, (ప్రభాతవార్త**



అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ జన్మదిన సందర్భంగా మండలంలోని కూటమి నాయకులు ఆధ్వర్యంలో ఆదివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తేగాడ లోని రక్తదాన శిబిరం, కుక్కిరాపల్లి అనాథాశ్రమం కి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ, కసింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు 20 బెడ్ షీట్లు, పేద మహిళలకు చీరలు పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ భీమిశెట్టి రామ్కి, మండల టిడిపి అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల సతీష్, మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, మద్యు నిరంజన్ కుమార్, ఉగ్గిన రమణమూర్తి, పెంటకోట రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశంలోనే తొలిసారి విద్యుత్ ఛార్జీలను తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వందే

- మాజీ శాసనసభ్యులు ..పీలా గోవింద సత్యనారాయణ

**కసింకోట, జనవరి 4, (ప్రభాతవార్త:**



దేశంలోనే తొలిసారి విద్యుత్ ఛార్జీలను తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్నారు. కసింకోటలో ఆయన టీడీపీ శ్రేణులతో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పీలా మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో ఒక యూనిట్ విద్యుత్ ను 5.19 రూపాయలకు కొనుగోలు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక యూనిట్ విద్యుత్ ను 4.70 రూపాయలకు కొనుగోలు చేసి తద్వారా ప్రజాధనాన్ని కాపాడరని అన్నారు. అంతేకాకుండా గడిచిన 5ఏళ్లలో జగన్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు అష్టకష్టాలు పడ్డారని, 9సార్లు కరెంటు ఛార్జీలు పెంచి పేదల నడ్డి విరిచారని ఇప్పుడు కూటమి ప్రభుత్వం రాగానే నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు విద్యుత్ ఛార్జీలను తగ్గించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల సతీష్, మాజీ ఎంపీపీ పెంటకోట రాము, గ్రామ పార్టీ అధ్యక్షులు తాతాని కృష్ణ, వేగి వెంకట రావు, వేగి దొర బాబు, దాసరి బాబు, వేగి సాయి,బొబ్బిలి పవన్,, కోయిలాడ నాగు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 5 ప్రతీ పంచాయతీలో గ్రామసభలు

**మాకవరపాలెం జనవరి 4 ప్రభాతవార్త**

మండలంలో ప్రతీ పంచాయతీలో గ్రామసభలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈమేరకు ఆమె స్థానిక విలేకరులతో మాట్లాతూ జనవరి 5తేదిన పంచాయితీ వారీగా సభలు జరుగుతా యన్నారు. గ్రామ సభల్లో ప్రతీ ఒక్కరూ పాల్గొని అవసరమైన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి నమోదు చేయించాలన్నారు. గ్రామసభకు ఆయా పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో సర్పంచ్ అధ్యక్షతన జరుగుతుందన్నారు.

## విద్యుత్ చార్జీల తగ్గింపు చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వానికే దక్కింది: పప్పల చలపతిరావు

**ఎలమంచిలి, జనవరి 04, ప్రభాతవార్త**



పట్టణములోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు మాట్లాడుతూ విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారని, చంద్రబాబునాయుడు సారధ్యంలో ఉన్న కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి నాటి నుంచి సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్నలని పొందుతుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేనప్పటికీ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ,హామీలను కూడా అమలు చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పట్టిస్తున్నారని, గడిచిన ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రజలు అనేక కష్టాలను కల్పించాడని, ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ అనిచ్చితి, ఆర్థిక ఒత్తిడి, గందరగోళం వంటివి ఎదుర్కొందని, విద్యుత్ అనేది ప్రభుత్వానికి రాజకీయ అస్త్రం కాదు, ప్రజల జీవితాలతో ముడిపడిన అత్యంత కీలక మోలిక రంగం అని, అలాంటి రంగాన్ని మూర్ఖపు నిర్ణయాలతో అప్పుల పాలు చేశారని, 2019లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారం నుంచి దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపారని, జగన్మోహన్ రెడ్డి తన ప్రమాణస్వీకారం రోజున విద్యుత్ ఛార్జింగ్ పూర్తిగా తగ్గిస్తానని ప్రగల్బాలు పలికి, అధికారంలోకి వచ్చిన ఐదేళ్ల పాలనలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి 32 వేల కోట్ల భారం ప్రజలపై మోపారని, కమీషన్లకు కక్కుర్తి పడి విద్యుత్ కనుగోలు చేసి, ఆ పార్టీ పెద్దలు జేబులు నింపుకున్నారని, 2024లో కూటమి ప్రభుత్వం అధికారంకు వచ్చిన నాటి నుంచి నిర్వీరీయమైన విద్యుత్ వ్యవస్థను గాడిని పెట్టేందుకు సంస్కరణ చేపడుతుందని, ఎన్నికల సమయంలోనారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని హామీ ఇచ్చారని, ఆ హామీకి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నట్లుగానే అధికారంలో వచ్చిన తర్వాత వేలకోట్ల ట్రూ ఆఫ్ భారాన్ని ప్రభుత్వం పూర్తిగా భరించిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు ,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గొర్లి నానాజీ, ఆడారు ఆదిమూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు కోటారు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్,సీనియర్ నాయకులు రాజాన సూర్య నాగేశ్వరరావు, ఆడారు రమణ బాబు,పట్టణ ఉపాధ్యక్షులు దంట్ల వెంకటస్వామి, క్లస్టర్ ఇంచార్జ కరణం రవి కుమార్,గుర్రాల రాము,బొద్దపు అశోక్, నానెపల్లి సుబ్బయ్య నాయుడు పాల్గొన్నారు.

## నేడు ఉపాధి హామీ గ్రామసభలు ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు

**గొలుగొండ జనవరి 4, ప్రభాతవార్త**



మండలంలో 27 గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పై గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నట్లు ఇంచార్జ్ ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎంజిఎన్ఆర్జిఎస్ పథకం పేరును వి బి జి రామ్ జి గా పేరు మార్పు చేసి 125 రోజులు పని దినాలను ప్రవేశపెట్టిందన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన పథకం యొక్క ముఖ్య ఉద్దేశం, పని లభ్యత, పనులు గుర్తింపు, వ్యవసాయంలో ప్రాముఖ్యత నూతన పథకంలో పొందుపరిచిన అంశాలపై గ్రామసభలో వివరించడం జరుగుతుందన్నారు. వికసిత భారత్ రోజ్ గార్ అజివిక మిషన్ గా పేరు మార్పు చేశారని నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలను అన్ని శ్రామిక సంఘాలకు గ్రామ సభల్లో విసిదీకరించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో ఏకకాలంలో జరిగే గ్రామసభలను విజయవంతం చేసే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. నూతన సంవత్సరంలో చేపట్టె పనుల గుర్తింపు తగిన తీర్మానం పొందేందుకు సభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఎస్సి ఉద్యోగ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు రగ్గులు పంపిణీ

**ఎలమంచిలి, జనవరి 4, ప్రభాతవార్త:**



పట్టణములోని బాలికల సంక్షేమ హాస్టల్ వసతి గృహంలో విద్యార్థులకు ఎలమంచిలి ఎస్ సి ఉద్యోగ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఆదివారం రగ్గులు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి అధ్యక్షత వహించిన గాదం చక్రవర్తి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కార్యక్రమకి ముఖ్య అతిధిలు గా పాల్గొ న్నవిధసం రాష్ట్ర కన్వీనర్ భూసి వెంకట రావు మాట్లాడుతూ విద్యార్థులు అందరు రాజాగ్యము ప్రసాదించిన హక్కులు ద్వారా ఉన్నత చదువులు చదివుకొని ఉన్నత స్తాయి లో ఉండాలి అని అన్నారు. ఎలమంచిలి మండలవిద్యాశాఖధికారి సుసర్ల సూర్య ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు కు ఈ విధంగా గా ఎస్సీ ఉపాధ్యాయులు అందరు కలసి విద్యార్థులు కు రగ్గులు పంపిణీ చెయ్యడం అభినందనీయం అని అన్నారు. అనంతరం సుమారు 86 మంది విద్యార్థనిలకు రగ్గులు పంంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో విధసం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మండే సత్యనారాయణ, పిఆర్టియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విశేవేశ్వసర రావు, ఎలమంచిలి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధక్షకార్యదర్సులు ఆనంద రాజు, రాజ శేఖర్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్ మండలం నోబుల్ టీచర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నక్క శ్రీను బాబు మండలం అధ్యక్షులు కిషోర్ కుమార్ మండల ఉపాధ్యుయులు రత్నరాజు, సూర్య కళ,రాజన రాజు ,నీలిమ,ప్రసన్న, పాల్గొన్నారు.

## స్వర్గీయ ఆడారి తులసిరావు 3వ వర్ధంతి...

- నివాళులర్పించిన విశాఖ మేయర్ పీలా శ్రీనివాస్ , అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీల గోవింద్... విశాఖ డైరీ చైర్మన్ ఆనంద్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి

**ఎలమంచిలి, జనవరి 04, ప్రభాతవార్త:**



విశాఖ డైరీ చైర్మన్ స్వర్గీయ ఆడారి తులసి రావు మూడవ వర్ధంతి ఎలమంచిలి తులసి ఘాట్లో నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి వనంలో స్వర్గీయ తులసీరావు విగ్రహానికి విశాఖ మేయర్ పీలా శ్రీనివాస్, విశాఖ డైరీ చైర్మన్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడారి ఆనంద్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్, డైరీ మేనేజింగ్ డైరెక్టర్ వెంకటరమణ, డైరెక్టర్లు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ డైరీ ని అంచలంచెలుగా అభివృద్ధి చేసి పాడి రైతులకు అండగా నిలిచి పంటలు సరిగా వంటలు పండని సమయంలో రైతన్నకు జీవనాధారంగా, విశాఖ డైరీ అండగా నిలిచిందని అన్నారు. దేశంలోనే విశాఖ డైరీ కి మంచి గుర్తింపు తెచ్చే విధంగా కృషిచేసిన స్వర్గీయ ఆడారి తులసిరావు ని మర్చిపోలేమని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరీ చైర్మన్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడారి ఆనందకుమార్ మాట్లాడుతూ తన తండ్రి తులసిరావు రైతులకు కష్టపడి పనిచేశారు ఏవిధంగా రైతులకు సంక్షేమ విషయంలో కృషి చేశారో అదే విధంగా మరింత ముందుకు తీసుకువెళ్తానని , తన ఆశీస్సులతో నిరంతరం రైతుల కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆడారి వెంకట్, ఆడారి శ్రీధర్, ఎల్లపు మోహన్, ఆడారి శంకర్రావు, మల్ల కొండబాబు, బి సురేష్, ఎల్లపు రాజు, ఎల్లపు శేషు,కౌన్సిలర్లు, కూటమి నాయకులు, ఉత్తరాంధ్ర జిల్లాల నుండి ప్రజాప్రతినిధులు, డైరీ ఉద్యోగులు, పాల సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శులు, పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మా భూమిని మాకు కాకుండా చేస్తున్నారు..

*- అధికారుల తప్పిదం మాకు శాపం...*

**ఎలమంచిలి, జనవరి 04 ,ప్రభాతవార్త:**



పట్టణంలోని తులసి నగర్ సమీపంలోని రాపేటి సావిత్రి , కుమారులు శివ, శ్రీనివాస్ , కు సంబంధించిన నాలుగు ఎకరాలు 90 సెంట్లు భూమి విస్తీర్ణం కలదు. గత పాలకులు చేసినతప్పిదం వీరి పాలిట శాపంగా తయారయింది. గతంలో ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకులు అతి ఆవేశంతో ఎలమంచిలి పట్టణంలో నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి భూమి సమీకరించే క్రమంలో రాపేటి రాముకు లేటు చెందిన భూమిని దేవాదాయ భూమిగా గుర్తించి దానిని ఆసుపత్రి నిర్మాణానికి ఉపయోగించారు. అప్పటినుండి ఆ భూమి నా దంటూ ఎంత ప్రయత్నించినా చివరకు ఆర్డిఓ ఆ భూమి రాముడిగా గుర్తించిన కలెక్టర్ పూర్తి ఆదేశాలు రావడం లేదు. రాపేటి సావిత్రి, కుమారులు శివ, శ్రీనివాస్ ఆదివారం ఆ భూమి మాదంటూ బోర్డులను పాతడానికి ప్రయత్నించగా స్థానిక డిప్యూటీ తాసిల్దార్ తన సిబ్బందితో వచ్చి ఈ భూమి ప్రభుత్వ భూమిని మీ దగ్గర పూర్తి స్థాయిలో ఆధారాలు ఉంటే కార్యాలయానికి వచ్చి సమర్పించాలని ఇలా ప్రభుత్వ భూములు మీరు మీ భూమి అంటూ బోర్డులు పెట్టడం ఏమిటంటే ప్రశ్నించారు. దీంతో రాము కుమారుడు శివ ఈ భూమి మాదిని మేము ఎన్నో సంవత్సరాలుగా ప్రయత్నాలు చేస్తున్న అడ్డుకుంటున్నారని చివరకు అధికారులు ఆర్డీవో స్పందించి కలెక్టర్కు సమర్పించారని కలెక్టర్ తుది ఆదేశాలు ఇవ్వాలని ఆ యొక్క కలెక్టర్ కార్యాలయంలో పండింగ్లో ఉండడంతో ఇంకా ఆదేశాలు ఇవ్వలేదని తెలిపారు. దీనిపై శివ స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో మా భూమిలో పనులు జరుగుతున్నాయి అంటూ ఫిర్యాదు చేశారు.

## హైందవ జీవనమే పర్యావరణహితం...

- ఆధ్యాత్మిక ధర్మంతోటే ప్రపంచానికి కూడా శాంతి. సనాతనమంటే శాశ్వతం అదే హైందవం శవణ చైతన్యానంద చిన్నస్వామీజీ...

**ఎలమంచిలి, జనవరి 4, ప్రభాతవార్త**






సనాతన ధర్మ ఆచరణ పూర్తిగా ప్రకృతి హితమైనదని విష సంస్కృతిని దగ్గర చేసుకోకూడదని శ్రవణ చైతన్యానంద చిన్నస్వామీజీ అన్నారు. ఆదివారం సోమలింగపాలెం గ్రామంలో జరిగిన హిందూ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా అనుగ్రహ భాషణం చేశారు. ఇంట్లో పూజ గది ఉన్నట్టే ప్రపంచానికి పూజ గది మన దేశమని ఇందులో మాత్రమే మనశ్శాంతి దక్కుతుందన్నారు. అలాంటి భారతదేశంలో పుట్టడమే మన భాగ్యమైతే అందులోనూ హైందవ ధర్మాచరణ చేయడం మనకు దక్కిన జన్మజన్మల అదృష్టమని వివరించారు. ధర్మరక్షణే ధ్యేయంగా బ్రతకాలని, సమాజంలో ప్రతి ఒక్కరి బాగుకోరడమే మన ధర్మం నేర్పుతుందని, ఇలాంటి ఉత్తమ ధర్మం ప్రపంచంలో మరొకటి లేదని ఉద్ఘాటించారు. ముఖ్య వక్త రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆంధ్రప్రాంత సంయోజకులు శ్రీ తిరుపతయ్య మాట్లాడుతూ మనం చేసే ప్రతి పనిలోనూ పర్యావరణహితమే కనిపించాలని అందుకు ఈ క్షణం నుంచే ప్లాస్టిక్ లాంటి వాటి వినియోగం తగ్గించుకోవడంతోపాటు ప్రకృతికి హాని కలిగించే ఏ ఒక్క పని చేయకూడదని సంకల్పించుకోవాలని కోరారు. మహిళా వక్తగా ప్రసంగించిన రాష్ట్ర సేవికాసమితి ప్రాంత సహకార్యవాహిక, శ్రీమతి లింగం ఉజ్వల గారు మాట్లాడుతూ ఉదాసీనత అన్ని సమయాలలో పనికిరాదని, సమాజంలో మన చుట్టూ ప్రేమ పేరుతో జరుగుతున్న దారుణాలను మన పిల్లలకు అర్థమయ్యేలా జాగ్రత్త వహించాలని అలాగే వివిధ గుళ్ళపై, మన విశ్వాసాలపై జరుగుతున్న విద్వేష చర్యలను, అదే పనిగా సమాజంలోని కొంతమంది అధర్మీయులు చేస్తున్న ఉదంతాలను వివరించారు. సామాజిక సమరసత సేవా ఫౌండేషన్ ఉత్తరాంధ్ర కన్వీనర్ శరగడం సత్యనారాయణ, కార్యక్రమ నిర్వాహకులు ఎల్లపు శీను, కర్రీ గంగాధర్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్వయం సేవకులు, వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన గ్రామాల పెద్దలు, సర్పంచులు, ఉప సర్పంచులు, కౌన్సిలర్లు, అధిక సంఖ్యలో మహిళలు, పిల్లలు మరియు హిందూ బంధువులందరూ సుమారు 5000 మంది పాల్గొన్నారు.కార్యక్రమానికి ముందుగా సోమలింగపాలెంలో శోభాయాత్ర ఘనంగా జరిగింది. అనంతరం చెట్టు భజన చిటికెల భజన కూచిపూడి నృత్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. గోపూజ, భూమి పూజ, మరియు దీపారాధనతో పూర్తి హైందవ పద్ధతులలో జరిగిన ఈ కార్యక్రమంలో... ధర్మ ఆచరణ, ధర్మ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ ప్రధానంగా ఉపన్యాసాలలో వినిపించాయి. హిందూ ధర్మాన్ని నమ్ముకుని, ప్రలోభాలకు లొంగకుండా, కటిక పేదరికంలో కూడా ధర్మాన్ని నమ్ముకొని ఉన్న గ్రామస్తులను సాంస్కృతిక కళాకారులను, భజన కోలాట గురువులను సన్మానించారు.

ong-8_ong-8.qxd 1/5/2026 12:17 AM Page 1



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.!

- 76 మంది టిడిపి కార్యకర్తలను సత్కరించిన హోంమంత్రి "అనిత"





**నక్కపల్లి, ప్రభాతవార్త**
నక్కపల్లి మండలంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద హోం మంత్రి వంగలపూడి అనిత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని 54 మందికి సుమారు రూ 29 లక్షల, 90 వేల 593 రూపాయల విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. అనంతరం 54 మంది బాధితులతో కలిసి హోం మంత్రి అనిత ఫోటో దిగారు. ఈ మేరకు నక్కపల్లిలోని హోం మంత్రి అనిత నివాసం వద్ద నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 76 మంది కార్యకర్తలను పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో రాష్ట్ర హోం మంత్రి అనిత జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు నాయుడు సమక్షంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం అనంతరం కార్యకర్తలతో కలిసి ఫోటోలు దిగారు. పార్టీకి కార్యకర్తలే బలమని ఆ కార్యకర్తలను ఉన్నతమైన మార్గంలో నడిపిస్తున్న నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఇప్పటినుంచే పని చేస్తే ఎప్పటికీ పాయకరావుపేట నియోజకవర్గం ఉంటుందని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ అడ్డరోడ్ జంక్షన్‌ను రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత 16 నెలలుగా ఎన్డీఏ ప్రభుత్వ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. సోమవారం రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ సీఎం రమేష్ పాయకరావుపేట నియోజకవర్గానికి రానున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నామని, పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు 25 వేల మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. సోమవారం ఉచితంగా 2600 మంది పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గత పాలనలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి అనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ దేవర సత్యనారాయణ ,పిఏసిఎస్ అధ్యక్షులు వెలగా శ్రీనివాసరావు, దార్ల కృష్ణ, కొప్పిశెట్టి బుజ్జి, గుర్రం రామకృష్ణ ,మండల పార్టీ అధ్యక్షులు చించెలపు ప్రదీప్, గింజల లక్ష్మణరావు ,అమల కంటి అబద్ధం ,పార్టీ నాయకులు కురందాసు నూకరాజు, అయినంపూడి అప్పలరాజు, మెరుగు నాగేశ్వరరావు, వైబోయిన వెంకటరమణ ,కాళ్ళ శ్రీనివాస్ ,పల్లా రాంబాబు, రాష్ట్ర నాటక పరిషత్ డైరెక్టర్ విలియం కేరి, కాపు డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, యల్లవరహాలు తో బొందు కాశీ విశ్వనాథ్, గోసల శ్రీకాంత్ ,చిన్న తాతారావు పార్టీ నాయకులు ఉన్నారు.

## ఆటోస్టాండ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు



**చోడవరం, జనవరి 4, ప్రభాతవార్త:**
చోడవరం పట్టణంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ఆటో స్టాండ్ ను ప్రారంభించారు గతంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఆటో స్టాండ్ ఉండేది ఆ స్థానంలో అన్న క్యాంటీన్ నిర్మిస్తున్న కారణంగా ఆటో కార్మికులు, ప్రయాణికులు ఇబ్బంది పడకుండా అంకుపాలెం వెళ్లే మార్గంలో ఆటో స్టాండ్ ను ఆదివారం ఉదయం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆటో కార్మికులు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి సుమారు 150 ఆటోలతో ఎమ్మెల్యే రాజును ర్యాలీగా తీసుకువెళ్లి ప్రారంభించిన అనంతరం ఘనంగా సత్కరించారు. ఆటో కార్మికులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఆటో స్టాండ్ అంతా పండగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజు, పట్టణ అధ్యక్షులు చిన్న, హాస్పిటల్ కమిటీ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, యువనేత సకరు కోటేశ్వరరావు, నౌడు సుధాకర్, శివాలయం చైర్మన్ సురేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లిబాబు, పార్థు, అధిక సంఖ్యలో కార్యకర్తలు ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


## వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న హోం మంత్రి "అనిత".!





**ఎస్. రాయవరం/ నక్కపల్లి, ప్రభాతవార్త**
పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి అనిత ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్.రాయవరం మండలం దార్లపూడి గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మంత్రి దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు.దార్లపూడి గ్రామంలో నాబార్డ్ నిధులు కోటి రూపాయలతో నిర్మించబోయే రహదారికి హోం మంత్రి అనిత శంకుస్థాపన చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దార్లపూడి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.2 కోట్ల 5 లక్షల వ్యయంతో నిర్మించిన టైప్-4 హాస్టల్‌ను మంత్రి అనిత ప్రారంభించారు. అదనంగా రూ.15 లక్షల 58 వేల నిధులతో నిర్మించిన కెమిస్ట్రీ ల్యాబ్ గదిని కూడా ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా దార్లపూడి గ్రామ శివారులోని కాలనీ వాసులు తమ త్రాగునీటి సమస్యను మంత్రికి వివరించగా, ఆమె సానుకూలంగా స్పందించారు. 10 రోజులలోపు నీటి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరలోనే రహదారి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం-రాజయ్యపేట మధ్య నాబార్డ్ నిధులు కోటి రూపాయలతో నిర్మించబోయే రహదారికి హోం మంత్రి అనిత శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు, టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, చించెలపు ప్రదీప్ గింజల లక్ష్మణరావు, కురు దాసు నూకరాజు, గుర్రం రామకృష్ణ, జనసేన పార్టీ కన్వీనర్ గడ్డం బుజ్జి, ఎంపీడీవో బి. చైతన్య తదితరులు ఉన్నారు.

## పారిశుధ్యంపై డివిజనల్ పంచాయతీ అధికారి ఎస్ఎస్ఎన్ మూర్తిపర్యవేక్షణ



**ఎస్.రాయవరం, ప్రభాతవార్త**
తిమ్మాపురం పెదగుమ్ము లూరు గ్రామ పంచాయతీలలో అమలు జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను డివిజనల్ పంచాయతీ అధికారి ఎస్ ఎస్ ఎన్ మూర్తి డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న గార్బేజ్ ఫ్రీ గ్రామ పంచాయతీల సాధన కోసం ప్రతి పంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని డి ఎల్ పి ఓ మూర్తి పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు ప్రసాద్. గంగరాజు.నాగ ప్రభు. పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారి ఆలయంలో అన్న సమారాధన



**ఎస్ రాయవరం ప్రభాతవార్త**
మండల కేంద్రంలో ఎస్ రాయవరం గురజాడ గ్రామ స్థలంలో వేంచేసియున్న శ్రీనూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రతి ఆదివారం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రతి ఆదివారం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలియజేశారు.

## ఆపదహర శ్రీనివాస క్షేత్రంలో భారీగా అన్న సమారాధన



**చోడవరం, జనవరి 4, ప్రభాతవార్త**
చోడవరం కోపరేటివ్ కాలనీలో గల ఆపదహర శ్రీనివాస క్షేత్రంలో అక్షయపాత్ర అన్న సమారాధన కమిటీ ఆధ్వర్యంలో భారీగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు ప్రతినెల మొదటి ఆదివారం ఆపదహర శ్రీనివాస క్షేత్రం చైర్మన్ విజయమాను కుమార్ శంకర్, అక్షయపాత్ర అన్న సమారాధన కమిటీ చైర్మన్ పసన రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ప్రతినెల మొదటి ఆదివారం భక్తుల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నారు. ఆదివారం తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న సమారాధన ప్రారంభించారు సుమారు 500 మంది భక్తులు పైగా అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి సభ్యులు, శ్రీవారి సేవకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న ధనుర్మాస అధ్యయన ఉత్సవములు



**నక్కపల్లి, ప్రభాతవార్త**
మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతముపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న తిరుమల తిరుపతి దేవస్థానం వారి అనుబంధ దేవాలయమైన శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస, రాపత్తు అధ్యయన ఉత్సవములు ఘనంగా జరుగు చున్నాయి. దీనిలో భాగంగా ఆదివారం ఉదయం ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో నిత్య పూజాది కార్యక్రమములు నిర్వహించిన తర్వాత స్వామివారి ఉత్సవమూర్తులను అశ్వ వాహనము పైన గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ అధిష్టింప చేసి తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద విశేష ప్రసాద నివేదనలు పూర్తిచేసి తిరుప్పావై లోని కుత్తు విలక్కరియ కొట్టుక్కాల్ కట్టిల్ మేల్ 19వ పాశురముతో ప్రత్యేక నీరాజనములు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి ప్రసాద వినియోగము జరిగింది. రాపత్తు అధ్యయన ఉత్సవములలో భాగంగా ఐదవ రోజు రాత్రి అధ్యాపక స్వామి తిరువాయి మొజి, ఇయర్పా నాలాయిర దివ్య ప్రబంధ సేవా కాలము నిర్వహిస్తుండగా స్వామివారి ఉత్సవ మూర్తులను గరుడ వాహనంపై అధిష్టింపజేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక ప్రసాద నివేదనలు నీరాజన మంత్రపుష్పములు తీర్థ గోష్టి భక్తులందరికీ ప్రసాదం వినియోగము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి కి చెందిన వైష్ణవ గోష్టి సభ్యులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలి హోం మంత్రి

**రాంబిల్లి జనవరి 4 ప్రభాతవార్త**





రాంబిల్లి నాన్ సెజ్ లో ఎస్. వి. ఎస్ కెమికల్ ఫ్యాక్టరీలో నిన్న జరిగిన అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని పరిశ్రమల భద్రత అధికారులను హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు, అగ్ని ప్రమాదం జరిగిన పరిశ్రమను ఆదివారం హోం మంత్రి మరియు ఎలమంచిలి శాసనసభ్యుడు సుందరపు విజయ్ కుమార్ తో కలిసి పరిశీలించారు, కంపెనీ డైరెక్టర్ కె లోకేశ్వరరావును ప్రమాదం ఎలా జరిగిందని అడిగి తెలుసుకున్నారు, ఎస్. వి. ఎస్ కంపెనీ ఎండి మరియు ఇతర ఏ ప్రతినిధులు ఘటనా స్థలంలో లేకపోవడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు, పరిశ్రమల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ పరమేశ్వరరావు, కాలుష్య నియంత్రణ మండలి ఈ. ముకుందరావును ప్రమాదానికి గల కారణాలపై ప్రశ్నించారు, సాల్వెంట్ ను ఓపెన్ గా వేరొక దాంట్లోకి పంపించే క్రమంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగాయని డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ పరమేశ్వరరావు వివరించారు, పోలీసులు అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి మంటలను అదుపు చేసేందుకు చర్యలు తీసుకోవడంతో ప్రాణ నష్టం తప్పింది అని మంత్రి అన్నారు, అధికారులు సకాలంలో అప్రమత్తం అవడంతో ప్రమాదం జరిగిన కంపెనీ నుండి చుట్టుపక్కల ఉన్న కంపెనీలకు మంటలు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు, రసాయన ఉత్పత్తుల తయారీకి వినియోగించే ముడి సరుకులు ఏ రకాలకు అనుమతులున్నాయి, వారు ఎటువంటి రసాయనాలు వినియోగిస్తున్నారు, తనిఖీలు చేయకపోవడంతోనే ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు, ప్రమాదంలో యాజమాన్యం నిర్లక్ష్యం ఉన్నట్టు తేలితే వారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు, పరిశ్రమలో తనిఖీలు చేసే అధికారులు కార్యాలయాల్లో కూర్చుంటే ఇలాంటి ప్రమాదాలు జరుగుతుంటాయి అన్నారు, ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని మంత్రి ఆదేశించారు, ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ కంపెనీలు తయారు చేసే ఉత్పత్తులపై దృష్టి సారిస్తామన్నారు, ప్రమాదాలు జరగని జోన్ గా సెజ్ ను తీసుకొస్తామన్నారు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, పరిశ్రమల యాజమాన్యంతో కలిసి కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి ఎల్. మోహన్ రావు, జిల్లా అగ్నిమాపక అధికారి ఆర్. వి. రమణ, పరవాడ డి.ఎస్.పి విష్ణు స్వరూప్, ఆర్డిఓ .రమణ, స్థానిక తహసీల్దారు ఎ .శ్రీనివాసరావు సిఐలు సిహెచ్. నరసింహారావు, ధనుంజయ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## విశాఖలో జరిగిన సిఐటియు మహాసభకు తరలి వెళ్లిన కార్మికులు



**రాంబిల్లి జనవరి 4 ప్రభాతవార్త**
విశాఖలో జరుగుతున్న సిఐటియు అఖిలభారత మహాసభలకు రాంబిల్లి మండలం నుంచి కార్మికులు అధిక సంఖ్యలో వెళ్లారు, సిఐటియు జిల్లా కార్యదర్శి జి. దేవుడు నాయుడు ఆధ్వర్యంలో అఖిలభారత మహాసభల ముగింపు సభకు మూడు బస్సులు మరియు ఆటోలలో సభకు వెళ్లారు, మహాసభలు ముగిసిన అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, ఎన్ ఏ ఓ బి, ఆటో రిక్షా, ముఠా కార్మికులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదం జరిగిన ఎస్‌విఎస్ రసాయన కంపెనీపై కేసు నమోదు




**రాంబిల్లి జనవరి 4 ప్రభాతవార్త**
నాన్ సెజ్‌లో అగ్ని ప్రమాదం జరిగిన ఎస్. వి .ఎస్ రసాయన కంపెనీపై కేసు నమోదు అయింది, రసాయన కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించి సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన ప్రమాదం జరిగినట్టు లాలం కోడూరు వీఆర్వో సిహెచ్. సూరిబాబు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని సిఐ నరసింహారావు చెప్పారు, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## రాష్ట్ర హోం మంత్రి అనితని కలిసిన ఏపీయూడబ్ల్యూజే నాయకత్వం



**నక్కపల్లి, ప్రభాతవార్త**
రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఏపీయూడబ్ల్యూజే నాయకత్వం మంత్రి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆదివారం సాయంత్రం కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఫిబ్రవరిలో జరిగే ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు ప్లీనరీకి సంబంధించిన వివరాలను రాష్ట్ర కార్యదర్శి సిహెచ్‌ఎల్వి స్వామి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల కిషోర్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెంటకోట జోగినాయుడు, కోరాడ చందర్రావు తదితరులు వివరించారు. ఈ ప్లీనరీ సమావేశాలకు హాజరవుతారని హోంమంత్రి అనిత చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు దాసర శ్రీనివాస్ కుమార్ ,ఆచంట రామకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు కోమర్తి గోవిందు, హాయ్ సత్యనారాయణ, నర్సీపట్నం ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు విజయ్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు సింహాచలం, అశోక్ ,కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవవరపు అర్జున్, తోపాటు మూర్తి ,లోవ రాజు, జ్యోతి రాజు, గెట్టం వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## నేడు ఎస్. రాయవరం,నక్కపల్లి మండలాల్లో మంత్రులు, ఎంపీలు సీఎం రమేష్ పర్యటన.!



**నక్కపల్లి, ప్రభాతవార్త**
పాయకరావుపేట నియోజకవర్గం లోని నక్కపల్లి యస్. రాయవరం మండలాల్లో సోమవారం రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో అడ్డురోడ్డు రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ సందర్శిస్తారని పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి,గుర్రం రామకృష్ణలు సంయుక్తంగా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం 10:30 గంటలకు నక్కపల్లి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం టైప్ ఫోర్ హాస్టల్ ను మంత్రులు ప్రారంభిస్తారు. 11 గంటలకు ఉపమాక గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తారని, అనంతరం ఉపమాక ఆర్చ్ నుండి నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత వరకు జరిగే బైక్ ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు. ఇది ఇలా ఉండగా మధ్యాహ్నం 12 గంటలకు నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పట్టాదారు పాసు పుస్తకం పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.అనంతరం పాయకరావుపేట నియోజకవర్గం పరిధిలో టెన్త్ చదువుకుంటున్న విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు ఎంపీ పాల్గొంటారని, పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్. రాయవరం, కోటవురట్ల మండలాలకు చెందిన సుమారు 2,600 మంది విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయనున్న ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కూటమి నాయకులకు పిలుపునిచ్చారు.

## దివ్యాంగురాలు కోరికను తీర్చిన హోమ్ మంత్రి" అనిత"




**నక్కపల్లి, ప్రభాతవార్త**
మండలంలోని రాజయ్య పేటకు చెందిన ఒక దివ్యాంగురాలు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితను కలవాలని, ఆమెతో ఫోటో దిగాలని ఆశపడిన ఆశను రాష్ట్ర హోంమంత్రి తీర్చారు. పార్టీ కార్యాలయానికి వచ్చిన ఆ చిన్నారిని దగ్గరికి తీసుకొని దీవించారు. నీకు ఏ కష్టం వచ్చినా నేను అంటూ ధైర్యం చెప్పారు

## జీవనోపాధి కోల్పోయిన గిరిజన చిరు వ్యాపారులు: ఎమ్మెల్సీ

**అరకులోయ, జనవరి 3, ప్రభాతవార్త**
పర్యాట కేంద్రమైన అరకులోయ పర్యాటకంపై ఇటీవల విధించిన ట్రాఫిక్ ఆంక్షలు తీవ్ర ప్రభావం చూపిందని, పర్యాటకులు ఒక్క సారిగా తగ్గుముఖం పట్టడంతో గిరిజన చిరు వ్యాపారులు జీవన ఉపాధి కోల్పోయారని ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు పేర్కొన్నారు. ఆదివారం విలేకరులతో ఫోన్ లో ఆయన మాట్లాడుతూ అరకలోయకు రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ ని దృష్టిలో పెట్టుకుని ఇటీవల విధించిన ట్రాఫిక్ ఆంక్షల తో పర్యాటకుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందన్నారు. సాధారణ రోజుల్లో కన్నా అతి తక్కువ సంఖ్యలో పర్యాటకులు ప్రస్తుతం అరకులోయ కు చేరుకుంటున్నారని చెప్పారు. నిన్న మొన్నటి వరకు పర్యాటకులతో కటకటలాడిన అందాల అరకులోయ ప్రస్తుతం బోసిపోయిందన్నారు. దీనివలన పర్యాటకం పై ఆధారపడి జీవిస్తున్న గిరిజన చిరు వ్యాపారులు ఆర్థికంగా నష్టపోయినట్లు ఎమ్మెల్సీ తెలిపారు. ముఖ్యంగా పర్యాటకం పై ఎన్నో ఆశలు పెట్టుకొని అప్పులు చేసి వాహనాలను కొనుగోలు చేసి జీవిస్తున్న మోటర్ యూనియన్ ప్రతినిధులు అలాగే ప్రముఖ సందర్శిత ప్రాంతాల వద్ద వ్యాపారాలు చేస్తున్న గిరిజన చిరు వ్యాపారులు పర్యాటకుల లేమితో జీవనోపాధి కోల్పోయారన్నారు. ప్రభుత్వం ఒకవైపు పర్యాటకాన్ని ప్రమోటు చేస్తున్నామని చెబుతున్న నేపథ్యంలో, అరకు పర్యాటకం పై విధించిన ఆంక్షలు పర్యాటకం పైన అలాగే చిరు వ్యాపారులపైన తీవ్ర ప్రభావాన్ని చూపడం బాధాకరమన్నారు. ఆంక్షలుకు బదులు వేరే ప్రత్యామ్నాయ మార్గాలను చూసి అమలు చేసి ఉంటే బాగుండేదని, పర్యాటకు లు ఎప్పటి మాదిరిగానే ఉండే వారని ఆయన చెప్పారు. రాబోయే సంక్రాంతి పండగ కైనా పర్యాటకులు వస్తారన్న ఆశతో ప్రస్తుతం పర్యాటకంపై ఆధారపడి జీవిస్తున్న వ్యాపారులంతా ఎదురుచూస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో అరకులోయ పర్యాటకులతో సందడి చేయాలని, చిరు వ్యాపారుల ఆశలు నెరవేరాలని ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవి బాబు ఆకాంక్షించారు.

## ఘనంగా ఎమ్మెల్యే కొణతాల జన్మదినవేడుకలు



**పాడేరు,జనవరి4, ప్రభాతవార్త:**
అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ జన్మదినోత్సవం సంద ర్భంగా జనసేన పార్టీ నాయకుడు లంకెల విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో పాడేరు మండలం మినుములురులో ఎమ్మెల్యే కొణతాల జన్మదిన వేడుకలు ఘనంగా ఆదివారం రాత్రి నిర్వహిం చారు.కొణతాల బర్త్డే పురస్కరించుకుని కేకును ఏర్పాటు చేసి గ్రామస్తులు,పిల్లలు సమక్షంలో కేకును కట్ చేసి అందరికీ తినిపించి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లంకెల చిట్టెమ్మ,లంకెల విశ్వేశ్వరరావు, జనసేన నాయకులు బన్ని, రామకృష్ణ, అశోక్,నాయుడు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



**అనంతగిరి, జనవరి 4 ప్రభాతవార్త:**
మండలంలోని చిలకలగెడ్డ పంచాయితి వెంకయ్యపాలెం సమీపంలోని ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.విశాఖపట్నం కొమ్మాది టీచర్స్ కాలనీకి చెందిన చిన్నగుడబ మణికంత 29 ద్విచక్రవాహనంపై ఎన్ ఆర్ పురం వైకుంతగిరి దర్శానానికి బయలుదేరారు. అయితే వెంకయ్యపాలెం సమీపంలోకి వచ్చేసరికి అరకు వైపు నుంచి వస్తున్న మినీ వ్యాన్ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో మణికంత తీవ్ర గాయాలయతో అక్కడి కక్కడే యువకుడు మృతి చెందాడు. ఘటన స్థలానికి అనంతగిరి ఎస్ఐ కే. శంకర్రావు చేరుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం యస్ కోట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## టోర్నీ కప్‌తో జిల్లా కలెక్టర్ ఐఏఎస్ క్రికెట్ టోర్నీలో అల్లూరి జిల్లా కలెక్టర్ టీమ్ క్లీన్ స్వీప్

- విశాఖ వేదికగా హోరాహోరీగా సాగిన 2025 క్రికెట్ టోర్నమెంట్
- ఉత్కంఠ పోరులో విజేతగా నిలిచిన కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ జట్టు






**పాడేరు,జనవరి4, ప్రభాతవార్త**
నగరంలోని ఎమ్మెస్ కే ప్రసాద్ ఇంటర్నేషనల్ అకాడమీ, కొప్పూరు క్రికెట్ మైదానంలో ఐఏఎస్ అధికారుల మధ్య జరిగిన ఐఏఎస్ క్రికెట్ టోర్నమెంట్2025 అత్యంత ఉత్కంఠ భరితంగా ముగిసింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ నేతృత్వంలోని టీమ్ అద్భుత ప్రదర్శన కనబరిచి టైటిల్‌ను కైవసం చేసుకుంది. నిత్యం పరిపాలనా బాధ్యతలతో బిజీగా ఉండే ఐఏఎస్ అధికారులు, ఈ టోర్నమెంట్‌లో క్రీడాకారులుగా మారి తమ బ్యాటింగ్, బౌలింగ్ నైపుణ్యంతో అందరినీ అలరించారు. అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తన జట్టును సమర్థవంతంగా నడిపించి, కీలక సమయంలో పరుగుల రాణించడంతో పాటు జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. విజేతగా నిలిచిన అల్లూరి కలెక్టర్ టీమ్ సభ్యులకు నిర్వాహకులు ట్రోఫీని అందజేసి అభినందించారు. విజయానంతరం కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూవిధి నిర్వహణలో ఉండే ఒత్తిడిని తగ్గించుకోవడానికి అధికారుల మధ్య సమన్వయం పెంచడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. 2025 టోర్నమెంట్‌లో తమ జట్టు విజయం సాధించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ టోర్నీలో ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ పి రంజిత్ భాషా, కాకినాడ నగర కమిషనర్ రాహుల్ మీనా, పలు జిల్లాల కలెక్టర్లు, ఐఏఎస్ అధికారులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటారు.

## జిల్లా అన్ని మండల కేంద్రాల్లో అర్జీల స్వీకరణ

- 1100 కాల్ సెంటర్, ఆన్‌లైన్ సేవలను వినియోగించు కోవాలి
- జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ వెల్లడి



**పాడేరు,జనవరి4,ప్రభాతవార్త:**
అల్లూరి జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ నేడు జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఉదయం 10 గంటలు నుంచి మధ్యాహ్నం వరకు రంపచోడవరం ఐటీడీఏ సమావేశం మందిరంలో ఖిప్రజా సమస్యల పరిష్కార వేదికఖి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పోలవరం ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ సమస్య గురించి ఖచ్చితమైన, పూర్తి వివరాలతో దరఖాస్తు చేయాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు. అర్జీదారులు గమనించాల్సినవి సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అర్జీని సమర్పించాలి. గతంలో ఫిర్యాదు చేసిన వారు తప్పనిసరిగా పాత అర్జీ రసీదు తీసుకురావాలని సూచించారు. అర్జీలో పేరు, చిరునామా, ఫోన్ నంబర్ స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. అన్ని మండల స్థాయిలో జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కార్యాలయాల్లో కూడా పీజీఆర్ఎస్ జరుగుతుంది. ప్రజలు తమ సమీప కేంద్రాల్లో ఫిర్యాదు చేయవచ్చు.

### మీ కోసం 1100 కాల్ సెంటర్

అర్జీదారులు కలెక్టరేట్‌కు రాకుండానే తమ సమస్యలను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన 1100 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించ వచ్చునని కలెక్టర్ సూచించారు. గతంలో ఇచ్చిన అర్జీల స్టేటస్ తెలుసుకోవడానికి కూడా ఈ నంబర్‌కు కాల్ చేయవచ్చునని, అలాగే,వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా అర్జీలను సమర్పించవచ్చునని సూచించారు. జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు సత్వర పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం ఉదయం 10.00 గంటలకు రెవెన్యూ క్లినిక్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల తహసీల్దార్లు తప్పనిసరిగా ఉదయం 10.00 గంటలకు రంపచోడవరం ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు హాజరై వినతులను స్వీకరిస్తారని తెలిపారు. అలాగే ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించేందుకు సంబంధిత ఏఓ, డీటీ లు అందుబాటులో ఉంటారని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు మండల సర్వేయర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు తమకు సంబంధించిన అన్ని రికార్డులతో తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. రైతులు, ప్రజలు తమ భూసంబంధిత సమస్యలు, రెవెన్యూ సమస్యలను ఈ రెవెన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## వచ్చే సంక్రాంతి తర్వాత పేట పట్టణ ప్రధాన రహదారి విస్తరణ పనులు

- రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత

పాయకరావుపేట, జనవరి 4, ప్రభాతవార్త: అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పాయకరావుపేట పట్టణ వాసులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తు న్నపట్ట ణప్రధాన రహదారి విస్తరణ పనులు ఈ ఏడాది సంక్రాంతి తర్వాత చేపట్టనున్నట్లు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.దీనితో పట్టణ ప్రధాన రహదారి విస్తరణ పనుల కోసం ఎదురుచూస్తున్న పట్టణ వాసులకు హోం మత్రి అనిత సంక్రాంతి పర్వ దినానికి ముందే పట్టణ ప్రజలకు తీపి కబురు చెప్పినట్లు అయింది.

## ఫ్యామిలీ ముస్తాబు" ప్రతీ కుటుంబ బాధ్యత : వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు

### చేతులు కడుక్కునే కార్యక్రమం పక్కాగా అమలు కావాలి - వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్ చందాన తిరుపతిరావు

గరుగుబిల్లి, జనవరి04ప్రభాతవార్త

పాఠశాల స్థాయిలో ప్రవేశ పెట్టిన "ముస్తాబు" కార్యక్రమం విజయవంతమైన నేపథ్యంలో ఫ్యామిలీ ముస్తాబు కార్యక్రమంలో భాగంగా చేతులు కడుక్కునే కార్య క్రమం ప్రతీ ఇంటిలో పక్కాగా అమ లు జరగాలని మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు అన్నారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో ఫ్యామిలీ ముస్తాబు కార్యక్రమంపై శుక్రవారం మహిళా సంఘాల సభ్యులతో వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్ చందాన తిరుపతిరావు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశమును నిర్వహిం చారు. ఈసందర్భం గా వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు మాట్లా డుతూ పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి ఆదేశాల మేరకు, అదే విధంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి సూచనలు సలహాలు మేరకు గ్రామ పంచాయ తీల పరిధిలో ఫ్యామిలీ ముస్తాబు కార్యక్రమం విజయవంతంపై మహిళా సంఘాల సభ్యులతో సమావేశాలు నిర్వహించడం జరుగు తుందన్నారు. కుటుంబమంతా ఆచరించేలా "ఫ్యామిలీ ముస్తాబు" కార్య క్రమాన్ని తీసుకురావడం జరిగింద న్నారు. ఫ్యామిలీ ముస్తాబు" ప్రతీ కుటుంబ బాధ్యత అని, పిల్లలకు మంచి అలవాట్లను నేర్పించాలన్నారు. గతంలో విజయవంతంగా నిర్వ హించిన ఖిగ్రామ ముస్తాబుఖి తరహాలోనే, ఇప్పుడు కుటుంబాల పురోగతి మరియు సాధికారత లక్ష్యంగా దీన్ని చేపడుతున్నట్లు ఏపీఎం అప్పల నాయుడు పేర్కొన్నారు. గరుగుబిల్లి వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్ చందాన తిరుపతిరావు మాట్లాడుతూ ఫ్యామిలీ ముస్తాబు కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రతి ఇంటిలో ఒక ఆచారంగా ఇది మారినప్పుడే మన పరిసరాలు, ఆరోగ్యం మెరుగుపడుతుందని అభిప్రాయ పడ్డారు. పరిసరాల పరిశుభ్రత, అలంకరణ క్రమశిక్షణకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఇంట్లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణ హిత వస్తువులను వాడాలని, గాలిని శుద్ధి చేసే మొక్కలను ఇంట్లో ఉంచుకోవడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి వస్తువుకు ఒక నిర్ణీత స్థానాన్ని కేటాయించడం వల్ల ఇల్లు ఎప్పుడూ ఖిముస్తాబుఖి చేసినట్లుగా అందంగా, ఆహ్లాదకరంగా కనిపిస్తుందన్నారు. పిల్లలకు చిన్ననాటి నుండే పరిశు భ్రత యొక్క ప్రాముఖ్యతను నేర్పించాలి

## రాజముద్రతో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఎంపీపీ ఉరిటి రామారావు వెల్లడి

### పెద్దూరులో పుస్తకాలు పంపిణీ చేసిన ఎంపీపీ రామారావు



గరుగుబిల్లి, జనవరి 04ప్రభాతవార్త

రైతులకు భూ హక్కుల విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగిస్తూ కూటమి ప్రభుత్వం రాజముద్రతో పట్టాదారు పాను పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు వెల్లడించారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో ప్రత్యేక గ్రామ సభల ద్వారా ప్రభుత్వం నూతనంగా రాజముద్రతో మంజూరు చేసిన పట్టాదారు పాసు పుస్తకాలను ఎంపీపీ ఉరిటి రామారావు శని వారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను అదునాతన సాంకేతికతో రూపొందించి రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భూమి విస్తీర్ణంతో పాటు భూమికి సంబంధించిన మ్యాప్ మరియు భద్రత కోసం క్యూ ఆర్ కోడ్ వంటి ప్రత్యేకతలు ఉన్నాయన్నారు. భూమిపై రైతులకు పూర్తి హక్కు కల్పించడమే కాకుండా ఎటువంటి వివాదాలకు తావు లేకుండా పారద ర్శకమైన సుపుస్తకాల కార్యక్రమం పాసుపుస్తకాల కణ్ కార్యక్రమంరికార్డులను అందించడమే ఈ నూతన పాసు పుస్తకాల లక్ష్యం అని ఎంపీపీ ఉరిటి రామారావు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూరి సర్వే ప్రాజెక్టులో భాగ ముగా రైతులకు ప్రభుత్వ అధికారిక రాజముద్రతో కూడిన కొత్త పట్టా దారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం పంపిణీ చేస్తున్న పాసు పుస్తకాల్లో ఏమైనా తప్పులు ఉంటే రైతులు ఆందోళన చెందవద్దని తప్పులను సరి చేసేందుకు రెవిన్యూ అధికారులు తగు చర్యలు చేపట్ట నున్నారని ఎంపీపీ రామారావు పేర్కొన్నారు. ఈసమావేశంలో మండల తహసిల్దార్ పాము బాల, తెలుగుదేశం పార్టీ నాయకులు మంత్రాపు పురుషోత్తంనాయుడు, రెవెన్యూ పరిశీలకులు రాము, సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసిల్దార్ మారుతీరావు, గ్రామ రెవిన్యూ అధికారి ఉద్దవోలు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు. లని, ఇంటి సభ్యులందరూ కలిసి వారంలో ఒక రోజును ఖిముస్తాబు దినంఖిగా ప్రకటించుకుని ఇల్లంతా శుభ్రం చేసుకోవాలని సీసీ తిరుపతి రావు పిలుపునిచ్చారు. "మన ఇల్లు మన బాధ్యత" అనే భావన ప్రతి ఒక్కరిలో రావాలని సి సి చందాన తిరుపతిరావు కోరారు. ఈకార్యక్ర మంలో వెలుగు వివోఏ బొబ్బిలి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గరివిడి గత వైభవమే ధ్యాసగా రీ యూనియన్ పురోగమనం

### రీ యూనియన్ ఆత్మీయ సమావేశంలో వక్తలు స్పష్టికరణ

గరివిడి జనవరి,4 ప్రభాతవార్త




గరివిడి గత వైభవాన్ని సంతరించే విధంగా రీ యూనియన్ పురోగమిస్తుందని, ప్రతి అడుగు గరివిడి అభివృద్ధి వైపే అని రీ యూనియన్ ఆఫ్ గరివిడి చైర్మన్ బలివాడ రమేష్, రీ యూనియన్ ప్రధాన కార్యదర్శి,సీనియర్ ఫేకర్ కార్మిక నాయకులు ముదునూరు జగన్నాధరాజు అన్నారు. మేము ముందుండి నడిపిస్తాము, మీరు అండదండలు ఇవ్వండి అని వారు ప్రజానీకానికి అభ్యర్థించారు. స్థానిక ఒక కన్వెన్షన్ లో ఆదివారం రీ యూనియన్ ఆఫ్ గరివిడి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశం లో పాల్గొన్న రమేష్,జగన్నాధరాజు లు ప్రసంగించారు. రాబోయే రోజుల్లో గరివిడి ముఖ చిత్రం మార్చే కార్యక్రమాలకు రూప కల్పన చేస్తామని వారు స్పష్టం చేశారు. ఇప్పటికే రహదారులు నిర్మాణం, భవిష్యత్ తరాలు గుర్తుండి పోయే విధంగా స్మశాన వాటిక అభివృద్ధి చేపట్టడం జరుగుతోందని వారు పేర్కొన్నారు. గరివిడి లో ఆట స్థలం ఏర్పాటు, రైల్వే హాల్ట్ ఏర్పాటు,తదితర అనేక కార్యక్రమాలు చేపట్టి గరివిడి వైపు ప్రతి ఒక్కరూ చూసే విధంగా తీర్చిదిద్దే క్రమం లో ముందుకు సాగుతామన్నారు. అందరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమానికి స్వాగతోపాన్యాసం కంబాల శివ గావించగా తెలుగు ఉపన్యాసకులు రాంబట్ల సుబ్బారావు, ఉపాధ్యాయులు, కళాకారులు అల్లం కనకేశ్వర రావు తదితరులు వల ఆంశాలపై ప్రసంగించారు. గరివిడి గత వైభవం కోల్పోవడాన్ని గుర్తు చేస్తూ ..మధుర స్మృతులు నెమరు వేసుకునే విధంగా గరివిడి పూర్వ విద్యార్థి మానాపురం హరీష్ కుమార్ స్వీయ రచన లో రూపొందిన గానాన్ని జగన్నాధరాజు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. గుండె లోతుల ను తట్టి లేపే విధంగా సాగిన ఈ పాట అక్కడి వారిని ఒక్కసారిగా గత మధుర స్మృతులను స్మరింప జేసింది. గరివిడి డాక్యుమెంటరీ లో ఈ పాట పొందు పరుస్తామని రమేష్ ఈ సందర్భంగా వెల్లడించారు. అభివృద్ధి జరుగుతున్న స్మశాన వాటిక స్థల ప్లాన్ ని ఈ సందర్భంగా ప్రదర్శించారు. ఫిబ్రవరి 15 న గరివిడి కీర్తి చరిత్రలో నిలిచి పోయే విధంగా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని రమేష్ పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో స్థానికులు, సభ్యులు హాజరయ్యారు.

## పదిమంది జూదరులు అరెస్ట్ ..పట్టించిన డ్రోన్ కెమెరా



నెల్లిమర్ల, జనవరి 4, ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశాల మేరకు భోగాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.రామకృష్ణ ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాల్ని ఉపయోగించి నెల్లిమర్ల డైట్ కాలనీ సమీపంలో తుప్పల్లో పేకాట ఆడుతున్న వారిని ఆదివారం డ్రోన్ కెమెరా ద్వారా గుర్తించి నెల్లిమర్ల ఎస్సై గణేష్,సిబ్బంది రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ రైడ్ లో జూదం ఆడుతున్న పదిమంది వ్యక్తుల్ని పట్టుకొని వారి వద్ద నుంచి రూ.1,80,500 నగదు, 8 సెల్ ఫోన్లను సీజ్ చేసి వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఎస్సై గణేష్ తెలిపారు. డ్రోన్ కెమెరాలు క్రైమ్ నిర్మూలనలో ఎంతో ఉపయోగపడతాయని, బహిరంగంగా ఎవరైనా పేకాటాడిన ఇతర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై గణేష్ హెచ్చరించారు.

## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ పోటీలకు డిప్యూటీ రిఫరీగా శ్రీరాములు

లక్కవరపు కోట జనవరి 4 ప్రభాతవార్త



శృంగవరపుకోట ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీ చీఫ్ కోచ్, మరియు వందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములును ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారు ఈనెల 6వ తేదీ నుండి 9 వ తేదీ వరకు ఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో రాజమండ్రిలో జరగబోవు దక్షిణ భారత ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ మహిళా బ్యాడ్మింటన్ పోటీలకు డిప్యూటీ రిఫరీగా ఎంపికచేసి నట్లు శ్రీరాములు తెలిపారు. ఈ దక్షిణ భారత సౌత్ జోన్ బ్యాడ్మింటన్ పోటీలలో 6 రాష్ట్రాలు ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, పాండిచ్చేరి, కేరళ ల యూనివర్సిటీలకు చెందిన సుమారుగా 150 మహిళా బ్యాడ్మింటన్ టీములు పాల్గొంటాయని అన్నారు. ఈ ఎంపికైన శ్రీరాములు ను ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు, ఎమ్మెల్యే, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ ఇందుకూరి రఘురాజు, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ద్వారపురెడ్డి జగదీష్, అధ్యక్షులు కె.ఎ. నాయుడు, సహ అధ్యక్షులు డా వి ఎస్ ప్రసాద్, ఎం కె బి శ్రీను, కార్యదర్శి నున్న సురేష్, ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఎస్. వి.సత్యశేఖర్, స్నేహ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు ఏ ఎస్ వెంకటావు, మంథ సుబ్బారావు, ఆనం మోహన్,ఆనంద రమేష్ లు అభినందనలు తెలియజేశారు. శ్రీరాములు భారత బ్యాడ్మింటన్ అసోసియేషన్ గ్రేడ్1 అంపైర్ గా 2010 లో న్యూఢిల్లీలో జరిగిన కామన్వెల్త్ క్రీడలకు, అనేక జాతీయ,అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. బ్యాడ్మింటన్ కోచ్ గా అనేకమంది రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసిన ఘనత శ్రీరాములు కే దక్కుతుంది. ఈయన ఎక్కడ ఉంటే అక్కడ బ్యాడ్మింటన్ క్రీడా కర్మాగారం తయారవుతుందనడంలో అతిశయోక్తి లేదు.

## కృషి మాది.. సొంత డబ్బాలు మానుకోండి ...
## కూటమి నాయకులకు హెచ్చరిక.. మాజీ ఎంపీ బెల్లాన..



చీపురుపల్లి జనవరి 4 ప్రభాతవార్త

చీపురుపల్లి నియోజకవర్గం ప్రధాన కేంద్రంలో రైల్వే బ్రిడ్జి నిర్మాణం కొరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి బొత్స సత్యనారాయణ మాజీ ముఖ్యమంత్రి జగన్ మహన్ రెడ్డి సారథ్యంలో కృషి జరిపి 80 శాతం పనులు పూర్తిచేసిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని.. కృషి చసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కంటే ముందు కూటమి పాలకులు సొంత డబ్బాలు కొట్టుకోవడం మానుకోవాలని మాజీ పార్లమెంటు సభ్యులు బెల్లం చంద్రశేఖర్ హెచ్చరించారు. చీపురుపల్లి పట్టణంలో పూర్తి అయిన రైల్వే ప్లే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం సంబంధించి కూటమి పాలకులు వివిధ రకాలుగా చేస్తున్న ప్రకటనను ఆయన ఖండించారు. ఆదివారం నాడు నిర్మాణం పూర్తి జరిగిన బ్రిడ్జ్ పనులను ఆయన పరిశీలించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 80 శాతం పూర్తి పనులను జరిపించగా 18 నెలల్లో కనీసం 20 శాతం పనులు కూడా పూర్తి చేయని కూటమిపాలకులు సొంత డబ్బా మానుకోవాలన్నారు. చీపురుపల్లిలో గత కొన్ని రోజులుగా కూటమి నాయకులు ఎవరికి నచ్చినట్టుగా వారు క్రెడిట్ పథకం చోరీ లో భాగంగా గత వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి అంతా మేమే చేశామని డబ్బాలు కొడుతున్న వారిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు అన్నారు. ప్రజలను మభ్యపెడుతూ అబద్దాలతో రాజ్యమేలుతున్నారు చెప్పిన వాగ్దానాలకి చేసిన పనులకు పంతం లేకుండా ఉన్నది అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ మేరకు నెరవేరకుండా రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో దించుతున్న కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వంలో అమలైన పథకాలు పేర్లు మార్చి అవే అవలంబిస్తూ డబ్బాలు కొట్టుకుంటున్నారు అన్నారు. నిజానికి చీపురుపల్లి రాజాం వెళ్లే రైల్వే వంతన 202122 సంవత్సరాల మధ్య మరమ్మత్తు గురైంది అని అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం చీపురుపల్లి స్థానిక శాసనసభ్యులు బొత్స సత్యనారాయణ జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు , విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ సంయుక్తంగా దీనికి ఫుల్ స్టాప్ పెట్టాలని కొత్త బ్రిడ్జి నిర్మాణం కొరకు అప్పటి సెంట్రల్ గవర్నమెంట్ తో మాట్లాడి శాంక్షన్ చేయించి పనులు ప్రారంభించారు బ్రిడ్జి పనులు అవుతున్న సమయంలో ఎన్నికల కోడ్ వల్ల కొంత సమయం ఆలస్యమై నేటికి పూర్తవుతున్న సమయంలో కొంతమంది కూటమి నాయకులు సోషల్ మీడియా వేదికగా, పత్రికలలో తప్పుడు ప్రచారం చేస్తూ క్రెడిట్ చోరీ పథకంలో భాగస్వాములు అవుతున్నారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, బెల్లాన త్రినాథ్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ, గవిడి సురేష్, ఆర్ సత్యనారాయణ, దాలయ్య. పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రలో అతిపెద్ద వాహ్ గోపీ నర్సరీ ప్రారంభం : జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర్ రెడ్డి



పార్వతీపురం, జనవరి 04, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రాంతంలో పచ్చదనాన్ని పెంపొందించే దిశగా మరో ముందడుగు పడింది. ఈ ప్రాంతంలోనే అతిపెద్ద నర్సరీగా గుర్తింపు పొందిన వాహ్ గోపీ నర్సరీని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉత్తరాంధ్రలో ఇంతటి భారీ స్థాయిలో, అన్ని రకాల మొక్కలు ఒకే చోట లభించే సమగ్ర నర్సరీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నర్సరీ నిర్వాహకులు టి. గోపీ రాజుకు పలు విలువైన సూచనలు అందిస్తూ, ఈ కేంద్రం రైతులకు, ప్రకృతి ప్రేమికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆకాంక్షి ంచారు. ఈ నర్సరీలో ఇంటి అలంకరణకు ఉపయోగపడే ఇండోర్, అవుట్‌డోర్ మొక్కలతో పాటు, రూఫ్ గార్డెనింగ్‌కు అవసరమైన మొక్కలు ఉన్నాయి. వీటితో పాటు ల్యాండ్‌స్కేపింగ్, లేఅవుట్ ప్లాంట్స్, వాణిజ్య పంటలు, ఉద్యానవన (హార్టికల్చర్) మొక్కలను శాస్త్రీయ పద్ధతిలో పెంచుతున్నారు. మొక్కలతో పాటు గార్డెనింగ్‌కు కావాల్సిన పరికరాలు కూడా ఇక్కడ లభిస్తాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉద్యానవన శాస్త్రవేత్త డా. ఎస్. శ్రీనివాస రాజు, నాబార్డ్ ఏజీఎం దినేష్ కుమార్ రెడ్డి పాల్గొని, నర్సరీ అభివృద్ధిపై సలహాలిచ్చారు. రైతులు నాణ్యమైన మొక్కలను ఎంచుకోవడం ద్వారా అధిక దిగుబడి సాధించేలా ఈ నర్సరీ తోడ్పడుతుందని వారు అన్నారు.

## సేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సు :డిఆర్ సి సృజన

బలిజిపేట జనవరి 4 ప్రభాతవార్త



బలిజిపేట మండలం అరసాడ గ్రామంలో ఆదివారం పార్వతిపురం మన్యం జిల్లా డిఆర్సిఎంఏఓ సృజన ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రైతులు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి రైతు సేంద్రియ ఎరువులు ఉపయోగించాలి దాని మెలుకులు ఉపయోగాలు వివరించారు యూరియా బదులు సేంద్రియ ఎరువులు ఉపయోగించినట్లయితే అధిక దిగుబడితో పాటు అనారోగ్య సమస్యల నుండి దూరంగా ఉండొచ్చని తెలిపారు అదే విధంగా డ్రోన్ ఉపయోగించి పిచికారి విధానాన్ని ఏ విధంగా చేయాలని అవగాహన రైతులకు కల్పించారు సేంద్రియ రబీ సాగుకు మరియు ఖరీఫ్ సాగుకు కాల పరిమితిని తగ్గించవచ్చు తెలియజేశారు తగనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు రైతులకు మొక్కల పంపిణీ కార్యక్రమం మరియు జీవన ఎరువులు పంపిణీ కార్యక్రమం కూడా చేశారు ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చరల్ అధికారి శివ గణేష్ తిరుపతిరావు లక్ష్మి విలేజ్ అగ్రికల్చరల్ ఆఫీసర్ రాంబాబు డ్రోన్ ఆపరేటర్ జి రామకృష్ణ రైతులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ట్రాఫిక్ నిబంధనలు ప్రతి వాహన దారులు విధిగా పాటించాలి. ఎస్.ఐ అర్జున్



పాచిపెంట జనవరి 4 ప్రభాతవార్త

వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పాచిపెంట ఎస్సై ఎల్ అర్జున్ తెలిపారు. జాతియ రహదారి పీకోనవలస చెక్పోస్ట్ వద్ద ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి పై వాహనాలు నడిపినప్పుడు విధిగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. వాహనదారులు విధిగా వాహనాలు యొక్క ఒరిజినల్ ధ్రువ పత్రాలు లైసెన్సు తప్పనిసరిగా వాహనదారుల తమ వెంట తీసుకురావాలని కోరారు.

## సతివాడ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి : ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

నెల్లిమర్ల, జనవరి 4, ప్రభాతవార్త



సత్తివాడ గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తు న్నట్లు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. 'మన ప్రజలతో మన ఎమ్మెల్యే' కార్యక్ర మంలో భాగంగా ఆమె సతివాడ గ్రామంలో పర్య టించారు. వీధుల్లో తిరిగి గ్రామ స్తులతో మాట్లా డారు. వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు.సతివాడ గ్రామ అభివృద్ధి కోసం సుమారు రూ. 3.47 కోట్ల రూపాయిల సి.సి. రోడ్లు, బి.టి. రోడ్లు డ్రైనేజీ పనులను ప్రతిపాదిం చామని అయితే తీర్మానాలు మండల స్థాయిలో ఆమోదించకుండా కొంతమంది వ్యక్తులు అభివృద్ధికి అడ్డంకిగా మారారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ కారణాలతో గ్రామ ప్రగతిని అడ్డుకోవడం సరికాదని, సదరు వ్యక్తులు అడ్డంకులు సృష్టించినప్పటికీ త్వరలోనే ఈ పనులన్నీ పూర్తి చేసి తీరుతామని ఆమె గ్రామస్తులకు హామీ ఇచ్చారు.అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగ మాధవి పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన రేవళ్ల మోనికకు రూ. 65,000 ల చెక్కును,రెడ్డి బలరామ నాయుడుకు రూ.1,14,540 ల చెక్కును పంపిణీ చేశారు.ప్రజలకు కష్టం వస్తే ఒక ఖిపెద్దకొడుకుఖిగా ఆదుకుంటామని ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా సతివాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చనమల్లు వెంకటరమణ, కరుమజ్జి గోవిందరావు, అంబాల అప్పలనాయుడు, ఎడ్ల గోవిందరావు, ఆల్తి రామచంద్రరావు, చింతపల్లి శ్రీనివాసరావు, మీసాల చిన్న, బిజెపి నాయకుడు ఆల్తి నల్లి బాబు ఎంపీడీవో కే రామకృష్ణ రాజు,అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామతీర్థంలో ఘనంగా పునర్వసు పట్టాభిషేకం

నెల్లిమర్ల జనవరి 4 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో ఆదివారం పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీరామ పట్టాభిషేకాన్ని అర్చకులు ఘనంగా నిర్వహిం చారు. తొలుత ప్రాతః కాలార్చన బాలభోగం, యాగశాలలో సుందరకాండ హోవనం నిర్వహించి అనంతరం శ్రీరామస్వామి వారికి నిత్యకళ్యాణం నిర్వహించారు. అలాగే శ్రీ రామ స్వామి వారి దేవాలయంలో గత నెల 8వ తారీకు పునర్వసు నక్షత్రం న ప్రారంభించి పునర్వసు నక్షత్రం ఆదివారం వరకు 27 రోజులు శ్రీ రామస్వామి వారి దేవాలయంలో శ్రీమద్రామాయణ పారాయణం నిర్వహించారు. ఆస్థాన మండపంలో ఉత్సవమూర్తులు వద్ద రామాయణంలో పట్టాభిషేకం సర్గ విన్నవించి శ్రీ రామచంద్ర స్వామి వారికి పంచామృతములతో అభిషేకము, పట్టాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ రామచంద్ర స్వామి వారిని విశేషంగా పుష్పాలతో అలంకరణ చేశారు.ఈ కార్యక్రమం కార్యనిర్వహణ అధికారి వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో అర్చకులు ఖండవల్లి సాయి రామాచార్యులు, ఖండవిల్లి కిరణ్ కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు, పానంగపల్లి ప్రసాద్, సుదర్శనం పవన్ కుమార్, రాంగోపాల్ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ రామారావు, భక్తులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## విస్తృతంగా వాహనాల తనిఖీ

కురుపాం జనవరి 4 ప్రభాతవార్త



కురుపా పోలీస్ స్టేషన్ పరిధి లో ఎస్సై నా రా య ణ రా వు ఆధ్వర్యంలో వాహనాలు విస్తృతంగా తనిఖీ చేశారు . ఆదివారం కురుపాం మండల కేంద్రంలో పార్వతీపురం నుంచి వచ్చే వాహనాలు అలాగే గుమ్మలక్ష్మీ పురం నుంచి వచ్చే వాహనాలు అన్నిటిని విస్తృతంగా తనిఖీ చేశారు. ఏ విధమైన వాహనాలకు సంబంధించి కాగితాలు లేకపోయినా వారిపై అపరాధ రుసుము వసూలు చేశారు. ఎస్సైతోపాటు ఏఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.


## ప్రపంచ తెలుగుమహాసభల వేదికపై "దానా" మాస్టారి కార్టూన్లకు చోటు

రామభద్రపురం, జనవరి 4 ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు, ప్రముఖ కవి, రచయిత, కార్టూనిస్ట్ దాలినాయుడు (దానా)మాస్టర్ వేసిన కార్టూన్లకు మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో ప్రదర్శనకు చోటు దక్కింది. "కార్టూన్లతో తెలుగు భాషా వికాసం"అన్న అంశంపై వేసిన ఈ కార్టూన్లలో ప్రదర్శనకు అర్హత సాధించిన కార్టూన్లను సభలో ప్రత్యేక విభాగంలో ప్రదర్శించారని "దానా"మాస్టర్ తెలిపారు. ఈ కార్టూన్లు ఆంధ్ర సారస్వత పరిషత్, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణంగుంటూరులో ఈ సభలను ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు,మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలు తెలిపారు. ప్రపంచంలో నలుమూలల తెలుగు కార్టూనిస్టులు వేసిన కార్టూన్లు ఎంపిక కాబడిన వాటిని ప్రదర్శనలో పెట్టినట్టు వారు ఒక ప్రకటనలో తెలిపారు. కాగా "దానా" మాస్టర్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు. ఇప్పటికే 2000 పైగా కార్టూన్ గీచినట్టు "దానా" మాస్టర్ ఒక అభినందన సభలు తెలిపారు.

## ఆయుష్ డిస్పెన్సరీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే..



శృంగవరపుకోట, జనవరి4,ప్రభాతవార్త..

మండలంలోని కొట్టాం పిహెచ్ ఆవరణలో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న ఆయుష్ డిస్పెనరీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి శంకుస్థాపన చేశారు.సుమారు 20లక్షల రూపాయలతో భవన నిర్మాణం చేపట్టనున్నారు.కార్యక్రమంలో ఎస్.కోట పీఏసీఎస్ చైర్మన్ జీఎస్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు డి.అచ్చంనాయుడు,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సత్యసాయి పల్లకీ ఉరేగింపు

లక్కవరపుకోట, జనవరి4 ప్రభాతవార్త



మండలంలోని కల్లేపల్లి గ్రామంలో శ్రీ సత్యసాయి పల్లకీ ఊరేగింపు కార్యక్రమం ఆదివారం వైభవంగా నిర్వహించారు. సత్యసాయి శతజయంతి ఉత్సవాల లో భాగంగా కల్లేపల్లి భజనమండలి ఆద్వర్యం లో సాయిబాబా ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా మందిరంలో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. విశాఖ జిల్లా సత్యసాయి ఆద్యాత్మిక సమన్వయకర్త జక్కాన సూర్యనారాయణ దంపతులచే సాయి వ్రతం, అర్చనలు చేయించి బాబా చరిత్రను వివరించారు. ప్రతీ ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన అవసరమన్నారు. సాయంత్రం కల్లేపల్లి భజన మండలి నిర్వాహకులు అనిమిరెడ్డి రమణమ్మ ,నక్కరాజు ఆద్వర్యంలో బాబా పల్లకోత్సవం నిర్వహించారు. మంథా లక్ష్మణరావు, జక్కాన జగన్ వేణి, లక్కోజు సాయి, పి.కామాక్షి సమక్షంలో కొత్తవలస, లంకవానిపాలెం, ఎల్. కోట, గంగుబూడి భజన మండల్లు నుండి వేలాదిమంది సాయి భక్తులు పల్లకీ ఊరేగింపులో పాల్గొని బాబా కీర్తనలు ఆలపించారు.

## శ్రీ శ్యామలాంబ తల్లి గోల్డ్ అలంకరణకు విరాళం



సాలూరు జనవరి 4 ప్రభాతవార్త

సాలూరు పట్టణ ప్రజల కోర్కెలు తీర్చే కల్పవల్లి చల్లని తల్లి శ్రీ శ్యామలాంబ అమ్మవారి ఆలయ అభివృద్ధికి అలాగే తల్లి అలం కరణకు అనేక మంది భక్తులు త మకు తోచిన విధంగా విరాళాలు సమర్పించుకుంటారు. అందులో భాగంగా ఆదివారం ఎస్.కోట వాస్తవ్యులు పాలకుర్తి హరినాథ్,గిరిజా నాగమణి దంపతులు శ్రీ శ్యామలాంబ అమ్మ అలంకరణ నిమిత్తం వస్తువులు కోసం (బంగారం) లక్ష రూపాయలు టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ నిమ్మాది తిరుపతిరావు(చిట్టి)కు ఆలయంలో అందజేసారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిసంపద లక్ష్మీ మ్మ,గౌరీ శంకర్,పూజారి రవికూమార్ శర్మ పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా బెస్ట్ అవార్డ్ ఆశలతకి ఘన సన్మానం




పాచిపెంట, జనవరి 4 ప్రభాతవార్త

విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సౌత్ ఇండియా బెస్ట్ ఉపాధ్యాయునిగా ఎంపికైనపెంకి అశాలతకి ఉపాధ్యాయుల సంఘం ఘనంగా సన్మానించారు. సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా సౌత్ ఇండియా బెస్ట్ టీచర్ అవార్డు,కు పెంకి ఆశాలత ఎంపిక, ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆశలతకుమెమెంటో, దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు.పెంకి అశాలత మన్యంజిల్లా పాచిపెంట మండలం పి.కోనవలస. పంచాయతీ చెరుకుపల్లి,ఆమె ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి ఉపాధ్యాయ ఉద్యోగం సంపాదించి, చదువుకు పేదరికం అడ్డం కాదని నిరూపించిన, ఆశాలత, నిరూపించుకున్నారు. విద్యా విధానంలో నూతనంగా ప్రవేశ పెట్టిన పోకళ్ళను సులభంగా బోధనలో ప్రవేశపెట్టి,విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో సులభమైన పద్ధతిలో బోధనచేస్తూ, చేతి రాత నేర్చుకుని,ఆచేతి రాత నేర్పడంలో విశేష ప్రతిభ కనబరచి,ఉద్యోగం చేపట్టిన పన్నెండేళ్ళకే ఎంపీపీఎస్ పిఠాపురం మండలం,నుండి కాకినాడ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా నేడు సావిత్రి భాయిపూలే జయంతి సందర్భంగా అశాలత, ను పులువురు ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. కుటుంబ సభ్యులైన పెంకి రాజేశ్.గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## పేద విద్యార్థులకు సంక్రాతికి బట్టలు పంపిణి

సంతబొమ్మాళి, జనవరి 4 ప్రభాతవార్త : బోరుభద్ర మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యా యులు బి.గోవిందరావు తాను పనిచేస్తోన్న స్కూల్‌లో పేద విద్యార్థులకు సంక్రాంతి కానుకగా కొత్తబట్టలు ఉచితంగా అందించడం జరిగింది. గోవిందరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తన సంపాదనలో కొంత భాగం పేదవారికి పెట్టాలని తన తల్లిదండ్రులు, గురువులు నుంచి నేర్చుకోవడం జరిగిందని అందుకే నాకు దేవుడు ఇంత అవకాశం కల్పించడం జరిగిందని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు భవాని, విద్యార్థులు, గ్రామ యువత పాల్గొన్నారు.

## అనారోగ్యంతో రిటైర్డ్ తహశీల్దార్ మృతి



సీతంపేట, జనవరి 4 ప్రభాతవార్త : అనారోగ్యంతో బాధపడుతూ రిటైర్డ్ తహసిల్దార్ నరసింహమూర్తి (64) సోమవారం పాలకొండలో నివాసం ఉంటున్న తన ఇంటి వద్ద మృతి చెందారు. సీతంపేట తహసిల్దారుగా నాలుగు సంవత్సరాలు విధులు నిర్వహించి పదవీ విరమణ చేశారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈయన మృతి పట్ల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు ఎ.లిల్లీ, పుష్పనాదం రంగా చార్యులు, పాలకొండ రెవెన్యూ డివిజనల్ పరిపాలన అధికారి సావిత్రి, వీరఘట్టం తహసిల్దార్ సాయి కామేశ్వర రావు, సీతంపేట డిప్యూటీ తహసిల్దార్ శ్రీవిద్య తన ప్రగాఢ సంతాపాన్ని కుటుంబానికి తెలిపారు.

## ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



జలుమూరు, జనవరి 4 ప్రభాతవార్త: జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు, జూనియర్ కళాశాలలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేశారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం వి ఆర్ ఎస్ ప్రసాదరావు కార్యక్రమాలలో పాల్గొన్నారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో పురుషోత్తమరావు, కరవంజి జడ్పీహెచ్ఎస్ స్కూల్లో, జడ్పీహెచ్ఎస్ లింగాలపాడు పాఠశాలలో, యలమంచిలి, మండల పరిషత్ పాఠశాలలో జి.రామ్ మాస్టారు, జడ్పీహెచ్ఎస్ లింగాలవలస, కేజీబీవీ పాఠశాలలో, మోడల్ స్కూల్‌లో, జడ్పీహెచ్ఎస్ చల్లవానిపేట పాఠశాలల్లో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంను ఘనముగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు కే ఆనందరావు, శ్రీకాంత్, జీవీ రమణ, ఏ యశోద, శివ కుమార్,ఎం నిర్మలాదేవి పేర్కొన్నారు. చల్లవానిపేట జడ్పీహెచ్ఎస్ స్కూల్లో జరిపారు. యలమంచిలి ప్రాథమిక పాఠశాలలో ఒకవైపు కుటుంబాన్ని, మరోవైపు ఉద్యోగాన్ని రెండింటిని సమతూకంగా నిర్వహిస్తూ, భూదేవికి ఉన్నంత ఓపిక కలిగి విధి నిర్వహణలో జయప్రదం చేసుకుంటున్నా గౌరవనీయులైన మహిళా ఉపాధ్యాయులకు, ప్రత్యేక మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## సహజ రైతు సదస్సులో పాల్గొన్న రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చా కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు



పాతపట్నం, జనవరి 4 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన సహజ రైతు సదస్సు కార్యక్రమానికి పాతపట్నం మండలం పెద్దలక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి, రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చ కార్యదర్శి అన్నెపు ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్, కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. సహజ,సేంద్రీయ వ్యవసాయంపై రైతుల అనుభవాలను ఈ కార్యక్రమంలో పంచుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి సహజ వ్యవసాయం చేస్తున్న రైతులు పాల్గొన్నారు. సేంద్రీయ సాగుతో మంచి దిగుబడి పొందిన రైతులను మాధవ్ చేతులమీదుగా సన్మానించారు. ప్రకృతి వ్యవసాయ రైతుల ఇబ్బందులు, కొత్త పద్ధతులపై చర్చించారు.

## కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల కోసం ఈకేవైసీ ప్రక్రియ



సంతకవిటి, జనవరి 4 ప్రభాతవార్త: మండలంలో మందురాడ గ్రామంలో రైతులకు ఈకేవైసీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల ఆర్ఐ కృపారావు ఆదివారం సెలవు దినమైనా దగ్గరుండి రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల కోసం ఈకేవైసీ ప్రక్రియ చేయడం జరిగింది. 84 మంది రైతులు ఉండగా 65 మంది రైతులకు ఈకేవైసీ పూర్తి చేసినట్లు ఆర్ఐ కృపారావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మామిడి గోవిందరావును కలిసిన జిల్లా టీడీపీఅధ్యక్షులు మొదలవలస రమేష్



పాతపట్నం, జనవరి 4 ప్రభాతవార్త: ఎమ్మెల్యే మామిడి గోవిందరావుని ఆయన స్వగృహంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొదలవలస రమేష్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ సంస్థాగత బలోపేతం, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై ఇరువురు విస్తృతంగా చర్చించారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఈ భేటీలో వారు అభిప్రాయపడ్డారు.

## సంతబొమ్మాళిలో పారిశుద్ధ్యం పనులు పరిశీలించిన ఎంపీడీఓ




సంతబొమ్మాళి, జనవరి 4, ప్రభాతవార్త మండల కేంద్రం సంతబొమ్మాళి మేజర్ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాలలో ఆదివారం చేపట్టిన పారిశుద్ధ్యం పనులను ఎంపీడీఓ జయంతి ప్రసాద్ పరిశీలించారు. గ్రామ పంచాయతీ ప్రతినిధి కళింగ పట్నం అప్పారావు, పంచాయతీ కార్యదర్శి దుంపల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం పనివారితో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ స్వయంగా పరిశీలించి తగు సూచనలు అందించారు. తేనీ పెంట, అంట్లవారం, జగన్నాధపురం, శివరాంపురం గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు, అలాగే అభివృద్ధి పనులు కూడా చేపట్టారు. బోరుబావి మరమ్మత్తు పనులు మురికి కాలువలు, మంచి నీటి బావులు చుట్టూ శుభ్రపరిచి బ్లీచింగ్ చేయడం తదితర కార్యక్రమాలను ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓ పరిశీలించారు.

## అలరించిన నాట్యాలు



ఇచ్ఛాపురం, జనవరి 4 ప్రభాతవార్త : అభ్యుదయం సైకిల్ యాత్ర ముగింపు కార్యక్రమం శుభసందర్భంగా ఇచ్ఛాపురం సురంగి రాజా మైదానంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ చిన్నారులచేత మొట్టమొదటి అవకాశాన్ని పోలీసు బృందం అందించారు. మహేశ్వతి, మన ఆంధ్రప్రదేశ్ ఆడపిల్లలమ్మా పాటలకు కావ్య, శ్రేయ, పూజశ్రీ, జయ, శ్వేత, లక్ష్మీ, రమ్యశ్రీ, జయశ్రీ, దీపిక, మధుశ్రీ, లిఖిత నాట్యాలకు ప్రేక్షకులు, పోలీసు బృందాలు అభినందించారు. వీనులకు విందుగా జరిగే డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమంలో అకాడమీ అధ్యక్షులు చిన్న గురుస్వామి దంపతులను మరియు చిన్నారులకు జ్ఞాపికలు అందించి సత్కరించారు.

## మంచుతో ముప్పు



కోటబొమ్మాళి, జనవరి 4 (ప్రభాతవార్త) : ఉదయం వేళల్లో విపరీతంగా కురుస్తున్న మంచు వలన మనుషులకే కాకుండా మామిడి, జీడి మామిడి, అపరాలకు ముప్పు ఏర్పడనుంది. మంచు ప్రభావం వలన వాహనాలపై వెళ్లే వారికి ముందు త్రోవ కనిపించకపోవడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అవే కాకుండా వేర్వేరు ప్రాంతాలలో కాయగూరలు రైతు విక్రయ స్థానాలకు వెళ్లే వారు చలితోపాటు మంచు కప్పేస్తుంది. ఫలితంగా అనారోగ్య బారిన పడుతున్నారు. కోటబొమ్మాళి, కొత్తపేట గ్రామాలతో పాటు పరిసర గ్రామాల్లో రోడ్లెక్కితే ఎదురుగా ఏముస్తుందో తెలియని విధంగా మంచు దారులను కమ్మేసింది. ఆదివారం ఉదయం 5.30 గంటలకు ఒక మోస్తరుగా ప్రారంభమైన మంచు ఏడు గంటల నుంచి క్రమేపీ 8.30 గంటల వరకు విస్తరించింది. ఇళ్లు, పంట పొలాలు, వాహనాలు మంచు ముంచెత్తింది. రోడ్డు మంచుతో నిండి పోవడంతో ఎదురుగా ఎవరొస్తున్నారు! ఏ వాహనం వస్తోందో తెలియని పరిస్థితుల్లో వాహనదారులు లైట్లు వేసుకుని మరీ వెళ్లాల్సి వచ్చింది. క్రమేపీ 9 గంటలకు తగ్గుముఖం పట్టి మంచుతెర తొలగింది. పంట పొలాలతో పాటు గ్రామాల్లో ఇళ్లను, దారులను మంచు కమ్మేయడంతో ఆహ్లాదకర దృశ్యాలు కనువిందు చేశాయి.

## కేంద్ర, రాష్ట్రమంత్రుల చేతుల మీదుగా మెమోంటో అందుకున్న విద్యార్థి



కోటబొమ్మాళి, జనవరి 4 (ప్రభాతవార్త) : అభ్యుదయం సైకిల్ యాత్రలో భాగంగా పోలీసులు డ్రగ్స్ నివారణపై నిర్వహించిన వ్యాసరచనలో కోటబొమ్మాళి బీసీ వసతిగృహ విద్యార్థి దుప్పల హర్షవర్ధన్ ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ మేరకు శనివారం ఇచ్ఛాపురంలో అభ్యుదయం ముగింపు కార్యక్రమంలో ఈ విద్యార్థి కేంద్ర పౌరవిమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర హోంమంత్రి అనిత చేతుల మీదుగా మెమొంటోను అందుకున్నారు. దీంతో విద్యార్థి హర్షవర్ధన్‌కు మండల విద్యాశాఖాధికారి డి.గోవిందరావు, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.



## తెల్లరేషన్ కార్డుదారులకు సంక్రాంతి కానుకలు లేనట్టే?

సీతంపేట, జనవరి 4 ప్రభాతవార్త సంక్రాంతికి తెల్ల రేషన్ కార్డుదారులకు సబ్సిడీపై కిలో గోధుమపిండి రూ.20 కు అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. జనవరి నెల కోటలో బియ్యం పంచదార తప్ప గోధుమపిండి డిపోల్లో ఇవ్వడం లేదని తెల్ల రేషన్ కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీతంపేట మండలంలో అన్ని డిఆర్డిపోల్లో గోధుమపిండి సరఫరా చేయక పోవడంతో ఈ సంక్రాంతి పండగ పిండి వంటలు అవసరమైన గోధుమపిండి బయట కొనుక్కోవలసిన పరిస్థితి నెలకొంది. బయటి మార్కెట్‌లో కిలో గోధుమపిండి 50 రూపాయలకు అమ్మకాలు చేస్తున్నారు. అదే సబ్సిడీపై 20 రూపాయలకే అందజేస్తామని అధికారులు తెలియజేయడంతో రేషన్ కార్డుదారులు సేల్స్‌మెన్‌లను ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు వివరణ కోరగా సీతంపేట మండలానికి గోధుమపిండి రాలేదని వస్తే అందజేయడం జరుగుతుంది అన్నారు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థికి ప్రథమ బహుమతి

### కేంద్ర మంత్రి, హోం మంత్రి చేతుల మీదుగా ప్రదానం



ఆమదాలవలస, జనవరి 4 (ప్రభాతవార్త) ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన కల్లేపల్లి నక్షత్ర జిల్లా స్థాయిలో ప్రతిభ చూపింది. అభ్యుదయం సైకిల్ యాత్రలో భాగంగా డ్రగ్స్ రహిత సమాజం అనే అంశంపై ఏపీ పోలీసు శాఖ నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో మొదటి స్థానం పొందినట్లు ఆమదాలవలస జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బొమ్మలాట శ్యామ్ సుందర్ తెలిపారు. ఇచ్ఛాపురంలో ఆదివారం జరిగిన సైకిల్ యాత్ర ముగింపుసభలో ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి అనిత, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నక్షత్రను అభినందిస్తూ మెమెంటో, ప్రశంసాపత్రం అందించారని ప్రిన్సిపాల్ తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి సమక్షంలో అవార్డు పొందడం తమకు గర్వకారణమని తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ చదువుతోన్న కల్లేపల్లి నక్షత్ర తమ కళాశాలకు ప్రత్యేకత తీసుకొచ్చిందని ప్రిన్సిపాల్, అధ్యాపకులు నక్షత్రకు అభినందించారు.

## అభివృద్ధికి ఆకర్షితులై దేశం పార్టీలో చేరికలు : ప్రభుత్వ విప్ బెందాళం అశోక్



కవిటి, జనవరి 4 ప్రభాతవార్త: మండలం నెలవంక పంచాయతీలో స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ చేపడుతున్న విస్తృత అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నెలవంక పంచాయతీ సర్పంచ్ గౌతమి కుమార్ రెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నెలవంక పంచాయతీకి చెందిన మొత్తం 50 కుటుంబాలు ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ సమక్షంలో అధికారికంగా తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ కార్యక్రమంలో కొత్తగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి ఆత్మీయంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు బెందాళం రమేష్, పొందల కృష్ణారావు, ఏఎంసీ చైర్మన్ మణిచంద్ర ప్రకాష్, పీఏసీఎస్ అధ్యక్షులు బాసుదేవ్ ప్రధాన్, మాజీ ఎంపీటీసీ హరికృష్ణ బిసాయి, ఎంపీటీసీ ప్రతినిధి సంతోష్ పట్నాయక్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు సదానంద రౌలోతో పాటు అనేక మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వన యాత్రకు బయలు దేరిన అయ్యప్ప భక్తులు



రణస్థలం, జనవరి 4 ప్రభాతవార్త మండలంలోని గురుస్వాములు దర్భముళ్ల వెంకట నారాయణమూర్తి, బలివాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులు 108 రోజుల అయ్యప్ప దీక్ష ముగించు కొని ఆదివారం గురు స్వాముల సమక్షంలో భక్తులు భక్తి శ్రద్ధలతో కుటుంబ సభ్యుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఇరుముడి కార్యక్రమాన్ని వైభవంగా జరుపుకొని బస్సుల్లో వన యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా గురు స్వాములు అయ్యప్ప భక్తులకు వనయాత్ర ప్రాముఖ్యతను వివరించడంతో పాటు ఈ యాత్ర చేస్తున్న సమయంలో భక్తులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ యాత్రలో భాగంగా వారు పలు ప్రముఖ దేవాలయాలను దర్శించుకొని మకర సంక్రాంతి రోజున మకరజ్యోతిని దర్శించుకుంటారు.


## పర్యాటక రంగ అభివృద్ధికి ముమ్మర కసరత్తు

### పర్యాటక రంగం ద్వారా స్థానికులకు మెరుగైన ఉపాధి అవకాశాలు



వీరఘట్టం, జనవరి 4 ప్రభాతవార్త: పర్యాటక రంగాన్ని నూతన పుంతలు తొక్కించే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డితో కలిసి ఆదివారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. భవిష్యత్తులో పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యాటకాన్ని మరింత విస్తరించి, పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించడమే లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతం పర్యాటక అభివృద్ధికి ఎంతో అనుకూలంగా ఉంది. ఇక్కడ మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి, పర్యాటక ఆకర్షణలను పెంచడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. త్వరలోనే సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించి, పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే, రానున్న రోజుల్లో ఈ ప్రాంతం ఒక ప్రముఖ పర్యాటక కేంద్రంగా మారుతుంద న్నారు. ప్రధానంగా పర్యాటకులను ఆకర్షించేందుకు ఈ క్రింది వినూత్న ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రకృతి ఒడిలో మట్టితో సరదాగా గడిపేలా వినూత్నమైన మడ్ పార్క్ ఏర్పాటు, కాలువల వెంబడి బోటింగ్ చేస్తూ ప్రకృతిని ఆస్వాదించే వీలు కల్పించడం, నీటి ప్రవాహంలో హాయిగా తేలుతూ వినోదాన్ని పొందే వాటర్ రైడ్స్, సాహస క్రీడల ప్రేమికుల కోసం కయాకింగ్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి, పర్యటనలో ఆయా ప్రాంతా ల్లోని సహజ సౌందర్యం, మౌలిక సదుపాయాలు, రవాణా సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పర్యాటకులు సులభంగా చేరుకునేలా రవాణా వ్యవస్థను మెరుగుపరచడం, బస చేసేందుకు వసతి గృహాల నిర్మాణం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు.

## జలవనరులశాఖ ఏఈఈ సంఘ డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, జనవరి 4 (ప్రభాతవార్త) జిల్లా జలవనరుల శాఖ సహాయక కార్యనిర్వా హక ఇంజనీర్ల సంఘం వార్షిక డైరీని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ కార్యాలయంలో సంఘ ప్రతినిధులతో ఆవిష్కరించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎమ్మెల్యే రవికుమార్‌కు తెలియజేశారు. సంఘం గౌరవ అధ్యక్షులు పంచాది రవికుమార్, అధ్యక్షులు కే.ధనుంజయరావు, కార్యనిర్వహక అధ్యక్షులు కింజరాపు దాలయ్య, ప్రధాన కార్యదర్శి వై.శ్రీను, కోశాధికారి వై.స్వర్ణకుమారి, ఇతర ప్రతినిధులు, ఏఈలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు రూ.10వేలు సహాయం



కవిటి, జనవరి 4 ప్రభాతవార్త: మండలంలో గొనపపుట్టుగ పంచాయతీలో ఇటీవల కిడ్నీ సమస్యతో మరణించిన బడగల శివాజీ, కళావతి దంపతులు, తల్లిదండ్రులు మరణానంతరం వారి పిల్లలు అనన్య (7), చరణ్ (16) అమ్మానాన్న ప్రేమకు దూరమై దయనీయ పరిస్థితుల్లో ఉన్న వారికి కంచిలి మండలం ట్రూ హాండ్స్ ఫౌండేషన్ సభ్యులు 10000 రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు పాప పదవ తరగతి వరకు పుస్తకాలు మరియు స్టేషనరీ సామాగ్రి అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ట్రూ హాండ్స్ ఫౌండేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ చిన్నారులచే ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణంరాజు జుట్టు శ్రీనివాస్ గుమ్మడి అశోక్, పురుషోత్తం, సింహాచలం, గద్దం కృష్ణ, స్థానిక సర్పంచ్ బద్రి ప్రకాష్, కేశవ, రామారావు మరియు గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## ఒకే గొడుగు కిందకు వివిధ శాఖల విద్యా విభాగాలు : ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన



ఆమదాలవలస, జనవరి 4 (ప్రభాతవార్త) ప్రభుత్వ శాఖల్లో ఉన్న విద్యా విభాగాలన్నీ ఒకే గొడుగు క్రిందకు తీసుకొచ్చేందుకే, ప్రభుత్వం ఆలోచనలో ఉందని ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి కమిటీ చైర్మన్, కూన రవికుమార్ తెలిపారు. మండలంలో గల కొత్తవలస గ్రామానికి చెందిన గున్ను రామ్మోహన్ రావు డిప్యూటీ డిఈఓగా సీతంపేట ఐటిడిఏలో పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆదివారం ఒక కళ్యాణ మండపంలో జరిగిన పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ పరిధిలోకి, జిల్లా పరిషత్తు, మునిసిపాలిటీ, ఐటీడీఏ మరియు సాంఘిక సంక్షేమ శాఖ, తదితర, శాఖలలో ఉన్న విద్యావిభాగాలన్నీ ప్రభుత్వ విద్యాశాఖలోకి తీసుకురావడం వల్ల ఉద్యోగులందరికీ సమన్యాయంతో పాటు పరిపాలన విధానంలో కూడా ప్రభుత్వానికి మరింత సౌలభ్యంగా ఉంటుందని ఎమ్మెల్యే రవికుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా సీతంపేట ఐటిడిఏ విద్య విభాగంలో పనిచేస్తున్న డిప్యూటీ డిఈఓ, రామ్మోహన్రావుకు, డిఈఓగా ప్రమోషన్ ఇచ్చేందుకు సన్నాహాలు సాగుతుండగానే, శాఖా పరమైన జాప్యం వల్ల, సకాలంలో ఆయనకు ప్రభుత్వం న్యాయం చేయలేక పోయిందని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమానికి, విచ్చేసిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ, గాదె శ్రీనివాసులనాయుడు మాట్లాడు తూ వృత్తిపరంగా మంచి సబ్జెక్ట్ ఉన్న రామ్మోహన్రావు, అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్రస్థాయిలోనే మంచి గుర్తింపు పొందారని, ఎమ్మెల్సీ శ్రీనివాసులనాయుడు అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన వివిధ రకాల బకాయిలతో పాటు, త్వరలోనే మరో డీ.ఏ. కూడా ప్రభుత్వం ప్రకటించే ఆలోచనలో ఉందని, ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై, తాను నిరంతర పోరాటం చేస్తూ, పనిచేస్తానని, ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో నాయకుడు హనుమంతు సాయిరాం. విద్యాశాఖ అధికారులు, కె.రంగాచారి, పి.నారాయుడు, కె.పి .కుమార్, రాగ సూర్యనారాయణ, బావ రాజు, అప్పారావు, పి.శాంతారావు, బైరి అప్పారావు, లావేటి కేశవరావు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రామ్మోహన్ రావు దంపతులను ఘనంగా సన్మానించి సత్కరించారు.

## నౌపడలో పేద కుటుంబాలకు బట్టలు పంపిణి



సంతబొమ్మాళి, జనవరి 4 ప్రభాతవార్త సంతబొమ్మాళి మండల స్థాయిలో నౌపడ గ్రామంలో 'నేనున్నాను' అనే చారిటబుల్ ట్రస్ట్, రెడ్డీ కుల సంఘం ఆధ్వర్యంలో సుమారు 160 మంది పేద కుటుంబాలకు సంక్రాంతికి బట్టలు పంపిణీ చేశారు. పోలాకి వాస్తవ్యులు ఏదూరు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సమక్షంలో పంపిణి చేయడం జరిగింది. నిరుపేదకు నేనున్నాను అనే చారిటబుల్ ట్రస్ట్‌ని ఏర్పాటు చేసి ట్రస్టు ద్వారా ఆయన నేటికి పది సంవత్సరాల నుండి నిరుపేదలకు పండగ పూట వస్త్రములు పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతూ వస్తున్నారు. కొంతకాలం తర్వాత ఆయన సేవలు గుర్తించి మరి కొంతమంది ఆయనకు తోడుగా చేరి ఒక పెద్ద సంస్థగా ఏర్పాటు చేసి ఆ సంస్థ ద్వారా నిరుపేదలకు వస్త్రములు పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతూ వస్తుంది. ఈ సందర్భంగా మరి కొంతమంది రెడ్డి మిత్రులు వారికి తోచిన సహాయాన్ని కూడా వారు అందజేసి కార్యక్రమానికి మరింత ప్రోత్సాహం అందించడంతో ఎక్కువ మంది పేదలకు సహాయం చేసే అవకాశం లభించింది. కేవలం మనం బ్రతకడమే కాదు మన పరిసరాల్లో ఉన్న మన రెడ్డి బంధువులు కూడా పండగనాడు ఒక చక్కనైనటువంటి వస్త్రం ధరించాలని భావంతో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టామని పంపిణి దారులు అన్నారు. ఈ కార్యక్రమంలో నౌపడ పెద్దలు పిలక రవికుమార్ రెడ్డి, సుగ్గు శాంతి స్వరూప్ రెడ్డి, కర్రి విష్ణుమూర్తి రెడ్డి, పాల మహేష్, దల్లి వీరాస్వామి, మక్క శంకరరెడ్డి కోట నారం నాయుడు తో పాటు ట్రస్ట్ సభ్యులు చాట్ల రాజశేఖర్, హేమసుందర్ రెడ్డి, ఉమా మహేశ్వరరెడ్డి, నీలపు సంతోష్ రోకళ్ళ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులకు అన్నదానం, వస్త్రదానం



కంచిలి, జనవరి 4 ప్రభాతవార్త: సామాజిక సేవా దృక్పథంతో దక్షత లేని వయో వృద్ధులు, అనాథల సేవలో తరించాలనే సదుద్దేశ్యంతో సన్యాసిపుట్టుగ గ్రామానికి చెందిన సంక్రమణ మహిళా మూర్తులు ఆదివారం సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంను సందర్శించి ఆశ్రయం పొందుతున్న వయో వృద్ధులు, అనాథలకు అన్నదానం వస్త్ర దానం చేయడంతో పాటు, రూ.12,200లు విరాళంను అందజేశారు. వృద్ధాశ్రమం సేవలో తరించిన దాతలు సంక్రమణ మహిళా మూర్తుల దాతృత్వంనకు సీతయ్య ఫౌండేషన్ నిర్వాహకులు గుల్ల మోహన్, రమేష్‌లు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.

## అదిగో మన కల..ఉత్తరాంధ్ర ఆత్మగౌరవ పతాక



కోటబొమ్మాళి, జనవరి 4 (ప్రభాతవార్త) : భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో తొలి విమానం ల్యాండ్ కావడం ఉత్తరాంధ్ర ప్రజల కలలకు నిజమైన ప్రారంభం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభివర్ణించారు. ఈ చారిత్రక ఘట్టంతో ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ దక్కిందని, ఆ రోజు ఇచ్చిన మాట కన్నా ముందే ఆరు నెలల ముందే కొత్త విమానాశ్రయం నిర్మాణం పూర్తికావడం గర్వించదగ్గ పరిణామం అని అభిప్రాయపడ్డారు. ఉత్తరాంధ్రలో అంతర్జాతీయ స్థాయిలో విమానాశ్రయం కార్యకలాపాల నిర్వహణతో ఈ ప్రాంతానికి విరివిగా పెట్టుబడులు రావడంతో పాటే పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి అవకాశాల మెరుగుదల, పర్యాటక, వాణిజ్య రంగాల్లో కీలక మార్పులు, అపూర్వ పురోగతి తప్పక వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, సంకల్పం, నిరంతర పర్యవేక్షణ ఈ స్థాయి అభివృద్ధికి ప్రధాన కారణమని ప్రశంసించారు. మన ప్రాంత ప్రతినిధి, మన ప్రజల ఆకాంక్షలకు ప్రతీక అయిన కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చురుకైన సహకారం, నిబద్ధత వల్ల భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గేమ్‌చేంజర్‌గా రూపుదిద్దుకుంటోందని అన్నారు. త్వరలోనే మరిన్ని విమానయాన సంస్థలు సేవలు ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తోందని చెప్పారు. ఇది కేవలం ఒక విమానాశ్రయం మాత్రమే కాకుండా, ఉత్తరాంధ్ర జిల్లాల ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే మహత్తర ప్రాజెక్ట్‌గా మారనుందని తెలిపారు. భోగాపురం ఎయిర్ పోర్టు రాకతో 24 గంటల పాటూ అంతర్జాతీయ కనెక్టివిటీతో విజయనగరం, విశాఖ నగరితో పాటే చుట్టు పక్కల ప్రాంతాల అభివృద్ధి సాధ్యం అని చెప్పారు. దక్షిణ భారతదేశంలోని ప్రధాన ఆర్థిక కేంద్రంగా విశాఖ నగరిని ఈ ఎయిర్ పోర్టు తీర్చిదిద్దడంలో భాగం కానుందని నమ్మకం వ్యక్తం చేశారు. రాష్ట్ర, కేంద్రాల సమన్వయంతో కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని మరిన్ని కీలక ప్రాజెక్టులను త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తెస్తుందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## బారువ జంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



బారువ, జనవరి 4 (ప్రభాతవార్త) బారువ జంక్షన్ వద్ద ఆదివారం సాయంత్రం సుమారు ఐదు గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైవే పై ద్విచక్ర వాహనాన్ని తప్పించే క్రమంలో ఆంధ్ర నుండి ఒడిశా వైపు వెళ్లే లారీ అదుపు తప్పి డివైడర్ పైకి దుసికెళ్లి ఎదురుగా వస్తున్న కారును ఢీకొనగా ముగ్గురు స్పాట్లో మృతి చెందారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఉన్న ఒక సంవత్సరం వయసున్న చిన్నారి కొన ఊపిరితో బయటపడగా డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతి చెందిన వారు అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే బారువ పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన చిన్నారిని మరియు డ్రైవర్‌ను అంబులెన్స్‌లో శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.

# మీడియా సమాజానికి ఆత్మసాక్షిగా సేవలు అందిస్తోంది

**రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత హోంమంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఎస్సీఆర్‌డబ్ల్యూఏ కార్యవర్గ సభ్యులు అసోసియేషన్ రూపొందించిన డైరీ 2026 అందచేత**



విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త

సమాజంలో మీడియా అత్యంత కీలక పాత్ర పోషి స్తోందనీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎస్సీ ఆర్డబ్ల్యూఏ) కార్యవర్గ సభ్యులు ఆదివారం ఎంవిపిలో గల హోం మంత్రి స్వగృహంలో ఆమెను కలుసుకుని అసోసియేషన్ రూపొందించిన డైరీ 2026ను అందజేశారు. ఆమె మాట్లాడుతూ మీడియా సమాజానికి ఆత్మసాక్షిగా సేవలు అందిస్తోందన న్నారు. జర్నలిస్టుల కృషి మరింత ప్రగతి శీలంగా ఉండాలని ఆశిస్తున్నానన్నారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, కోశాధికారి కర్రి సత్యనారాయణ (సత్య) పాల్గొన్నారు.

# గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం

**గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా : కాళ్ల రమణమూర్తి**

(మధురవాడ – ప్రభాతవార్త)



విశాఖపట్నం జిల్లా మధురవాడ శిల్పారామం జాతరలో ఆది వారం గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం సమా వేశం జరిగింది. సంఘసంక్షేమ కార్యక్రమంలపై సభ్యులు అభినం దించారు. కార్యవర్గం ఎన్నిక సందర్భంగా నూతన కార్య వర్గం కమిటీని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రమణమూర్తి మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకున్న వెలమ సంక్షేమ సంఘం కుటుంబ సభ్యులందరికీ ముందుగా ధన్యవాదాలు తెలిపారు. మధురవాడలో వెలమ సంక్షేమ సంఘం కమిటీ హాల్ ప్రయత్నిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అధ్యక్షులు కరణం రామ్మోహన్ నాయుడు, వంటాకులు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అల్లు శంకర్రావు, కోశాధికారి మడక ఈశ్వర్రావు, జాయింట్ సెక్రెటరీ గంది నాయుడు, ముకలు జగదీష్, యూత్ అధ్యక్షులు యడ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు చాలు మూరు శ్రీనివాసరావు, పెద్దింటి గోపాలరావు, చీకటి ధనుంజయ నాయుడు, కింజరాపు సూర్య నారాయణ, మహిళా అధ్యక్షురాలు స్వర్ణలత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తీరు మార్చుకోండి రెచ్చిపోతే తాట తీస్తాం..

**రౌడీ షీటర్లకు ఎయిర్పోర్ట్ సీఐ శంకర్ నారాయణ వార్నింగ్**



(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)

మీరు ఇంకా తప్పులు చేస్తే చట్టం క్షమించదు.. మీ గతాన్ని మేము మరిచిపోలేదు. మీ కదలికలు ప్రతి రోజు పోలీస్ స్టేషన్ రికార్డుల్లో ఉన్నాయనీ రౌడీ షీటర్లకు ఎయిర్పోర్ట్ సీఐ శంకర్నారాయణ వార్నింగ్ ఇచ్చారు. మీరు ఎక్కడ తిరుగు తున్నారు, ఎవరితో మాట్లాడు తున్నారు. అన్నది తనకు తెలుసు అన్నారు. ఇప్పటినుంచి అక్రమాలకు పాల్పడితే ముందస్తు హెచ్చరిక ఉండదనీ, నేరుగా కేసులు, పీడీ యాక్ట్ వరకు వెళ్తాం అన్నారు. మీ కుటుంబాల భవిష్యత్తు గుర్తు పెట్టుకోండనీ రౌడీ షీటర్లను హెచ్చరించారు. మార్పు కావాలంటే పోలీస్‌శాఖ మీకు సహకరిస్తుందన్నారు. కానీ మళ్లీ రౌడీయిజం, బెదిరింపులు, గొడవలు చేస్తేచట్టం తన పని తాను చేస్తుందన్నారుఇది చివరి హెచ్చరికనీ, శాంతిగా జీవించండనీ సూచించారు. ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆదివారం జరిగిన రౌడీ షీటర్ల కౌన్సిలింగ్లో ఆయన స్పష్టం చేశారు.

# కోడి పందాల రాయుళ్లు అరెస్టు

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



కోడి పందాల రాయుళ్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కంచర పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని డిఎల్బి గ్రౌండ్స్‌లో కోడి పందాలు జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదివారం దాడి చేశారు. ఈ మేరకు అక్కడ కోడిపందాలు నిర్వహిస్తున్న పదిమంది ని అదుపులోను తీసుకున్నారు. వారి నుండి రెండు పందెం పుంజులు, రూ.5100లు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం వారిని కంచరపాలెం పోలీసులు అప్పగించారు.

# హనీ ట్రాప్ అండ్ ఫేక్ ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసంలో నేరస్తుడు అరెస్టు

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



హనీ ట్రాప్ అండ్ ఫేక్ ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసంలో విశాఖ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు ఓ నేరస్తుడు అరెస్టు చేశారు. ఫిర్యాదుదారుడు తెలిపిన వివరాల మేరకు మే2024లో టెలిగ్రామ్‌లోని ఒక ఆన్‌లైన్ ట్రేడింగ్ గ్రూప్ ద్వారా స్వాతి అనే మహిళతో పరిచయం ఏర్పడింది. ఆమె ట్రేడింగ్ అనుభవం ఉందని, భారీ లాభాలు వస్తాయని తప్పుడు హామీలు ఇచ్చి, నిరంతర చాటింగ్ ద్వారా (అశ్లీల/ లైంగిక సందేశాలతో సహా) విశ్వాసం సంపాదించినట్టు పేర్కొన్నారు. మొదట ఆమె ఫిర్యాదిదారి ఖాతా నుంచి యూపీఐ ద్వారా రూ. 6,38,999లు జమ చేసి, తరువాత రూ. 2,28,999కు తిరిగి పంపడం ద్వారా నమ్మకం కలిగించిందని, అనంతరం ట్రేడింగ్/ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో యూపీఐ ద్వారా డబ్బులు పంపేలా ప్రేరేపించడంతో తాను ఆర్థిక నష్టం పొందినట్టు (బ్యాంక్/ యూపీఐ రికార్డులతో ధృవీకరణకు లోబడి) తెలిపారు. ఫిర్యాదిదారు ప్రకారం, ఆ మహిళ తర్వాత తనపై తప్పుడు పోలీస్ ఫిర్యాదు పెడతామని బెదిరించి, ఉద్యోగం/ప్రతిష్ఠకు హాని కలుగుతుందనే భయంతో మానసిక ఒత్తిడికి గురి చేసినట్టు చెప్పారు. ఇంకా, స్వాతికి సంబంధించిన వ్యక్తిగా (ఆమె భర్తగా) తెలిపిన రవిపాటి మధుబాబు విశాఖపట్నం వచ్చి, తల్లిదండ్రులను చంపుతామని, కుటుంబంలో భయం కలిగిస్తామని బెదిరించడంతో పాటు, పదేపదే సంప్రదించి స్వాతి నా భార్య" అని చెబుతూ వేధించాడని, ఫోటోలు/ ఇంటి చుట్టుపక్కల దృశ్యాలను పోస్ట్ చేస్తానని కూడా బెదిరించాడని తెలిపారు. ఈ బెదిరింపులు, వేధింపుల కారణంగా తాను పలుమార్లు డబ్బులు చెల్లించాల్సి వచ్చిందని, నిందితులు మొత్తం రూ.10,45,000లు తీసుకున్నారని, అదేవిధంగా తన వద్ద నుండి ఒక బ్లాంక్ ప్రామిసరీ నోట్ తీసుకున్నారని, దానిని తిరిగి పొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఫిర్యాదిలో బాగంగా విశాఖ పట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి హనీ ట్రాప్‌తో ఫేక్ ఆన్లైన్ ట్రేడింగ్ నిర్వహిస్తున్న నేరస్తుడురవిపాటి మధుబాబును అరెస్ట్ చేశారు. దర్యాప్తులో బాగంగా ఆదివారం రిమాండ్‌కి తరలించారు.ప్రధానంగా, ఈ మోసాలు ప్రేమ, స్నేహం, లేదా శృంగార సంబంధాలను ఉపయోగించి, మోసపూరిత వ్యక్తులు తమ లక్ష్యాలను ఆకర్షిం చి, వారిని వ్యక్తిగత లేదా ఆర్థిక పరంగా నష్టపెట్టడానికి ప్రయత్నిస్తారనీ సైబర్ క్రైమ్ పోలీసులు తెలి పారు. హనీ ట్రాప్ మోసాలు వివిధ రకాలుగా జరుగుతాయన్నారు.దీనిని కూకటివేళ్ళుతో పెకిలించే ప్రక్రియలో భాగంగా సైబర్ క్రైమ్ పోలీసులు హనీ ట్రాప్ చేసి చాలా మంది దగ్గర డబ్బులను దోచుకుం టున్న నేరస్తుడిని పత్యేకమైన నిఘా విభాగమును పెట్టి, సాంకేతిక పరిజ్ఞానంతో అరెస్టు చేసి రిమాండ్ కు తరలిం చారు ముఖ్యంగా ఇటీవలి కాలంలో హనీ ట్రాప్ ఒక పెరుగుతున్న సమస్యగా మారిందనీ పోలీసులు హెచ్చ రిస్తున్నారు. దీనిపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండడం చాలా అవసరం ఉందన్నారు. మన కుటుంబాలు, మిత్రులు, సమాజానికి ఈ అంశంపై అవగాహన కల్పిస్తే ఇలాంటి మోసాల నుంచి రక్షి ంచుకోవచ్చనీ సూచించారు. ఎవరు కూడా ఈ తరహా మోసాలకు బలైపోవద్దనీ, ఎప్పుడూ అప్రమ త్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ ఫేక్ ట్రేడింగ్ పేరుతో తక్కువ పెట్టుబడి కి ఎక్కువ లాభాలు" అని ఆశ చూపించి ప్రజల నుండి లక్షల రూపాయలు కొల్లగొట్టే ఘటనలు జరుగు తున్నాయనీ కాబట్టి ప్రజలు ఎవరూ కూడా ఇలాంటి ఫేక్ ఆన్‌లైన్ ట్రేడింగ్ వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.

# భారతి స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

ఆరిలోవ, జనవరి 4, ప్రభాతవార్త



స్థానిక ఆరిలోవ సెక్టార్ 2లో ఉన్న భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఆదివారం సంక్రాంతి సంబరాలు సంస్థ అధినేత ఎంవి రావు ఆధ్వర్యం లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో పలువురు పెద్దలు రమేష్‌బాబు, బి.చంద్రమౌళి, ఎస్సే రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్‌వి రావు మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేసి వారిలో అవగాహన కల్పించటమే అని తెలిపారు. సంస్థ వైస్ ప్రిన్సిపాల్ అఖిల, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని సంక్రాంతి సంబరాలు విజయవంతం చేశారు.

# సన్‌రైజ్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ఎన్టీఆర్ క్యాష్‌లెస్ సేవలు

**పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు**



గాజువాక, జనవరి 4, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ క్యాష్‌లెస్ మెడికల్ సర్వీసులు ఓల్డ్ గాజువాకలోని సన్‌రైజ్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సేవలను ఏపీ టీడీపీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇకపై చిన్నారులకు అవసరమైన అత్యవసర, ప్రత్యేక వైద్య సేవలు పూర్తిగా క్యాష్‌లెస్ విధానంలో అందుబాటులోకి రావడం ప్రజలకు ఊరటనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా.టి.తిరుపతి, ప్రముఖ శిశు వైద్య నిపుణులు డా.గణేష్ శంకు ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా ఎన్టీఆర్ క్యాష్‌లెస్ మెడికల్ సర్వీసులు సన్‌రైజ్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ప్రారంభించడంపై పలువురు బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హాస్పిటల్ పై గతంలో అనేక వివాదాలు చోటు చేసుకున్నాయి. సేవలు కన్నా వ్యాపార ధోరణి కే యాజమాన్యం ఎక్కువ ప్రాధాన్యత నిస్తారనే వాదనలు గత కొన్నేళ్లు నుంచి ఇప్పటికీ వినిపిస్తున్నాయని పలు ప్రజా సంఘాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. చిన్న చికిత్స కు వెళితే పెద్ద రోగాలని భయపెట్టి, రోజులు తడబడి హాస్పిటల్ లోనే ఉంచుకొని, భయభ్రాంతులకు గురు చేస్తూ, రోగానికి ఎటువంటి సంబంధం లేని, అవసరం లేని అనేక టెస్ట్‌ల పేరుతో పిల్లల తల్లిదండ్రులు నుంచి లక్షలు గుంచేస్తారని ఆరోపణలు హాస్పిటల్ పై అనేకం ఉన్నాయి. ఇటువంటి ఆరోపణలున్న హాస్పిటల్ కీ ఎన్టీఆర్ క్యాష్‌లెస్ సేవలు అమలు చేస్తే సేవల పేరుతో లేని రోగాలకు కూడా పరీక్షలు చేసి పథకాన్ని పక్కదారి పట్టిస్తారని ప్రభుత్వ ఖజానాకు చిల్లులు పెడతారని, దీనివలన ప్రభుత్వానికి కోట్లలో నష్టంతో పాటు, చెడ్డ పేరు వస్తాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సేవలు ఈ హాస్పిటల్‌లో అందించడంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని, సేవలు రద్దుచేయాలని పలువురు కోరుతున్నారు.

# బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల వితరణ

గాజువాక, జనవరి 4, ప్రభాతవార్త



జీవీఎంసీ 79వ వార్డు కెఎస్ఎన్ రెడ్డినగర్‌కు చెందిన అల్లం సింహాచలం, పిండి రామలక్ష్మి ్మల కుటుంబ సభ్యులు కొన్ని నెలలుగా కిడ్నీ సంబంధిత సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక జనసేన పార్టీ, 79వ వార్డు అధ్యక్షులు మేడిశెట్టి విజయ్ వేపచెట్టు కూడలి వద్ద ఉన్న పార్టీ కార్యాలయం యందు బాధిత కుటుంబాలకు రెండు నెలల సరిపడా నిత్యావసర సరుకులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నక్కా చినదేముడు, దాసరి శ్రీను, కనాటి రమణ, గుర్రాల రాజు, దండ్రు సత్యనారాయణ, నక్కా గోవింద్ పాల్గొన్నారు.

# తుంగ్లాంలో సావిత్రిబాయి ఫూలే జయంతి



గాజువాక, జనవరి 4, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం 69వ వార్డు తుంగ్లాం చేనేత భవనంలో సావిత్రిబాయి ఫూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత, ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి ఈపీఎస్ భాగ్య లక్ష్మి మాట్లాడుతూ సావిత్రిబాయి ఫూలే భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల విద్యాభివృద్ధికి మార్గదర్శి అని అన్నారు. ముఖ్య అతిథి పప్పు రాజారావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యాభివృద్ధికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగ్లాం పద్మశాలి సంఘ నేతలు, స్థానిక ప్రముఖులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిల్లల నేత్ర సమస్యలపై అవగాహన

ఆరిలోవ, జనవరి 4, ప్రభాతవార్త



ప్రపంచ వ్యాప్తంగా పిల్లలలో దృష్టి సమస్యలకు ప్రధాన కారణ మైన వాటిలో ఒకటైన కార్టికల్, సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్ మెంట్ గురించి తల్లితండ్రులకు అవగాహన కలిగించు కార్యక్రమం ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా రిహాబిలిటేషన్ థెరపిస్ట్ ఆర్తి పకిరిసామి మాట్లాడుతూ విజువల్ ఇంపెయిర్‌మెంట్ అనే కంటి వ్యాధి సాధారణ నేత్ర వ్యాధుల మాదిరి కాకుండా, మెదడులోని దృశ్య సంబంధిత స్థానాలను దెబ్బతీయటం ద్వారా సంభవిస్తుందని, ఈ వ్యాధి సోకితే పిల్లలు కళ్ళు ఆరోగ్యన్గాను, సాధారణంగానే ఉన్నట్లు కనిపించినప్పటికీ, వారి దైనందిక జీవితంలో దృష్టిని సరిగా చూడలేక పోవటం, అర్థం చేసుకోవటంలో ఇబ్బంది పడటం వంటి సమస్యలు ఎదుర వుతాయి అన్నారు. సీవీఐ ఉన్న పిల్లలు దష్టి లోపాలను అధిగమించి పూర్తి స్థాయికి చేరుకునే లక్ష్యంతో ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాల సీవీఐ రిసోర్స్ సెంటర్లు సహాయపడతాయని, సీవీఐ ఉన్న పిల్లలు చదవలేక పోవటాన్ని లేక అభ్యసించుటలో ఇబ్బందులను వారి అశ్రద్ధగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారని, వారిలోని దృశ్య లోపాలను ముందుగా గుర్తించినట్లయితే వారు చదవటం, అభ్యసించటం, సంభాషించుటంలో తగిన సామర్థ్యత పెంపొందించు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

# కోపరేటివ్ చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరు

**మహాజనసభలో అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి**



గోపాలపట్నం, జనవరి 4, ప్రభాతవార్త

అడివి వరం కోపరేటివ్ సొసైటీ మహాజన సభ ఆదివారం సింహాచలం స్వామి కల్యాణమండపంలో జరిగింది. అధ్యక్షుడు అప్పలస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు బంటుబిల్లి మహేశ్వరరావు బోర ప్రసాద్ రెడ్డి, కోరాడ ఈశ్వర రావు, మజ్జి ధర్మ, పాలూరి సూరిబాబు, కొలుసు గురునాధరావు, సొసైటీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సభను ఉద్దేశించి ఉద్దేశించి అధ్యక్షుడు మాట్లాడుత వన్ టైం సెటిల్మెంట్ పద్ధతిలో 27.48 కోట్ల రూపాయలు బకాయలు వసూలు చేసాము అని అన్నారు. వన్ టైం సెటిల్మెంట్ విని యోగించుకొని బకాయిలు చెల్లించాలని కోరారు. దీర్ఘకాలిక రుణాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. అడివి వరం, ప్రహ్లాదపురం, వేపగుంట బ్రాంచ్లో కాలపుకొని 2023వ సంవత్సరం వరకు కుదువ బంగారం సుమారు 4 కిలోల ఉందని, వీరు అంతా రుణాలు చెల్లించకపోతే బంగారం వేలం వేయడం జరుగు తుందని అన్నారు. సంఘ సభ్యులకు ప్రమాదంలో మరణిస్తే లక్ష రూపాయలు బాధిత కుటంబానికి వచ్చేలా సభ్యులకు బీమా చేయడం జరిగింది అని అన్నారు. తొలి విడతగా 36 మంది సభ్యుల పేరున ఈ బీమా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సేవింగ్ డిపాజిట్లపై వడ్డీని లెక్కించాలని సభ్యులు కోరారు. సెక్షన్ 71 ప్రకారం 400 మందికి నోటీసులు జారీ చేయడం జరిగిందని, వెంటనే చెల్లించకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అధ్యక్షుడు హెచ్చరించాడు. మార్చ్ 31 వరకు ఈ అవకాశం ఇవ్వడంజరుగుతుందని అన్నారు. 10 నుండి డివిడెంట్లు పంపిణీ చేస్తము అని తెలిపారు.

**అనంత పద్మనాభస్వామి ఘాట్ రోడ్డు దిగి వస్తుండగా**

# మొదటి మలుపువద్ద కారు బోల్తా ఒకరుమృతి

**నలుగురికి స్వల్ప తీవ్రగాయాలు**

పద్మనాభం, జనవరి 4, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో ఉన్న అనంతపద్మనాభస్వామి ఘాట్ రోడ్డు ప్రారంభంలో ఆదివారం సాయంత్రం కారు అదుపు తప్పి బోల్తా పడి ఒకరు మృతి చెందగా, నలుగురుకి గాయాలైనట్లు పద్మనాభం పోలీసులు చెప్పారు. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం నర్సీపట్నం రామారావు పేట ఒకే కుటుంబానికి చెందిన వి.వి.ప్రాసాదుతో పాటు మరో నలుగురు పద్మనాభం సందర్శించి కొండపైన ఉన్న అనంతుని దర్శనం చేసుకొని తిరిగి వస్తుండగా కొండ ఘాట్ రోడ్డు దిగువన ఉన్న చివరి మలుపు వద్ద కారు అదుపు తప్పి పక్కనే ఉన్న తోటలో చెట్టుకు డీకొని బోల్తా పడింది. దీంతో వి వి ప్రసాదు మృతి చెందగా, మిగిలిన నలుగురికి స్వల్ప గాయాలు తగిలినట్లు పోలీసులు చెప్పారు. ఆ మలుపు దాటిపోతే యాదవిది రోడ్డుకి వచ్చి ఉండేవారు. అయితే గాయాలు తగిలినవారిలో ఇద్దరు చిన్నారులు, ఒక మహిల ఉన్నారు. అయితే ప్రమాదం సమాచారం అందిన 108 సిబ్బంది ప్రధమ చికిత్స చేసారు. మృతుడు ప్రసాదు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అనంతుని ఘాట్ రోడ్డులో ప్రమాదం జరగడం ఇదే మొదటిసారి దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు పోలీసులు చెప్పారు.



# 6 నుంచి ఇస్కాన్లో ఆధ్యాత్మిక మహా సమ్మేళనం

**5 రోజుల పాటు ఆధ్యాత్మిక ఉత్సవాలు**

గాజువాక, జనవరి 4, ప్రభాతవార్త

సనాతన ధర్మాన్ని, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని హైందవ సాంప్రదాయాన్ని సమాజంలో విస్తృతంగా వ్యాప్తి చేయడం, కృష్ణ చైతన్యాన్ని సంకీర్తన ఉద్యమాన్ని బోధించడం, ప్రోత్సహించడమే ధ్యేయంగా కొనసాగుతున్న, ప్రపంచవ్యాప్తంగా ఇస్కాన్ సంస్థను నడిపిస్తున్న ఆధ్యాత్మిక గురువులైన సుమారు వందమంది ఇస్కాన్ సాగర్ నగర్‌కి విచ్చేస్తున్నారని వీరిలో బ్యూరో ఛైర్మన్ శ్రీ భక్తి రసామృత స్వామి మహరాజ్, భాను స్వామి మహరాజ్, గౌరంగా ప్రభు, రేవతీ రామన్ ప్రభు, శ్రీ లోకనాథ్ స్వామి మహరాజ్, శ్రీ రాదేశాం ప్రభు ముఖ్యంగా ఈ సమావేశాలకు హాజరవుతున్నారని ఈ సమావేశాలు ఈనెల 6 నుండి 10 వరకు ఇస్కాన్ సాగర్ నగర్ మందిర ప్రాంగణంలో జరగనున్నాయని ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు స్వామీజీల దివ్య సందేశం, మంగళశాసనం, ఆధ్యాత్మిక ప్రవచనాలు, సంకీర్తనలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో విశాఖ వాసులు పాల్గొని మందిరంలో గల దివ్య మంగళ మూర్తులను దర్శించుకుని స్వామీజీల ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదములు స్వీకరించాలని సాంబదాస్ ప్రభుజి అధ్యక్షులు ఇస్కాన్ విశాఖపట్నం తెలిపారు.

# నవ్వులు పూయించిన వినోదాల విందు

విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త



ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ (విశాఖ, హైదరాబాద్ )ప్రతి నెల నిర్వహించే వినోదాల విందులో భాగంగా స్థానిక పౌరగ్రంధాలయం ద్వారకానగర్‌లో సాయంత్రం కామెడీ షో నిర్వహిం చారు. ఇందులో ఎంవి సుబ్రహ్మణ్యం, జబర్దస్త్ ప్రకాష్, రాగన్ నాయుడు, సూర్య మద్రాపు, పుషమి, బోను నరసిం హారావు, నక్షత్ర, కామెడీ స్కిట్స్ ప్రదర్శించారు. ముందుగా ధన్వి కళా నిలయం పెందుర్తి గురువు, అరుణా స్వరూప్ శిష్యులు ఆరాధ్య, యదిత, సుప్రియ, నివేదిత, ప్రణవి, భవిజ్ఞ, కిరణ్మయిలు శాస్త్రీయ నాట్య ప్రదర్శన అనంతరం 40రోజులో తమిళం, ఇంటర్వ్యూ, కార్ దొంగ, డాక్టర్‌పేషెంట్, కాంట్రాక్టు, ఆఫీస్ ఇన్స్పెక్షన్, బార్బర్ షాప్, ఏది బరువు, నాన్నపేపర్, ఇంకా ఎన్నో స్కిట్స్ ప్రదర్శించి నవ్వులు పూయించారు. తర్వాత అధితులు తిలక్ పట్నాయక్, సన్ మూర్తి సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ బి.నాగరాజా రావు చేతుల మీదుగా మెమెంటో, గిఫ్ట్ అందజేశారు. నిర్వహణ ఎంవి సుబ్రహ్మణ్యం, జబర్దస్త్ ప్రకాష్, శివకుమార్‌కి, డాన్స్ గురువు అరుణా స్వరూప్‌కు ఆత్మీయ పురస్కారం అందజేశారు.

# సావిత్రీబాయి పూలే జయంతినే ఉపాధ్యాయ దినోత్సవంగా చేయాలి

**ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త డా.జె.పూర్ణచంద్రరావు**




విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త

మన దేశంలో మొట్టమొదట శిక్షణ పొందిన ఉపాధ్యా యురాలిగా, 200 ఏళ్ల క్రితమే మహిళల కోసం పాఠశాలలు ఏర్పాటుచేసిన సావిత్రీబాయి ఫులె అందరికీ ఆదర్శమని ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త, రిటైర్డ్ డీజీపీ డాక్టర్ జె.పూర్ణచంద్రరావు అన్నారు. సావిత్రీబాయి ఫులె జయంతి నే నిజానికి ఉపాధ్యాయ దినోత్సవంగా చేసుకోవాలని, కావాలంటే సెప్టెంబర్ 5న మరే పేరైనా పెట్టుకోవచ్చని ఆయన సూచించారు. మాతా సావిత్రీబాయి ఫులె స్మారక అవార్డుల ప్రదాన కార్యక్రమం విశాఖపట్నంలోని ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీలో ఆదివారం నిర్వహించారు. దీనికి గౌరవ అతిథిగా హాజరైన పూర్ణచంద్రరావు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అయిన ప్రొఫెసర్ రెమి రజని సొంత జిల్లా శ్రీకాకుళం. ఆమె తిరుపతిలో ప్రొఫెసర్‌గా పనిచేస్తూ శ్రీకాకుళం, వైజాగ్, విజయవాడ, తిరుపతి ప్రాంతాల నుంచి చాలామంది మహిళలకు ఆమె స్ఫూర్తిగా నిలిచారు.. వైస్ ఛాన్సలర్ రజని మహిళలకే కాదు.. మగవారికి కూడా స్ఫూర్తినిస్తున్నారు. సావిత్రీబాయి ఫులె మొట్టమొదటి ట్రైన్డ్ టీచర్. ఆమె జయంతినే ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకోవాలి. పెద్దలందరి స్ఫూర్తితో మనం ముందడుగు వేసి, మన మేలు కోసం ఉద్యమించాలి" అని డాక్టర్ పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు.

# కోళ్ల దొంగ అరెస్ట్

ఆనందపురం, జనవరి 4, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని వెల్లంకి పంచాయితీ గారిపేటలో కోళ్ల దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని ఆనందపురం పోలీస్‌లు ఆదివారం అరెస్ట్ చేసారు. క్రైమ్ ఎస్ఐ షరీఫ్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బోయిపాలేనికి చెందిన ఎస్‌కె మస్తాన్ స్థానికంగా మాంసం దుకాణం నడుపుకుంటున్నాడు. అలాగే వెల్లంకి పంచాయితీపేటలో పొలాన్ని అద్దెకు తీసుకొని కోళ్లను పెంచుతున్నాడు. ఇదిలా ఉండగా డిసెంబర్ 27న అర్ధరాత్రి కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు సుమారు రూ. 1.40 లక్షలు విలువైన 28 కోళ్లను దొంగలించుకు పోయారు. ఈ మేరకు అక్కడ పని చేస్తున్న వాచ్ మ్యాన్ మస్తాన్ కు సమాచారం అందించగా పోలీస్‌లకు ఫిర్యాదు చేసారు. ఈ మేరకు క్రైం ఎస్ఐఎస్ కె.షరీఫ్ విచారణ జరిపి ఎన్టీఆర్ జిల్లా నందిగాం మండలం గోలముడి గ్రామానికి చెందిన కావటి నాగేశ్వరరావుని అరెస్ట్ చేసి కేసుని దర్యాప్తు చేస్తున్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో మీడియా కీలక పాత్ర పోషిస్తుంది

**పోలీస్ శాఖకు, మీడియాకు మధ్య సమన్వయం బలపడితే ప్రజాసేవ మరింత ప్రభావవంతంగా ఉంటుంది**

**-డిసిపి I(లా అండ్ ఆర్డర్) మణికంఠ చందోలు -డీసీపీకి ఎస్సీఆర్‌డబ్ల్యూఏ డైరీని అందజేసిన కార్యవర్గం**

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని డిసిపి మణికంఠ చందోలు అన్నారు. శనివారం స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఆయనను మర్యా దపూర్వకంగా కలుసుకున్నారు. అసోసియేషన్ తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. అలాగే అసోసియేషన్ రూపొందించిన డైరీని అందజేశారు. డిసిపి మణికంఠ చందోలు మాట్లాడుతూ పోలీస్ శాఖకు, మీడియాకు మధ్య సమన్వ యం మరింత బలపడితే ప్రజాసేవ మరింత ప్రభావవంతంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. చట్టసం బంధ అంశాలను ప్రజలకు అవగాహన కల్పించడంలో జర్నలిస్టుల సహకారం అవసరమని అన్నారు. జర్నలిస్టుల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సహకరిస్తుందని భరోసా ఇచ్చారు.సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకుని బాధ్యతాయుతమైన జర్నలిజం కొనసాగాలని ఆకాంక్షించారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జర్నలిస్టుల సంక్షేమం కోసం చేపడుతున్నార్యక్రమాలను కార్యవర్గ సభ్యులు డీసీపీ మణికంఠకు వివరించారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ఎం నాయుడు పాల్గొన్నారు.

# హిందువులపై దాడులను ఖండించాలి : మాజీ ఎంపి జీవీఎల్

గాజువాక, జనవరి 4, ప్రభాతవార్త



హిందువులపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని బీజేపీ మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహా రావు, నగర డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి అన్నారు. గాజువాక అమరావతి పార్క్‌లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా బీజేపీ నేత కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శ్రీనగర్ బస్తీ, చినగంట్యాడ మండలం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ, హిందూ సమాజాన్ని చైతన్యపరిచేలా ఇలాంటి కార్యక్రమాలు అవసరమని తెలిపారు. హిందువులపై జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. సనాతన ధర్మాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పే బాధ్యత ప్రతి హిందూపై ఉందన్నారు. ఆర్ఎస్ఎస్ స్థాపనకు వందేళ్లు పూర్తైన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు, యుద్ధ విన్యాసాలు, స్వామీజీల ప్రవచనాలు ఆకట్టుకున్నాయి. ఆర్ఎస్ఎస్ ముఖ్య వక్త యుగంధర్, సీఐ పార్థసారథి, మాజీ సైనికులు, ప్రముఖులు హాజరయ్యారు.

ong-6_ong-6.qxd 1/5/2026 12:16 AM Page 1






# గ్రామ సచివాలయ సేవలకు ఇంటర్నెట్ అడ్డంకి

**- ఆరు నెలలుగా డి. భీమవరం సచివాలయంలో నిలిచిన ఆన్‌లైన్ సేవలు - ప్రజలకు తప్పని తిప్పలు**

**అడ్డతీగల, జనవరి 4, ప్రభాతవార్త**

అడ్డతీగల మండలం డి. భీమవరం గ్రామ సచివాలయంలో గత ఆరు నెలలుగా ఇంటర్నెట్ సేవలు పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సచివాలయ పరిధిలో డి. భీమవరం, సోమన్నపాలెం గ్రామపంచాయతీలు ఉండగా, సుమారు 4,000 జనాభాకు అవసరమైన అన్ని ప్రభుత్వ సేవలు ఇక్కడి నుంచే అందించాల్సి ఉంది. అంతేకాదు, సోమన్నపాలెం పరిధిలోని కలుమామిడి గ్రామ ప్రజలు కూడా ఇదే సచివాలయాన్ని ఆశ్రయించాల్సి వస్తోంది. కలుమామిడి గ్రామం నుంచి సచివాలయానికి చేరుకోవాలంటే సుమారు 10 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉండగా, ఈ మార్గంలో రోడ్డు సదుపాయం కూడా సరిగా లేకపోవడం మరో పెద్ద సమస్యగా మారింది. వ్యయప్రయాసలు భరిస్తూ, కష్టపడి సచివాలయానికి చేరుకున్న ప్రజలకు అక్కడ ఇంటర్నెట్ లేదు అన్న సమాధానం ఎదురవుతుండటంతో నిరాశతో తిరిగి గ్రామాలకు వెళ్లాల్సి




వస్తోంది. ఇంటర్నెట్ లేని పరిస్థితుల్లో సచివాలయ సిబ్బంది తమ సొంత మొబైల్ ఫోన్ల హాట్‌స్పాట్‌ల ద్వారా అరకొరలుగా సేవలు అందించేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ఇది పూర్తి స్థాయి పరిష్కారం కాకపోవడంతో అనేక సేవలు ఆలస్యమవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పింఛన్లు, వివిధ ధ్రువపత్రాలు, సంక్షేమ పథకాల నమోదు, సవరణలు వంటి కీలక పనులన్నీ ఆన్‌లైన్ ఆధారంగానే ఉండటంతో, ఇంటర్నెట్ లేమి ప్రజలకు శాపంగా మారిందని వారు అంటున్నారు. ఇదే పరిస్థితి అడ్డతీగల మండలంలోని మరికొన్ని గ్రామ సచివాలయాల్లో కూడా ఉందని సమాచారం. సమస్య గురించి పైస్థాయి అధికారులకు ఇప్పటికే తెలిసినా, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థ, మౌలిక సదుపాయాల లేమితోనే నిర్వీర్యమవుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలవ్వాలంటే ప్రతి లబ్ధిదారుడు సచివాలయానికి రావాల్సిందే. అలాంటి కీలకమైన సచివాలయాల్లో నెలల తరబడి ఇంటర్నెట్ సేవలు లేకపోవడం ప్రజల హక్కులను కాలరాస్తున్నట్లేనని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, డి. భీమవరం సహా మండలంలోని అన్ని సచివాలయాల్లో నిరంతర ఇంటర్నెట్ సదుపాయం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు గట్టిగా కోరుతున్నారు.

## బైక్ ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**డుంబ్రిగూడ: జనవరి: 04: ప్రభాతవార్త:**



మండలంలోనిఅరకుపాడేరు ప్రధాన రహదారి కురిడి రైల్వే గేటు సమీపంలో బైక్ అదుపుతప్పి పడిపోయిన సంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. అరకులోయ మండలం కొత్త బల్లుగుడ గ్రామానికి చెందిన సమర్ధి. గోవిందనే యువకుడు ద్విచక్ర వాహనముతో తో పాడేరు వైపు వస్తుండగా రైల్వే గేటు సమీపంలో బైక్ అదుపుతప్పి పడిపోయారు. గాయాలతో కొట్టుమిట్టుతున్న బాధితున్ని ఆసుపత్రికి తరలించేందుకు స్థానికులు 108కు సమాచారం అందించారు. ఈ ప్రమాదంలో బాధితుడికి కుడికాలు విరిగిపోగా, సంఘటన స్థలంలో చేరుకున్న అంబులెన్స్ అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి క్షతగాత్రుడిని తరలించారు.

## నేటి నుండి ఎఫ్. ఏ. 3 పరీక్షలు ప్రారంభం

**రాజవొమ్మంగి, జనవరి 04, ప్రభాతవార్త**



ఈ నెల 5 తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకూ ఎఫ్. ఏ.. 3 పరీక్షలు అన్ని పాఠశాలలో ప్రారంభమవుతాయని రాజవొమ్మంగి యం. ఇ. ఓ కె. వి. వి. సత్యనారాయణ అన్నారు. ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకూ చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలను తప్పనిసరిగా వ్రాయాలన్నారు. ఈ నెల 10 తేదీ నుండి 18 తేదీ వరకూ సంక్రాంతి సెలవులను అన్నారు. 19 తేదీన పాఠశాలలు తిరిగి యధావిధిగా ప్రారంభమవుతాయని యం. ఇ. ఓ అన్నారు

## వట్టిగడ్డలో ఎమ్మెల్యే నూతన క్యాంపు కార్యాలయం ప్రారంభం

**రాజవొమ్మంగి, జనవరి 04, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయితీ వట్టిగడ్డ గ్రామంలో ఆదివారం రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి నూతన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. ప్రజలు సౌలభ్యం రీత్యా ఈకార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే అన్నారు. రంపచోడవరం నియోజకవర్గ జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయం యధాతదంగా కొనసాగుతుందన్నారు. స్థానిక ఎన్నికల కార్యాచరణ అంతా నూతన కార్యాలయం నుండే కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే కోరారు.

## సంచార వైద్య శిబిరాలు జరిగే గ్రామాలు ఇవే

**రాజవొమ్మంగి, జనవరి 4, ప్రభాతవార్త**

సోమవారం నుండి గ్రామాల్లో జరిగే సంచార వైద్య శిభిరాల వివరాలను 104 డి. ఇ. ఓ శ్రీనివాస్ తెలిపారు. 5 తేదీ సోమవారం అమ్మిరేకుల, కిమ్మలగడ్డ, 6 తేదీ మంగళవారం సూరంపాలెం, 7తేదీ బుధవారం ఎర్రంపాడు గ్రామాల్లో శిభిరాలు జరుగుతాయని శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు. ఈ గ్రామాల్లో అనారోగ్య సమస్యలతో ఉన్నవారు వైద్య శిభిరం వద్దకు వచ్చి ఉచిత సేవలను పొందాలన్నారు.

## సీహెచ్‌సీలో నీటి వృథా అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు

**అడ్డతీగల, జనవరి 4, ప్రభాతవార్త**




నీరు అత్యంత పవిత్రమైన, విలువైన ద్రవ పదార్థం. అలాంటి నీరు కళ్లముందే వృథా అవుతుంటే చూసేవారికి బాధ కలగడం సహజం. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి కోసం కిలోమీటర్ల కొద్దీ నడిచే పరిస్థితుల్లో, ప్రభుత్వ సంస్థలలోనే నీటి వృథా జరగడం ఆందోళన కలిగిస్తోంది. గిరిజన ప్రాంతమైన అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రం లో ఇదే దృశ్యం ప్రభాతవార్త కంటికి చిక్కింది. ఆసుపత్రి వాటర్ ట్యాంక్ నుంచి నీరు ప్రధాన ద్వారం ఎదురుగా వృథాగా బయటకు వస్తున్నా, అక్కడున్న సిబ్బంది ఎవరూ పట్టించుకోలేదని సమాచారం. రిపోర్టర్ ప్రశ్నించిన అనంతరం హడావుడిగా మోటర్‌ను ఆఫ్ చేయగా, అప్పటికే పెద్ద మొత్తంలో నీరు వృథాగా పోయింది. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఈ తరహా నిర్లక్ష్యం చోటుచేసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆసుపత్రి సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రోగులు మరియు స్థానికులు కోరుతున్నారు.

## దారేలకు బీటీ రోడ్డు మంజూరుచేయాలి

**- జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌కు సర్పంచ్ పాంగి వినతి**

**పాడేరు,జనవరి4, ప్రభాతవార్త:**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్ మండలం దారెల పంచాయితీ దారేల నుండి కిలగాడ వరకు గన్నేడ జంక్షన్ నుండి వనమసింగి పంచాయతీ టోంగి కోట వరకు బీటీ రోడ్డు మంజూరు చేయించాలని, దారెల నుండి కిలగడ వరకు రోడ్డు పూర్తిగా పాడైందని ప్రస్తుతానికి కనీసం రెండు రోడ్లు మంజూరు చేయించాలని చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ను దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ త్వరలో రోడ్డు సైన్సు చేయిస్తానని చైర్మన్ హామీ ఇచ్చారని సర్పంచ్ పాండురంగ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో గడుతుల, మురళి తదితరులు పాల్గొన్నారు

## గాయపడిన వైకాపా నాయకులకు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు పరామర్శ

**పాడేరు, జనవరి 4, ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు వైఎస్సార్సీపీ నాయకులతో పాటు మరో వ్యక్తిని పాడేరు ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదివారం జిల్లా ఆస్పత్రిలో సందర్శించి పరామర్శించారు. ఐదు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గబ్బాడ శేఖర్ తో పాటు మరో కార్యకర్త గాయపడ్డారు. ఆదివారం ఉదయం పాడేరు పట్టణానికి చెందిన కుడి చిట్టిబాబు ప్రమాదంలో గాయపడ్డారు. అలాగే జి.మాడుగుల మండలం కులుపాడు గ్రామానికి చెందిన గసాడి ధర్మారావు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. దీంతో ఆదివారం ఉదయం ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు జిల్లా ఆస్పత్రికి చేరుకుని వారిని పరామర్శించారు. మెరుగైన వైద్య చికిత్సలు కల్పించాలని వైద్యులకు సూచించారు.

## రోజుకూలీకై వలస వెళ్లిన గిరిజనుడు అదృశ్యం?

**కొయ్యూరు జనవరి 4 ప్రభాతవార్త**



కటుంబ పోషణ కై రోజు కూలి పని నిమిత్తం సుమారు 20 రోజుల క్రితం వలస వెళ్లిన గిరిజనుడు అదృశ్యమైనట్టు కుటుంబ సభ్యులు లబోదిబోమంటున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం మండలంలోని కొమ్మిక పంచాయతీ, రేవల్ల గ్రామానికి చెందిన ధోని లోవరాజు (చంటిబాబు) రోజు కూలి పని నిమిత్తం 20 రోజుల క్రితం హైదరాబాదు పరిసర ప్రాంతానికి వలస వెళ్లి, అటుపై అదృశ్యమైనట్టు కుటుంబ సభ్యులు లక్ష్మణ్, దేవి తదితరులు తెలిపారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయనున్నట్టు వివరించారు. కాగా ధోని లోవరాజు ఆచూకీ తెలిసినవారు తమకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.

## అమ్మవారి భక్తులకు అన్న సమారాధన

**పాడేరు,జనవరి4, ప్రభాతవార్త:**



గిరిజన ఆధ్వర్యంలో మన్యం వెలవెలుపు కొంగుబంగారమైనటువంటి శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునే సుదీర్ఘ ప్రాంతాల నుండి వచ్చినటువంటి భక్తులకు ఈ అన్న సమారాధన కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నదానం స్వీకరించిన భక్తులు ఆలయ కమిటీ వారినే అభినందించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లుకోటి బాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ, కిల్లు చంద్రమోహన్ కుమార్ నాయుడు, లకే రత్నబయి,పలాసి రమణమ్మ, కూర రాము దంపతులు, మోద, స్వరూప, ఆలయ కమిటీ గుమస్తాలు గూడపు సూర్య ప్రకాష్ సత్యనారాయణ ఏ. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ నరసింగరావు ఆధ్వర్యంలో సంక్రాంతి టోర్నమెంట్ పోటీలు ప్రారంభం

*- నడుమూరు, అలడమూల గ్రామాల్లో క్రీడ పోటీల*

*- పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఎటువంటి గొడవలు గాని మనస్వర్థలు గాని లేకుండా పోటీలను విజయవంతం చేయాలి*

*- ఏనుగు రాయి సర్పంచ్ సిరగం. నరసింగరావు*

**ముంచంగి పుట్టు జనవరి 4 (ప్రభాతవార్త)**



అల్లూరిసీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయతీలో గల నడుమూరు, అలడమూల గ్రామంలో (స్టార్ యూత్)స్థాపించి ఇప్పటికీ సుమారుగా 25వ సంవత్సరలు అడుగుపెడుతున్న సందర్భంగా మరియు మకర సంక్రాతి సందర్భంగా ఏనుగురాయి సర్పంచ్ సిరగం. నరసింగరావు ఆధ్వర్యంలో, క్రికెట్,వాలీ బాల్,సెటిల్ టోర్నమెంట్ పోటీలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ సిరగం నరసింగ రావు , గ్రామ పెద్ద సిరగం జగన్నాథం , వార్డు మెంబర్, సిరగం నాగరాజు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్టార్ యూత్ స్థాపించి నేటికీ 25 ఏళ్ళు పూర్తి అయిందని, స్టార్ యూత్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని పలు క్రీడా పోటీలను పంచాయతీలో నిర్వహించటం అనవాయతీగా వస్తుందని, అందులో భాగంగానే ఈ ఏడాది కూడా క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడల్లో పాల్గొనే ఆటగాళ్లు ఎటువంటి గొడవలు గాని మనస్పర్ధలు గాని లేకుండా క్రీడల్లో పాల్గొవాలని ఆయన సూచించారు. ఆదివారం ముంచంగి పుట్టు మరియు గన్నెడ మొదటి రోజు తలపడుతున్నాయనిఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో క్రికెట్ మేనేజ్మెంట్, స్టార్ యూత్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్,రోడ్డు భద్రత, తూనికలుపై పోలీస్ అవగాహన

*- మారుమూల బాలరేవుల సందర్శించిన మంప ఎస్సై శ్రీనివాస్*

**కొయ్యూరు, జనవరి 4, ప్రభాతవార్త**



గిరిజనులు సైబర్ క్రైమ్ పై, అలాగే రోడ్డు భద్రతపై, వారపు సంతల్లో వ్యాపారుల తూనికలు, కొలతలు పై తప్పక అవగాహన కలిగి ఉండాలని మంప ఎస్సై సీదరి శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. ఆదివారం ఆయన మండలంలోని మారుమూల బాలరేవుల గ్రామాన్ని సిబ్బందితో కలిసి సందర్శించారు. గిరిజనుల ఆర్థిక స్థితి గతులు, ఆదాయ మార్గాలు పై ఆరా తీశారు. సైబర్ క్రైమ్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, మహిళల పట్ల జరుగుతున్న అరాచకాలపై అవగాహన అవసరమని అభిప్రాయపడ్డారు. అలాగే బాలరేవుల, కొయ్యూరు ఘాట్ రోడ్డు మధ్య వాహనాలను తనిఖీ చేసి వాహన చోదకులు విధిగా రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలన్నారు. అటు పై రాజేంద్రపాలెం వారపు సంతలో వ్యాపారుల వద్ద నుండి గిరిజనులు నిత్యవసర సరుకులు కొనుగోలు చేస్తున్న విధానంపై పరిశీలించి, తూనికలు, కొలతలపై గిరిజనులు ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని అభిప్రాయపడ్డారు.

## జిల్లా అధ్యక్షులు మాసాడ ఈశ్వరరావుకు నర్సీపట్నం జోన్ ఉద్యోగులు ఘన సన్మానం

**పాడేరు,జనవరి4, ప్రభాతవార్త:**

నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అల్లూరి జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మాసాడ ఈశ్వరరావుకి నర్సీపట్నం జోన్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాగారి దేముడు, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి శెట్టి శాంతి కుమారి, పెదబయలు జోన్ మహిళా కార్యదర్శి రెడ్డి కమల కుమారి,ఎస్ టి యు మహిళా ప్రధాన కార్యదర్శి గిడ్డి వరలక్ష్మి , గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు సాగని కోటిబాబు, గంప సింహాచలం, గడ్డి పాంగి బుల్లి బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు



## మట్టి పరీక్షలు,విశ్లేషణపై రెండు రోజుల వర్క్‌షాప్

**పాడేరు, జనవరి 4, ప్రభాతవార్త:**



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీఎం ఉష పథకం క్రింద ఏరీస్ అగ్రో లిమిటెడ్ సహకారంతో బి.ఎస్సి మహిళా విద్యార్థినుల కోసం "మట్టి పరీక్షలు మరియు విశ్లేషణ"పై రెండు రోజుల వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించారు. ఈ వర్క్‌షాప్ లో భాగంగా రెండవ రోజు ఆదివారం పాడేరు, సమీప గ్రామాలలోని వివిధ ప్రాంతాల నుండి సేకరించిన మట్టి నమూనాలను విద్యార్థినులు స్వయంగా పరీక్షించి విశ్లేషించారు. మట్టి పరీక్షలు మరియు విశ్లేషణకు సంబంధించిన పూర్తి ప్రక్రియను ఏరీస్ అగ్రో లిమిటెడ్‌కు చెందిన వనరుల వ్యక్తులు కె. కృష్ణారావు (జే జెడ్ ఎం), ఎస్. అశోక్ బాబు (ఎజెడ్ఎం) స్పష్టంగా వివరించి ప్రదర్శించారు. దీనివల్ల విద్యార్థినులకు ప్రత్యక్ష ప్రాయోగిక అనుభవం లభించింది. ఈ కార్యక్రమాన్ని ఏరీస్ అగ్రో లిమిటెడ్ రీజనల్ సేల్స్ మేనేజర్ ఆర్.ఎస్.నరసింహాచారి సందర్శించి పర్యవేక్షించారు. విద్యార్థినుల చురుకైన పాల్గొనుటను ఆయన ప్రశంసించారు. వర్క్‌షాప్‌ను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.చిట్టబ్బాయి ,ఏరీస్ ఆగ్రో రీజినల్ సేల్స్ మేనేజర్ నరసింహ చారి చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు విద్యార్థుల శాస్త్రీయ జ్ఞానం మరియు వృత్తి అవకాశాలను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు డా. డి. గణేష్, దామోదరరావు, డా. జానకిరావు, భాస్కరరావు, మహిళా సాధికారత సెల్ సమన్వయకర్త సుమిత్ర, ఇతర బోధనా మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థినులు అత్యంత ఉత్సాహంతో, ఆసక్తితో పాల్గొని ఈ వర్క్‌షాప్‌ను ఘన విజయంగా నిలిపారు.

## బకులూరులో రంగురాళ్ల క్వారీ రభస..!

**- యంత్రాలను అడ్డుకున్న ఆదివాసీలు..**

**- క్వారీ లీజుపై ప్రభుత్వం పునర్ ఆలోచన చేయాలని డిమాండ్**

**కొయ్యూరు, జనవరి 4, ప్రభాతవార్త**



మండలంలోని బకులూరులో ఆదివారం రంగురవాళ్ళ క్వారీ లీజుపై రభస చోటు చేసుకుంది. క్వారీ నిర్వహణకు వచ్చిన యంత్రాలను ఆదివాసీలు అడ్డగించి, రోడ్డుపై బైఠాయించి, క్వారీ లీజుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వారించబోయిన పోలీసులతో కూడా కొంతసేపు ఆగ్వాదానికి దిగారు. బకులూరు పంచాయతీ పరిధిలో ప్రభుత్వం ఇచ్చిన రంగురాళ్ల మైనింగ్ లీజును తక్షణమే రద్దు చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను ప్రకటన ద్వారా తెలియజేశారు. పిసా గ్రామసభ లో ప్రజలంతా వ్యతిరేకిస్తున్న, రంగురాళ్ల క్వారీని బలవంతంగా మైనింగ్ మాఫియా ప్రారంభించడానికి జెసిబిలు తరలిస్తుండటంతో ప్రజలంతా ఐక్యమై శాంతియుతంగా, చట్టబద్ధంగా నిరసన తెలియజేసి క్వారీ ప్రారంభం అవ్వకుండా అడ్డుకున్నారని, ఇది ప్రజల ఐక్యతతోనే సాధ్యపడిందని ఆయన అభిప్రాయపడ్డాడు. పంచాయతీ ప్రజలందరూ ఐక్యంగా ఉండి ఇదేవిధంగా ఉద్యమం కొనసాగితే ప్రజలకు న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. పంచాయతీ ప్రజల ఉద్యమం న్యాయబద్ధమైనదని, ప్రభుత్వం మైనింగ్ లీజు పై పునరాలోచన చేసి లీజు ను రద్దు చేయాలని ప్రజల కోరుతున్నట్లు తెలిపారు. ఈ ఉద్యమాన్ని ప్రభుత్వం గౌరవించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను పరిగణలోకి తీసుకోకుండా ముందుకు వెళ్లాలని చూస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రజలకు అండగా ఆదివాసి సంక్షేమ పరిషత్ నిలబడుతుందని ఆయన హెచ్చరించారు.

## 8న గన్నవరంలో జరిగే మహాసభను జయప్రదం చేయండి..!

**- సీపీఐ డివిజన్ కమిటీ పిలుపు**

**కూనవరం, జనవరి 4, ప్రభాతవార్త**



భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 8వ తేదీన ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో జరిగే శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ డివిజన్ కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆదివారం కూనవరంలోని పార్టీ కార్యాలయంలో గన్నవరం ఎంపిటిసి కంతేటి రాజు అధ్యక్షతన డివిజన్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముంపు మండలాల డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ గుజ్జా మోహన్ రావు మాట్లాడారు. దున్నేవాడిదే భూమి అనే నినాదంతో దశాబ్దాల తరబడి ఎన్నో భూపోరాటాలు చేసి వందలాది ఎకరాలను పేద గిరిజనులకు పంచిపెట్టిన ఘనత భారత కమ్యూనిస్ట్ పార్టీదన్నారు. అలాంటి పార్టీ శత జయంతి ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య, జాతీయ కార్యవర్గ సభ్యులు కే రామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తదితరులు హాజరవుతారన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కట్ ఆఫ్ డేటు 10102022 గా నిర్ణయించడం వల్ల 18 ఏళ్ల నుండిన చాలామంది నిర్వాసితులు నష్టపోతున్నారన్నారు. ఏ రోజు ప్యాకేజీ ఇచ్చి తరలిస్తున్నారో ఆరోజు వరకు 18 ఏళ్లు నిండి అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూనవరం మండల కార్యదర్శి లంబు శ్రీనివాసరావు, రంపచోడవరం డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్ మహిళ సంఘం అధ్యక్షులు దుర్గ, జుత్తుక సూర్యచంద్రరావు,ఎటపాక కార్యదర్శి ఎలిశాల నాగరాజు, విఆర్ పురం కార్యదర్శి కర్నాటి ఏసు, చింతూరు కార్యదర్శి తుర్రం మురళి, సహాయ కార్యదర్శి ఎస్కే రంజాన్,రమణ, సూరం వెంకటేశ్వర్లు, బుడిపిటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.